

- 2,15లో

నేటి నుంచే ఇవన్నీ..

ఎంఆర్ వ్యాక్సిన్ వేయించండి!

తొలి దశ నగరాలు, పట్టణాల్లో అమలు

తట్టు, రుబెల్లా టీకా శిబిరాలకు ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్

పాఠశాలలకు నేరుగా గుడ్లు

స్టాంపుతో సరఫరా


అంగన్ వాడీ కేంద్రాల్లో కొత్త పథకాలు

బాలామృతం, అన్నామృత హస్తం పంపిణీ

గిరిజన విద్యార్థుల ఆరోగ్యానికి పథకం

వైద్య సేవల కోసం ప్రతి ఆశ్రమ పాఠశాలలో ఏఎన్ఎం

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



తూర్పుగోదావరి
మంగళవారం 1 ఆగస్టు 2017 • 16



కాకినాడలోని ఓ వైన్ షాపు పర్మిట్‌రూం

కాకినాడలోని రామారావుపేట సమీపంలో..

కోరుకొండ రోడ్‌లో విశాలమైన మద్యం షాపు

బార్లా..

మద్యం జాతర.. పర్మిట్‌రూం కాదు ఏకంగా బార్‌లే

పెద్ద పెద్ద షెడ్లు.. షామియానా హంగులు

సందులు, గొందులు అవసరంలేదు

ఇక్కడే హ్యాపీగా తాగొచ్చట.. కావాల్సింది తినొచ్చట

పర్మిట్ రూమ్ అర్థాన్నే మార్చేసిన మద్యం వ్యాపారులు

దానికి ఎక్సైజ్ శాఖా తన వంతు సాయం

కొనసాగుతున్న నిరసనలు.. పెరిగిన ఎంఆర్‌పీ

కొండనాలిక్కి మందేస్తే... ఉన్న నాలిక ఊడిందనేది ఒక సామెత. కానీ ఇక్కడ మద్యంషాపులు ఊరికి దూరంగా మార్చాలని సుప్రీంకోర్టు ప్రయత్నం చేస్తే రహదారుల హోదాలనే మార్చేసి ఊరి మధ్యకే తెచ్చేశారు. బెల్టు షాపులపై కత్తి దూస్తామని సీఎం హెచ్చరికలు చేసి రోజులు గడవక ముందే ఇప్పుడొక సమస్య వచ్చిపడింది. గతంలో రోడ్ల పక్కన చిన్నచిన్న షాపులు ఉండేవి. అక్కడ తాగడానికి వీలుండేదికాదు. కొనుక్కునిపోయేవారు. ఇంట్లో తాగే వీలులేని వారు రోడ్లమీదో, పాతబడిన భవనాల్లోనో, చెట్లకిందనో, ఖాళీ లేఅవుట్లలోనో మకాం పెట్టి తాగేసేవారు. ఆ తర్వాత షాపులతోపాటు పర్మిట్ రూంకు ప్రభుత్వం అనుమతిచ్చింది. అక్కడే కూర్చుని తాగొచ్చు. కానీ అనుమతిచ్చిన పర్మిట్ రూం ఓ మాదిరి గదిలో మాత్రమే పెట్టుకోవాలి. కానీ ఇవాళ జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా మద్యం జాతరలా మారింది. ఎకరాల స్థలంలో టెంట్ సామాన్లు వేసి పెద్ద బార్లలా తయారు చేశారు. ఇది మద్యం ప్రియులకు అనుకూలమైనదే కానీ, ప్రజలు మాత్రం నెత్తీనోరూ కొట్టుకుంటున్నారు. ఓపక్క మద్యం దుకాణాలు వద్దని ఉద్యమాలు చేస్తుంటే మరోపక్క మద్యం దుకాణాలను బార్లా తెరిచారు.

(ఆంధ్రజ్యోతి - రాజమహేంద్రవరం/ అమలాపురం)

జిల్లావ్యాప్తంగా మద్యంషాపులన్నీ మద్యం బార్ల మాదిరిగా మారిపోయాయి. యానాం నుంచి కాకినాడ రోడ్డులోను, కాకినాడ సిటీలోను, రాజమహేంద్రవరం శివారు ప్రాంతాల్లోనూ, కోనసీమలోనూ ఇలా అక్కడ లేవు, ఇక్కడ గలవనే సందేహం లేకుండా ఎక్కడ పడితే అక్కడ మద్యంషాపులు ఓపెన్ బార్లలా తయారయ్యాయి. కొందరు ఎకరాల కొద్దీ స్థలంలో షాపులు పెడుతున్నారు. ముందుభాగంలో చిన్నరూం కింద పెట్టి అక్కడ ఒక కాపలాదారుని పెడుతున్నారు. లోపలకు వెళ్లి చూస్తే సుమారు ఎకరం స్థలం - మిగతా 15లో



'కోడి' చౌక

చికెన్, గుడ్లు ధరలు పతనం

శ్రావణమాసం దెబ్బతోపాటు అధిక ఉత్పత్తి కూడా కారణం

కేజీ కోడి హోల్‌సేల్ ధర రూ.55లు, రిటైల్ ధర రూ.70

చికెన్ స్కిన్‌లెస్ కేజీ రూ.140లోపే

రైతువారీ గుడ్డు ధర 2.92 పైసలు

(రాజమహేంద్రవరం - ఆంధ్రజ్యోతి)

కోళ్ల పరిశ్రమ కుదేలైంది. ఎండాకాలంలో గుడ్డు ధర పతనమైపోవడంతో గిజగిజలాడిన కోళ్ల పరిశ్రమ కొంతతేరుకునే సమయంలో పది రోజుల నుంచి మళ్లీ కష్టాలు మొదలయ్యాయి. వేసవి అనంతరం రెండు నెలల పాటు గుడ్డు, చికెన్ ధరలు విపరీతంగా పెరగడంతో రైతులు కోడిపిల్లల పెంపకాన్ని అమాంతం పెంచారు. ఇప్పుడు శ్రావణమాసం మొదలుకావడంతో వారం రోజుల నుంచి ఆకస్మికంగా వీటి ధరల పతనం ప్రారంభమైంది. రాష్ట్రవ్యాప్తంగా - మిగతా 15లో

జెడ్పీ పీఠానికి..

రేపు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక

జెడ్పీటీసీ సభ్యుల బలం టీడీపీ 44, వైసీపీ 17

జెడ్పీ చైర్మన్‌గా నవీన్ ఎన్నిక లాంఛనమే

ప్రస్తుతం తాత్కాలిక చైర్మన్‌గా ఉన్న నవీన్

- 15లో



కిర్లంపూడిలో గరిటెతో కంచంపై కొడుతూ నిరసన వ్యక్తంచేస్తున్న ముద్రగడ కుటుంబం

- 7లో

అడ్డంకులు సృష్టించినా ఆగదు : ముద్రగడ



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి యనమల. పక్కన మరో మంత్రి కళా వెంకట్రావు

కుట్రలు తిప్పికొడదాం : యనమల

- 16లో



అన్నవరం సమాచారం

అన్నవరం సత్యదేవుని సన్నిధిలో సోమవారం 1185 వ్రతాలు జరిగాయి. వివిధ విభాగాల ద్వారా రూ.11లక్షలు ఆదాయం లభించగా అన్నదాన పథకానికి రూ.35వేలు విరాళంగా సమకూరింది. దేవస్థానం విచారణ కార్యాలయం నెంబరు 08868-238163.
- అన్నవరం

సత్రం వివరం	గదులు	ఖాళీలు
సీతారామ సత్రం	93	24
ఓల్డ్‌సీసీ	47	16
న్యూసీసీ	47	13
ప్రకాశ్‌సదన్	86	19
ఎస్‌జీహెచ్	59	22
హరిహరసదన్	140	75
సత్యనికేతన్	60	35
వనదుర్గ	12	5



అంతర్వేది సమాచారం

అంతర్వేది: శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్యాన్నదానానికి సోమవారం 575మంది భక్తులు విచ్చేయగా విరాళంగా రూ.45967 ప్రత్యేక టిక్కెట్ల ద్వారా రూ.21944 వచ్చినట్టు ఆలయ సహాయ కమిషనర్ వెత్సా దేముళ్లు తెలిపారు.

చికెన్ ధరలు

వెన్‌కాబ్	(రూ.)
ఫారం	63
రిటైల్	77
విత్‌స్కిన్	108
స్కిన్‌లెస్	127

నెక్.. కోడి గుడ్డు

గోదావరి జోన్
రైతు ధర రూ.3.05
తూ.గో.జోన్
రైతు ధర రూ.3.05

పట్టణ పేదలకు సొంతింటి కల

సాకారం కానుందా?

రాజమహేంద్రవరం అర్బన్: పట్టణ పరిధిలో సొంత స్థలమున్నా ఇల్లు కట్టుకోడానికి డబ్బులు సరిపోని, ఆర్థిక స్తోమత అంతంతమాత్రంగా కల్గిన పట్టణ పేదలకు శుభవార్త. త్వరలోనే వీరి సొంతింటి కల సాకారం కానుంది. బెనిఫిషరీలెడ్ కన్‌స్ట్రక్షన్(బీఎల్‌సీ) పథకంలో భాగంగా జిల్లావ్యాప్తంగా పదివేలకుపైగా ఇళ్ల నిర్మాణానికి రంగం సిద్ధమవుతోంది. బీఎల్‌సీ ఇప్పటికే కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ఉత్తర్వులు జారీ చేయనుంది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో ఈ అర్బన్ హౌసింగ్ పథకం కార్యరూపం దాల్చబోతోంది. దీంతో పట్టణ పేదలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న

జిల్లావ్యాప్తంగా 10,078 ఇళ్లకు గ్రీన్‌సిగ్నల్..
ఇప్పటికే తునిలో జోరుగా ఇళ్ల నిర్మాణం
రాజమహేంద్రవరానికి రెండువేలకు పైగా ఇళ్లు మంజూరు

స్వప్నం త్వరలోనే నెరవేరే సూచనలు కనిపిస్తున్నాయి. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడేళ్లుగా పట్టణ ప్రాంత పేదలకు ఇళ్ల నిర్మాణం కలగానే మిగిలిపోయింది. పట్టణాల్లో ఒక్క ఇల్లు కూడా నిర్మాణం జరగలేదు. ఇటీవల గ్రామీణప్రాంతాల్లో ఎన్టీఆర్ హౌసింగ్, ఎన్టీఆర్ గ్రామీణ పేరుతో పెద్దఎత్తున ఇళ్లు నిర్మిస్తున్నా పట్టణాల్లో ఆ సందడి లేదు. సొంత స్థలమున్నా ఇల్లు కట్టుకునే ఆర్థిక స్తోమతలేక పెంకుటిల్లు, రేకులషెడ్లలోనే కాలం గడుపుతూ వచ్చారు. ఇలాంటివారికి బీఎల్‌సీ పథకం ఒకవరంగా మారబోతోంది. ఇప్పటికే ఈపథకంలో తుని మున్సిపాల్టీలో ఇళ్ల నిర్మాణం పెద్దఎత్తున జరుగుతోంది. 2016-17 ఆర్థిక సంవత్సరానికి మొత్తం ఐదువేల ఇళ్లు ఇక్కడ మంజూరయ్యాయి. తర్వాత దాన్ని 3వేల ఇళ్లకు తగ్గించినట్టు తెలిసింది. ప్రస్తుతం తునిలో ఈ ఇళ్ల నిర్మాణం సాగుతోంది.



రాజమహేంద్రవరంలోని హౌసింగ్ కార్యాలయం

జిల్లాకు 10 వేలకు పైగా ఇళ్లు మంజూరు...

బీఎల్‌సీ పథకంలో 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మన జిల్లాకు 10,078 ఇళ్లు మంజూరైనట్టు హౌసింగ్ అధికార వర్గాల సమాచారం. ఇందులో రాజమహేంద్రవరం సిటీకి 2వేల186 ఇళ్లు మంజూరయ్యాయి. ఏలేశ్వరానికి 2వేల145, మండపేటకు 1,050, ముమ్మిడివరానికి 2వేల114, గొల్లప్రోలుకు 875, పెద్దాపురానికి 773, సామర్లకోటకు 935 ఇళ్లు మంజూరు చేశారు. ఇలా అర్బన్‌లో పట్టణ పేదలకోసం భారీ సంఖ్యలో ఇళ్ల నిర్మాణానికి రంగం సిద్ధమవుతోంది. ఇప్పటికే ఈ పథకానికి కేంద్రం నుంచి గ్రీన్‌సిగ్నల్ రావడంతో రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ఈ పథకాన్ని వేగవంతం చేసే అవకాశాలున్నాయి. నెలరోజుల్లోనే దీనికి సంబంధించి ప్రభుత్వ ఆదేశాలు రావచ్చని అధికారులు చెబుతున్నారు.

యూనిట్ విలువ రూ.3.50 లక్షలు...

బీఎల్‌సీ పథకంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం లబ్ధిదారుడే సొంతంగా ఇల్లు నిర్మించుకోవచ్చు. ఇంటి యూనిట్ కాస్ట్ రూ.3.50లక్షలుగా ఉంటుంది. ఇందులో సబ్సిడీయే రూ.2.50లక్షలు కావడంతో పేదలకు ఎంతో ఆర్థిక వెసులుబాటు కల్పించినట్లవుతుంది. ఈ పథకంలో ఇల్లు నిర్మించే లబ్ధిదారుడికి కేంద్రం రూ.లక్షన్నర, రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష సబ్సిడీగా భరిస్తాయి. రూ.25 వేలు లబ్ధిదారుడి కంట్రిబ్యూషన్, మిగిలిన రూ.75వేలు బ్యాంకు రుణంగా మంజూరు చేస్తారు. దీంతో ఈ ఇళ్లకు మంచి డిమాండ్ ఉంటుందని భావిస్తున్నారు. ఇల్లు కట్టుకోవాలనే కోరిక ఉన్న సొంత స్థలం కలిగిన పట్టణ పేదలు వెంటనే తమకు దరఖాస్తులు అందజేయాలని హౌసింగ్ అధికారులు కోరుతున్నారు.

నేటినుంచి ఎంఆర్ వ్యాక్సిన్

జిల్లావ్యాప్తంగా పట్టణాల్లో 870 బృందాల ఏర్పాటు

మండపేట: జిల్లాలో ఉన్న నగరపాలకసంస్థలు, మున్సిపాల్టీల్లో ఉన్న చిన్నారులకు రూబెల్లా వ్యాక్సిన్‌ను మంగళవారంనుంచి వేసేందుకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆయా పట్టణాలకు సంబంధించి అవసరమైన వ్యాక్సిన్‌ను సిద్ధం చేశారు. జిల్లాలోని రాజమహేంద్రవరం, కాకినాడ నగరపాలక సంస్థలతోపాటు మున్సిపాల్టీలు మండపేట, రామచంద్రపురం, అమలాపురం, పెద్దాపురం, పిఠాపురం, సామర్లకోట, తుని పరిధిలో ఈనెల 1,2,3,5, తేదీల్లో వైద్యఆరోగ్యశాఖ, స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో 9నెలల నుంచి 15 ఏళ్ల చిన్నారుల వరకు టీకాను వేయనున్నారు. తట్టు, పొంగు వంటి వ్యాధులనుంచి చిన్నారులను కాపాడేందుకు వ్యాధినిరోధక శక్తి పెంచేందుకు వ్యాక్సిన్ ఎంతగానో దోహదపడేలా ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ టీకాను రూపొందించింది. జిల్లాలో ఉన్న నగరపాలక సంస్థలైన కాకినాడ, రాజమహేంద్రవరంతోపాటు మిగిలిన మున్సిపాల్టీల్లో ఉన్న 3.9లక్షల మందికి వ్యాక్సిన్ వేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అందుకు అవసరమైన వైద్యఆరోగ్యసిబ్బంది నిస్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సహా




కారాన్ని తీసుకుంటున్నారు. జిల్లావ్యాప్తంగా రాజమహేంద్రవరంలో 290 బృందాలు, కాకినాడలో 230 బృందాలు, మున్సిపాల్టీల్లో 50 బృందాల చొప్పున నియమించామని జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి ఒకరు ఆంధ్రజ్యోతికి తెలిపారు. పట్టణంలో వార్డులవారీగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు ప్రత్యేకంగా నియమితులైన వైద్యుల పర్యవేక్షణలో టీకా వేస్తారు. తర్వాత విద్యార్థులకు వైద్యఆరోగ్యశాఖ ద్వారా ధ్రువీకరణపత్రాన్ని కూడా అందిస్తారు. ఎవరైనా వ్యాక్సిన్ టీకా వేయించుకోని పిల్లలు మిగిలిపోతే వారికి ప్రభుత్వాసుపత్రుల్లో ఈనెల 1 నుంచి మొదలుకుని సెప్టెంబరు 8వరకు ఆయా సెంటర్లలో వ్యాక్సిన్‌ను వేస్తారని వైద్యులు తెలిపారు. వ్యాక్సిన్‌ను ఎంపిక చేసిన ప్రదేశాలు పాఠశాలలు, గుర్తించి ప్రదేశాల్లో మాత్రమే టీకాను వేస్తారు.

పాఠశాలలకు సర్కారు గుడ్లు

● వారానికి మూడు చొప్పున చేరవేత
● ఎండీఎం స్టాంపుతో గుర్తింపు ● నేడు ప్రారంభం

తొండంగి రూరల్/బిక్కవోలు: పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం అందించే లక్ష్యంతో పాఠశాలలకు నేరుగా గుడ్లు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. నేటినుంచి ఈ పథకం అమలులోకి రానుంది. ఈ నేపథ్యంలో ఒకరోజు ముందుగానే పాఠశాలలకు వారానికి అవసరమైన గుడ్లను చేరవేశారు. పాఠశాల రోలను అనుసరించి వారానికి మూడుగుడ్ల చొప్పున లెక్కించి నెలలో నాలుగువారాలకు వారానికి ఒక రంగు చొప్పున గుడ్లపై ఎండీఎం స్టాంపు వేసి ఇవ్వనున్నట్లు అధికారులు ఇప్పటికే ప్రకటించారు. తొలివారం పసుపు రంగుతో కూడి రెండ్‌స్టాంపు గుడ్లపై బాగా న వేశారు. అంగన్వాడీ కేంద్రాలకు కూడా గుడ్ల సరఫరా జరుగుతుండడంతో ఐసీడీఎస్, ఎండీఎం రెండు పేర్లు కలసి ఒక స్టాంపుతో ముద్ర వేసిన గుడ్లను సరఫరా చేశారు. మొదటివారం పసుపురంగు, రెండో వారం ఆకుపచ్చ, మూడో వారం నీలం, నాలుగో వారం ఎరుపు, ఐదోవారం గోధుమ రంగుతో గుడ్లు సరఫరా చేయనున్నారు. మొదటినెల రోల ప్రకారం గుడ్లు సరఫరా చేసి తర్వాత ఇండెంట్ ప్రకారం సరఫరా చేయనున్నారు. ప్రధానోపాధ్యాయుడు దీనికోసం ప్రత్యేకంగా రికార్డు నిర్వహించి వచ్చి న, ఉపయోగించిన, మిగిలిన గుడ్ల వివరాలు నమోదు చేయాల్సి ఉంది. ఇక్కడ కుకింగ్ ఏజెన్సీలకు కోడి గుడ్డ నిమిత్తం ప్రభుత్వం ఇస్తున్న సొమ్ము రూ.2.35 తగ్గించి బిల్లు



చేయాల్సి ఉంది. అంటే ఆగస్టు ఒకటి నుంచి ప్రాథమిక పాఠశాలలు రూ.4.13, యూపీ ఉన్నత పాఠశాలలు రూ.6.18 చొప్పున ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీలకు ఎండీఎం నిమిత్తం చెల్లించనున్నారు. గుడ్ల కొనుగోలుకు అప్పులు చేయాల్సి వచ్చేదని, ప్రభుత్వం నేరుగా సరఫరా చేయడం వల్ల కొంత ఇబ్బంది తప్పుతుందని పలువురు ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీ సభ్యులు చెప్తున్నారు.

సామర్లకోట: పూర్వ ప్రాథమిక విద్యనందించే అంగన్‌వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేయనున్నారు. మాతాశిశు మరణాలను నిరోధించేందుకు, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యను బోధించేందుకు స్త్రీ శిశు సమగ్ర అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేసింది. నేటినుంచి చిన్నారులకు బాలామృతంతో పంపిణీతోపాటు

అంగన్‌వాడీ కేంద్రాల్లో సరికొత్త పథకాలు

నేటినుంచి బాలామృతం, అన్నామృతహస్తం పంపిణీకి సన్నాహాలు

టేక్‌హోమ్ రేషన్ లబ్ధిదారులకు అన్నామృతహస్తం పేరిట అదికపోషకాలున్న భోజనాన్ని అందించేందుకు అన్ని సన్నాహాలు ప్రారంభించారు. గర్భిణులకు, బాలింతలకు రోజుకు 200 ఎమ్‌ఎల్ పాలను అందించనున్నారు. ఇప్పటికే టెట్రా ప్యాకెట్లలో లీటర్‌సైజు పాలప్యాకెట్లు అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు చేరాయి. దీంతో నెలకు 25 రోజుల చొప్పున అన్నమృతహస్తంతోపాటు పాలను పంపిణీ చేయనున్నారు. ఆరు నెలల వయస్సు నుంచి మూడేళ్ల వయస్సు వున్న చిన్నారులకు అందించనున్న బాలామృతంలో గోధుమలు, వేరుశనగగింజల పొడి, పాల పొడి, చక్కెర, నూనెతో కూడిన సెరిలాక్ తరహాలో 2.5 కిలోల మిశ్రమ ప్యాకెట్‌ను పంపిణీ చేయనున్నారు. అర్బన్ అంగన్‌వాడీ కేంద్రాల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యుకేజీ బోధన తరగతుల నిర్వహణకు ప్రీ స్కూల్ కేంద్రాల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు.

గిరిజన విద్యార్థుల ఆరోగ్యమే లక్ష్యంగా సరికొత్త పథకం

నేటినుంచి అమలు

చింతూరు: గిరిజన విద్యార్థుల ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం సరికొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం ద్వారా 565 ఆశ్రమ, గురుకుల పాఠశాలల్లో ఆరోగ్య సేవలందించనుంది. పథక నిర్వహణ బాధ్యతలను న్యూనెట్ క్యూబ్ టెక్నాలజీస్ అనే సంస్థకు ప్రభుత్వం అప్పగించింది. ఇందులోభాగంగా ప్రతి ఆశ్రమ పాఠశాలలో ఒక ఏఎన్‌ఎంను నియమించింది. ఇందుకుగాను ఏఎన్‌ఎం, జీఎన్‌ఎం శిక్షణ పొందిన గిరిజన నిరుద్యోగ మహిళలను నియమించారు. మెరిట్ ఆధారంగా నియమించిన వీరికి నెలకు రూ.5వేల గౌరవ వేతనం చెల్లిస్తారు. వీరంతా నియమిత ఆశ్రమ పాఠశాలల్లోనే ఉంటూ విద్యార్థులకు ఆరోగ్య సేవలందించాల్సి ఉంటుంది. ఆశ్రమ పాఠశాలల్లో మలేరియా మరణాలు, పౌష్టికాహారం లోపంతో విద్యార్థులు బాధపడడం వంటి సమస్యలకు పరిష్కారంగా వీరిని నియమించారు. ఐటీడీఏ పరిధిలో సంస్థ ద్వారా నియమితులైన కో-ఆర్డినేటర్, రీజనల్ కో-ఆర్డినేటర్లు ఏఎన్‌ఎం, జీఎన్‌ఎంల నుంచి నిత్య సమాచారం తీసుకుంటారు. ఈక్రమంలో ఏఎన్‌ఎం, జీఎన్‌ఎంలకు ట్యాబ్‌లను(స్వస్థ్ మొబైలు యాప్) అందించారు. ఆఫ్‌లైన్ ద్వారా ఈహెల్త్‌వలంటీర్లు విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు కో-ఆర్డినేటరు, రీజనల్ కో-ఆర్డినేటర్లకు సమాచారం అందిస్తుంటారు. అదే సమాచారం ఐటీడీఏల పరిధిలోని డిప్యూటీ డీఎంఅండ్ హెచ్‌ఓలకు సమాచారం అందుతుంది.

● ఆరోగ్యానికి ఆరు సూత్రాలు..

గిరిజన ఆరోగ్య పథకం ద్వారా ప్రధానంగా ఆరు సూత్రాలు ప్రవేశపెట్టారు. వీటిలో నిత్యం విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను పరిశీలించడం, వ్యాధి బారిన పడిన విద్యార్థులకు అందిస్తున్న చికిత్సను పర్యవేక్షించడం, విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం, వ్యాధిబారిన పడిన విద్యార్థులకు అందించే ఆహార పర్యవేక్షణ, మరింత మెరుగైన చికిత్స అందించాల్సి ఉంటే ఆ దిశగా చర్యలు చేపట్టడం, పాఠశాలల్లో పారిశుధ్యం చర్యలు ఎప్పటికప్పుడు చేపట్టడం లాంటి కార్యక్రమాలు పొందుపర్చారు. సంస్థ ప్రతినిధులు ఐటీడీఏ లేదా, జిల్లాస్థాయిలో ఉన్న అధికారులతో కలసి పనిచేస్తారు. ఆగస్టు 9 నుంచి ఎప్పటికప్పుడు www.adhivasiarogyam.com వెబ్‌సైట్‌లో వీక్షించే అవకాశం కల్పిస్తారు. పౌష్టికాహార లోపంతో బాధపడే విద్యార్థులు మెరుగుపడేంత వరకు పౌష్టికాహారం కూడా అందిస్తారు.

రోడ్ల పనులు వేగవంతం చేయాలి

కలెక్టర్ కార్తికేయ మిశ్రా

కలెక్టరేట్: జిల్లాలో 216 జాతీయ రహదారి, ఏడీబీ రోడ్ల విస్తరణ కింద చేపట్టిన పనులను త్వరితగతిన నిర్వహించి సత్వరం వినియోగంలోకి తేవాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కోర్టుహాలులో కలెక్టర్ ఆర్అండ్‌బీ, ఎన్‌హెచ్, ఎయిర్‌పోర్ట్ అధికారులతో సమావేశం నిర్వహించి ఆయా శాఖల ద్వారా చేపట్టిన రహదార్లకు భూసేకరణ, విస్తరణ పనుల పురోగతిని సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ 216 జాతీయ రహదారి విస్తరణలో ఒకటవ ప్యాకేజి కింద చేపట్టిన బైపాస్‌ల పనులను పూర్తిచేసి అప్పగించాలని ఆదేశిస్తూ, ఆయా స్ట్రెచ్‌ల అప్పగింతకు గడువు తేదీలను నిర్దేశించారు. ఏడీబీ రోడ్డు విస్తరణకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను ఈ నెలాఖరుకు పూర్తి చేసి భూమి అప్పగించాలని ఆర్డీవో, పెద్దాపురం, రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్‌లను, ఈ పనుల నిర్వహణకు ఏజెన్సీ ఖరారు చేయాలని ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. ఎయిర్‌పోర్ట్ పరివృత్తంగా ప్రజల సౌకర్యం కోసం 14 కిలోమీటర్ల నిడివి రోడ్డు అభివృద్ధి పనుల్లో 8 కిలోమీటర్ల వేర బౌండరీ డి.మార్కేషన్ పూర్తయిందని, మిగిలిన పనిని సత్వరం పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో జేసీ మల్లికార్జున, జేసీ-2 రాధాకృష్ణమూర్తి, రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ విజయరామరాజు, ఆర్అండ్‌బీ ఎస్ఈ సీఎస్ఎన్ మూర్తి, డీఆర్వో ఎం.జితేంద్ర, ఎన్‌హెచ్, ఎయిర్‌పోర్ట్ అధికారులు, ఆయా పనుల ఎగ్జిక్యూటింగ్ ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

కార్మిక చట్టాలు అమలుచేయాలి

కలెక్టరేట్: చంద్రన్న సంచార చికిత్స వాహనాల్లో పని చేస్తున్న సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. 104 కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో దీన్ని చేపట్టారు. యూనియన్ గౌరవాధ్యక్షుడు ఎం.వేణుగోపాల్, అధ్యక్షుడు ఎం.త్రిమూర్తులు ఆధ్వర్యంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు. కార్మిక చట్టాలు అమలు చేయాలని, అన్ని క్యాడర్ల ఉద్యోగులకు సర్వీస్ వెయిటేజ్ ఇచ్చి ప్రాధాన్యత కల్పించాలన్నారు. ధర్నాకు మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ రమణ మద్దతు తెలిపారు.

ఆర్థికమంత్రి యనమలతో కలెక్టర్ భేటీ

జిల్లాలో ఎస్ఈజెడ్ భూములు పరిరక్షించాలి

కాకినాడ సిటీ: జిల్లాలోని ఎస్ఈజెడ్ భూములలో ఇకపై ఏ విధమైన కేటాయింపులు జరపకుండా వాటిని పరిరక్షించాలని ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు కలెక్టర్ కార్తికేయమిశ్రాకు సూచించారు. జిల్లాలో అమలు జరుగుతున్న పలు ప్రాజెక్టులపై చర్చించేందుకు కలెక్టర్ కార్తికేయ మిశ్రా, ఆర్థిక మంత్రితో తిమ్మాపురంలో మంత్రి క్యాంపు కార్యాలయంలో సోమవారం భేటీ అయ్యారు. మంత్రి ఎస్ఈజెడ్ భూములపై చేపట్టవలసిన చర్యలను కలెక్టర్‌కు సూచిస్తూ ఈ భూముల్లో దివీస్ కంపెనీ ఇచ్చిన భూముల వివాదం కోర్టు పరిధిలో ఉన్నందున వీటిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజానగరం నుంచి పోర్టు వరకు రెండు విడతలుగా చేపట్టనున్న ఏడీబీ రోడ్డు పనులకు లే అవుట్ రూపొందించాలని మంత్రి సూచించారు. ఏడీబీ రుణ సహాయంతో చేపట్టనున్న విశాఖపట్నం-కాకినాడ కోస్తా రహదారిపై కూడా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్‌కు మంత్రి సూచించారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, పిఠాపురం ఎమ్మెల్యే ఎస్‌వీఎస్ఎన్ వర్మ, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి తదితరులు మంత్రిని కలిసి ఆయా నియోజకవర్గాల అభివృద్ధిపై చర్చించారు.



మత్స్యసంపద ద్వారా రూ.33వేల కోట్ల ఆదాయం

మంత్రి కళా వెంకట్రావు

ఐ.పోలవరం: మత్స్యసంపద ఉత్పత్తుల ద్వారా రాష్ట్రంలో ఏడాదికి రూ.33వేల కోట్ల ఆదాయం వస్తుందని మంత్రి కిమిడి కళావెంకట్రావు తెలిపారు. ఐ.పోలవరం మండలం మురమళ్ల లో ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు స్వగృహంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. చేపలు, రొయ్యలసాగుకు సంబంధించి ప్రభుత్వం విద్యుత్ పరంగా పలు రాయితీలు అమలుచేస్తున్నదన్నారు. ఉభయగోదావరి, కృష్ణా జిల్లాల్లో చేపలు, రొయ్యల సాగు ఎక్కువగా చేపడుతున్నట్టు మంత్రి ప్రస్తావించారు. అనంతపురం జిల్లాలో త్వరలో కార్ల ఫ్యాక్టరీ ఏర్పాటుకు సంబంధిత కంపెనీ ముందుకొచ్చిందన్నారు. ప్రభుత్వం క్రమబద్ధీకరణతో ముందుకు సాగడం వలనే 10.5 వృద్ధి రేటుతో ఏపీ దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, ఎంపీపీ ఇందుకూరి పద్మ, జడ్పీటీసీలు పేరాబత్తుల రాజశేఖర్, నాగిడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చికిత్సపొందుతూ వ్యక్తి మృతి

ఐ.పోలవరం: ఇంటి అరుగుమీద నుంచి జారిపడి తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్సపొందుతూ మృతిచెందినట్టు ఎస్ఐ టి.క్రాంతికుమార్ తెలిపారు. భైరవపాలెం గ్రామానికి చెందిన దోమ ఆంజనేయులు(42) ఈ నెల 24న ఇంటి అరుగుమీద నుంచి పడి తీవ్రంగా గాయపడ్డాడు. కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్సపొందుతూ సోమవారం మృతిచెందినట్టు ఎస్ఐ క్రాంతికుమార్ తెలిపారు.

ఎమ్మార్ టీకాను వినియోగించుకోవాలి

చింతూరు ఐటీడీఏ పీవో చిన్నబాబు



చింతూరు: తట్టు, రుబెల్లా టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని చింతూరు ఐటీడీఏ పీవో చిన్నబాబు అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఎమ్మార్ టీకా ఆవశ్యకతను వివరించారు. మీజిల్స్(తట్టు) రుబెల్లా నుంచి ప్రజలను కాపాడేందుకు ప్రభుత్వం టీకా కార్యక్రమాన్ని అమ లు చేస్తోందని పీవో అన్నారు. తొమ్మిది నెలల నుంచి 15ఏళ్ల లోపు వయస్సున్న ప్రతి చిన్నారికి ఈ టీకాను వేయించాలన్నారు. చిన్నారుల కు టీకా వేయించేందుకు ఇప్పటికే తల్లిదండ్రులకు అవగాహన కల్పించామన్నారు. చింతూరు ఐటీడీఏ పరిధిలో 34,983 మంది చిన్నారుల లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పీవో తెలిపారు. వీరిలో 20,910మంది పాఠశాలల్లో చదువుతున్నారని, 14,073మంది బడి బయట ఉన్నార న్నారు. ఆగస్టు ఒకటి నుంచి సెప్టెం బరు 8వరకు జరిగే ఈ కార్యక్రమం లో 515మంది సిబ్బంది విధులు నిర్వర్తించనున్నట్లు పీవో చెప్పారు. వీరిలో ఏఎన్ఎంలు, ఆశాలు, అంగ న్‌X వాడీలు, సూపర్‌వైజర్లు ఉన్నార న్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, టీకా బృందాలకు సహకరించాలని పీవో కోరారు. టీకా వేసిన ప్రతి చిన్నారి పేరున టీకా ధ్రువపత్రాన్ని అందిస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌వో పుల్లయ్య పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి

- రంపచోడవరం నియోజకవర్గంలో విద్యా సంస్థల బంద్ విజయవంతం
- విద్యార్థులు, విద్యార్థి సంఘాల రాస్తారోకో,ర్యాలీ


విఆర్‌పురంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ, ఏజన్సీ యువజన సంఘం, విద్యార్థులు


మోతుగూడెంలో జరిగిన సమావేశంలో మాట్లాడుత్ను ఎస్ఎఫ్ఐ నాయకులు



చింతూరు సెంటరులో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలి చేస్తున్న విద్యార్థులు

వరరామచంద్రాపురం: ఎస్ఎఫ్ఐ, ఏజన్సీ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన విద్యార్థుల సంస్థల బంద్ విజయవంతమైంది. మండల కేంద్రమైన విఆర్‌పురం నుంచి రేఖపల్లి వరకు ర్యాలీ నిర్వహించారు. అనం తరం రేఖపల్లి జంక్షన్‌లో రాస్తారోకో నిర్వ హించారు. అనంతరం జరిగిన సభలో ఎస్ ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.పవన్ మాట్లాడు తూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం 15 రోజులు నిరాహార దీక్షలు చేసి, ఐటీడీఏ ముట్టడి కార్యక్రమం చేపట్టినా విద్యార్థుల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. గిరిజన విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందన్నారు. ఏ పాఠశాలలో చూ సినా సమస్యలే? ఉపాధ్యాయులు పూర్తిస్థా యిలో లేరు, పాఠ్య పుస్తకాలు అందలేదని ఆయన మండి పడ్డారు. అనంతరం మండల కార్యదర్శి సీహెచ్ పవన్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా అధ్యాపకులను నియమించలేదన్నారు. భాషా వాలంటీరను తొలగించాలన్నారు. నాణ్యతలేని చదువులతో ప్రైవేటు విద్యా సంస్థలతో పోటీ పడమనడం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎమ్ అరుణ్, ఆర్ గంగ రాజు, ఎమ్ లక్ష్మి, పి.రమణ, జి.శారద, కెజిబివి జడ్పీ హైస్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

మోతుగూడెం: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. సోమవారం మోతుగూడెంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఏజెన్సీ మండలాల్లో చాలా ప్రభుత్వ పాఠశాలలు కళాశాలల్లో అధ్యాపకులు లేరని, పలు పాఠశాలల్లో కనీస వసతులు లేవని, ఆశ్రమ పాఠశాలలు సంక్షేమ పాఠశాల్లో వసతులు సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని తెలిపారు. అలాగే హాస్టళ్లలో చదివే విద్యార్థులకు వైద్య పరంగా నియమించాల్సిన సిబ్బంది లేకపోవడంతో చాలా ప్రాంతాల్లో జ్వరాలు ఇతర సమస్యలతో విద్యార్థులు కష్టాలు పడుతున్నా పట్టించుకోవడంలేదని అన్నారు. ఇప్పటకైనా అధికారులు స్పందించి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు. కార్యక్రమంలో పలువురు ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

చింతూరు: నాణ్యమైన విద్య అందించాలని, విద్యారంగంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలంటూ సోమవారం చింతూరులో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ డివిజను అధ్యక్షుడు వేక రాజకుమార్ మాట్లాడారు. మన్యంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడంలేదన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో మౌలిక వసతులు లేవన్నారు. వీటి వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో లేకపోవడంతో నాణ్యమైన విద్య అందకుండా పోతోందన్నారు. గిరిజన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయుకులు సమ్మయ్య, రాజేష్, ప్రేమలత, భవాని, మౌనిక, భద్రయ్య, కోటి తదితరులు పాల్గొన్నారు.

కొండపోడు ఆదివాసీల జన్మహక్కు

- కొండపోడు పట్టాల కోసం ఐటీడీఏను ముట్టడించిన గిరిజనులు
- ఆకిమ్స్ ఆధ్వర్యంలో ప్రాజెక్టు అధికారిని ఘెరావ్ చేసిన వైనం



ఐటీడీఏను ముట్టడించిన గిరిజనులు

రంపచోడవరం: మన్యంలో గిరిజనులు సాగు చేసుకుంటున్న కొండపోడు భూములకు పట్టాలను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ భారీ సంఖ్యలో గిరిజనులు రంపచోడవరం ఐటీడీఏను ముట్టడించారు. అఖిల భారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆందోళనలో గిరిజనులు ప్రాజెక్టు అధికారి దినేష్ కుమార్‌ను కూడా ఘెరావ్ చేశారు. కొండపోడు భూములపై అటవీ అధికారుల పెత్తనాన్ని, గిరిజనుల నిర్బంధాన్ని తక్షణం నిలిపేయాలని వారు డిమాండ్ చేశారు. ఆదివాసీలపై అక్రమ కేసులను బనాయిస్తున్నారని వారు పేర్కొన్నారు. న్యూ డెమోక్రసీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పి.టాన్యా మాట్లాడుతూ కొండపోడు ఆదివాసీల జన్మహక్కన్నారు. 30నుంచి 35 సంవత్సరాలుగా ఆదివాసీలు కొండపోడు సాగుచేస్తున్నారన్నారు. సంప్రదాయ పంటలను పండించుకోవడం ద్వారా కొండపోడు గిరిజనులకు జీవనాధారంగా మారిందని అన్నారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి వినతి పత్రాన్ని అందచేశారు. కార్యక్రమంలో నాయకులు కె.బాలుదొర, పి.మాదవరెడ్డి, పల్లాల అశోక్, ఐ.రమణ, కె.బాలురెడ్డి, పి.లచ్చిరెడ్డి, పి.అనసూయ, కె.సుగ్గిరెడ్డి, పి.ఆదిలక్ష్మి, కాంతమ్మ, మురళి పాల్గొన్నారు.

'విద్యార్థినులకు నాణ్యమైన విద్య'


పరీక్షలను పరిశీస్తున్న ఎంఈవో బాలరాజు

ఎటపాక: ఎటపాకలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని ఎంఈవో నీలిబాలరాజు సోమవారం విజిట్ చేశారు. విద్యార్థినులకు నిర్వహిస్తున్న ఎఫ్ఏ1 (ఫస్టు యూనిట్ టెస్టు) పరీక్షలను పరిశీలించారు. ఉపాధ్యాయుల బోధనా తీరుని పరిశీంచారు. విద్యార్థినుల సృజనాత్మకతను బట్టి నాణ్యమైన రీతిలో బోధించాలని సూచించారు. ఉపాధ్యాయలు హాజరు రిజిష్టర్ తనిఖీ చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలోని న్యూట్రీ గార్డెన్ పరిశీంచారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తట్టు, రుబెల్లా వ్యాధులను తరిమికొట్టాలి


తట్టు, రుబిల్లా వ్యాధులపై అవగాహన ర్యాలీ

డొంకరాయి: 9నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తట్టు, రుబిల్లా టీకాలను తప్పని సరిగా ఇప్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనే ఉన్నదని మంగంపాడు పిహెచ్‌సీ వైద్యులు శేషగిరిబాబు, వంశీకృష్ణ అన్నారు. సోమవారం డొంకరాయిలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి తట్టు, రుబిల్లా వ్యాధుల గురించి వివరించారు. తట్టు వ్యాధి చిన్నపిల్లలకు సోకే ప్రాణాంతక వ్యాధి అని దీనివల్ల న్యూమోనియా, విరేచనాలు, మెదడువాపు వ్యాధికి గురై చిన్నారులు మృత్యువాత పడతారని అన్నారు. రుబిల్లావ్యాధి గర్భిణీలకు సోకుతుందని దీని కారణంగా పుట్టబోయో బిడ్డకు కంటి, వినికిడి లోపాలతోపాటు మెదడు, గుండె సంబంధిత వ్యాధులు సోకుతాయని ఒక్కో సందర్భంలో గర్భస్రావం, మృతశిశువు జన్మించడం వంటివి జరుగుతాయని తెలిపారు. వీటిని నివారించడానికి టీకాలు వేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పిహెచ్‌సి సిబ్బంది సూరిబాబు, మల్లిరాజు, సత్యవేణి, వాహినీ, జడ్పీ హైస్కూల్ హెచ్ఎం శ్యామ్‌సన్ తోపాటు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

మీజిల్స్- రూబెల్ల వాక్సిన్‌పై విద్యార్థుల ర్యాలీ

కూనవరం: కూనవరం మండలంలో ఆగస్టు 1నుంచి ప్రారంభించే మీజీల్స్- రూబెల్లా వాక్సిన్‌పై సోమవారం కూటూరు పీహెచX సీ ఆధ్వర్యంలో కూనవరంలో విద్యార్థులు ప్రచార ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా కూటూరు వైద్యాధికారి రాహుల్ మాట్లాడుతూ మండలంలోని ప్రైవేటు పాఠశాలలతో పాటు జడ్పీ హైస్కూల్స్, ఆశ్రమ పాఠశాలలు ఏపీఆర్ఎస్, కస్తూర్బా, అంగన్‌వాడి కేంద్రాల్లో ఈ వాక్సిన్లను 9నెలల నుంచి 15ఏళ్ల వయసు లోపు వారికి వేయించాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ లక్ష్మీకుమారి, హెల్త్ సూపర్‌వైజర్ డి. శ్రీనివాస్, హైస్కూల్ హెచ్ఎం ఎం. చంద్రయ్య, వైద్య సిబ్బంది ఎన్ లక్ష్మీ, అంజిబాబు, అర్జున్, సుందరయ్య, రామకృష్ణ, కారం దూలయ్య, మహేశ్వరి, మంగమ్మ, పద్మావతి, విజయ, భద్రావతి, పద్మ, శశికళ, లక్ష్మీ, సీతమ్మ, వనజాకుమారి, రాధ, అరుణ, లలిత పాల్గొన్నారు.



కలుషిత నీరే అక్కడి ప్రజలకు తాగునీరు

● రోగాలతో కొండరెడ్ల అవస్థలు ● చాపరాయి లాంటి సంఘటనలు అనేకం ● అయినా పట్టించుకోని అధికారులు

కూనవరం: వాగుల్లో వంకల్లో లభించే కలుషిత నీరు త్రాగి అమాయక ప్రజలు మృత్యువాత పడుతున్నా అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. నష్టం జరిగినప్పుడు హడావుడి చేయడం తప్ప ముందు జాగ్రత్తలు తీసుకుంటున్న దాఖలాలు కనబడడంలేదు. ఇలా నిర్లక్ష్యంగా ఉండం మూలంగానే చాపరాయిలో కలుషితమైన నీరు తాగి చాలా మంది ప్రజలు మరణించారు. ఆ ఒక్క గ్రామమే కాదు. అలాంటి నీరు దొరకని గ్రామాలు జిల్లాలో చాలా ఉన్నాయి. ఎత్తైన కొండల మీద నివశించే కొండరెడ్ల గ్రామాల్లో నిత్యం ఇలాంటి దృశ్యాలు ఏడాది పొడవునా కనిస్తున్నాయి. అక్కడున్న కొండరెడ్లు వాగుల్లోని కలుషిత నీటిని త్రాగుతూ వివిధ వ్యాధులతో మంచానపడుతున్నారు. ఏళ్ల నాటి నుంచి స్వచ్ఛమైన నీటికి దూరంగా ఉంటున్నా అధికారులు మాత్రం కనికరించడంలేదు. విలీన మండలాలోని కొండరెడ్ల గ్రామాలకు పైపులైన్ల ద్వారా త్రాగు నీటిని అందిస్తామని రెండేళ్ల నుంచి అధికారులు హామీలు ఇస్తున్నా నేటికీ ఆచరణకు నోచుకోలేదు. దీంతో కలుషిత నీటిని త్రాగుతూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.



వాగుల్లోని చెలమల్లో దొరికే కలుషిత నీరు

వాగులు చెలమలు నీరే దిక్కు

కూనవరం మండలంలో ఎత్తైన గుట్టలపై నివశించే కొండరెడ్లకు తాగునీటి కష్టాలు తప్పవు. వాగుల్లో నీరు, ఎండిపోవడం చెలమల్లో నీరు ఇంకిపోతుండడంతో అక్కడి ప్రజలు తాగునీటి కోసం పడే ఇబ్బందులు ఇంతింతకావు, ఊరికి సమీపంలో ఉండే వాగుల్లోని నీటితో పాటు ఊట నీరు, పెద్దపెద్ద బండల మధ్య ఊరే నీటిని పట్టుకొని వాడుకుంటారు. ఈ ప్రాంతాల్లో నీటిని కాపాడడం కోసం నీటి గుంటల చుట్టూ రక్షణగా కంచె ఏర్పాటు చేసుకుంటారు. అడవి జంతువులు వస్తే నీటిని పాడు చేస్తాయని ఆలోచనతో ఈ విధంగా కంచెలను నీటి గుంటల చుట్టూ ఏర్పాటు చేస్తారు. అలాగే అక్కడక్కడ ఉండే ఊట గుంటల్లోని నీరు కలుషితంగా ఉన్నప్పటికీ ఈ నీటిని కూడా చాలా భద్రంగా సేకరించి వాటినే తాగునీటిగా వాడుకుంటారు. ఈ విధమైన కలుషిత నీటిని తాగుతూ రోగాల బారినపడుతున్నా తప్పని పరిస్థితుల్లో ఈ నీటిని వాడడం మినహా మార్గం లేదు. ఈ కలుషిత నీటిని కాచి ఒడబోసి త్రాగితే కొంత మేలు ఉంటుందనే విషయం కూడా వీరికి తెలియదు. నీటి కోసం ఇన్ని కష్టాలు పడుతున్నా అధికారులు మాత్రం ఈ చిన్న సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విషయం కూడా కొండరెడ్ల ప్రజలు చెప్పలేని అమాయకత్వంలో ఉండడంతో వీరి బాధలను ఎవరూ గుర్తించలేరు.



రాళ్ల మధ్య నుంచి కొద్దిగా వస్తున్న నీటిని పట్టుకుంటున్న బాలుడు



రాళ్ల మధ్య ఊరుతున్న నీటిగుంట చుట్టూ కట్టిన కంచె

తాగునీటి కోసం ఇబ్బందులు

కూనవరం మండలంలోని కొండరెడ్లు వేసవికాంలోల త్రాగు నీటికి ఇబ్బందులు పడుతున్న గ్రామాల్లో పది వరకు ఉన్నాయి. వాటిలో కారుమానుకొండ, తోటమామిడిగొంది, గబ్బిలాలగొంది, కోపిరిమెట్ట, పులుసుమామిడిగొంది. వెలుగులగొంది, కళింగమిద్దే, చింతగండి, కిందిపాకల గ్రామాలు ఉన్నాయి. ఇవే కాక చింతూరు, వరరామచంద్రాపురం మండలాల్లో కూడా కొన్ని కొండరెడ్ల గ్రామాలు గుట్టలపై ఉండి ఇలా తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు.

నేటి నుంచి మజిల్స్-రూబెల్లాటీకా

వరరామచంద్రాపురం: నేటి నుంచి విఆర్‌పురం మండలం రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో మీజిల్స్-రూబెల్లా టీకా కార్యక్రమం నిర్వహిస్తున్నామని డాక్టర్ మాధవ్ తెలిపారు. ఈ కార్యక్రమం అగష్టు 1వ నుంచి సెప్టెంబర్ 8వరకు జరుగుతుందని ఆయన తెలిపారు. తొమ్మిది నెలల పిల్లల నుంచి 15 ఏళ్ల వయసు లోపు పిల్లలకు రుబెల్లా టీకాలు వేయవచ్చునన్నారు. మీజిల్స్(తట్టు) రూబెల్లా వ్యాధులను ఈ టీకాలతో అరికట్టవచ్చు. రేఖపల్లి పీహెచ్‌సీ పరిధిలోని 4,423 మంది పిల్లలకు ఈ టీకాను వేస్తామని అన్నారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ మాధవ్, డాక్టర్ సుబ్రమణ్యం, పీహెచX ఎన్ శాంతకుమారి, హెల్త్ సిబ్బంది నిర్వహిస్తారని అన్నారు.

'వీఆర్వోల మండల కమిటీలు రద్దు'

ఎటపాక: ఎటపాక, చింతూరు, కూనవరం మండలాల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం వీఆర్వోల మండల కమిటీలను రద్దు చేస్తున్నట్లు ఆ సంఘం డివిజన్ కన్వీనర్ పండా రామకృష్ణ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మూడు మండలాలకు ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు జిల్లా కమిటీ ఆదేశాలను పాటించకపోవడం, సంఘం బలోపేతానికి కృషి చేయపోవడం వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అలాగే సంఘం నాయకత్వ బాధ్యతలు మరిచి, సంఘం సభ్యునికి అన్యాయం జరిగితే అతని పక్షాన నిలవపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. త్వరలో ఎటపాక, రంపచోడవరం డివిజన్లు కలిపి చింతూరులో నిర్వహించే జిల్లా వీఆర్వోల సంఘం నాయకుల సమావేశంలో ఈ మూడు మండలాలకు నూతన మండల కమిటీలు ఎన్నుకుంటామన్నారు.

ఏపీ జెన్‌కో మోతుగూడెం

యూనియన్ అధ్యక్షుడిగా పి. కృష్ణయ్య



మోతుగూడెం: మోతుగూడెం ఏపీ జెన్‌కో యూనియన్ అధ్యక్షుడిగా వై.సత్తిబాబు ఎన్నికయ్యారు. ఇబ్రహీంపట్నంలో జరిగిన ఏపీఈఈయూ(1104) రాష్ట్ర యూనియన్ ఎన్నికలో పి.కృష్ణయ్యను ఎన్నుకున్నారు. జెన్‌కో కార్యనిర్వాహణ అధ్యక్షుడిగా వై.సత్తిబాబు, కార్యదర్శిగా ఆర్.శ్రీనివాస్‌రావు ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక రాష్ట్ర కార్యవర్గ ఎన్నికల అధినాయకత్వం పి.చంద్రశేఖర్, స్టేట్ అధ్యక్షుడు ఎం.జగదీష్, కార్యనిర్వాహక అధ్యక్షుడు గణపతి, వైఎస్‌ఆర్‌కే, జీవీ శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

నిర్వాసితులకు న్యాయం చేయడంలో విఫలం

పోలవరం నిర్వాసితుల రాష్ట్ర అధ్యక్షుడు బాబూరావు



కూనవరంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ మిడియం బాబూరావు

కూనవరం: పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పోలవరం నిర్వాసితుల రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎంపీ మిడియం బాబూరావు విమర్శించారు. సోమవారం టేకులబోరులోని దళిత కాలనీలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు పనులు పారంభించి 12ఏళ్లు అవుతున్నా నేటికీ ముంపు మండలాల్లోని భూములు కోల్పోయే రైతులకు గానీ నిర్వాసిత కుటుంబాలకు గానీ న్యాయమైన పరిహారం ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. ప్రభుత్వం 2018నాటికి 13జిల్లాలకు పోలవరం ద్వారా సాగు నీరందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు గొప్పలు చెబుతున్నా ఆ దిశగా పురోగతి కనిపించడంలేదని అన్నారు. పోలవరం ప్రాజెక్టు మూలంగా ఎక్కువగా నష్టపోయే కూనవరం, చింతూరు, ఎటపాక, వరరామచంద్రాపురం మండలాల్లోని నిర్వాసిత రైతులకు, కుటుంబాలకు పరిహారం పూర్తిగా ఇచ్చిన సందర్భాలు కూడా లేవని అన్నారు. కొన్ని మండలాల్లో ఆర్‌ఆర్ ప్యాకేజీ అందిచడంలో జాప్యం జరుగుతోందని అన్నారు. పోలవరం నిర్వాసితులకు న్యాయమైన ప్యాకేజీ ఇప్పించేందుకు సీపీఎం పార్టీ ముందుండి పోరాటాలు చేస్తోందని ఈ క్రమంలోనే ఆగస్టు 1న చింతూరులో సీపీఎం ఆధ్వర్యంలో పోలవరం మహాసభను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభకు వేలదిగా నిర్వాసిత ప్రజలు హాజరవ్వాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి అరుణ్‌కుమార్, కూనవరం ఎంపీపీ కొమరం పెంటయ్య, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి మేకల నాగేశ్వరరావు, డివిజన్ నాయాకులు దాకిశేషావతారం, యర్రంశెట్టి శ్రీనివాస్, శ్యామల కృష్ణ, సూరం రాము పాల్గొన్నారు

ప్రభుత్వ కార్యాలయాల్లో

బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి దినేశ్ కుమార్

రంపచోడవరం: మన్యంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో బయోమెట్రిక్ హాజరు, ఈ-కార్యాలయం నిర్వహణ తప్పనిసరి అని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి దినేష్ కుమార్ అన్నారు. సోమవారం తన చాంబర్‌లో సెక్టోరల్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఉద్యానవన విభాగం ద్వారా గిరిజన రైతులకు పండ్లమొక్కల సరఫరాపై సమీక్షించారు. ఐసీడీఎస్ ద్వారా అంగన్‌వాడీ భవనాల మంజూరు, ప్రభుత్వ కార్యాలయాల్లో కంప్యూటర్ నెట్, బయోమెట్రిక్ విధానం అమలు పర్చాలని అన్నారు. ఈ-ఆఫీసు విధానాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును కూడా బయో మెట్రిక్‌తోనే పర్యవేక్షిస్తున్నామన్నారు. అంతకుముందు మీ కోసం ప్రజాసమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. 130 మంది అర్జీదారుల నుంచి అర్జీలను స్వీకరించారు. కార్యక్రమాలలో ఏజెన్సీ డిఇఓ ప్రసాద్, ఎపిఓ జనరల్ నాయుడు, గిరిజన సంక్షేమ ఈఈ నాగేశ్వరరావు, జీసీసీ డివిజనల్ మేనేజర్ జోగేశ్వరరావు పాల్గొన్నారు.



గిరిజనుల నుంచి వినతులు స్వీకరిస్తున్న పివో దినేశ్ కుమార్

'ఎంపీహెచ్‌ఎస్(ఎఫ్) సోమాంబ సేవలు మరులేనివి'

రాజవొమ్మంగి: మండలంలోని వివిధ గ్రామాల్లో సుదీర్ఘ సేవలందించిన ఎంపీహెచ్‌ఎస్(ఎఫ్) బొంతు సోమాంబ సేవలు మరులేనివని పలువురు వక్తలు పేర్కొన్నారు. పదవి విరమణ సందర్భంగా రాజవొమ్మంగి ప్రభుత్వాసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ బొంతు సోమాంబ 20ఏళ్లుగా జడ్డంగి, రాజవొమ్మంగి ప్రభుత్వాసుపత్రి పరిధిలోని వివిధ గ్రామాల్లో గిరిజనులకు సేవలదించడంలో ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దంతులూరి శివరామచంద్రరాజు, ఎంపీడీవో కేఆర్ విజయ, అడ్డతీగల జీసీసీ మేనేజర్ బి.సుబ్రహ్మణ్యం, బడదనాంపల్లి సర్పంచ్ గొల్లపూడి పెద్దిరాజు పాల్గొన్నారు.

కింది పోర్షన్‌లో టీవీ చూస్తుండగా..

పై పోర్షన్‌లో రూ.4.50 లక్షల బంగారు ఆభరణాల చోరీ

అమలాపురంరూరల్: కుటుంబసభ్యులు సాయంత్రం వేళ కింది పోర్షన్‌లో టీవీ చూస్తుండగా పై పోర్షన్‌లో దొంగలు పడి రూ.4.50 లక్షల విలువైన బంగారు, ఇతర ఆభరణాలను దోచుకుపోయారని సోమవారం తాలూకా ఎస్‌ఐ ఎం.గజేంద్రకుమార్ తెలిపారు. కామనగరువు పంచాయతీ పరిధిలోని చిట్టెమ్మచెరువులో మెయిన్ రోడ్డును ఆనుకుని సూదిరెడ్డి సునీతారెడ్డి కుటుంబం డూప్లెక్స్ బిల్డింగ్‌లో ఉంటోంది. సాయంత్రం 6.30 వరకు సునీతారెడ్డి టీవీ చూసి పైపోర్షన్‌లోకి వెళ్లిచూడగా ఓ బ్యాగ్‌లోని వస్త్రాలు చిందరవందరగా పడి ఉండడాన్ని గుర్తించింది. తానే వాటిని తీసి మర్చిపోయినట్టు భావించి యథావిధిగా బ్యాగ్‌ను సర్ది నిద్రకు ఉపక్రమించింది. ఆదివారం మధ్యాహ్నం బ్యాగ్‌ను చూడగా విలువైన బంగారు ఆభరణాలున్న మూట కనిపించకపోవడంతో అప్పుడు దొంగతనం జరిగినట్టు సునీతారెడ్డి గుర్తించింది. వెంటనే తాలూకా పోలీసులకు జరిగిన ఘటనపై ఫిర్యాదు చేసింది. బంగారు డైమండ్ మంగళసూత్రాలు, బంగారు లక్ష్మీకాసుల మాల, గోల్డ్ రెడ్‌రూబీ నెక్లెస్ ఇలా పలు రకాల బంగారు ఆభరణాలతోపాటు రూ.10వేలు, 8వేల సౌదీ రియాల్స్, ఐఫోన్-6 మోడల్ సెల్‌ఫోన్, బెహరైన్ దినార్లు, యూఎస్ డాలర్లు, అమెరికన్ ఎక్స్‌ప్రెస్ క్రెడిట్ కార్డు, సౌదీ అరేబియా రెసిడెన్సీ పర్మిట్ తదితర కార్డులను దోచుకుపోయాడు. వీటి విలువ రూ.4.50 లక్షలు ఉంటుందని సునీతారెడ్డి తెలిపింది. ఈమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు తాలూకా ఎస్‌ఐ గజేంద్రకుమార్ తెలిపారు. ఈ చోరీకి సంబంధించి పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సాయంత్రం వేళ ఇంట్లో అందరూ ఉండగానే పై పోర్షన్‌లో చోరీ జరిగిన తీరు తెలిసినవారి పనిగా భావిస్తున్నారు. ఆ దిశగానే పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఇంట్లో ఎన్నో బీరువాలు ఉన్నప్పటికీ నగలతో ఉన్న బ్యాగ్‌ను మాత్రమే తెరిచి బంగారు ఆభరణాలు అపహరించుకుపోవడంతో ఇంటి దొంగల పనై ఉండవచ్చునన్న కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పాము కాటుతో గిరిజన మహిళ మృతి

రాజవొమ్మంగి: మండలంలోని పాత వెలగలపాలేనికి చెందిన గిరిజన మహిళ పొడుగు లక్ష్మి(35) సోమవారం పాము కాటుతో మృతి చెందింది. ఆమెకు జగ్గంపేట మండలం పట్టం భావరానికి చెందిన రాంబాబుతో వివాహమైంది. దేవి(8), వేణు(6) పిల్లలు ఉన్నారు. వ్యవసాయం నిమిత్తం మండలంలోని చెరుకుంపాలెం పంచాయతీ పాత వెలగలపాలెం వచ్చారు. నేలపై నిద్రించి ఉండగా లక్ష్మిని పాము కాటువేసింది. స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లారు మెరుగైన వైద్యం కోసం కాకినాడ జీజీహెచX కు తరలిస్తుండగా మార్గమద్యలో మృతి చెందింది. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

దొంగతనం అంటగట్టారని..

అవమానంతో గిరిజనుడి ఆత్మహత్య



విచారణ చేస్తున్న పోలీసులు (ఇనX సెట్లో మృతుడు సోమయ్య)

ఎటపాక: చేయని నేరానికి దొంగతనం నింద వేశారనే అవమాన భారంతో ఓ గిరిజనుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన సోమవా రం మండలంలోని గొమ్ముకొత్తగూడెం పంచాయతీ బొడ్డు గూడెంలో జరిగింది. గ్రామానికి చెందిన కౌలూరి సోమయ్య (40) కొంత కాలంగా బొడ్డుగూడెంలోని తన మేన మామ వరసైన కుంజా సోమయ్య వద్ద ఉంటున్నాడు. అక్కడే ఉంటూ మేనమామకు వ్యవసాయ పనుల్లో సహ కరిస్తున్నాడు. సోమయ్య నాలుగేళ్ల క్రితం బొడ్డుగూడెం లోని పొలమంచి కమల ఇంట్లో రెండేళ్ల పాటు కూలీగా పని చేశాడు. ఆ తర్వాత కుంజా సోమయ్య వద్దకు వచ్చేశాడు. ఈక్రమంలో నెల రోజుల క్రితం కమలం ఇంట్లో బంగారపు తాడు చోరీకి గురైంది. తన బంగారపు తాడు చోరీ చేసింది కౌలూరి సోమయ్యని కమల అనుమానం వ్యక్తం చేసింది. గ్రామ పెద్దల ముందు పెట్టింది. 10 రోజుల క్రితం గ్రామ పెద్ద సమక్షంలో పంచాయితీ చేశారు. తాను ఎలాంటి దొంగతనానికి పాల్పడలేదని సోమయ్య చెప్పాడు. ఈ నేపథ్యంలో ఆరు రోజుల క్రితం కమల సోమయ్యపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆదివారం సోమయ్యను స్టేషన్‌కు పిలిచి విచారించారు. దొంగతనం నింద మోపడంతో తీవ్ర అవమానికి గురైన సోమయ్య మనస్తాపంతో సోమవారం ఉదయం ఇంట్లోని పురుగుల మందు తాగాడు. ఇది గుర్తించిన బంధువులు ఆటోలో ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందాడు. ఎస్‌ఐ నాగరాజు సంఘటనాస్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైలు నుంచి జారిపడి ఎంబీఏ విద్యార్థి దుర్మరణం



చిట్టూరి మునీంద్ర బాబు చౌదరి

సామర్లకోట: సామర్లకోట చక్కెర కర్మాగారం సమీపాన గుంటూరు వెళ్తున్న సింహాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు నుంచి జారిపడి మండపేటకు చెం దిన ఎంబీఏ విద్యార్థి చిట్టూరి మునీంద్రబాబు చౌదరి (24) అక్కడిక్కడే మృతి చెందాడు. సోమవారం మధ్యాహ్నం జరిగిన ఈ సంఘటనపై కీమెన్ అందించిన సమాచారంతో రైల్వే పోలీసులు సంఘటనాస్థలికి చేరుకుని దరాప్తు ప్రారంభించారు. మండపేటకు చెందిన మునీంద్రబాబుచౌదరి బెంగళూరులో ఎంబీఏ చదువుతున్నాడు. దువ్వాడలో అతడి స్నేహితుడిని కలిసి స్వ గ్రామం మండపేటకు వచ్చేందుకు ద్వారపూడికి టిక్కెట్ తీసుకుని సింహాద్రి ఎక్స్‌ప్రెస్ ఎక్కాడు. సామర్లకోట ఔటర్ దాటుతున్న సమయంలో గేటు వద్ద ఉన్న మునీంద్రబాబు చౌదరి రైలు నుంచి జారిపడడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. సామర్లకోట రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కిడ్నాప్ చేసిన వ్యక్తిని చితకబాదారు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం శేషయ్యమెట్టకు చెందిన పి.రమణను నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసి నాలుగురోజులు చిత్రహింసలు పెట్టి వదిలేశారని త్రీటౌన్‌పోలీసులు తెలిపారు. ఇటీవల తన వదినగారి కుమార్తెను మందలించాడు. రెండురోజుల తర్వాత గుర్తు తెలియని వ్యక్తులు రమణను కిడ్నాప్ చేసి సూర్యాహోటల్ పక్కనే ఉన్న పాడుబడిన భవనంలో నాలుగు రోజులపాటు నిర్బంధించి వదిలేశారని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇది తన వదిన కుమార్తె చేయించి ఉంటుందనే అనుమానాన్ని వ్యక్తం చేశాడు.

ప్రేమ విఫలంతో యువకుడి ఆత్మహత్యాయత్నం

రాజమహేంద్రవరం సిటీ: ప్రేమకు నిరాకరించిందని మనస్తాపం చెందిన యువకుడు ఫినాయిల్ తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించినట్టు టూటౌన్ పోలీసులు తెలిపారు. కె.హరినాథ్‌రెడ్డి మోరంపూడి సెంటర్ సమీపంలోని ఓ కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్నాడు. కొంతకాలంగా ఓ యువతిని ప్రేమిస్తున్నాడు. ఆదివారం రాత్రి ఓ ఫంక్షన్‌లో ఆ యువతిని కలిసి ప్రపోజ్ చేశాడు. ఆ యువతి నిరాకరించడంతో మనస్తాపం చెంది మద్యం మత్తులో ఫినాయిల్ తాగేశాడు. అతడిని స్థానికులు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

లాటరీ పేరుతో యువకుడికి రూ.1.25 లక్షల టోకరా

కరప: లాటరీలో రూ.2.50 కోట్లు తగిలిందంటూ వచ్చిన మెసేజ్‌ను నమ్మి ఓ నిరుపేద యువకుడు రూ.1.25 లక్షలు మోసపోయినట్టు బాధితుడు, కరప పోలీసులు తెలిపారు. కరప మండలం వాకాడకు చెందిన కొల్లి సుధీర్‌కుమార్ బీకాం పూర్తిచేసి ఖాళీగా ఉంటున్నాడు. గత నెల 17న అతడి మొబైల్‌కు కోకో కోలా కంపెనీ తీసిన లాటరీలో రూ.2.50 కోట్లు తగిలాయంటూ ఓ మెసేజ్ వచ్చింది. ఇది నమ్మిన సుధీర్‌కుమార్ మోసగాడు ఇచ్చిన మెయిల్ తెరిచి ఆన్‌లైన్ ద్వారా అతడితో సంప్రదింపులు జరిపాడు. ఎయిర్‌పోర్ట్ క్లియరెన్స్ చార్జీల కింద రూ.24 వేలు చెల్లిస్తే రూ.2.50 కోట్ల చెక్, హెచ్‌పీ ల్యాప్‌టాప్, మొబైల్, సర్టిఫికెట్ ఇస్తామని నమ్మించాడు. అతడు ఇచ్చిన బ్యాంకు ఖాతాకు సుధీర్‌కుమార్ మొదటి విడతగా రూ.16 వేలు పంపాడు. ఆ తర్వాత కాస్ట్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్ (సీవోటీ) నిమిత్తం రూ.78,500, ఇన్‌కంట్యాక్స్ నిమిత్తం రూ.30 వేలు ట్రాన్స్‌ఫర్ చేశాడు. ఆన్‌లైన్ లావాదేవీల నిమిత్తం మరో రూ.30 వేలు వేయాలని డిమాండ్ చేయడంతో ఏంచేయాలో పాలుపోని సుధీర్‌కుమార్ బంధువుల వద్దకు అప్పు కోసం వెళ్లాడు. విషయం తెలుసుకున్న వారు అతడు మోసపో యినట్టు గుర్తించి కరప పోలీసులకు ఫిర్యాదు చేయించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కరప ఎస్‌ఐ మెల్లం జానకిరామ్ ఛీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇటువంటి ఆన్‌లైన్ మోసాలను తానెప్పుడూ వినలేదని, కుటుంబసభ్యులను సర్‌ప్రైజ్ చేద్దామని లాటరీ తగిలిన వి షయం వారికి చెప్పలేదని సుధీర్‌కుమార్ తెలిపాడు. వచ్చిన డబ్బుతో కష్టాలు తీరుతాయని భా వించి అప్పులు చేసి మరీ మోసగాళ్లు ఇచ్చిన బ్యాంకు ఖాతాలకు మూడు దఫాలుగా రూ.1.25 లక్షల మేర జమ చేశానని కన్నీటిపర్యంతమయ్యాడు.

యువకుడిపై దాడి

రాజమహేంద్రవరం సిటీ: ఓ యువతిని ప్రేమిస్తున్న యువకుడిపై అదే యువతిని ఇష్టపడుతున్న మరో యువకుడు దాడి చేసి గాయపర్చాడు. ఈ సంఘటన రాజమహేంద్రవరం వన్‌టౌన్ పరిధిలో జరిగినట్టు పోలీసులు తెలిపారు. అన్నపూర్ణంపేటకు చెందిన వీరసాయిరామ్ స్థానిక దానవాయిపేటలోని ఓ వ్యాపార సంస్థలో సేల్స్‌మన్‌గా పనిచేస్తున్నాడు. కొంతకాలంగా సాయిరామ్ ఓ యువతిని ప్రేమిస్తున్నాడు. అదే యువతిని ఇష్టపడుతున్న నార్నీ, అతడి స్నేహితులతో కలిసి ఆ యువతి వెంటపడొద్దంటూ సాయిరామ్‌పై దాడి చేసి గాయపర్చారు. స్థానికులు అతడిని చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తండ్రి మందలించాడని కూతురి ఆత్మహత్యాయత్నం

రాజమహేంద్రవరం సిటీ: బాగా చదవడంలేదని కుమార్తెను మందలిస్తే మనస్తాపం చెందిన ఆ యువతి చెదల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించినట్టు బంధువులు తెలిపారు. రాజమహేంద్రవరం రూరల్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి ఇంటర్ చదువుతోంది. బాగా చదవడంలేదని తండ్రి మందలించాడు. ఆ యువతి చెదలమందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించింది. వెంటనే ఆ యువతిని కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

13న విశాఖలో రాష్ట్ర బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్

రాజమహేంద్రవరం అర్బన్:

ఆంధ్రప్రదేశ్ ఫిట్‌నెస్ బాడీబిల్డర్స్ అసోసియేషన్ తరపున విశాఖపట్నం స్కేటింగ్ క్లబ్‌లో ఈ నెల 13న రాష్ట్ర బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ ఫిట్‌నెస్ బాడీబిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అడ్డూరి వీరభద్రరావు ఓ ప్రకటనలో తెలిపారు. శరీర తూకాన్ని బట్టి పోటీలను ఎనిమిది తరగతులుగా విభజించి నిర్వహిస్తున్నారని అన్నారు. 50 సంవత్సరాలు పైబడిన వారికి మాస్టర్స్ క్లాస్ కూడా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. మెడికల్ ఫిట్‌నెస్ క్లాస్ కూడా ఉంటుందని పేర్కొన్నారు. ఈ పోటీల్లో విజేతలైన ఎనిమది మందిలో మంచి ప్రదర్శన చేసిన ఒకరిని ఛాంపియన్ ఆఫ్ చాంపియన్‌గా ఎంపిక చేసి ఒక తులం బంగారు ఉంగరం బహుమతిగా ఇస్తారని వీరభద్రరావు తెలిపారు.

మస్కట్ నుంచి రప్పించండి

కలెక్టర్‌కు అప్పలకొండ కుటుంబీకుల వినతి

కలెక్టరేట్: మస్కట్‌లో చిక్కుకున్న అప్పలకొండను రక్షించాలని కోరుతూ శంఖవరం మండలం కత్తిపూడికి చెందిన ఆమె కుటుంబీకులు కలెక్టర్ కార్తికేయమిశ్రాను కలిసి వినతిపత్రం అందజేశారు. సోమవారం జరిగిన ప్రజావాణిలో కలెక్టర్‌ను కలిసి అప్పలకొండ మస్కట్ వెళ్లిన వైనం, పని చేసిన కాలం తదితర విషయాలను వివరించారు. అప్పలకొండను 8 నెలల క్రితం జిల్లాకు చెందిన ఓ ఏజెన్సీ మస్కట్‌కు పంపిందని, ఆమెను యజమానులు వేధిస్తున్నారన్నారు. ప్రస్తుతం భారత రాయబార కార్యాలయంలో ఉందన్నారు. స్వదేశానికి రావడానికి అర్హత పత్రాలను ఇవ్వకుండా ఆమెను యజమానులు ఇబ్బందులకు గురి చేశారని వివరించారు. దీంతో కుటుంబంలో కలతలు రేగాయని, ఆమెను దేశానికి రప్పించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. జేసీ మల్లికార్జున స్పందిస్తూ అప్పలకొండను రప్పించేందుకు అన్ని చర్యలూ చేపడతామని, విజయవాడలోని అధికారులకు కూడా ఈ వ్యవహారంపై సమాచారమివ్వాలని సూచించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో మరియా, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు జొన్నాడ విద్యార్థి



నార్గాని దుర్గారావు

ఆలమూరు: జాతీయస్థాయి స్టూడెంట్ ఒలింపిక్స్ పోటీలకు ఆలమూరు మండలం జొన్నాడ విద్యార్థి నార్గాని దుర్గారావు ఎంపికయ్యాడు. జొన్నాడ జడ్పీ హైస్కూల్‌లో దుర్గారావు ఇటీవల మచిలీపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో ప్రతిభకనబరిచాడు. మహారాష్ట్రలో జరగబోవు జాతీయస్థాయి పోటీలలో రాష్ట్ర వాలీబాల్ టీమ్‌కు ఎంపిక చేశారు. దుర్గా రావును హెచ్‌ఎం వైఆర్‌కె.శాస్త్రి, విద్యాకమిటీ సభ్యులు తాడి ఆదిత్యారెడ్డి, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. దుర్గారావుకు ఆర్థిక సాయం అందించి ప్రోత్సహిస్తున్న ఆదిత్యా రెడ్డిని అభినందించారు.

ఎమ్మార్పీఎస్ దీక్షల్లో మహిళా కమిటీ

రాజమహేంద్రవరం అర్బన్: ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహారదీక్షల్లో భాగంగా సోమవారం మాదిగ మహిళా సమాఖ్య పాల్గొంది. జిల్లా ఇన్‌ఛార్జి యల్లబిల్లి ఝాన్సీ మాదిగ నాయకత్వంలో బొగ్గుల దిబ్బ, సంతోష్‌నగర్ ప్రాంతాల్లోని మహిళలు దీక్ష చేపట్టారు. ఝాన్సీ మాట్లాడుతూ మాదిగలు, మాదిగ ఉపకులాలకు న్యాయం జరగాలంటే వర్గీకరణ తప్పనిసరన్నారు. నగర ఇన్‌ఛార్జి కొత్తపల్లి రఘుమాదిగ, నగర అధ్యక్షుడు తోలేటి రాంప్రసాద్ మాదిగ, స్టేట్ ఎంఎల్‌ఎఫ్ కొత్తపల్లి ప్రసాద్ మాదిగ, అధికార ప్రతినిధి ఎలకా వెంకటరమణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి 7 వరకు తల్లిపాల వారోత్సవాలు

కలెక్టరేట్: ఈ నెల ఒకటి నుంచి 7 వరకు జిల్లాలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ టి.శారదాదేవి తెలిపారు. 3న కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ విధాన గౌతమీ సమావేశ హాల్లో తల్లిపాల వారోత్సవం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు హాజరుకావాలని కోరారు.

భావితరాల భవిష్యత్తు కోసం

ఉద్యమంలో చేరండి

- ఎన్ని అడ్డంకులు సృష్టించినా పాదయాత్ర ఆగదు
- కాపు ఉద్యమ నేత 'ముద్రగడ'



వివిధ జిల్లాల నేతలు రాక

కిర్లంపూడి/ప్రతిపాడు: వివిధ జిల్లాల నుంచి వచ్చిన కాపు జేఏసీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సోమవారం ముద్రగడను కలిశారు. ఉద్యమానికి మద్దతు తెలిపారు. పాలకొల్లు, భీమవరం, అమలాపురం, కోనసీమ, మెట్ట ప్రాంతాల నుంచి కూడా అధిక సంఖ్యలో కాపు సామాజికవర్గానికి చెందిన వారు వచ్చి ముద్రగడను కలిశారు.

కిర్లంపూడి/ప్రతిపాడు: కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాల్లోని పేద కుటుంబాల పిల్లల భవిష్యత్తు కోసం ప్రతిఒక్కరూ ఉద్యమంలో పాల్గొనాలని కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం పిలుపునిచ్చారు. కిర్లంపూడిలోని తన నివాసంలో సోమవారం ఆయనను మహిళలు, అభిమానులు, ఉద్యమకారులు కలిసి ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్ ఉద్యమ వేడి ముఖ్యమంత్రి చంద్రబాబుకు తగిలేలా అందరూ ఉధృతంగా ఉద్యమంలో పాల్గొనాలన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఉద్యమంలో భాగస్వాములయ్యే విధంగా కాపు, తెలగ, బలిజ, ఒంటరి వర్గాలకు చెందిన ఉద్యమ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పాదయాత్ర ఆపే ప్రసక్తిలేదని ముద్రగడ తెలిపారు. కాపుల రిజర్వేషన్ కోసం అవసరమైతే ప్రాణత్యాగానికైనా సిద్ధమన్నారు. ఈ ఉద్యమంలో చావోరేవో తేల్చుకునేందుకు సిద్ధంగా ఉన్నామని ముద్రగడ స్పష్టం చేశారు. 3వ తేదీ నుంచి జరిగే పాదయాత్రలో పాల్గొని అండగా ఉంటామని మహిళలు, కార్యకర్తలు, అభిమానులు చెప్పారు.



ముద్రగడను కలిసేందుకు వచ్చిన మహిళలు

కోనసీమలో కాపు నేతల నిరసనలు

అమలాపురంలో ముఖానికి నల్ల వస్త్రాలు ధరించి ఆందోళన

అమలాపురం(ఆంధ్రజ్యోతి): కాపులకు బీసీ రిజర్వేషన్ కల్పించాలంటూ కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం చేపట్టిన ఆందోళనకు మద్దతుగా కోనసీమలో సోమవారం ఆందోళనలు జరిగాయి. వివిధ ప్రాంతాల్లో కాపులు నిరసన ప్రదర్శనలు, కొవ్వొత్తుల ర్యాలీలు నిర్వహించారు. కంచాలపై గరిటెలతో మోగించి నిరసన తెలిపారు. అమలాపురంలోని కల్వకొలనువీధిలో కాపు ఉద్యమనేత కల్వకొలను తాతాజీ ఆధ్వర్యంలో యువకులు నల్లముసుగులు వేసుకుని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ముద్రగడ వెంటే జాతి మొత్తం ఉందని గుర్తు చేశారు. గండువీధిలో కాపు రిజర్వేషన్ పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లా విష్ణుమూర్తి, నల్లా పవన్‌కుమార్ ఆధ్వర్యంలో యువకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. కాపుల ఓటు కావాలంటే రిజర్వేషన్లు ప్రకటించండి, లేదంటే అణచివేతను కొనసాగించండంటూ బ్యానర్లతో వినూత్న నిరసన తెలిపారు. సఖినేటిపల్లి స్టీమర్ రేవులో కాపులు జలదీక్ష నిర్వహించారు. ప్రభుత్వం వెంటనే బీసీ రిజర్వేషన్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆత్రేయపురం మండలం వెలిచేరులో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. రావులపాలెం మండలం గోపాలపురంలో కంచాలు, గరిటెలతో ప్రభుత్వానికి ఆకలి కేకల నిరసన తెలిపారు. అలాగే ముమ్మిడివరంలో కాపు నాయకుల ఆధ్వర్యంలో కంచాలు, గరిటెలతో ఆందోళన చేశారు. అల్లవరంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద కాపునాయకులు ఆందోళన నిర్వహించారు. మామిడికుదురు మండలం పెదపట్నంలంకలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కొత్తపేట పాతబస్టాండ్ సెంటర్‌లో కొవ్వొత్తుల ర్యాలీతో నిరసన తెలిపారు.



ముసుగులు ధరించి నిరసన

హౌస్ అరెస్టు చేసి ఏం సాధించారు

కిర్లంపూడి/ప్రతిపాడు: ముద్రగడ పద్మనాభంను హౌస్ అరెస్టుచేసి ప్రభుత్వం, అధికారులు ఏం సాధించారని కాపు జేఏసీ నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, ఆకుల రామకృష్ణ ప్రశ్నించారు. కిర్లంపూడిలో సోమవారం వారు విలేకర్లతో మాట్లాడారు. హౌస్ అరెస్టుపై ప్రభుత్వం, అధికారులు తలోమాట మాట్లాడుతున్నారన్నారు. గడిచిన రెండేళ్లలో ముద్రగడ సారథ్యంలో కాపు ఉద్యమం ఉధృతంగా సాగుతున్నా ముఖ్యమంత్రి చంద్రబాబుకు చీమకుట్టినట్లయినా లేదని కాపు జేఏసీ నాయకులు విమర్శించారు.సీఎం, మంత్రులు మైండ్ గేమ్ ఆడుతున్నారన్నారు. కాపు జేఏసీ నాయకులు గౌతు స్వామి, చక్కపల్లి సత్తిబాబు, పెంటకోట మూర్తి తదితరులు పాల్గొన్నారు.

నూతన నివాసంలోకి మంత్రి చినరాజప్ప

సామర్లకోట: ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పెద్దాపురం నియోజకవర్గంలో ఇల్లు నిర్మించుకున్నారు. సామర్లకోట మండలం, అచ్చంపేట శివారు పనసపాడు గ్రామంలో నిర్మించిన ఇంటిలోకి ఆదివారం రాత్రి ప్రవేశించారు. రాజప్ప దంపతులు సత్యనారాయణస్వామి వ్రత పూజలు నిర్వహించారు. ముఖ్య నేతలు, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ ప్రజలు గృహ ప్రవేశ కార్యక్రమానికి విచ్చేశారు. 28 సంవత్సరాల నుంచి ఏ ఎమ్మెల్యే కూడా నియోజకవర్గంలో ఉండేవారు కాదు. కాకినాడ ఇతర ప్రాంతాల్లో ఉంటూ నియోజకవర్గ కార్యక్రమాల్లో పాల్గొనేవారు. అయితే రాజప్ప చాలా కాలం తర్వాత ఇక్కడ ఇల్లు నిర్మించుకున్నారు.



రాజప్ప నూతన నివాసం



సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న రాజప్ప దంపతులు

రైల్వేలో పోస్టులను భర్తీ చేయాలి

దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ శంకరరావు



నాగమల్లితోటజంక్షన్(కాకినాడ): రైల్వే శాఖలో ఖాళీగా ఉన్న రెండు లక్షల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, పీపీపీ విధానంలో రైల్వే స్టేషన్లను లీజుకు ఇవ్వడాన్ని రద్దు చేయాలని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ సీహెచ్ శంకరరావు డిమాండ్ చేశారు. కాకినాడ రైల్వేస్టేషన్‌ను సోమవారం ఆయన సందర్శించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఏడో వేతన సంఘం ప్రతిపాదించిన కార్మిక వ్యతిరేక సిఫార్సులను 40 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు తిరస్కరించారన్నారు. రూ.26 వేలు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంటి అద్దె అలవెన్స్ 30, 20, 10 శాతం ఇవ్వాలని, రద్దు చేసిన 52 అలవెన్స్‌లను తిరిగి ఇవ్వాలని కోరారు. ఈ అంశాలపై నిరవధిక సమ్మె చేయాలని నోటీసు ఇస్తే మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అరుణ్‌జైట్లీ, సురేష్‌ప్రభు యూనియన్ ప్రతినిధులతో మాట్లాడి కమిటీ వేసి న్యాయం చేస్తామని చెప్పారని అన్నారు. దీంతో సమ్మెను వాయిదా వేశామన్నారు. అయితే తర్వాత వచ్చిన సిఫార్సులు ఉద్యోగులకు అనుకూలంగా లేవన్నారు. ఇప్పటికైనా కనీస వేతనం, నూతన పెన్షన్ విధానంపై త్వరగా నిర్ణయం తీసుకోకపోతే తిరిగి సమ్మె చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో కాకినాడ బ్రాంచి సెక్రటరీ ఎండీ రియాజ్, అధ్యక్షుడు వీఎస్ఎస్ మూర్తి, సామర్లకోట బ్రాంచి సెక్రటరీ శ్రీధర్, రాంబాబు పాల్గొన్నారు.

మరో రెండు రోజులు టీచర్ల బదిలీ కౌన్సెలింగ్

కాకినాడ (ఆంధ్రజ్యోతి): టీచర్ల బదిలీ కౌన్సిలింగ్ ప్రక్రియను మరో రెండు రోజులు పొడిగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నెల 22న ప్రారంభమైన టీచర్ల బదిలీ కౌన్సిలింగ్ షెడ్యూల్ ప్రకారం సోమవారంతో ముగిసిపోవాలి. అయితే సాంకేతిక కారణాలు, ఇతర ఇబ్బందుల వల్ల షెడ్యూల్ మరో రెండు రోజులు పొడిగించే అవకాశం కనిపిస్తున్నది. ఇప్పటివరకు స్కూల్ అసిస్టెంట్లో సబ్జెక్ట్ టీచర్లు, లాంగ్వేజ్ పండిట్‌లు, పీఈటీలకు బదిలీలు జరిగాయి. వారందరికీ సోమవారం రిలీవ్ ఉత్తర్వులు, కొత్తగా చేరబోయే పాఠశాలలో నియామక ఉత్తర్వులను డీఈవో అబ్రహం జారీ చేశారు. ఎస్జీటీలకు ఈసారి ఎక్కువ అవకాశాలు లభించాయి. 20 శాతం హెచ్ఆర్ఏ గల ప్రాంతాల్లో పనిచేయడానికి దరఖాస్తు చేసుకున్న 1400 మంది వరకు బదిలీల్లో అవకాశం పొందారు.

అభివృద్ధి దిశగా 'నన్నయ' అడుగులు

దివాన్‌చెరువు: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం(ఆక్ను) అభివృద్ధి దిశగా అడుగులు వేయడం ప్రారంభించిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్ అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయాన్ని సోమవారం ఆయన సందర్శించారు. పదోన్నతి పొందిన తర్వాత ఆయన తొలిసారి విశ్వవిద్యాలయానికి రావడంతో విశ్వవిద్యాలయం తరపున ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలనాయుడు ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆదిత్యనాథ్ దాస్ మాట్లాడుతూ నన్నయ విశ్వవిద్యాలయం భవిష్యత్తులో మంచి ఫలితాలను సాధిస్తుందన్నారు. విశ్వవిద్యాలయం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఉపకులపతి ఆచార్య ముత్యాలనాయుడు మాట్లాడుతూ సమర్థవంతమైన పాలనకు ఆదిత్యనాథ్ దాస్ నిదర్శనమని కొనియాడారు. ఏ శాఖలో ఉన్నా బాధ్యతాయుతంగా పనిచేయడమే ఆయనకు తెలుసునన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఎగ్జిక్యూటివ్ మండలి సభ్యులు ఆచార్య ఎస్.టేకి, డాక్టర్ ఎ.మట్టారెడ్డి, డాక్టర్ పి.విజయనిర్మల, డాక్టర్ ఎస్.సాయి దుర్గాప్రసాద్, డాక్టర్ సీహెచ్ కృష్ణ, డాక్టర్ బి.నుపర్ధకుమార్, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ డాక్టర్ టి.మురళీధర్, ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీరమేష్, డీన్ వై.శ్రీనివాసరావు, డిప్యూటీ రిజిస్ట్రార్ ఎస్.లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాపులను పూర్తిస్థాయిలో అరికట్టాలి

కలెక్టరేట్: జిల్లాలో ఇసుక అక్రమ మైనింగ్ రవాణాను, బెల్ట్ మద్యం షాపులను పూర్తిగా అరికట్టాలని రాష్ట్ర చీఫ్ సెక్రటరీ దినేష్‌కుమార్ కలెక్టర్లు, పోలీస్ సూపరింటెండెంట్లను కోరారు. సోమవారం సాయంత్రం రాష్ట్ర చీఫ్ సెక్రటరీ దినేష్‌కుమార్ కలెక్టర్లు, పోలీస్ సూపరింటెండెంట్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఇసుక అక్రమాలు, బెల్ట్ షాపుల నిర్మూలన, ఎంఆర్ వ్యాక్సిన్ పటిష్ఠ పంపిణీ, జన్మభూమి ప్రజా విజ్ఞాపనల పరిష్కారం, రూరల్ హౌసింగ్, రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారుల కోసం భూసేకరణ తదితర అంశాలపై సమీక్షించారు. సమావేశంలో కలెక్టర్ కార్తికేయ మిశ్రా, ఎస్పీ విశాల్‌గున్ని, జేసీ ఎ.మల్లికార్జున, జేసీ-2 రాధాకృష్ణమూర్తి, డీఆర్వో జితేంద్ర, డీఎంహెచ్‌వో చంద్రయ్య, ఎక్సైజ్, మైనింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

రంపచోడవరం, ఎటపాక డివిజన్లకు ఆర్డీవోలు

కాకినాడ,(ఆంధ్రజ్యోతి)/రంపచోడవరం: రంపచోడవరం, ఎటపాక డివిజన్లకు ప్రభుత్వం ఆర్డీవోలను నియమించింది. రంపచోడవరం ఆర్డీవోగా హంద్రీనీవా ప్రాజెక్టు-2 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా ఉన్న ఎం.రామ్మోహన్‌ను నియమించారు. ఎటపాక ఆర్డీవోగా ఎ.ఎన్ వీవీ సత్యనారాయణను నియమించారు. సత్యనారాయణ కృష్ణా జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా ఉన్నారు. ఇప్పటి వరకు రంపచోడవరం ఇన్‌ఛార్జి ఆర్డీవోగా ఐటీడీఏ పీవో దినేష్ కుమార్, ఎటపాక ఇన్‌ఛార్జి ఆర్డీవోగా పోలవరం భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎల్లారమ్మ బాధ్యతలు నిర్వర్తించారు. సోమవారం కొత్త ఆర్డీవోల నియామకపు ఉత్తర్వులు రావడంతో రంపచోడవరం, ఎటపాక డివిజన్లకు పూర్తిస్థాయి అధికారులు రానున్నారు.



అవతార 'మూర్తి' అమ్మ

కలెక్టరేట్‌కి ప్రజావాణిలో అర్జీ ఇచ్చేందుకు తనయుడిని.. ఇలా తీసుకువస్తున్న మాతృమూర్తి

'ప్రజావాణి' సమస్యలపై తక్షణం స్పందించాలి, నిర్ణీత సమయంలో పరిష్కరించాలి: కలెక్టర్

ప్రజావాణికి వచ్చేవారందరూ.. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి అలసిపోయినవారే.. అక్కడ పనులు కాకపోవడంతో సరాసరి.. కలెక్టరేట్‌కి వచ్చి..నేరుగా ఉన్నతాధికారులకు చెప్పుకుంటున్నారు. వారం, వారం ఇంతమంది వస్తున్నారంటే.. మరి జిల్లాలో మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో, నగరాల్లోని మున్సిపల్, కార్పొరేషన్ కార్యాలయాల్లో వీరికి పనులు కావడం లేదా? కారణాలేమిటి? వీటిపై విచారణ చేయకుండా.. మళ్లీ సమస్యను అక్కడికే పంపితే..మా పరిస్థితేమిటి ? అని బాధితులు గోల పెడుతున్నారు. కంప్లైంట్ చేశారని..మళ్లీ వాళ్లు తిప్పితే అప్పుడెక్కడికెళ్లాలి? అని అర్జీదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై విచారించాలని కోరుతున్నారు.

కలెక్టరేట్: ప్రజా సమస్యలపై తక్షణం స్పందించి సంబంధిత సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ కార్తికేయమిశ్రా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణికి జిల్లావ్యాప్తంగా 415 మంది వివిధ సమస్యలపై వినతిపత్రాల ద్వారా అర్జీలు, ఫిర్యాదులను కలెక్టర్, జేసీ మల్లికార్జున, జేసీ-2 రాధాకృష్ణమూర్తిలకు అందజేశారు. అర్జీలను నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని, జాప్యం జరిగితే అందుకు కారణాలు తెలపాలని కలెక్టర్ కోరారు. భూ సర్వే, పింఛన్లు, ఉద్యోగాలు, ఉపాధి, ఇళ్ల స్థలాలు ఇప్పించాలని పలువురు అర్జీలు అందజేశారు. తాను ఒక ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలో రెండో సంవత్సరం చదువుతుండగా ప్రమాదం సంభవించి తరగతులకు హాజరుకాలేకపోయినట్టు తొండంగికి చెందిన శృతి పేర్కొంది. సర్టిఫికేట్లు ఇవ్వాలని కోరగా రెండో సంవత్సరం ఫీజు పూర్తిగా చెల్లించకుండా ఇవ్వలేమని యాజమాన్యం సూచించినట్టు తెలిపింది. తమ కుటుంబం ఆర్థికంగా వెనుకబడినందున ఫీజు పూర్తిగా చెల్లించలేమని, సర్టిఫికెట్లు ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని శృతి వినతిపత్రంలో కోరింది.ఈ సమస్యను పరిష్కరించాలని డీఆర్వోకు కలెక్టర్ సూచించారు. రంపచోడవరం మండలం ఎర్రంపాలెంకు చెందిన కారం మల్లమ్మ తన సమస్యను కలెక్టర్‌కు విన్నవించింది. తన భర్త వీఆర్‌ఏగా పని చేస్తూ మరణించాడని, ఆయన స్థానంలో కారుణ్య నియామకం ద్వారా తనకు ఉద్యోగం ఇవ్వాలని కోరింది. దీనిపై తగిన చర్యలు చేపట్టాలని డీఆర్వోను ఆదేశించారు. యు.కొత్తపల్లి మండలం కొమరిగిరి గ్రామానికి చెందిన తనిశెట్టి లక్ష్మణరావు తన సమస్యను కలెక్టర్‌కు వివరించాడు. జూలై20న తన కుమారుడు అప్పారావు తిరుపతి నుంచి రైలులో వస్తూ కావలి వద్ద గుండెపోటుతో చనిపోయాడన్నారు. మరణ ధృవపత్రం జారీలో జాప్యం జరుగుతోందని తెలిపాడు. తక్షణం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో డీఆర్వో జితేంద్ర, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఫొటో: ప్రసాద్ కాశి, కాకినాడ

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణం ఇప్పించాలని కోరుతు తొండంగి మండలం కృష్ణాపురానికి చెందిన దివ్యాంగుడు రాజు తల్లి సహాయంతో ఇలా వచ్చాడు..



అర్జీలు స్వీకరిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ కార్తికేయ మిశ్రా, జేసీ మల్లికార్జున

ఇటు..(దారి)..అంటే ఎటు?



పి.గన్నవరం మండలంలో దుస్థితి

అమలాపురం(ఆంధ్రజ్యోతి): మద్యం దుకాణాలకు లైసెన్సులు విచ్చలవిడిగా ఇవ్వడం వల్ల జరిగిన నష్టం ఇది.. నిబంధనల ప్రకారం.. గుడికి, బడికి దగ్గరలో ఏ మద్యం దుకాణం ఉండకూడదు.. కానీ ఇప్పుడు వీధివీధికి ఒక బడి ఉండటం.. మద్యం దుకాణాలు కూడా ప్రధాన కూడళ్లలో ఉండటంతో.. వీటి మధ్య వ్యత్యాసాన్ని తగ్గించలేక పోతున్నారు.అందువల్ల ప్రజలు కాలక్రమేణా ఆ సంగతిని మరిచిపోతున్నారు. దీని ఫలితం.. ఇదిగో.. స్కూల్, జూనియర్ కాలేజికి సంబంధించిన బోర్డుకే..మద్యం దుకాణాన్ని సూచించే బ్యానర్ కట్టేశారు. మద్యం దుకాణాలకు దారి తెలియకుండా పొరపాటున పిల్లలు కాలేజీలకు వెళ్లి పోతున్నారని అనుకున్నారో ఏమో.. ఏకంగా ఆ బోర్డుకే.. ఈ బ్యానర్ తగిలించేశారు. లేదంటే తాగేసిన మత్తులో మమ్మల్ని ఎవరేం చేయగలరు? అని అనుకోనైనా చేసి ఉండాలి. బైక్‌పై వెళ్లేవారిని లైసెన్సులు చెక్ చేసే పోలీసులు దీన్ని చెక్ చేయకపోవడం చిత్రంగానే ఉంది..ఇక పొద్దున్న లేస్తే పట్టణాలనుంచి ఉద్యోగాలకు వచ్చే ప్రభుత్వాధికారుల కన్నుగప్పి దాగిన.. ఈ అడ్డగోలు బ్యానరు ఎక్కడుందంటే.. సరిగ్గా పి.గన్నవరం మండలం నరేంద్రపురం సెంటర్‌లో.. విద్యార్థులకు జ్ఞానాన్ని ప్రసాదించే ప్రభుత్వ సాంఘికసంక్షేమశాఖ గురుకుల పాఠశాల, కళాశాలకు వెళ్లే రహదారి ఇది.ఈ బోర్డును సాంఘిక సంక్షేమశాఖ అధికారులు ఏనాడో ఏర్పాటుచేశారు. ఇప్పుడిలాంటి దుస్థితి దాపురించిందని ప్రజలు వాపోతున్నారు.

హెచ్ఐవీ బాధితులకు..

టెస్ట్ అండ్ ట్రీట్ నినాదం!



న్యాకో నిర్ణయంతో ఫ్రీ ఏఆర్‌టీలకు చికిత్స ☆ డిమాండ్‌కు సరిపడా మందులు

ఆంధ్రజ్యోతి, కాకినాడ: హెచ్ఐవీ బారిన పడిన వారికి చికిత్స అందించడంలో జాప్యాన్ని నివారించేందుకు జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (న్యాకో) నిర్ణయించింది. వ్యాధి నిర్ధారణ అయిన వెంటనే చికిత్స ప్రారంభించే ఉద్దేశంతో టెస్ట్ అండ్ ట్రీట్ నినాదంతో ముందుకొచ్చింది. ఐసీటీసీ సెంటర్స్ హెచ్ఐవీ పరీక్షలు చేయించుకునే వారికి వ్యాధి ఉన్నట్లు తేలితే వెంటనే ఏఆర్‌టీ (యాంటి రిట్రో వైరల్ థెరపీ) ప్రారంభించాలని ఆదేశించింది. ప్రీ ఏఆర్‌టీ అథరైజేషన్‌లో ఉన్న హెచ్ఐవీ పాజిటివ్‌లకు వెంటనే చికిత్స ప్రారంభించాలని కోరింది. డిమాండ్‌కు సరిపడా మందుల పంపిణీని సైతం చేపట్టింది. ఈ నిర్ణయంతో ప్రభుత్వాసుపత్రిలో ఉన్న ఏఆర్‌టీ సెంటర్స్ పాజిటివ్‌లతో బిజీగా ఉండనుంది.

బాధితులకు ఫోన్లు...వైద్య పరీక్షలలో హెచ్ఐవీ సోకినట్లు తేలిన వారికి సీడీ-4 కౌంట్‌తో సంబంధం లేకుండా వెంటనే ఏఆర్‌టీ సెంటర్స్‌లో వైద్యం ప్రారంభించాలని ఏపీ ఎయిడ్స్ నియంత్రణ మండలి (ఏపీ శాక్స్) ఆదేశాలు జారీ చేసింది. ఆ ప్రకారం గతంలో చికిత్స కోసం పేర్లు నమోదు చేయించుకున్న సుమారు 2 లక్షల మందికి ఈ నెలలోనే మందులు అందజేయనున్నారు. ఏఆర్‌టీ సెంటర్స్ సిబ్బంది రోగులకు ఫోన్లు చేసి మరీ సెంటర్స్ రావాలని కోరుతున్నారు

స్వాగతించిన పాజిటివ్ సంఘాలు.. ఇప్పటివరకు రోగులకు సీడీ-4 కౌంట్ పరీక్షలు చేసి ఇందులో 500 కంటే కౌంట్ తక్కువ ఉంటేనే చికిత్స ప్రారంభిస్తున్నారు. ఎక్కువగా ఉన్న వారికి ఆరునెలల తర్వాత మరోసారి పరీక్షలు చేస్తారు. న్యాకో, ఏపీ శాక్స్ తాజా ఆదేశాలతో...పరీక్షలతో సంబంధం లేకుండా హెచ్ఐవీ ఉన్నట్లు తేలిన వెంటనే చికిత్స ప్రారంభిస్తారు. ప్రభుత్వ నిర్ణయాన్ని పాజిటివ్స్ సంఘాల సభ్యులు స్వాగతిస్తున్నారు. న్యాకో నిర్ణయంతో రోగులకు మేలు జరుగుతోందని, తద్వారా వారి ఆరోగ్యం మరింత సంరక్షించవచ్చని కోస్టల్ నెట్వర్క్ ఆఫ్ పాజిటివ్ పీపుల్ (సీఎన్‌పీ -ప్లస్) అభిప్రాయం పడింది. వెంటనే ఏఆర్‌టీ మందులు వాడటంతో శరీరంలో హెచ్ఐవీ వైరల్ లోడ్ బాగా తగ్గడంతో పాటు వ్యాధి వ్యాప్తిని అరికట్టడం కూడా సాధ్యపడుతుందని జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ జి.ఆదిలింగం చెప్పారు. జిల్లాలో స్వచ్ఛంద సంస్థలలో ఉన్న హెచ్ఐవీ వ్యాధి నిర్ధారణ అయిన వారు 178 మంది ఉన్నారు. వీరిలో 64 మంది ప్రీ ఏఆర్‌టీలో, 101 మంది ఏఆర్‌టీలో ఉన్నారు. అందరికి ఏఆర్‌టీ మందులు ఆయా సెంటర్స్‌లో తప్పనిగా నమోదై మందులు వాడేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు.



ఇండియాలో ప్రారంభించిన టెస్ట్ అండ్ ట్రీట్ పాలసీ (ఫైల్)

ఆదర్శం.. 'చింతలూరు గోశాల'

భక్తుల ఆదరణతో పెరుగుతున్న గోవులు

ఆలమూరు: గోవులకు చేసే పూజలపట్ల భక్తులు ఆసక్తి చూపించడంతో ఇటీవల గోశాలలకు ఆదరణ పెరుగుతోంది. ఇలా కొన్నిచోట్ల గోశాలలు పెరుగుతున్నాయి. ఆలమూరు మండలం చింతలూరులో ఏర్పాటుచేసిన గోశాల..భక్తుల ఆదరణ పొందుతోంది. గోపరంధామం (గోశాల) అంటే యావత్తు గోజాతి అని అర్థం. ప్రతీ మానవుడు పరంధామం చేరి ముక్తి పొందాలనే కాంక్ష కలిగి ఉండాడు. దీంతో అఖిల దేవతా స్వరూపమైన గోమాల నిలయం.. ఈ గోపరంధామంగా పేర్కొంటారు. ఏడాది క్రితం చింతలూరుకు చెందిన అల్లంరాజు శివకుమార్ భరణి ఈ గోశాలను ఏర్పాటు చేశారు. ప్రముఖ అధ్యాత్మికవేత్త అల్లంరాజు రామకృష్ణమూర్తి దంపతులచే మూడు గోవులతో ప్రారంభించారు. చింతలూరు వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ఈగోశాలకు భక్తుల ఆదరణ పెరగడంతో పలువురు గోశాలకు గోవులు, గిత్తలను విరాళంగా అందించగా..కొన్నింటిని కొనుగోలు చేసినట్లు గోశాల నిర్వాహకుడు శివకుమార్‌భరణి తెలిపారు. భారత దేశీయ 33 జాతుల ఆవులుండగా దీనిలో ఇప్పటికే కొన్ని దాదాపుగా అంతరించిపోగా మిగిలిన జాతులనైనా కాపాడాలనే సదుద్దేశంతో గోశాల ఏర్పాటు చేయాలని నిర్ణయించి ఈమేరకు ప్రారంభించామన్నారు. గోశాల ఏర్పాటు నిర్ణయాన్ని గ్రామంలో మిత్రులకు తెలియజేయగా..వారు పూర్తి సహకారం అందించారని చెప్పారు. ముందుగా మూడు గోవులతో ప్రారంభించగా ప్రస్తుతం ఏడు ఆవులు, నాలుగు గిత్తలున్నాయన్నారు. దేశవాళీ ఆవులను వృద్ధి చేయాలనే ఆలోచనలో తాను ఉన్నట్లు చెప్పారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆవుల జాతులను గోశాలలో ఉంచాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ గోశాల నిర్వహణకు ప్రస్తుతం నెలకు రూ. 30- 35వేలు ఖర్చవుతుందన్నారు. దాత సహకారంతో నిర్వహణ సాగుతుందని వివరించారు. ఆవులకు ప్రతిరోజు పూర్వపు పద్ధతిలో ఉలవలు, గంట్లు, జొన్నలు, సజ్జలు, ధాన్యం సమభాగాలుగా దంచి ఉడికించి దానిలో వరితౌడు, గోధుమ పొట్టు, ప్రత్తిపిండి తెలగపండి, మినరల్ మిక్చర్‌ను సమీకృత దాణాగా అందిస్తున్నట్లు చెప్పారు.



జల జలా జారే..'పొల్లూరు' (అందాల) జలపాతాలు..

ఏజెన్సీ చింతూరు మండలం.. మోతుగూడెం ప్రాంతంలో గలగలా పారే పొల్లూరు జలపాతాలు ఇవే!






మోతుగూడెం: ఎక్కడో గోవాకి దగ్గరలో.. 'దూద్ సాగర్' జలపాతం అద్భుతంగా ఉంటుంది..అని ఎవరైనా చెబితే ఔరా! తప్పక చూడాలి అనుకుంటాం. కానీ మన పక్కనే ప్రకృతి అందాలకు నిలయాలుగా ఉన్న జలపాతాలను మాత్రం పట్టించుకోం. చింతూరు మండలం పొల్లూరు వెళ్లి చూస్తే..ఇక్కడి వాగులు వంకలు సెలయేళ్లు ఇట్టే చూపురులను కట్టిపడేస్తాయి. పొల్లూరులోని జలపాతాలను చేసేందుకు వచ్చే వారిసంఖ్య ఇటీవల కాలంలో బాగా పెరిగిపోయింది.వీకెండ్‌లలో మరీ రద్దీగా ఉంటుంది.ఇటీవల వర్షాలు కురుస్తుండటంతో ఈ జలపాతాలు కళకళలాడుతూ అందంగా కనిస్తున్నాయి. ఆకట్టుకుంటున్నాయి. ఇంకెందుకు ఆలస్యం.. మనం కూడా వారాంతంలో ఒకరోజు వెళ్లి ఈ ప్రకృతి అందాలను చూసొద్దాం.

అలా..అలా.. హాయి..హాయిగా ఎగిరే... విదేశీ విహంగాలు

కాకినాడ రూరల్..రేపూరులో కనిపించిన విదేశీ పక్షులు







ప్రతాప్‌నగర్ (కాకినాడ రూరల్):ఎక్కడెక్కడి నుంచో, ఎన్నో వేల కిలో మీటర్లు.. అలుపన్నది లేకుండా విదేశీ విహంగాలు ఎగురుకుంటూ వస్తుంటాయి. తూర్పుగోదావరి జిల్లా వీటికి ఒక జంక్షన్ లాంటిది..ఇక్కడ వారం, పది రోజులు విశ్రాంతి తీసుకుంటాయి. వాతావరణాన్ని బట్టి.. ఉండే కాలాన్ని నిర్ణయించుకుంటాయి. వర్షాలు బాగా పడుతుంటే.. వీటి ఆహారం చేపలు కాబట్టి..గోదావరీ పరీవాహక ప్రాంతం కావడంతో...కొన్ని రోజులు ఆగిపోతాయి..ఇలా కోరింగ అభయారణ్యం..వీటి విడిది ప్రాంతం.. ఇదిగో అటు వెళుతూ.. కాకినాడ రూరల్ మండలంలో రేపూరు వద్ద మామిడి చెట్ల వద్ద వాలాయి.. కొత్తకొత్త అందాలతో కనువిందు చేస్తున్న ఈ విదేశీ విహంగాలను చూసేందుకు స్థానికులు తరలివెళ్లడం విశేషం.

At present member nations of NATO?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. **ICC Women's Cricket World Cup 2017 won by…**
   1) England 2) India
   3) South Africa 4) Australia
2. **105th Indian Science Congress 2018 to be held in**
   1) Osmania University, Hyderabad
   2) S.V.University, Tirupati
   3) University of Mysore, Mysore
   4) University of Mumbai, Mumbai
3. **Find the wrong pair?**
   1) National Voters Day : January 25
   2) National Science Day : February 28
   3) National Mathematics Day : March 22
   4) National Civil Services Day : April 21
4. **Name the largest economy in the European Union (EU)?**
   1) United Kingdom 2) France
   3) Germany 4) None of these
5. **Which union ministry has launched an online complaint system "sexual harassment e-box" at workplace?**
   1) Ministry of Home Affairs
   2) Ministry of Law and Justice
   3) Ministry of Women and Child Development
   4) Ministry of Human Resource Development
6. **The United Nations declared 2017 as…..**
   1) International Year of Family Farming
   2) International Year of Soils
   3) International Year of Pulses
   4) International Year of Sustainable Tourism for Development
7. **Nobel Prizes are awarded every year in …..**
   1) 5 categories 2) 6 categories
   3) 7 categories 4) 8 categories
8. **Find the Indirect Tax?**
   1) Income Tax 2) Corporate Tax
   3) Gift Tax 4) Goods and Service Tax
9. **National Democratic Alliance (NDA) was founded in**
   1) 1998 2) 1999 3) 2000 4) None of these
10. **At present member nations of NATO?**
    1) 27 2) 28 3) 29 4) None of these
11. **Who is associated with Bachpan Bachao Andolan?**
    1) Medha Patkar 2) Anna Hazare
    3) Baba Amte 4) Kailash Satyarthi
12. **Income Tax Day observed every year in India on…..**
    1) June 29 2) July 24
    3) August 29 4) September 15
13. **Which country has recently declared total independence from IMF and World Bank (WB)?**
    1) North Korea 2) South Korea
    3) Bolivia 4) Myanmar
14. **Who is Takehiko Nakao?**
    1) The President of New Development Bank
    2) The President of Asian Development Bank
    3) The President of World Bank
    4) The President of Asian Infrastructure Investment Bank
15. **Who is the captain of Indian Cricket Team in ICC Women's World Cup 2017?**
    1) Harmanpreet Kaur 2) Poonam Raut
    3) Rajeshwari Gayakwad
    4) Mithali Raj
16. **Mossack Fonseca & Co., a law firm and corporate service provider, belongs to**
    1) Mauritius 2) Trinidad and Tobago
    3) Jamaica 4) Panama
17. **Ram Nath Kovind, the 14th President of India, assumed office on…..**
    1) 24 July 2017 2) 25 July 2017
    3) 26 July 2017 4) 27 July 2017
18. **Who was conferred with the Japan's imperial decoration 'Order of the Rising Sun' award for his contribution to fostering Japan-India ties?**
    1) Veerappa Moily 2) Shashi Tharoor
    3) Ashwani Kumar 4) None of these
19. **Rahul Chaudhari is associated with which sport?**
    1) Billiards 2) Hockey
    3) Shooting 4) Kabaddi
20. **Who among the following person is NOT associated with BRICS countries?**
    1) Mauricio Macri 2) Vladimir Putin
    3) Jacob Zuma 4) Xi Jinping
21. **Which of the following is correct regarding Grand Slim (Tennis) 2017?**
    1) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Australia Open 2017, by defeating Rafael Nadal (Spain).
    2) Rafael Nadal (Spain) is the winner of Men's Singles in French Open 2017, by defeating Stan Wawrinka (Switzerland).
    3) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Wimbledon Open 2017, by defeating Marin Cilic (Croatia).
    4) All of the above

FOR ALL COMPETITIVE EXAMS

22. **Who is the ambassador for Central Government's flagship Skill India campaign, with the National Skill Development Corporation?**



    1) Amitabh Bachchan
    2) Shah Rukh Khan
    3) Priyanka Chopra 4) None of these
23. **Match the following?**

Company	Chairman
A. Amazon.com	(i) Mary Barra
B. General Motors	(ii) Jeff Bezos
C. IBM	(iii) Larry Ellison
D. Orcale Corporation	(iv) Mark Zuckerberg
E. Facebook	(v) Ginni Rometty

	A	B	C	D	E
1)	(v)	(iv)	(iii)	(ii)	(i)
2)	(i)	(ii)	(iii)	(iv)	(v)
3)	(i)	(iii)	(v)	(ii)	(iv)
4)	(ii)	(i)	(v)	(iii)	(iv)

24. **Shikha Sharma is the MD & CEO of……**
    1) Kotak Mahindra 2) AXIS Bank
    3) HDFC Bank 4) ICICI Bank
25. **The Fiscal Responsibility and Budget Management (FRBM) Committee headed by...**
    1) Arvind Subramanian
    2) Arvind Panagariya
    3) Ajit Kumar Doval
    4) Nand Kishore Singh (N. K. Singh)
26. **The 18th Anniversary of 'Kargil Vijay Diwas' was observed recently on…..**
    1) 24 July 2) 25 July 3) 26 July 4) 27 July
27. **The Insurance Regulatory and Development Authority of India (IRDAI) is head quartered at..**
    1) New Delhi 2) Mumbai
    3) Chennai 4) Hyderabad
28. **Mayawati is resigned from Rajya Sabha recently. She is the national President of …..**
    1) Bahujan Samaj Party (BSP)
    2) Samajwadi Party (SP)
    3) Nationalist Congress Party (NCP)
    4) All India Trinamool Congress (AITC)
29. **The World Economic Outlook (WEO) is a survey conducted and published by…..**
    1) World Trade Organisation (WTO)
    2) World Economic Forum (WEF)
    3) International Monetary Fund (IMF)
    4) Organisation for Economic Co-operation and Development (OECD)
30. **Which of the following is a nodal statutory agency responsible for protecting and promoting public health in India through the regulation and supervision of food safety?**
    1) FICCI 2) FIPO
    3) FSSAI 4) None of these
31. **Which of these are payment banks in India?**
    1) Airtel Payments Bank
    2) Paytm Payments Bank
    3) India Post Payments Bank
    4) All of the above
32. **Global Conference on Cyber Space (GCCS) 2017, the world's largest conference on cyber space and related issues, will be held in November 2017 in..**
    1) New Delhi 2) Mumbai
    3) Bengaluru 4) Hyderabad
33. **What is the 'Malabar Exercise 2017'?**
    1) It is the naval exercise amongst USA, UK and India.
    2) It is the naval exercise amongst Russia, Japan and India.
    3) It is the naval exercise amongst USA, Japan and South Korea.
    4) It is the naval exercise amongst USA, India and Japan.
34. **Which country faced highest number of terrorist attacks in 2016? (According to the Country Report on Terrorism released by the US State Department)**
    1) Iraq 2) Afghanistan 3) India 4) Pakistan
35. **Tedros Adhanom Ghebreyesus (Ethiopia) is the Director General of………**
    1) WTO 2) WHO 3) ILO 4) WEF
36. **Find the correct statement?**
    1) The Cabinet Committee on Economic Affairs (CCEA) has approved sale of government's 51.11% stake along with management control in HPCL to ONGC.
    2) The Union Ministry of Rural Development launched Aarambh mobile app for performance based maintenance contracting and community contracting for maintenance of rural roads.
    3) The Union Ministry of Earth Science has launched Sagar Vani, an integrated information dissemination system that will serve the coastal community, especially the fishermen community with the advisories and alerts towards their livelihood as well as their safety at Sea.
    4) All of the above
37. **Name the trophies/Cups which are associated with Tennis?**
    1) Davis Cup 2) Hopman Cup
    3) Fed Cup 4) All of the above
38. **The current Central Vigilance Commissioner of India?**
    1) K.K.Venugopal 2) K.V.Chowdary
    3) Achal Kumar Jyoti 4) R.K.Mathur

Answers

1) 1	6) 4	11) 4	18) 3	25) 4	32) 1
2) 1	7) 2	12) 2	19)4	26) 3	33) 4
3) 3	8) 4	13) 3	20) 1	27) 4	34) 1
4) 3	9) 1	14) 2	21) 4	28) 1	35) 2
5) 3	10) 3	15) 4	22) 3	29) 3	36) 4
		16) 4	23) 4	30) 3	37) 4
		17) 2	24) 2	31) 4	38) 2

JOBS ఉద్యోగాలు

పవర్ గ్రిడ్

న్యూఢిల్లీలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్-నార్త్ ఈస్టర్న్ రీజియన్ పవర్ సిస్టం ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్‌కోసం కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 382

పోస్టులు - ఖాళీలు: ఫీల్డ్ ఇంజనీర్(ఎలక్ట్రికల్ 80, సివిల్ 42), ఫీల్డ్ సూపర్‌వైజర్(ఎలక్ట్రికల్ 192, సివిల్ 63), ఫీల్డ్ ఆఫీసర్(ఎన్విరాన్ మెంట్ & సోషల్ మేనేజ్‌మెంట్)5

కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు

అర్హత: 55 శాతం మార్కులతో ఇంజనీర్ పోస్టులకు (బిఇ/ బిటెక్)(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్)/ బిఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి. సూపర్‌వైజర్ పోస్టులకు సంబంధిత విభాగంలో 55 శాతం మార్కులతో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: 29 ఏళ్లు మించరాదు

ఎంపిక: ఇంజనీర్ పోస్టులకు అభ్యర్థులను రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు. సూపర్‌వైజర్ పోస్టులకు టెక్నికల్ నాలెడ్జ్ టెస్ట్, ఆప్టిట్యూడ్ టెస్ట్, డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ ద్వారా ఎంపిక ఉంటుంది.

ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3 నుంచి

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16

వెబ్‌సైట్: www.powergridindia.com

హెచ్‌సిఎల్

హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్(హెచ్‌సిఎల్)- ట్రేడ్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్‌కు దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 42

ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 20, ఎలక్ట్రీషియన్ 16, వెల్డర్ 3, మెషినిస్ట్ 1, టర్నర్ 2

అర్హత: పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు 60 శాతం మార్కులతో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి.

వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి.

ట్రైనింగ్ వ్యవధి: ఏడాది

స్టయిపెండ్: రెండేళ్ల ఐటిఐ అభ్యర్థులకు నెలకు రూ.5148 కాగా ఏడాది ఐటిఐ కోర్సు చేసిన అభ్యర్థులకు రూ.4576

ఎంపిక: రాత పరీక్ష ద్వారా

రాత పరీక్ష: సెప్టెంబరు 10న

దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 19

చిరునామా: Ch Mgr.(HR)R&E, Indian Copper Complex, PO- Moubhandar - 832103, East Singhbhum, Jharkhand

వెబ్‌సైట్: www.hindustancopper.com

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్(బిఇసిఐఎల్)- **ఆఫీస్ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

ఖాళీలు: 25

అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. అడ్మినిస్ట్రేషన్ రంగంలో మూడేళ్ల అనుభవం ఉండాలి.

వయసు: 21 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి

వేతనం: నెలకు రూ.21,000

ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటరాక్షన్ / డిస్కషన్ ద్వారా

పరీక్షల వివరాలు: జనరల్ అవేర్‌నెస్, ఇంగ్లీష్ గ్రామర్, ఇంగ్లీష్ రైటింగ్ అంశాలకు సంబంధించి రాత పరీక్ష ఉంటుంది. స్కిల్ టెస్ట్‌లో వర్డ్, ఎక్సెల్& పవర్ పాయింట్ అంశాలమీద కంప్యూటర్ నాలెడ్జ్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ఉంటాయి.

దరఖాస్తు ఫీజు: 300

ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్ లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.

దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 18

చిరునామా: Assistant General Manager (HR), Corporate Office , BECIL Bhawan, c - 56/ A-17, Sector - 62, Noida 201307

వెబ్‌సైట్: www.becil.com

స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?

ఉష్ణం

1. ఆర్‌సిసి రూఫ్‌లో స్టీలు కడ్డీలను వాడడానికి కారణం?
ఎ) కాంక్రీటులోకి స్టీలు వ్యాపనం
బి) స్టీలు, కాంక్రీటు వ్యాకోచ గుణకాలు సమానం
సి) స్టీలు వ్యాకోచ గుణకం, కాంక్రీటు వ్యాకోచ గుణకం కంటే చాలా తక్కువ
డి) స్టీలు, కాంక్రీటు మధ్య ససంజన బలం, అసంజన బలం ఏర్పడేందుకు

2. పరమ శూన్య ఉష్ణోగ్రతలను కొలిచేందుకు ఉపయోగించే ఉష్ణమాపకం?
ఎ) వికిరణ ఉష్ణమాపకం
బి) పైరో హీలియో ఉష్ణమాపకం
సి) అయస్కాంత ఉష్ణమాపకం
డి) సీబెక్ ఉష్ణమాపకం

3. ఒక లోహపు పలకలో వృత్తాకార రంధ్రం ఉన్న పలకను వేడిచేస్తే రంధ్రం వ్యాసం?
ఎ) పెరుగుతుంది బి) మారదు
సి) తగ్గుతుంది డి) పైవేవీకావు

4. కిందివాటిలో ఉష్ణోగ్రత మారినపుడు స్థితిస్థాపకత స్థిరత్వం కల్గిన పదార్థం?
ఎ) ద్విలోహ పలక బి) ఎలిన్ వాక్
సి) ఇన్ వార్ స్టీల్ డి) ఆల్‌నికో

5. ఘనపరిమాణ వ్యాకోచ గుణకం?
ఎ) దైర్ఘ్య వ్యాకోచ గుణకం కంటే తక్కువ
బి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి రెట్టింపు
సి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి సమానం
డి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి మూడు రెట్లు

6. కింది వానిలో సరైన దానిని గుర్తించండి
ఎ) $1^0C < 1^0F$ బి) $1^0C > 1^0F$
సి) $1\ ^0C \leq 1\ ^0F$ డి) $1^0C \geq 1\ ^0F$

7. ఒక కెలోరీ/ గ్రా. సెంటిగ్రేడ్ = --------- జౌల్/ కి.గ్రా. కెల్విన్
ఎ) 10^3 బి) 4.186 సి) 4.2×10^3 డి) 4.186×10^2

8. ఒక స్టీలు కడ్డీ ఉష్ణోగ్రత 330K. దాని ఉష్ణోగ్రత సెంటిగ్రేడ్‌లో
ఎ) 55 బి) 57 సి) 59 డి) 63

9. బాహ్య పీడనం పెరిగితే
ఎ) నీరు మరిగే ఉష్ణోగ్రత పెరుగుతుంది
బి) మంచు ద్రవీభవన ఉష్ణోగ్రత పెరుగుతుంది
సి) రెండూ పెరుగుతాయి డి) రెండూ తగ్గుతాయి

10. విశిష్టోష్ణం--------- పై ఆధారపడుతుంది
ఎ) పదార్థ ఉనికి బి) పదార్థ తొలి ఉష్ణోగ్రత
సి) పదార్థ తుది ఉష్ణోగ్రత డి) పదార్థ ద్రవ్యరాశి

11. α, β, γ మధ్య సంబంధం?
ఎ) 2:3:1 బి) 1:2:3 సి) 2:1:3 డి) 3:2:1

12. పైరో హీలియో మీటర్‌ను దేనిని కొలవడానికి ఉపయోగిస్తారు?
ఎ) అల్ప ఉష్ణోగ్రత బి) అధిక ఉష్ణోగ్రత
సి) సౌర స్థిరాంకం డి) శోషణ సామర్థ్యం

13. సూర్యుని ఉపరితల ఉష్ణోగ్రతను ఏ సూత్రం నుంచి అంచనా వేయవచ్చు?
ఎ) న్యూటన్ శీతలీకరణ సూత్రం
బి) కిర్కాఫ్ సూత్రం సి) జౌల్ సూత్రం
డి) స్టీఫెన్ సూత్రం

14. అధమ ఉష్ణ శోషకాలు?
ఎ) అధమ ఉద్గారిణులు
బి) ఉత్తమ ఉద్గారిణులు
సి) ఎక్కువ పాలిష్‌తో ఉంటాయి
డి) ఉద్గారాలు కావు

15. వికిరణ శక్తిని కొలవడానికి ఉపయోగపడని పరికరం
ఎ) పైరోమీటర్ బి) బారోమీటర్
సి) కెలోరీమీటర్ డి) రేడియో మైక్రోమీటర్

16. సూర్యుని నుంచి వచ్చే ఉష్ణం భూమికి ఎలా చేరుతుంది?
ఎ) వహనం బి) సంవహనం
సి) కణ పుంజం డి) వికిరణం



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

గ్రూప్స్ ప్రత్యేకం - జనరల్ స్టడీస్ - ఫిజిక్స్

17. ఏ ఉష్ణోగ్రత వద్ద వస్తువు వికిరణాన్ని ఉద్గారించదు?
ఎ) 0^0C బి) -273^0C సి) 100^0C డి) 273^0C

18. మానవ శరీర ఉష్ణోగ్రత?
ఎ) $37^\circ C$ బి) $98.4^\circ F$ సి) $36.9^\circ C$ డి) ఎ, బి

19. ప్రెషర్ కుక్కర్‌లో ఎంత వరకు ఉష్ణోగ్రత పెరుగుతుంది?
ఎ) $110^\circ C$ బి) $120^\circ C$ సి) $130^\circ C$ డి) $150^\circ C$

20. $10^\circ C$ గల A అనే వస్తువుకు 10K వద్ద B వస్తువుతో ఉష్ణీయ స్పర్శలో ఉంచితే ఉష్ణం ప్రవహించే దిశ?
ఎ) B నుంచి A బి) B నుంచి B
సి) A నుంచి B డి) A నుంచి A

21. సురక్షిత అగ్గిపుల్ల తల భాగంలో ----- ఉంటుంది?
ఎ) ఆంటిమొని ట్రై సల్ఫైడ్
బి) ఆంటిమొని డై సల్ఫైడ్
సి) ఆంటిమొని ట్రై సల్ఫేట్
డి) ఆంటిమొని డై సల్ఫేట్

22. సురక్షిత అగ్గి పెట్టె పక్క తలంలో ------ ఉంటుంది?
ఎ) తెల్ల పాస్పరస్ బి) ఎర్ర పాస్పరస్
సి) పిండి డి) బంకమన్ను

13. వేసవి రోజుల్లో ఉక్కపోతకు కారణం?
ఎ) అధిక బాష్పీభవనం బి) అధిక ఉష్ణోగ్రత
సి) కరెంట్ కోత డి) సాంద్రీకరణం

24. ఊర్ధ్వ స్థిర స్థానాన్ని గుర్తించేందుకు వాడే సాధనం?
ఎ) ఆల్టిమీటర్ బి) హైగ్రో మీటర్
సి) హైడ్రో మీటర్ డి) హిప్సా మీటర్

25. ఒక పదార్థ విశిష్టోష్ణం, దాని కెలోరిఫిక్ విలువలు సాధారణంగా
ఎ) సమానం బి) అసమానం
సి) పోల్చలేం డి) పైవేవీకావు

26. తాపన నియంత్రకాల్లో ఉపయోగించేది?
ఎ) స్విచ్ బి) డయోడ్
సి) ద్విలోహ పట్టీ డి) ట్రయోడ్

27. నీటి విశిష్టోష్ణం --------- cal/gr°C
ఎ) 1 బి) 0.94 సి) 0.03 డి) 0.52

28. స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?
ఎ) పీడనం ఎక్కువైతే ద్రవీభవన స్థానం తగ్గుతుంది
బి) పీడనం ఎక్కువైతే నీరు మరిగే స్థానం పెరుగుతుంది
సి) పీడనం తక్కువైతే మంచు ద్రవీభవన స్థానం తగ్గుతుంది
డి) పీడనం తక్కువైతే నీరు మరిగే స్థానం తగ్గుతుంది

29. అధిక దైర్ఘ్య వ్యాకోచ గుణకం గల పదార్థం?
ఎ) అల్యూమినియం బి) రాగి సి) మంచు డి) సీసం

30. ఉష్ణగతిక శాస్త్ర మొదటి నియమం?
ఎ) $du = dq + dw$ బి) $dw = dq + dv$
సి) $dq = du + pdv$ డి) $dw = dq + pdv$

31. అత్యధిక విశిష్టోష్ణం గల పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) ఇనుము డి) వజ్రం

32. ఏ ఉష్ణోగ్రత వద్ద సెంటీగ్రేడ్, ఫారన్‌హీట్ కొలతలు సమానంగా ఉంటాయి?
ఎ) $0^\circ C$ బి) $32^\circ C$ సి) $-40^\circ C$ డి) $40^\circ F$

33. ఏ ఉష్ణోగ్రత వద్ద వాయు ఘనపరిమాణం సున్న అవుతుంది?
ఎ) $0^\circ C$ బి) $273^\circ C$ సి) $-273^\circ C$ డి) $546^\circ C$

34. ఎస్‌టిపి వద్ద 1 మోల్ వాయువు ఘనపరిమాణం విలువ లీటర్లలో
ఎ) 11.2 బి) 22.4 సి) 5.2 డి) 18.6

35. pv = nRT సమీకరణంలో n అనేది?
ఎ) అవగాడ్రో సంఖ్య బి) మోల్స్ సంఖ్య
సి) వాయు పరమాణువుల సంఖ్య
డి) వాయు భారం

36. టార్ అనేది దేని ప్రమాణం?
ఎ) పీడనం బి) ఘనపరిమాణం
సి) సాంద్రత డి) ఉష్ణోగ్రత

37. వాయు ఘనపరిమాణం, పీడనానికి మధ్య సంబంధాన్ని తెలిపేది?
ఎ) చార్లెస్ నియమం బి) గెలూసాక్ నియమం
సి) బాయిల్ నియమం డి) డాల్టన్ నియమం

38. ఒకే వ్యాపన వేగం గల వాయువుల జంటను గుర్తించండి?
ఎ) CO, NO బి) N_2O, CO_2
సి) N_2O, CO డి) CO_3, CO_2

39. కింది వాటిలో శీతలీకరణ పదార్థం?
ఎ) క్లోరిన్ ద్రవం బి) అమ్మోనియా ద్రవం
సి) సంపీడ్యత ఆక్సిజన్ డి) సంపీడ్యత హీలియం

40. స్థిరోష్ణక ప్రక్రియలో వాయువు వ్యాకోచం చెందితే అది
ఎ) చల్లగా మారుతుంది బి) వేడెక్కుతుంది
సి) చల్లగా మారదు, వేడెక్కదు డి) పైవేవీ కాదు

41. వాయువుపై ---------పెంచి ద్రవీకరిస్తారు
ఎ) ద్రవ్యరాశి బి) ఘనపరిమాణం
సి) పీడనం డి) ఉష్ణోగ్రత

42. వాయువుల అణు సిద్ధాంతాన్ని మొదట ప్రతిపాదించింది?
ఎ) న్యూటన్ బి) బాయిల్ సి) బెర్నౌలి డి) క్లాసియస్

43. పీడనాన్ని పెంచి వాయు ఘనపరిమాణాన్ని తగ్గించే విధానాన్ని ఏమంటారు?
ఎ) సంపీడ్యత బి) వ్యాపనం
సి) విసరణం డి) అధిశోషణం

44. గ్రాహం విసరణ నియమాన్ని ఉపయోగించి బొగ్గు గనుల్లోని ఏ వాయువును గుర్తించవచ్చు?
ఎ) ఆక్సిజన్ బి) మార్ష్ సి) హైడ్రోజన్ డి) క్లోరిన్

45. O_2, N_2, H_2, CO_2 వంటి వాయువుల పీడనాన్ని దేని ద్వారా నిర్ణయిస్తారు?
ఎ) బారోమీటర్ బి) మానోమీటర్
సి) స్టెరోమీటర్ డి) హైడ్రోమీటర్

46. కింది వానిలో మంచి ఉష్ణ వాహకం?
ఎ) గాజు బి) చెక్క సి) రాగి డి) కాగితం

47. రసాయన శక్తిని ఉష్ణ శక్తిగా మార్చేది?
ఎ) విద్యుత్ హీటర్ బి) టార్చిలైట్
సి) గ్యాస్ స్టవ్ డి) ఎలక్ట్రిక్ బల్బ్

48. గాలిని ద్రవీకరించిన శాస్త్రవేత్త?
ఎ) ఫారడే బి) లిండే
సి) దేవార్ డి) కామర్ లింగ్ ఓన్స్

49. హైడ్రోజన్‌ను ద్రవీకరించిన మొదటి శాస్త్రవేత్త?
ఎ) ఫారడే బి) లిండే సి) దేవార్ డి) కపిట్జా

50. సీబెక్ ప్రభావానికి విపర్యం?
ఎ) ఓమ్ నియమం బి) కిర్కాఫ్ నియమం
సి) జౌల్ నియమం డి) కూలొంబ్ నియమం

సమాధానాలు

1) బి	9) ఎ	17) బి	25) సి	34) బి	43) ఎ
2) సి	10) ఎ	18) డి	26) సి	35) బి	44) బి
3) ఎ	11) బి	19) బి	27) ఎ	36) ఎ	45) బి
4) బి	12) సి	20) సి	28) ఎ	37) సి	46) సి
5) డి	13) డి	21) ఎ	29) సి	38) బి	47) సి
6) బి	14) ఎ	22) బి	30) సి	39) బి	48) బి
7) సి	15) సి	23) ఎ	31) బి	40) ఎ	49) సి
8) బి	16) సి	24) డి	32) సి	41) సి	50) సి
			33) సి	42) సి	

అడ్మిషన్స్

బార్క్

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్(బార్క్) - **డిప్లొమా** కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది ఏడాది వ్యవధి గల పోస్ట్ ఎమ్మెస్సీ ప్రోగ్రామ్.
విభాగం: రేడియోలాజికల్ ఫిజిక్స్
సీట్లు: 30(నాన్ స్పాన్సర్డ్ 25 కాగా స్పాన్సర్డ్ 5)
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(ఫిజిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 26 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నాన్ స్పాన్సర్డ్ అభ్యర్థులకు నెలకు రూ.9,300 ఇస్తారు
ఎంపిక: కామన్ ఎంట్రెన్స్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
కామన్ ఎంట్రెన్స్ టెస్ట్: సెప్టెంబరు 3
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 4 నుంచి 6 వరకు
పరీక్ష కేంద్రం & ఇంటర్వ్యూ వేదిక: New Training School Complex, Anushakti nagar, BARC, Trombay, Mumbai- 400094
అడ్మిషన్ ఫీజు: రూ.3000 **దరఖాస్తు ఫీజు:** రూ.200
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
వెబ్‌సైట్: recruit.barc.gov.in

క్యాట్ 2017

దేశంలోని పలు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) & ఇతర మేనేజ్‌మెంట్ సంస్థల్లో ప్రవేశానికి ఉద్దేశించిన **కామన్ అడ్మిషన్ టెస్ట్** (క్యాట్) 2017కు ప్రకటన విడుదలయింది.
అర్హత: ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
క్యాట్ 2017 స్కోర్ వ్యాలిడిటీ: 2018 డిసెంబరు 31 వరకు
అభ్యర్థుల ఎంపిక: షార్ట్ లిస్ట్, రిటెన్ ఎబిలిటీ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
క్యాట్ 2017 జరుగు తేదీ: నవంబరు 26న
అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 18 నుంచి
దరఖాస్తు ఫీజు: రూ.1800(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.900)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం ప్రారంభం: ఆగస్టు 9 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
వెబ్‌సైట్: www.iimcat.ac.in

JOBS ఉద్యోగాలు

విశాఖ వైద్య విధాన పరిషత్

విశాఖపట్నంలోని ఏపీ వైద్య విధాన పరిషత్ - సంబంధిత ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 35
పోస్టులు - ఖాళీలు: గైనకాలజిస్ట్ 3, అనెస్థటిస్ట్ 5, పీడియాట్రిషియన్ 6, స్టాఫ్ నర్స్ 21
అర్హత: ఎంబీబీఎస్ ఉత్తీర్ణత + సంబంధిత విభాగంలో పీజీ పూర్తిచేసి ఉండాలి. నర్స్ పోస్టులకు ఇంటర్ + డిప్లొమా(జనరల్ నర్సింగ్/ మిడ్ వైఫరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 5
చిరునామా: District Coordinator of Hospital Services, Peda Waltair, Opp. Govt. ENT Hospital, Dt. Cold Chain Complex Building, Visakhapatnam.

ఎన్ఐఆర్‌డిపిఆర్

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ & పంచాయితీ రాజ్ (ఎన్ఐఆర్‌డిపిఆర్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జాయింట్ డైరెక్టర్
విభాగం: ట్రైనింగ్ & డెవలప్‌మెంట్
అసిస్టెంట్ డైరెక్టర్ **ఖాళీలు:** 2
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
ప్రాజెక్ట్ ఆఫీసర్ **ఖాళీలు:** 5
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 12
వెబ్‌సైట్: www.nird.org.in, www.ddugky.info

ఆంధ్రజ్యోతి
12
ప్రత్తిపాడు
మంగళవారం 1/8/2017

కైలాసభూమి రహదారి అధ్వానం

రౌతులపూడి: ఏటికాలువ సమీపంలో గల కైలాసభూమికి వెళ్లే రహదారి అధ్వానంగా ఉండటంతో మృతదేహాన్ని తీసుకువెళ్లడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. చిన్నపాటి వర్షం వచ్చినా బురదగా మారిపోతోంది. కైలాస భూమికే కాకుండా పొలాల్లోకి వెళ్లడానికి ప్రధాన రహదారి కావడంతో అవస్థలు పడుతున్నామని పలువురు వాపోతున్నారు. గ్రావెల్ రోడ్డు వేయాలని కోరుతున్నారు.



ప్రజల మౌలిక సదుపాయాలకు ప్రణాళికలు



మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అభివృద్ధి, అజెండా అంశాలపై చర్చిస్తున్న చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు

ఏలేశ్వరం: ప్రజల అవసరాలకు అనుగుణంగా అన్ని వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ కొప్పాడ పార్వతి, వైస్ చైర్మన్ పైలా సత్యనారాయణ అన్నారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు నేతృత్వంలో చైర్‌పర్సన్ కొప్పాడ పార్వతి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. దీనికి వైస్ చైర్మన్ పైలా సత్యనారాయణతో పాటు 20 వార్డుల పరిధిలోని పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు ప్రజా సమస్యలపై చర్చించారు. ముందుగా చైర్‌పర్సన్ పార్వతి పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు సభ్యుల ఏకగ్రీవ ఆమోదం కోరుతూ 16 అంశాలతో కూడిన అజెండాను సభలో చర్చించారు. ఇటీవల పాతబస్టాండ్ సెంటర్‌లో దుండగుల చేతిలో ధ్వంసమైన అంబేద్కర్ విగ్రహం స్థానంలో కొత్తది ఏర్పాటుకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిధులు, రూ.60వేలతో మంచినీటి సరఫరా అభివృద్ధి పనులు చేపట్టాలని తదితర అభివృద్ధి పనులపై మెజార్టీ సభ్యుల ఆమోదంతో ఏకగ్రీవ తీర్మానం గావించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సుంకర రాంబాబు, సామంతుల సూర్యకుమార్, మూది నారాయణస్వామి, కడింశెట్టి శ్రీలక్ష్మి, బూర్లు సత్యవతి, సతివాడ కల్యాణసుందరి, రాయుడు చిన్న, వాడపల్లి శ్రీను, గొడుగు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



ఎల్ఆర్ పాలెంలో కంచాలతో నిరసన వ్యక్తం చేస్తున్న కాపులు

కంచాలను కొడుతూ కాపుల నిరసన

రౌతులపూడి: కాపునేత ముద్రగడ పద్మనాభంకు మద్దతుగా ఎల్ఆర్ పాలెంలో కంచాలతో నిరసన వ్యక్తం చేశారు. కాపు యువత మండల అధ్యక్షుడు కూరగాయల వెంకటరమణ ఆధ్వర్యంలో కంచాలను కొడుతూ నిరసన తెలిపారు. ఎన్నికల్లో కాపులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో వెంకటరమణ, గొర్లి శ్రీను, యనుముల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



బార్ ఏర్పాటు వ్యతిరేకిస్తూ రాస్తారోకో చేస్తున్న ఐప్వా మహిళా, లిబరేషన్ పార్టీ నేతలు

బార్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ రాస్తారోకో

ఏలేశ్వరం: పట్టణంలోని బాలాజీచౌక్ సెంటర్, ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపాన జనసమూహ, వ్యాపార సముదాయాలు, దేవాలయాలు, విద్యాసంస్థలు వంటి అనేక సముదాయ ప్రాంతాల మధ్య బార్ అండ్ రెస్టారెంట్‌ను అనుమతులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం అఖిలభారత ప్రగతిశీల మహిళా సంఘం, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. లిబరేషన్ జిల్లా కార్యదర్శి కొసిరెడ్డి గణేశ్వరరావు, ఐప్వా జిలా సంఘం నేతలు గండేటి నాగమణి, కాకర రత్నకుమారి, శీలం అప్పలరాజు నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు, కార్యకర్తలు పట్టణంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. బాలాజీచౌక్ సెంటర్‌లో వాహనాల రాకపోకలను అడ్డుకుని రాస్తారోకో నిర్వహించారు. అనంతరం పలువురు జిల్లా, మండలాధికారులకు వినతిపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పిల్లా కాంతం, పి.లక్ష్మి, శిడగం లక్ష్మి, సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.



ఏలేశ్వరంలో ప్రజాప్రతినిధులు, అధికారులతో ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే వరుపుల

చిన్నారుల ఆరోగ్యానికి భరోసా కల్పిద్దాం

ఏలేశ్వరం: ప్రాణాంతక వ్యాధుల నుంచి చిన్నారులకు రక్షణ కల్పించి వారి భవిష్యత్‌కు భరోసా కల్పిద్దామని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు అన్నారు. ప్రభుత్వం తొమ్మిది నెలల నుంచి 15ఏళ్లలోపు చిన్నారుల్లో సంక్రమించే తట్టు, రుబెల్లా, వైరస్ నివారణ కోసం ఆగస్టు 1వతేదీ నుంచి తలపెట్టిన ఎంఆర్ వ్యాక్సిన్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ, సదస్సులు నిర్వహించారు. మండల ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఎవి రమణ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ కొప్పాడ పార్వతి, వైస్ చైర్మన్ పైలా సత్యనారాయణ, జడ్పీటీసీ జ్యోతుల పెదబాబు తదితర ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే వరుపుల ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీలో నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు, ఎంపీడీవో అనుపమ, ఎంఈవో అబ్బాయి, మున్సిపల్ కౌన్సిలర్లు సుంకర రాంబాబు, సతివాడ రాజేశ్వరరావు, గొడుగు నాగేంద్ర, కొప్పాడ రమేష్, బూర్లు సత్తిబాబు, సీహెచ్ వినయ్‌మెహతా, ఎన్వి రమణ, పి.వీరన్న తదితరులతో పాటు వైద్యాధికారులు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

మ్యాథ్స్ అండ్ సైన్స్ ఒలింపియాడ్‌లో విద్యార్థుల ప్రతిభ

ఏలేశ్వరం: ఇటీవల రాష్ట్రస్థాయిలో నిర్వహించిన మ్యాథ్స్ అండ్ సైన్స్ ఒలింపియాడ్ పోటీల్లో భాష్యం స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాఠశాల నుంచి అనేక మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరుకాగా వారిలో ఐ.మోహన్ వెంకట ఫణితేజ రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానాన్ని కైవసం చేసుకున్నారు. టి.జయంతి, పి.చాందిని, జి.స్వాతిదుర్గ, కెవిఎస్ లావణ్య, ఐ.లోకేష్‌వర్మ, ఎస్.నాగనవ్య పలు ర్యాంకులను దక్కించుకున్నారు. మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ నుంచి వారు అవార్డులు, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. సోమవారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో ప్రిన్సిపాల్ లోకేశ్వరరావు, ప్రైమరీ పాఠశాల హెచ్ఎం ఉషారాణి, విజేతలైన విద్యార్థులతో పాటు వారికి ప్రోత్సహించిన కె.సత్యనారాయణ, డి.అనిల్‌కుమార్, రమణ, పార్వతిను అభినందించి సత్కరించారు.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరచండి

శంఖవరం: గ్రామాలలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఎంపీడీవో మల్లువరెడ్డి శ్రీను అధికారులకు సూచించారు. తహసీల్దారు కార్యాలయంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న అనంతరం కార్యదర్శులు, అధికారులకు సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేయాలని ఆగస్టు నెలాఖరు నాటికి బహిరంగ మలవిసర్జన లేని గ్రామాలుగా ప్రకటించేందుకు అధికారులందరూ కృషి చేయాలన్నారు. పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు చేపడతాన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, శ్రీనివాసు, కరుణాకరన్, రాజేష్, ఏపీఎం శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.



● సినిమా గైడ్

ఏలేశ్వరం:

వెంకటసూర్య	దండుపాళ్యం-2
జయశ్రీ	గౌతమ్‌నంద

కత్తిపూడి:

సత్యనారాయణ	గౌతమ్ నందా

రౌతులపూడి:

శ్రీమహాలక్ష్మి	గురు

ముద్రగడకు మద్దతుగా కొవ్వొత్తుల ర్యాలీ

శంఖవరం: కాపులకు రిజర్వేషన్లు కల్పించాలని పోరాటం చేస్తున్న కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంకు మద్దతుగా కత్తిపూడిలో యువకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చమన్నందుకే కాపులను గృహ నిర్బంధాలు చేస్తున్నారని వారు దుయ్యబట్టారు. ముద్రగడకు మద్దతుగా తామంతా ఉంటామని ఆయనతో కలిసి రిజర్వేషన్లు సాధించుకుంటామన్నారు. కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన వారిలో రావూరి వెంకటేశ్వరరావు, గనిశెట్టి సూరి, కుంపట్ల కృష్ణ, మల్లిపాం రాంబాబు, గాబు నాని, అడపా సురేంద్ర, కోలా సాయి, గరగ రాజు, పడాల లక్ష్మీవరహాలు తదితరులున్నారు.



కత్తిపూడిలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు

'గ్రామీణ విత్తనోత్పత్తి' తొలిదశ శిక్షణ

జగ్గంపేట: మండలంలోని కాట్రావులపల్లిలో సోమవారం గ్రామీణ విత్తనోత్పత్తి పథకం తొలిదశ శిక్షణ ఇచ్చారు. శిక్షణా కార్యక్రమానికి ఎఫ్‌టీసీ, పెద్దాపురం ఏడీఏ ఏవీఎస్ రాజశేఖర్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. వరి విత్తనోత్పత్తిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెళకువలు వివరించారు. విత్తనోత్పత్తిలో వరి మడికి మడికి దూరం మూడు మీటర్లు ఉండేలా చూసుకోవాలన్నారు. రైతులు విత్తనోత్పత్తి పథకం ద్వారా వారి సొంత పొలాల్లో విత్తనాలు పండించుకుని తమ సొంతానికి వాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుంకర సీతారామయ్య, అభ్యుదయ రైతులు, విస్తరణాధికారులు జి.వీరశంకర్, ఎన్.సీతారామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న చిత్రం

'ఆదిత్య'లో పరిశ్రమల ఏర్పాటుపై సదస్సు

జగ్గంపేట/గండేపల్లి: గండేపల్లి మండలం సూరంపాలెంలోని ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్‌లో నూతన పరిశ్రమ స్థాపనకు తీసుకోవాల్సిన ప్రాథమిక అంశాలపై అంబేద్కర్ యూనివర్శిటీకి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ రంగనాథ్ వివరించినట్టు డైరెక్టర్ డాక్టర్ ఎన్.సుగుణారెడ్డి తెలిపారు. పరిశ్రమలు నెలకొల్పుటకు పరిగణించాల్సిన ప్రాథమిక అంశాలు, అనువైన ప్రదేశం, వాతావరణ పరిస్థితులు, యంత్ర సామగ్రి, కార్మికులు తదితర అంశాలను రంగనాథ్ వివరించారు. యంత్ర సామర్థ్యం దృష్టిలో ఉంచుకుని పని నిర్ణయించుట, మెషీన్, వర్కర్ నిష్పత్తిలో త్వరితగతిన పని జరిగేలా పనివిభజన చేయడం వంటి అంశాలపై ఆయన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్లోబల్ బిజినెస్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.విశాలాక్షి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అర్జీ అందుకుంటున్న ఎంపీడీవో

ప్రజావాణికి ఎనిమిది అర్జీలు

గండేపల్లి: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఎనిమిది అర్జీలు అందినట్టు ఎంపీడీవో కె.రమేష్ తెలిపారు. హౌసింగ్ కోసం ఐదు, పింఛన్ల కోసం మూడు అర్జీలు అందాయన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె.గీతాంజలి, కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కాపుల ఆందోళనలు





కిర్లంపూడిలో అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న కాపు యువకులు, రామచంద్రపురంలో కంచాల మోత

కిర్లంపూడి: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభానికి మద్దతుగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోమవారం కూడా కిర్లంపూడి మండలంలోని పలు గ్రామాల్లో నిరసనలు కొనసాగాయి. రామచంద్రపురంలో ఐదు గ్రామాల పరిధిలో కాపు నాయకులు, మహిళలు మధ్యాహ్నం 12 గంటల సమయంలో కాపుల ఆకలి కేకలు ప్రభుత్వానికి వినిపించారు. రోడ్లపై మహిళలు కంచాలను గరిటెలతో మోతమోగించారు. గోనేడ, తామరాడ, రామచంద్రపురం గ్రామాల్లో నీలం వీరబాబు, దోనె పూసలు, బాబ్జి, లక్ష్మణరావు తదితరులు నిరసన చేపట్టారు. కిర్లంపూడిలో కాపు యువకులు వినూత్న రీతిలో అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. బొండా బాబ్జి, బంగారు సోమేశ్వరరావు, ముద్రగడ సతీష్, వీర నాగు, కల్యాణ్, కురుమళ్ల విష్ణు తదితరులు తమ నేత ముద్రగడకు మద్దతు పలికారు. వేలంక గ్రామంలో కాపు నాయకులు, మహిళలు కిర్లంపూడి తరలి వచ్చి ముద్రగడ స్వగృహానికి చేరుకుని ఆయనకు సంఘీభావం తెలిపారు.

చంటిబాబుకు ప్రజాప్రతినిధుల పరామర్శ





జ్యోతుల రామస్వామి, చంటిబాబును పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, ఎమ్మెల్యే బుచ్చిరాజు

జగ్గంపేట: ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ జ్యోతుల చంటిబాబు, టీడీపీ సీనియర్ నాయకుడు జ్యోతుల రామ స్వామిని సోమవారం పలువురు నేతలు పరామర్శించారు. ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, ముమ్మిడివరం, రాజో లు, రామచంద్రపురం, జగ్గంపేట ఎమ్మెల్యేలు దాట్ల బుచ్చి రాజు, గొల్లపల్లి సూర్యారావు, తోట త్రిమూర్తులు, జ్యోతుల నెహ్రూ, రాజమహేంద్రవరం మేయర్ పంతం రజనీ శేష సాయి, గోదావరి ప్రాజెక్టు డైరెక్టర్ సాయిరాజు, హౌసింగ్ బోర్డు రాష్ట్ర డైరెక్టర్ కందుల కొండయ్యదొర, జడ్పీటీసీ పేరాబత్తుల రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియో జకవర్గ ఇన్‌చార్జి మరోతి శివగణేష్, టీడీపీ నాయకులు బండారు రాజా, చదలవాడ బాబ్జి, అల్లు విజయ్‌కుమార్, అడబాల వెంకటేశ్వరరావు, పాటంశెట్టి కృష్ణ, బదిరెడ్డి చక్రరావు, దొడ్డ విజయ్ తదితరులు ఇర్రిపాకలో చంటిబాబు స్వగృహానికి విచ్చేసి అన్నపూర్ణ చిత్రపటం వద్ద పూలమాలలు ఉంచి నివాళులర్పించారు. వారి కు టుంబీకులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అఖిల భారత వికలాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు ఖండవిల్లి భరత్ కుమార్, జాతీయ ప్రధానకార్యదర్శి చంద్ర మళ్ల రత్నం, జిల్లా ఉపాధ్యక్షుడు బుదిరెడ్డి తాతారావు, డివిజన్ అధ్యక్షుడు ఆకుల రామకృష్ణ, బండారు దొరబాబు, గండి అప్పారావు, గంధం దొరబాబు, గెడ్డం బాబి, షేక్ హసీనా తదితరులు చంటిబాబును పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.



గుర్రపాలెంలో సమావేశం నిర్వహిస్తున్న రైతులు

రైతులకు ఐవోసీ నోటీసులు

జగ్గంపేట రూరల్: మండలంలోని గుర్రప్పాలెంలో గొల్లలగుంట, గుర్రప్పాలెం రైతుల సమావేశం సోమవారం జరిగింది. భారతీయ కిసాన్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు యల్లపు సూర్యనారాయణ, జిల్లా కార్యదర్శి రాసంశెట్టి రాజా, మండల కన్వీనర్ మరిసే కృష్ణార్జున హాజరయ్యారు. ఒడిశాలోని పారాదీప్ నుంచి హైదరాబాద్ వెళ్లే పెట్రోలియం పైపులైన్ ఈ భూముల గుండా వేస్తున్నట్టు నోటీసు ఇచ్చారని రైతులు తెలిపారు. దీనికి తగిన నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. యల్లపు సూర్యనారాయణ మాట్లాడుతూ ఇది చాలా అన్యాయమని గ్రామంలో రైతులకు అవగాహన కల్పించకుండా నష్టపరిహారం చెల్లించకుండా నోటీసులు జారీచేయడంపై విజయవాడలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ కార్యాలయంలో ఫిర్యాదులు అందజేయాలన్నారు. ఈచర్యను భారతీయ కిసాన్ సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఇది దౌర్జన్య చర్యగా ఆయన పేర్కొన్నారు. పైపులైన్ బాధిత రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో చిత్రపు వీరవెంకటేశ్వరరావు, తాటిపర్తి కృష్ణ, తంగెళ్ల శ్రీను, నక్కా రాజులు, నక్కా సింహాచలం, పోంద్రు ముసలయ్య, పోంద్రు వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతి ప్రదానం చేస్తున్న దృశ్యం

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

గోకవరం: మండలంలోని రంపయర్రంపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల్లో స్వచ్ఛభారత్ పక్షోత్సవాల ముగింపు సందర్భంగా సోమవారం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ముఖ్య అతిథి హెచ్‌పీసీఎల్ ప్లాంట్ మేనేజర్ బి.రాజశేఖర్ స్వచ్ఛ భారత్‌పై నిర్వహించిన వివిధ రకాల ఆటల పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాలకు చెత్త తొట్టెను కూడా బహుకరించారు. పాఠశాల ప్రహరీ నిర్మాణానికి సహకరించాలని హెచ్ఎం కోలా సత్యనారాయణ, మేనేజర్ రాజశేఖర్‌కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.జగన్మోహిని, ఆర్.సూరిబాబు, సుజాత, పెదిరెడ్ల రాజు, కెఎ.శ్రీనువాస్, బి.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఎంఆర్ టీకాలు వేయించండి

గోకవరం: తొమ్మిది నెలల నుంచి 15ఏళ్ల లోపు పిల్లందరికీ తప్పని సరిగా మీజిల్స్ రూబెల్లా టీకా వేయించాలని జడ్పీటీసీ పాలూరి బోస్ తెలిపారు. మండలంలోని కొత్తపల్లిలో ఎంఆర్ టీకాపై వైద్య సిబ్బంది నిర్వహించిన ర్యాలీ లో జడ్పీటీసీ పాల్గొన్నారు. మీజిల్స్ రూబెల్లా నుంచి చిన్నా రులను రక్షించాలనే లక్ష్యంతో వైద్య ఆరోగ్య శాఖ నేటి నుంచి 8 వరకు ఎంఆర్ టీకా వేస్తుందన్నారు. ఎంపీ హెచ్ ఈవో మాట్లాడుతూ ఈ నెల 2,3 వారాలలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలోని విద్యార్థులకు, 4వ వారంలో అంగన్‌వాడీ సెంటర్లలో పిల్లలకు ఈ టీకాలు వేస్తామన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది కె.కె.మహారాణి, సత్యవతి, ఎమ్.స్వర్ణలత, పి.రత్నకుమారి, కె.బుల్లమ్మ, ఎ.అశోక్‌వర్ధన్, టి.రామలక్ష్మి, లక్ష్మీకాంతం, శిరోమణి, విశ్వనాథం, దైవకృప, కె.బేబీ, జివి.రమణ, జి.పవన్, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



● సినిమా గైడ్

జగ్గంపేట

స్క్రీన్ -1	ఫిదా
స్క్రీన్ -2	వాసుకీ
రాజవేణి	ప్రేమలీల పెళ్లిగోల
కృష్ణవేణి	వైశాఖం
వెంకటరత్నం	పెద్దలకు మాత్రమే
శ్రీ నాగేశ్వరా	గౌతమ్‌నంద

ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

కిర్లంపూడి: మండలంలోని రామచంద్రపురంలో ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం డేవిడ్ రాజును సోమవారం ఘనంగా సత్క రించారు. విద్యాకమిటీ చైర్మన్ గుంట ముక్కల చిన్న ఆధ్వర్యంలో సర్పంచ్ తాతపూడి అప్పయ్యమ్మ, సింహాచలం, సత్యనారాయణ డేవిడ్ రాజును సన్మానించారు.



డేవిడ్‌రాజును సన్మానిస్తున్న చిత్రం

జగ్గంపేటలో కాపుల ఆందోళన



జగ్గంపేట: కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభానికి మద్దతుగా కాపు జేఏసీ నాయకుడు తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో సోమవారం జగ్గంపేటలో కాపులు ఆందోళన చేశారు. కాపు నాయకులు మంద వీరబాబు, మండపాక అప్పన్న, పొనగంటి కామరాజు, పెద్ద, సందం రాంబాబు, ఆర్.దుర్గాప్రసాద్, వెలుగుంట వీరన్న, వీరబాబు, అడపా సత్తిబాబు, సాయిరాం నోటికి నల్లరిబ్బన్లు కట్టుకుని జగ్గంపేట సెంటర్‌లో నిరసన ప్రదర్శన చేపట్టారు.

నవ్వుల్ నవ్వుల్

మిస్టర్ మేధావి : అరేయ్! ఈ రోజు టీవీలో 30 అడుగుల పామును చూపిస్తారట! కానీ ఏం లాభం నేను మాత్రం కేవలం తోకనే చూడగలను.



నిరంజన్ : అలా ఎందుకు రా?

మిస్టర్ మేధావి : మా టీవీ 24 అంగుళాలదే రా!


నిరంజన్ : !!!!!!!!!!!!!

ఔనా !

ఉత్తరంపై అడ్రస్ రాస్తేనే.. గమ్యస్థానానికి చేరవేస్తారనేది అందరికీ తెలిసిన విషయం. కానీ ఐస్‌లాండ్‌లో అడ్రస్ రాయకపోయినా.. గమ్యం తాలూకు మ్యాప్ గీస్తే సరిపోతుంది.



మీకు తెలుసా?



మనిషి మెదడు పెరుగుదల... 18 ఏళ్లకు ఆగిపోతుంది.

చెప్పగలరా?

సరుకులో ఉన్నా గానీ
ఉరుకులో లేను
మరుపులో ఉన్నా గానీ
మెరుపులో లేను
గాయంలో ఉన్నా గానీ
గానంలో లేను
అయితే ఇంతకీ నేనెవరో
చెప్పగలరా?





చిట్టి హృదయాలు

పదకొండు ఫేస్‌బుక్ పోస్టులు.. యాభై ఏడు ఈ-మెయిల్స్.. వంద ఫోన్ కాల్స్.. రెండొందల వాట్సాప్ మెసేజ్‌లు.. మూడొందల ఎస్ఎమ్ఎస్‌లు... ఐదుగురికి ప్రాణం పోశాయి. ఎలా?

* * *

అందరూ స్కూలు విద్యార్థులే. కానీ అందరిలోనూ ఏదో చేయాలనే ఆరాటమే. వాళ్ల ముందున్నది.. కొండంత లక్ష్యం అయినా అధైర్యపడకుండా అడుగు ముందుకు వేశారు. హృదయ సంబంధ లోపంతో బాధపడుతున్న 41 మంది చిన్నారుల బతుకుల్లో నవ్వుల వెలుగులు పూయించారు.

అద్భుతం చేశాయ్!

కాంజెన్షియన్ హార్ట్ డిసీజ్(సీహెచ్‌డీ).. అంటే హృదయాకార లోపంతో పుట్టడం. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. మన దేశంలో ఏటా 1.6 లక్షల పిల్లలు.. హృదయ సంబంధ లోపాలతో పుడుతున్నారు. వారిలో దాదాపు 78 వేల మంది చనిపోతున్నారు. 33 శాతం మంది మాత్రమే ఈ వ్యాధికి చికిత్స చేయిస్తున్నారు. పేదలు, దిగువ మధ్యతరగతి కుటుంబాలు మాత్రం తమ పిల్లలకు ప్రాణాంతక వ్యాధి ఉందని తెలిసినా.. నయం చేయించడానికి తగినంత డబ్బులు లేక వారిని కోల్పోతున్నారు. ఎంతో తీవ్ర సమస్యగా పరిణమిస్తున్న దీని గురించి తెలుసుకున్న 'ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బెంగళూరు నార్త్' (డీపీఎస్‌బీఎన్) విద్యార్థులు తమ వంతుగా ఏమైనా చేయాలని భావించారు. అందుకోసం 60 రోజుల్లో 20 లక్షల రూపాయల విరాళాలు సేకరించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. సీహెచ్‌డీతో బాధపడే పేద చిన్నారులకు గుండె ఆపరేషన్ చేయించే ఉద్దేశంతో 'డీపీఎస్ బిగ్ హార్ట్స్' పేరుతో ఆన్‌లైన్ క్యాంపెయిన్‌కు శ్రీకారం చుట్టారు. 'ఫ్యుయల్ ఏ డ్రీమ్' ఆన్‌లైన్ క్రౌడ్ ఫండింగ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో క్యాంపెయిన్‌ను ముందుకు నడిపించారు.

ఇంటింటికీ వెళ్లి విరాళాలు సేకరించాలంటే.. ఎంతో సమయం వృథా అవుతుంది. అందుకే విద్యార్థులంతా ఆన్‌లైన్ మార్గాన్ని ఎంచుకున్నారు. విద్యార్థులు తమ కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్న వాళ్ల అందరికీ మెసేజ్‌ల రూపంలో తమ సందేశాన్ని పంపించారు. ఫేస్‌బుక్, యూట్యూబ్, వాట్సాప్, ఈ-మెయిల్.. ఇలా ప్రతి మాధ్యమాన్నీ వాడుకున్నారు.

- ఒక పిల్లోడికి 'గుండె ఆపరేషన్' చేయించాలంటే.. కనిష్ఠంగా 40 వేల రూపాయలు ఖర్చవుతుంది.
- 'డీపీఎస్‌బీఎన్'లో చదువుతున్న యాభై మంది విద్యార్థులు స్వచ్ఛందంగా ఈ క్యాంపెయిన్‌లో పాల్గొన్నారు.
- ఒక్కో విద్యార్థి విరాళాల ద్వారా మినిమమ్ 40 వేల రూపాయల సేకరించాలి.
- ఈ క్యాంపెయిన్ ద్వారా విద్యార్థులు 17 లక్షల రూపాయలను సేకరించారు. దాదాపు 41 మంది పేద చిన్నారులకు ఆయువు పోశారు.

'రెండు నెలల్లోనే.. మా విద్యార్థులు 41మంది చిన్నారుల జీవితాలను కాపాడారంటే. ఒక్కసారి ఊహించండి.. మనం తలుచుకుంటే ఎంతోమందికి జీవితాన్నివ్వగలం. సంతోషాలను పంచగలం. మంచి కోసం సమయాన్ని కేటాయించండి. వీలైనంత సాయం చేయండి. అందుకోసం టెక్నాలజీని వాడుకోండి'

- డీపీఎస్‌బీఎన్ ప్రిన్సిపాల్



'24 గంటల్లోనే నేను అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నాను. 40 వేలు పోగయ్యాయి. నాకు డబ్బులు ఇచ్చిన వాళ్లంతా సాయం చేయలేదు. ఓ ప్రాణాన్ని కాపాడారు. కేవలం ఒకే ఒక్క రోజులో.. ఓ ప్రాణం నిలబడింది. అప్పుడే నాకో ఆలోచన మొదలైంది. ఎంతోమంది మనసున్నవారున్నారు. సాయం చేయడానికి ముందుకు వస్తున్నారు. ఇక్కడితో ఆగిపోకూడదని అనుకున్నాను. ఐదు వారాలు నిరంతరాయంగా ఫోన్‌కాల్స్, మేసేజెస్, ఈమెయిల్స్ చేస్తూనే ఉన్నాను. నా ప్రయత్నం ఫలించింది. మొత్తంగా 2 లక్షల ఐదు వందల రూపాయల విరాళాలు సేకరించాను. ఐదుగురు చిన్నారుల ప్రాణం కాపాడాను. ఈ ఆనందాన్ని మాటల్లో చెప్పలేక పోతున్నాను'

- క్రిష్ చెంగప్ప

పదవినోదం


ఆధారాలకు సరైన ఆంగ్లపదాలను గడుల్లో రాయండి

1. మంచు			W
2. తక్కువ			W
3. విల్లు			W
4. ఆవు			W
5. వరుస			W

దారి కనుక్కోండి



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. సపంమీ ▸ ....
2. జబులు ▸ ....
3. వుకోలు ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. CWRO ▸ ....
2. CERA ▸ ....
3. DWIN ▸ ....

- పత్తిపాక అంకిత, హైదరాబాద్

చుక్కలు కలపండి



జవాబులు

చెప్పగలరా? : సమయం జంబ్లింగ్ వర్డ్స్ : 1.CROW 2.RACE 3.WIND
జంతర్‌మంతర్ : 1. సమీపం 2. జలుబు 3. కొలువు పదవినోదం : 1.dew 2.low 3.bow 4.cow 5.row 6.new

బార్లా

(ఒకటవ పేజీ తరువాయి)

ఉంటుంది. టెంట్‌ల్లో దొరికే బల్లలను రెంటుకు తెచ్చి సిట్టింగ్ ఏర్పాటు చేస్తున్నారు. మసక, మసక చీకట్లో ఓపెన్ స్థలాల్లోను, చీకటి రూముల్లోను, మద్యంబాబులు తెగ ఎంజాయ్ చేస్తున్నారు. ఆ స్థలాలకు రూ.లక్షల కొలదీ లీజులు చెల్లిస్తున్నారు. ఇదంతా ఒక వైపు. మద్యం అమ్మకాలను నియంత్రిస్తామని, బెల్టు షాపులను అరికడతామని సీఎం చెప్పిన మాట అమల్లోకి రాకపోగా ఇప్పుడు ఈ మద్యం షాపు కం బార్ల వ్యవహారం విచ్చలవిడిగా పెరిగిపోయింది.

నిబంధనలకు తిలోదకాలు

మద్యం నూతన పాలసీ అమలులో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ అధికారులు నిబంధనలకు పూర్తిగా తిలోదకాలు ఇచ్చారు. ప్రతి షాపు ఒక బార్ అండ్ రెస్టారెంట్‌గా మారిపోయింది. మద్యంషాపుల వద్ద తిరునాళ్లను తలపించే సందడి నెలకొంది. అసలు అది మద్యంషాపో బార్‌అండ్ రెస్టారెంటో తెలియని పరిస్థితి కోనసీమలో నెలకొంది. అమలాపురం పట్టణంలో నల్లవంతెన ఎదురెదురుగా ఏర్పాటుచేసిన రెండు మద్యంషాపులను అనూహ్యంగా విస్తరించారు. షెడ్లు వేసి వాటిలో బహిరంగంగా మద్యం సేవిస్తున్నారు. ఎక్సైజ్ సూపరింటిండెంట్ కార్యాలయానికి కేవలం కొన్ని అడుగుల దూరంలోనే ఈ దుస్థితి నెలకొంది. సాయంత్రమైతే ట్రాఫిక్ పరిస్థితి దారుణం. రోడ్లపైనే వాహనాలు నిలిపివేయడం వేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇక ఈదరపల్లి పంచాయతీ పరిధిలోకి వచ్చే ఓ భవనంలో ఆర్టీసీ బస్‌డిపో కాంప్లెక్స్ అవుట్‌గేట్ వద్ద నిబంధనలకు విరుద్ధంగా ఎక్సైజ్‌శాఖ మద్యంషాపు ఏర్పాటుకు అనుమతినిచ్చింది. దాంతో కాంప్లెక్స్‌లోకి వెళ్లే ప్రయాణికులకు మందుబాబులు చుక్కలు చూపిస్తున్నారు. ఇక్కడ షాపు ఏర్పాటుకు ఎక్సైజ్‌తోపాటు వివిధ ప్రభుత్వశాఖల అధికారులు అనుమతులు ఇవ్వడం వెనుక భారీగా అక్రమాలు జరిగినట్టు తెలుస్తోంది. జాతీయరహదారుల చెంతన షాపుల నిషేధం కారణంగా దూరంగా మద్యంషాపులు ఏర్పాటుచేయడంతో సేల్స్ పెంచుకునేందుకు వీలుగా ఎక్సైజ్‌శాఖ అన్ని నిబంధనలను గాలిలో కలిపేసింది. పర్మిట్ రూమ్‌ల పేరిట పెద్ద పెద్ద షెడ్లతో ప్రతి షాపు వద్ద ఒక మినీ బార్ ఏర్పాటైంది. అక్కడే ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, కూల్‌డ్రింక్స్ దుకాణాలు నెలకొల్పారు. తాత్కాలిక షామియానాలు వేసి బహిరంగంగా సేవించేందుకు ఏర్పాట్లుచేశారు. అంబాజీపేట పోలీస్‌స్టేషన్ సమీపంలో భారీ షెడ్లను ఏర్పాటుచేశారు. అనాతవరం కొబ్బరితోటలో కూడా భారీ ఏర్పాట్లుచేశారు. రావులపాలెం సీఆర్‌సీ రోడ్డు నిత్యం తిరునాళ్లను తలపిస్తోంది. ఆ రోడ్డులో నాలుగు బ్రాందీషాపులు పోటీపోటీగా ఏర్పాటుచేయడంతో మందుబాబుల రహదారిగా మారిపోయింది. ఇలా కోనసీమలో వెలసిన మద్యంషాపు చెంతనే మినీ బార్లే ఏర్పాటయ్యాయి. ఇక బెల్ట్‌షాపులు కూడా షరామామూలుగానే కొనసాగుతున్నాయి. నిరోధం అనే మాట ఇక్కడ చెల్లుబాటు కాదనేది జగమెరిగిన సత్యం.

పర్మిట్ రూంలకు అనుమతి

జిల్లాలో ఈ పరిస్థితి గురించి ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అరుణారావును ఆంధ్రజ్యోతి వివరణ కోరగా అన్ని షాపులకు పర్మిట్ రూంలు అనుమతించినట్టు తెలిపారు. అసలు పర్మిట్ రూం ఉంటేనే షాపు ఇచ్చామని, దీనివల్ల అదనంగా రూ.5 లక్షలు వంతున కట్టించుకున్నట్టు ఆయన తెలిపారు. దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందన్నారు. ముఖ్యంగా గతంలో షాపుల్లో తాగడానికి వీలులేకపోవడం వల్ల బాటిల్ కొనుక్కుని దారిలో ఎక్కడోచోట తాగేవారని, దీనివల్ల కొన్ని సమస్యలు ఏర్పడేవని చెప్పారు. ఇవాళ పర్మిట్ రూంలోనే కూర్చుని తాగి వెళుతున్నారని, దీనివల్ల ఇతరులకు న్యూసెన్స్ తగ్గిందని ఆయన వివరించారు. పర్మిట్ రూంలు అంత చిన్నవి కాకుండా, అంత పెద్దవి కాకుండా ఉండాలని మాత్రం ఆయన చెప్పుకొచ్చారు.

65 షాపుల పెండింగ్

జిల్లాలో మొత్తం 534 మద్యం షాపులు, 43 బార్లకు లైసెన్సులు ఇచ్చారు. కానీ కొన్నిచోట్ల ప్రజలు వ్యతిరేకించడం వల్ల ఇప్పటివరకూ 65 షాపులు, 12 బార్లను పెట్టలేకపోయారు. కడియం మండలంలో ఆరు షాపులు ఇంకా పెట్టలేకపోయారు. అక్కడ ప్రజలు ముఖ్యంగా మహిళలు ఊరుకోవడంలేదు. గొల్లప్రోలులో మూడుషాపులు, రెండుబార్లకు ఏర్పాటు చేయకుండా ప్రజలు గొడవ చేస్తున్నారు. ఏడిదలో రెండు షాపుల పరిస్థితి ఇలానే ఉంది. ఇక బెల్టుషాపులు 99శాతం వరకూ అదుపు చేసినట్టు అధికారులు చెబుతున్నారు. కానీ గ్రామీణప్రాంతాల్లో ఇంకా అక్కడక్కడా కనిపిస్తున్నాయి. రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాల్లో నాటుసారా మరింత నిషాగా పారుతోంది. ఇటీవల మద్యం ఎంఆర్‌పీరేట్లు కూడా పెరిగాయి. అధికారులే ఈ రేట్లను పెంచడం వల్ల ఆయా షాపుల వద్ద రేట్లు వివరాలను ఫ్లెక్సీల ద్వారా ప్రదర్శిస్తున్నారు.

'కోడి' చౌక

(ఒకటవ పేజీ తరువాయి)

తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు, విశాఖ, చిత్తూరు జిల్లాల్లో పౌల్ట్రీ పరిశ్రమ అధికంగా ఉంది. ఇక్కడి నుంచే గుడ్లు ఒరిస్సా, భూటాన్, బీహార్, బెంగాల్, నాగాలాండ్, అస్సాం వంటి రాష్ట్రాలకు సప్లయి అవుతూఉంటాయి. దీనితో ఈ ప్రాంతాల్లో కోళ్ల పరిశ్రమ బాగా విస్తరించింది. జూన్ 15వ తేదీ వరకూ కోడి (లైవ్) కిలో ధర రూ.110 వరకూ అమ్మింది. స్కిన్‌లెస్ చికెన్ కిలో రూ.180 వరకూ రిటైల్‌గా అమ్మారు. దీంతో రైతులు విపరీతంగా కోడిపిల్లల పెంపకాన్ని పెంచేశారు. ఉదాహరణకు తూర్పుగోదావరి జిల్లాలో నెలకు 15 లక్షల కోడిపిల్లలు పెంచుతుంటారు. కానీ ఇటీవల వాటి సంఖ్య 25 లక్షలకు చేరింది. ఈలోపుగా శ్రావణమాసం మొదలైంది. అంతే కాక వర్షాకాలం సీజన్ ప్రారంభం కావడంతో డయేరియా, అతిసార తదితర కారణాలవల్ల మార్కెట్ కంట్రోల్ అయ్యిందని పశుసంవర్ధక శాఖ అధికారులు చెబుతున్నారు.

కిలో కోడి ధర రూ.55

ప్రస్తుతం రైతువారీ పరిశీలిస్తే కిలో కోడి లైవ్ ధర రూ.55 ఉంది. రైతులకు రూ.53లే గిట్టుబాటు అవుతుంది. గత నెలలో రెండు కిలోల కోడికి రూ.220 వచ్చేది. సాధారణంగా బాయిలర్ కోడి రూ.150కి ధర పలికితే నో లాస్ నో గెయిన్‌గా ఉంటుంది. కానీ ఇవాళ ధర విపరీతంగా పడిపోవడం వల్ల కోడికి రూ.40 వరకూ నష్టం వస్తున్నట్టు రైతులు వాపోతున్నారు. ఒక కోడిపిల్లను ఆరువారాలు పెంచితే రెండు కేజీల కోడి అవుతుంది. దానికి మూడున్నర కేజీల మేతవేయాలి. కిలో మేత ధర రూ.28లు, అంటే ఆరు వారాల్లో ఒక కోడి పిల్లను పెంచడానికి రూ.98 ఖర్చవుతుంది. పిల్ల ధర ప్రస్తుతం రూ.32గా ఉంది. కొద్దిరోజుల కిందట రూ.45లకు అమ్మింది. రాష్ట్రవ్యాప్తంగా నెలకు 2 కోట్ల 25 లక్షల బాయిలర్ కోడి పిల్లలను పెంచుతారు. ఈ నేపథ్యంలో చికెన్ ధరలు తగ్గిపోవడంతో రైతులకు కోట్లాది రూపాయల నష్టం ఏర్పడింది.

గుడ్డు ధర పతనం

ఈసారి గుడ్డు ధర కూడా బాగా పతనమైంది. వేసవికాలంలో రూపాయిన్నర వరకూ పడిపోయిన ధర కొద్దిరోజుల కిందట వరకూ బాగా పెరిగింది. రిటైల్ మార్కెట్‌లో రూ.4లకు ఇస్తున్నారు. కానీ ప్రస్తుతం రైతువారీ ధర రూ.2.92 పైసలు మాత్రమే. వాస్తవానికి ప్యాకింగ్ ధర రూ.2.98 పైసలు. అందులో ఆరు పైసలు కమిషన్‌గా పోతాయి. అందువల్ల రైతులకు దక్కేది రూ.2.92 పైసలే. వాస్తవానికి రూ.3.25 పైసలు ధర ఉంటే రైతుకు గిట్టుబాటు ఉంటుంది. ఇది పతనమైపోవడంతో ప్రస్తుతం సుమారు ఒక్కో గుడ్డుకు 33 పైసలు నష్టం ఏర్పడుతుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతాల నుంచి ఇతర రాష్ట్రాలకు ప్రతిరోజూ సుమారు 6 కోట్ల గుడ్లు ఎగుమతి అవుతుంటాయి. ఆయా రాష్ట్రాల్లో 15 రోజులకంటే ముందే శ్రావణమాసం మొదలైంది. ఈ నేపథ్యంలో అక్కడ వినియోగం తగ్గింది. తెలుగు రాష్ట్రాల్లో కూడా శ్రావణమాసం ప్రారంభం కావడంతో గుడ్లు వినియోగం కూడా తగ్గినట్టు రాజమహేంద్రవరం పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వరరావు ఆంధ్రజ్యోతికి తెలిపారు. ఈ పరిస్థితుల్లో చికెన్ ధరతో పాటు గుడ్డు ధర కూడా పతనం కావడంతో ఆంధ్రప్రదేశ్‌లోని కోళ్ల పరిశ్రమకు రోజుకు సుమారు రూ.5 కోట్ల నష్టం ఉంటుందనేది ఒక అంచనా.

జెడ్పీ పీఠానికి..

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-కాకినాడ)

జిల్లా పరిషత్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పదవుల ఎంపిక కోసం బుధవారం ఎన్నిక జరగనుంది. జెడ్పీ ఛైర్మన్‌గా ఉన్న నామన రాంబాబు రాజకీయ కారణాలతో జూలై 6న పదవికి రాజీనామా చేశారు. అలాగే వైస్ ఛైర్మన్ పెండ్యాల నళినీకాంత్ కూడా రాజీనామా చేయడంతో ఈ రెండు పదవులకు ఖాళీ ఏర్పడింది. జెడ్పీ తాత్కాలిక ఛైర్మన్‌గా జగ్గంపేట జెడ్పీటీసీ మెంబర్ జ్యోతుల నవీన్‌ని నియమిస్తూ ప్రభుత్వం జీవో జారీచేసింది. దీని ప్రకారం నవీన్ జూలై 15న జెడ్పీ తాత్కాలిక ఛైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు. పూర్తిస్థాయి ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించడానికి ఎన్నిక అనివార్యమవుతుంది. జిల్లాలో 64 మండలాలకుగానూ, రాజమహేంద్రవరం, కాకినాడ అర్బన్ మండలాలకు జెడ్పీటీసీ సభ్యులు ఉండరు. మిగిలిన 62 మండలాలలోనూ.. ఎటపాక కొత్తగా ఏర్పడిన మండలం కావడంతో అక్కడ కూడా జెడ్పీటీసీ లేరు. విలీన మండలాలు ఏపీలో విలీనం కాకముందే జెడ్పీటీసీ ఎన్నికలు జరిగాయి. ఎటపాక భద్రాచలం మండలంలో ఉండేది. భద్రాచలం నుంచి గెలుపొందిన జెడ్పీటీసీ తెలంగాణ నుంచి గెలుపొందిన కారణంగా ఆ ప్రాంతానికే ప్రాతినిధ్యం వహిస్తానంటూ కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల ప్రకారం సదరు జెడ్పీటీసీ తెలంగాణకు కేటాయింపబడ్డారు. దీంతో ఎటపాక మండలానికి జెడ్పీటీసీలేరు. మిగిలిన 61 మండలాలకుగానూ.. టీడీపీకి 44 మంది, వైసీపీకి 17 మంది సభ్యుల బలం ఉంది. 31 మంది బలం ఉంటే జెడ్పీ ఛైర్మన్ ఎన్నికలో గెలుపొందే అవకాశం ఉంది. అయితే టీడీపీ బలం 44 ఉండడంతో జెడ్పీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక లాంఛనం కానుంది.

రేపు ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక

బుధవారం జెడ్పీ ఛైర్మన్ ఎన్నిక జరగనుంది. అదే రోజు వైస్ ఛైర్మన్ పదవికి కూడా ఎన్నిక జరగనుంది. టీడీపీకి సరిపడ మెజార్టీ ఉండడంతో ఈ రెండు పదవుల ఎన్నిక లాంఛనం కానుంది. జెడ్పీ ఛైర్మన్‌తో పాటు.. వైస్ ఛైర్మన్ నళినీకాంత్ కూడా సాంకేతిక కారణాలతో రాజీనామా చేశారు. బుధవారం జరిగే ఎన్నికలలో ఛైర్మన్‌గా నవీన్‌ను, వైస్ ఛైర్మన్‌గా నళినీకాంత్‌ను ఎన్నుకోనున్నారు.

తట్టు, రుబెల్లా టీకా శిబిరాలకు ఏర్పాట్లు పూర్తి: కలెక్టర్

కలెక్టరేట్: మీజిల్స్ (తట్టు), రుబెల్లా వ్యాధుల నుంచి 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలను కాపాడే మంగళవారం నుంచి సెప్టెంబరు 8వ తేదీ వరకు ప్రత్యేక టీకా వేయడానికి జిల్లాలో ఏర్పాట్లు పూర్తయినట్టు కలెక్టర్ కార్తికేయ మిశ్రా తెలిపారు. ఈ టీకాను జిల్లాలో 11,85,534 మంది పిల్లలకు వేయడం కోసం సుమారు 11,226 శిబిరాలు సిద్ధం చేశామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 7,85,106 మందికి, పట్టణ ప్రాంతాల్లో 3,09,543 మందికి, ఏజెన్సీలో 90,890 మంది పిల్లలకు టీకాలు వేస్తారన్నారు. ఇందుకోసం జిల్లా అంతటా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని, 3500 మంది సూపర్‌వైజర్లు పర్యవేక్షిస్తారని, 5800 అంగన్‌వాడీ కార్యకర్తలు, 4600 ఏఎన్‌ఎంల సర్వీసులు వినియోగిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ టీకాను మొదటిగా రాజమహేంద్రవరం, కాకినాడ కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు, తర్వాత గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లలకు వేస్తారన్నారు. ఎవరికైనా అస్వస్థత కలిగితే వెంటనే వైద్యం అందించడం కోసం ఏఈఎఫ్ఐ కిట్‌ను కూడా అందుబాటులో ఉంచుతామన్నారు. ఏజెన్సీలో సుమారు లక్ష మందికి టీకా వేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్టు వివరించారు. ప్రభుత్వ, ప్రయివేటు యాజమాన్యాల్లోని 5716 పాఠశాలలు, 5546 అంగన్‌వాడీ కేంద్రాలు, 186 ప్రభుత్వ వైద్యశాలల్లో టీకాలు వేస్తామన్నారు. పాఠశాల స్థాయిలో 6563, ఇతర బయట ప్రాంతాల్లో 3995, 186 వైద్యశాలల్లో 663 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ఎంఆర్ టీకా కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం తొమ్మిది గంటలకు కాకినాడలోని గాంధీ మునిసిపల్ హైస్కూలులో ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప లాంఛనంగా ప్రారంభిస్తారని డీఎంహెచ్‌వో డాక్టర్ కె.చంద్రయ్య తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ కార్తికేయమిశ్రా, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొంటారన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 6 7, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.

మిథునరాశి:(మే21-జూన్21): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితుల ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాల తీసుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరుతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ప్రతిపక్షాల దుష్ప్రచారాలపై బుద్ధిచెబుదాం
జిల్లా టీడీపీ సమన్వయకమిటీ సమావేశంలో మంత్రులు కళా, యనమల
రాష్ట్రం కోసం కష్టపడటమే చంద్రబాబు ధ్యేయం
రాష్ట్రాన్ని ఎలా దోచుకోవాలన్నదే జగన్ ఆలోచన

కుట్రలు తిప్పికొడదాం



టీడీపీ జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి యనమల తదితరులు

పిఠాపురం: ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంతోపాటు ప్రతిపక్షం సాగిస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని టీడీపీ అధ్యక్షుడు, విద్యుత్‌శాఖ మంత్రి కిమిడి కళావెంక్రటావు, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు పిలుపునిచ్చారు. పిఠాపురంలో సోమవారం సాయంత్రం జరిగిన టీడీపీ జిల్లా సమన్వయకమిటీ, ముఖ్యనాయకుల సమావేశంలో వారు ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. విభజన తర్వాత కట్టుబట్టలతో రోడ్డున పడ్డ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు శ్రమిస్తూ గాడిన పెట్టారన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని తెలిపారు. మంత్రి కళా వెంకట్రావు మాట్లాడుతూ తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చాటున ఉండి లక్ష కోట్లు దోచుకున్న జగన్‌కు నేడు అదే ఆలోచన, అదే ధ్యాస, అదే శ్వాసగా అధికారం కోసం వెంపర్లాడుతున్నారని విమర్శించారు. ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ ప్రజలకు అన్నివిధాల న్యాయంచేయాలనే ప్రభుత్వం పనిచేస్తున్నదని చెప్పారు.

చంద్రబాబు సూచనలకు అనుగుణంగా జడ్పీ చైర్మన్‌పదవికి రాజీనామాచేసిన జిల్లా టీడీపీ అధ్యక్షుడు నామన రాంబాబుకు కృతజ్ఞతలు తెలుపుతూ యనమల తీర్మానం ప్రతిపాదించంగా సమావేశం ఏకగ్రీవంగా ఆయోదించింది. పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై పలువురు సూచనలు చేశారు. ఇప్పటికే మంజూరు చేసి ఇంకా స్థలాలు అప్పగించని వాటిపై విచారణ జరిపి అర్హులకు స్థలాలు అందే విధంగా చూడాలని రామచంద్రపురం ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు కోరారు. సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి విమర్శలు తిప్పికొట్టాలని రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు సూచించారు.

ఇలా నిర్వహించడం తొలిసారి : ఎమ్మెల్సీ చిక్కాల

ప్రతీనెలా ఎదొక నియోజకవర్గంలో టీడీపీ జిల్లా సమన్వయకమిటీ సమావేశం నిర్వహించాలన్న పార్టీ అధినాయకత్వం సూచనను పాటించి తొలిసారిగా జిల్లాలో పిఠాపురంలో దీనిని నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్సీ, టీడీపీ కార్యక్రమాల అమలుకమిటీ చైర్మన్ వీవీవీ చౌదరి అన్నారు. సెప్టెంబరు 1నుంచి జరిగే ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమాన్ని అన్ని నియోజకవర్గాల్లో విజయవంతంగా నిర్వహించాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు కోరారు. ఆగస్టులో జగ్గంపేటలో టీడీపీ జిల్లా సమన్వయకమిటీ సమావేశం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో శాసనమండలి ఇన్‌చార్జి చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్, పిఠాపురం ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, వనమాడి కొండబాబు, వరుపుల సుబ్బారావు, పిల్లి అనంతలక్ష్మి, వేగుళ్ల జోగేశ్వరరావు, పెందుర్తి వెంకటేష్, సుబ్బరాజు, పులపర్తి నారాయణమూర్తి, ఆనం దరావు, మేయర్ పంతం రజనీశేషసాయి, తుని, రంపచోడవరం పార్టీఇన్‌చార్జిలు యనమల కృష్ణుడు, శీతంశెట్టి వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ కేవీవీ సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ చైర్మన్‌గా నవీన్ ఖరారు

జిల్లా పరిషత్ చైర్మన్‌గా జ్యోతుల నవీన్‌కుమార్, వైస్‌చైర్మన్‌గా పెండ్యాల నళినీకాంత్‌ల పేర్లు ఖరారయ్యాయి. ఆగస్టు 2న జడ్పీ చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పిఠాపురంలో సోమవారం జరిగిన టీడీపీ జిల్లా సమన్వయకమిటీ సమావేశం, అనంతరం జడ్పీటీసీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశాల్లో ఆర్థికమంత్రి యనమల మాట్లాడుతూ చంద్రబాబు సూచనలకు అనుగుణంగా ఈ పేర్లు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. అనంతరం జడ్పీ చైర్మన్, వైస్‌చైర్మన్‌లుగా ఎంపికైన నవీన్, నళినికాంత్‌లను అభినందించారు.



సమావేశానికి హాజరైన నాయకులు

బ్యాడ్మింటన్‌లో శివజ్యోతి ప్రతిభ



యనమల సమక్షంలో కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న శివజ్యోతి

కాకినాడ సిటీ: బ్యాడ్మింటన్‌లో మండపేట మండలం అర్తమూరుకు చెందిన శివజ్యోతి ప్రతిభ కనబరుస్తోంది. ఇటీవల ఆమె ప్రతిభను గుర్తిస్తూ బ్యాట్మింటన్ జాతీయ సంఘం కెనడా ఒలింపిక్స్‌కు అర్హత సాధించినట్లు సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. ఈఏడాది నవంబరులో కెనడాలో జరిగే ఐఎస్‌సీ ఒలింపిక్‌లో పాల్గొనడానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించాలని మంత్రి యనమల రామకృష్ణుడిని కోరింది. సోమవారం తిమ్మాపురం మంత్రి క్యాంపు కార్యాలయంలో వినతిపత్రాన్ని అందించింది. దీనిని పరిశీలించి ఆమెకు అవసరమైన సహాయం అందించాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రాకు యనమల సూచించారు. శివజ్యోతిది పేద కుటుంబం అని నవంబరులో కెనడాలో జరిగే ఐఎస్‌సీ ఒలింపిక్‌లో పాల్గొనడానికి రూ.3లక్షలు ఆర్థిక సహాయం చేయాలని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డిలు కోరారు.

సత్యదేవుని హుండీల ఆదాయం
రూ.90.92 లక్షలు



హుండీలో నగదు లెక్కిస్తున్న సిబ్బంది

అన్నవరం: రత్నగిరిపై కొలువుదీరిన సత్యదేవుని సన్నిధిలో భక్తులు హుండీల్లో సమర్పించిన కానుకలను సోమవారం లెక్కించగా రూ.90,92,820 నగదు, 104 గ్రాముల బంగారం, 790 గ్రాముల వెండి లభించాయి. వీటితోపాటుగా యూఎస్‌ఏకు చెందిన 477డాలర్లు, యూఏఈకి చెందిన 20దిరహమ్స్, సెంట్రల్ బ్యాంక్ ఖతర్‌కు చెందిన 162డాలర్లు సింగపూర్ 15, సౌదీఅరేబియా 14 డాలర్లు లభించాయి. 30రోజులకు గాను ఈ ఆదాయం సమకూరింది. లెక్కింపులో సిబ్బంది వ్రతపురోహితులు చేపట్టగా ఈవో జగన్నాథరావు, ట్రస్టీలు కొత్త కొండబాబు, సింగిల్‌దేవ్ సత్తిరాజు, యడ్ల బేతాళుడు, అవసరాల వీర్రాజు పర్యవేక్షించారు.

మనిషిని ఉన్నతీకరించిన సినారె కవిత్వం
కవిసంధ్య అధ్యక్షుడు శిఖామణి



సినారె జయంతి సభలో మాట్లాడుతున్న శిఖామణి

యానాం: ప్రాచీన కాలం నుంచి ఆధునిక కాలం వరకు కవిత్వం మనిషిని సంస్కరిస్తోందని, ఆ క్రమంలో డాక్టర్ సి.నారాయణరెడ్డి సృజించిన కవిత్వం మనిషిని ఉన్నతీకరించే దశలో కొనసాగిందని కవిసంధ్య అధ్యక్షుడు డాక్టర్ శిఖామణి పేర్కొన్నారు. యానాంలోని డాక్టర్ ఎస్ఆర్‌కే ప్రభుత్వ కళాశాల తెలుగు శాఖ, కవిసంధ్య సంయుక్త నిర్వహణలో సోమవారం జరిగిన సినారె 87వ జయంతి సభలో శిఖామణి ప్రధాన ప్రసంగం చేశారు. బహుముఖ ప్రజ్ఞశాలి నారాయణరెడ్డి 18 ప్రక్రియల్లో దాదాపు నూరు గ్రంథాలు రచించారన్నారు. సినారెకు యానాంతో ఆత్మీయ అనుబంధం ఉందన్నారు. తాను రచించిన సాహిత్య గ్రంథాలను సినారె ఆవిష్కరించడం తాను చేసుకున్న అదృష్టమన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ధనరాజ్ డానియేల్ మాట్లాడుతూ సినారె ఒక్క తెలుగులోనే కాదు, భారతీయ భాషల్లోనే లెజండరీ అని కొనియాడారు. కవిత్వానికి ఒక భాష ఉండదని, విశ్వభాష ఉంటుందన్నారు. ప్రాంతీయ పరిపాలనాధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు మాట్లాడుతూ యానాం అటు తెలంగాణకు, ఇటు ఆంధ్రకు చెందకపోయినప్పటికీ ఒక గొప్ప తెలుగువ్యక్తిగా సినారె జయంతి నిర్వహించడం విశేషమన్నారు. సభకు అధ్యక్షత వహించిన ప్రముఖ కవి దాట్ల దేవదానంరాజు మాట్లాడుతూ సినారె వంటి గొప్ప సాహితీవేత్తతో అనుబంధం కలగడం అదృష్టమన్నారు. సినారె గజల్లపై మాట్లాడిన రెంటాల వెంకటేశ్వరరావు, సినారె సినీగీతాలపై మాట్లాడిన అవధానుల మణిబాబు సభికులను ఆకట్టుకున్నారు. మధునాపంతుల సత్యనారాయణమూర్తి, వేదుల శ్రీరామసోమయాజులు అభినందనల ప్రసంగం చేశారు. కృష్ణమణి పాటలు అలరించాయి. సభలో కవిసంధ్య కార్యదర్శి డాక్టర్ వరుగు భాస్కరరెడ్డి, ప్రముఖ కవులు ముమ్మిడి నాగప్రసాద్, కామవరపు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

లాల్ ముఖచిత్రంతో రూ.150 నాణెం విడుదల

అమలాపురంటౌన్: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు లాలాలజపతిరాయ్ 150వ జయంతిని పురస్కరించుకుని కోల్‌కత్తా టంకశాల రూ.150, రూ.10 నాణేలను విడుదల చేసింది. లాల్-బాల్-పాల్ త్రయంలో ఒకరైన లాలాలజపతిరాయ్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌లో చురుగ్గా పనిచేశారు. 1928లో సైమన్ కమిషన్‌లో గాయపడ్డ లాలాలజపతిరాయ్ కొద్దిరోజులకే మృతిచెందారు. లాల్ ముఖచిత్రంతో విడుదల చేసిన నాణేలను అమలాపురం ఎన్టీఆర్ మార్గ్‌లో ఉన్న భారతీయ స్టేట్‌బ్యాంకు సీనియర్ అసిస్టెంట్ ఇవటూరి రవిసుబ్రహ్మణ్యం ప్రత్యేక ఆర్డర్‌పై సేకరించారు.



లాలా లజపతిరాయ్ ముఖచిత్రంతో విడుదల చేసిన రూ.150 నాణెం

విచ్చలవిడిగా పందులు సంచరిస్తే చర్యలు

అమలాపురంటౌన్: అమలాపురం పురపాలక సంఘం కార్యాలయంలో సోమవారం చైర్మన్ చిక్కాల గణేష్ పందుల పెంపకందారులతో సమావేశమయ్యారు. కమిషనర్ సీహెచ్‌వీవీఎస్ బాపిరాజు, కౌన్సిలర్ ఆశెట్టి ఆదిబాబు పాల్గొన్నారు. పట్టణంలో పందులు స్వైరవిహారం చేస్తున్నట్టు పలు ఫిర్యాదులు అందుతున్నాయని, 48 గంటల్లో విచ్చలవిడిగా తిరుగుతున్న పందులను అదుపుచేయాలని లేనిపక్షంలో చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీంతో పెంపకందారులు రాతపూర్వక హామీ ఇచ్చారు.

● మినీ ఇంటర్వ్యూ



పెన్షన్ల పంపిణీ మరింత వేగవంతం

అంబటి శారారాణి, ఎంపీడీవో

● పెన్షన్ల పంపిణీ వేగవంతం చేసేందుకు తీసుకుంటున్న చర్యలేంటి?

కలెక్టర్ ఆదేశాలమేరకు ప్రతినెలా 1వ తేదీ ఉదయం 6 గంటల నుంచి పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభిస్తున్నాం. మూడురోజుల్లో నూరుశాతం పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నాం.

● సాంకేతిక ఇబ్బందులు అధిగమిస్తున్నారా?

సాంకేతికంగా ఇబ్బందులను అధిగమించేందుకు ఇప్పటివరకు ట్యాబ్‌లలో ఉన్న వెర్షన్ 3.10ను 4.10కు పెంచారు. తద్వారా వేలిముద్రలు సరిగా పడకపోయిన వారికి వేగవంతంగా పెన్షన్లు ఇచ్చేందుకు ఈవెర్షన్ దోహదపడుతుంది.

● కార్పొరేషన్ల రుణాలకు దరఖాస్తులు అందాయా?

2017-18 సంవత్సరానికి ఎస్సీ కార్పొరేషన్ 147 యూనిట్లు మంజూరు చేసి రూ.1.46 కోట్లు సబ్సిడీ ప్రకటించింది. బీసీ కార్పొరేషన్ 111 యూనిట్లకు రూ.1.11 కోట్లు సబ్సిడీని ప్రకటించగా, ఆన్‌లైన్‌లో సోమవారం వరకు దరఖాస్తులు స్వీకరించాం.

అద్దె ఇళ్లల్లో ఇంకెన్నాళ్లు..

● అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణంలో నిర్లక్ష్యం

● ఏళ్ల తరబడి పరాయి పంచనే..

● కొన్నిచోట్ల భవనాలు పూర్తయినా ప్రారంభించని వైనం

అమలాపురంరూరల్: అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేకపోవడంతో ఇబ్బందులు వస్తున్నాయి. సగానికి పైగా అంగన్‌వాడీ కేంద్రాలకు నేటికీ ప్రభుత్వ భవనాలు లేవు. ఇదిలాంటే నిర్మించిన భవనాలను కూడా ప్రారంభించలేదు. ఇప్పటికే ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను అత్యాధునికంగా తీర్చిదిద్దుతామని ప్రకటించింది. ఆ దిశగా చర్యలు కూడా చేపట్టింది. అయినప్పటికీ నేటికీ చాలా భవనాలు పరాయి పంచనే ఉన్నాయి. ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి. లక్షలాది రూపాయలు విలువైన భూములను దాతలు అంగన్‌వాడీ కేంద్రాలకు దానం చేశారు. ఆ దాతల ఔదార్యాన్ని గుర్తించాల్సిన బాధ్యత అధికారులకు ఉంది. నిధులు కొరత లేకపోయినప్పటికీ అంగన్‌వాడీ కేంద్ర భవన నిర్మాణాల్లో ఎందుకు జాప్యం జరుగుతుందో ఉన్నతాధికారులే చెప్పాలి.

ఉపాధి హామీపథకంలో..

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం కింద అంగన్‌వాడీ కేంద్ర భవన నిర్మాణాలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనిలో భాగంగా అమలాపురం రూరల్ మండలంలో పది అంగన్‌వాడీ భవనాలను నిర్మించేందుకు అవసరమైన చర్యలు ఏనాడో చేపట్టారు. వీటిలో బండారులంక శివారు చినచంద్రపురం-3 అంగన్‌వాడీ భవనంతోపాటు పేరూరు మెయిన్-1 అంగన్‌వాడీ కేంద్ర భవన నిర్మాణాలు ఇప్పటికే పూర్తిచేశారు. ఇక ఇందుపల్లి శివారు భట్లపాలెం, అంబేద్కర్ విగ్రహం వద్ద-6, సమనస-1, కామనగరువు శివారు బాలయోగికాలనీ, తాండవపల్లి-1, ఇమ్మిడివరప్పాడు, జనుపల్లి శివారు మన్నాకాలనీ అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. పేరూరు శివారు వెత్సావారి అగ్రహారంలోని కేంద్రం నిర్మాణపనులు ఇంతవరకు ప్రారంభం కాలేదు.

పూర్తయ్యాయి..మరి ప్రారంభం ఎప్పుడో..

మూడునాలుగేళ్ల క్రితం భట్నవిల్లి హైటెక్‌కాలనీ, ఇందుపల్లిలో అంగన్‌వాడీ కేంద్ర భవన నిర్మాణాలు పూర్తయ్యాయి. అయినప్పటికీ పెయింటింగ్ పని పూర్తిచేయలేదని, టాయిలెట్లు నిర్మించలేదన్న నెపంతో నేటికీ వాటిని ప్రారంభించలేదు. కనీసం ఎప్పుడు ప్రారంభిస్తారోకూడా తెలియని పరిస్థితి. ఇదిలావుండగా, ఏపీఐపీ పథకం కింద జనుపల్లి శివారు రంగావీధి, వన్నెచింతలపూడి శివారు ఉప్పుచెరువుగట్టు, పేరూరు శివారు ఇందిరాకాలనీల్లో కేవలం నామమాత్రపు పనులతో భవన నిర్మాణాలు నిలిచిపోయాయి. అయినప్పటికీ వాటి నిర్మాణాలను పూర్తిచేయడానికిగాని, వాటిని ప్రారంభించడానికి కానీ ఆ శాఖ అధికారులు శ్రద్ధ తీసుకోకపోవడం శోచనీయం.

వేదాంత ఫౌండేషన్ దత్తత

అమలాపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో పలు అంగన్‌వాడీ కేంద్రాలను వేదాంత ఫౌండేషన్ దత్తత తీసుకుంది. వేదాంత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు 25 అంగన్‌వాడీ కేంద్రాలకు భవనాలు నిర్మించేందుకు ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. అల్లవరం, అమలాపురం రూరల్, ఉప్పలగుప్తం, అంబాజీపేట మండలాల్లో ఈ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భవన నిర్మాణాలు చేపట్టనున్నారు. అత్యాధునికంగా అంగన్‌వాడీ కేంద్రాలను నిర్మించడంతో పాటు సోలార్ సిస్టమ్‌లో విద్యుత్ సదుపాయం కల్పించడం, విద్యార్థులు చేతులు కడుక్కునేందుకు వీలుగా వాషింగ్ బేసిన్లతో పాటు చుట్టూ ప్రహరీ నిర్మాణం, విద్యార్థులను ఆకట్టుకునేలా కేంద్రం చుట్టూ బొమ్మల పెయింటింగ్‌లు వేయనున్నారు. ఇప్పటికే వేదాంత ఫౌండేషన్ కోసం నాలుగు కేంద్రాలను మండలంలో గుర్తించారు. వాటిలో వన్నెచింతలపూడి ముంగండవారిపేట, సమనస కొండదిబ్బ, ఈదరపల్లి జనరల్, రోళ్లపాలెం చిట్టిచెరువు అంగన్‌వాడీ కేంద్రాలను దత్తత ఇవ్వనున్నారు.



ఇందుపల్లిలో నిరుపయోగంగా ఉన్న భవనం

● అమలాపురం రూరల్

బీమా ఏజెంట్లుగా అవకాశం

అమలాపురం టౌన్: భారత ప్రభుత్వం తపాలాశాఖ ద్వారా ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న తపాలా జీవితబీమా, గ్రామీణ తపాలా జీవితా బీమా సేవలకు ఆసక్తిగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్టు అమలాపురం ప్రధాన తపాలా కార్యాలయ సూపరింటెండెంట్ జి.షణ్ముకేశ్వరరావు కోరారు. తపాలా జీవితబీమా సేవలకు కమిషన్ ప్రాతిపదికన ఏజెంట్లను నియమించనున్నట్లు చెప్పారు. అభ్యర్థులు సమీపంలోని ప్రధాన తపాలా కార్యాలయం, ఉప తపాలా కార్యాలయాలను సంప్రదించాలని కోరారు. దరఖాస్తులను ఆగస్టు 18వ తేదీలోగా అందజేయాలని, ఆగస్టు 22న ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు.

● సినిమా గైడ్

అమలాపురం

శ్రీవెంకటపద్మావతి

స్క్రీన్-1	వైశాఖం
స్క్రీన్-2	బాహుబలి
గణపతి	నిన్నుకోరి
రమా	శమంతకమణి
శేఖర్ స్క్రీన్-1	శమంతకమణి
స్క్రీన్-2	మాయామాల్
శ్రీలలిత	దువ్వాడ జగన్నాథం
వెంకటరామ	దండుపాళ్యం-2
వెంకటరమణ	ఫిదా

రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపిక

అమలాపురంటౌన్: ఆగస్టులో జరిగే రాష్ట్రస్థాయి అండర్-19 చెస్ పోటీలకు అమలాపురం విక్టరీ అకాడమీ విద్యార్థులు ముగ్గురు ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ టీవీ సురేష్‌కుమార్ తెలిపారు. రాజమహేంద్రవరం టౌన్‌హాలులో జిల్లా చెస్ సంఘం నిర్వహించిన అండర్-19 చెస్ పోటీల్లో విక్టరీ అకాడమీ విద్యార్థులు మరోసారి అద్భుత ప్రతిభ చాటారన్నారు. విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లానుంచి నలుగురు ఎంపిక కాగా, వారిలో ముగ్గురు అమలాపురం విక్టరీ అకాడమీ విద్యార్థులు కావడం విశేషమన్నారు. జాతీయస్థాయి క్రీడాకారుడైన మొగలి చైతన్య ద్వితీయస్థానం సాధించగా, కొల్లు గౌతమ్ ధర్మా తృతీయ, ద్రాక్షారపు సాత్విక్ నాలుగో స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు సురేష్‌కుమార్ తెలిపారు. సోమవారం విక్టరీ అకాడమీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చదరంగం క్రీడాకారులను పలువురు అభినందించారు.



పోటీలకు ఎంపికైన విద్యార్థులు

వివిధ పోటీల్లో భాష్యం విద్యార్థుల ప్రతిభ

అమలాపురంటౌన్: ఎల్‌జీ ఫ్రీడం ఫెస్ట్-2017లో భాగంగా నిర్వహించిన పోటీల్లో అమలాపురం భాష్యం ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ చాటినట్టు ప్రిన్సిపాల్ జవ్వాది వెంకటశ్రీనివాస్ సోమవారం తెలిపారు. ఫ్రీడమ్ ఫెస్ట్‌లో భాగంగా నృత్య, సంగీత, చిత్రలేఖనం పోటీల్లో పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ చాటి బహుమతులు దక్కించుకున్నారన్నారు. పోటీల్లో కె.రోహిత్, ఎన్.భావ్యలహరి, కె.తనూజ, ఎ.సహస్ర, కె.సృజన, బి.చైత్రలు ప్రథమ స్థానం సాధించారని ఎం.స్నేహశ్రీ, కేఎల్‌ఆర్ సంజనసాహితి, వి.ఆశ్రిత, పి.ప్రణతి, వి.వందిత ద్వితీయ స్థానాలు సాధించారని చెప్పారు. ఎల్‌జీ ఫ్రీడం ఫెస్ట్ విజేతలను భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ, జోనల్ ఇన్‌చార్జి గోవిందరాజు, చాంప్స్ ఇన్‌చార్జి నాగశ్రీ అభినందించారు.



ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

నిరంతర పరిశోధనలతోనే సత్ఫలితాలు

అమలాపురంటౌన్: అధ్యాపకుల నిరంతర పరిశోధనలతోనే విద్యా వ్యవస్థ సత్ఫలితాలను సాధిస్తుందని ఎస్‌కేబీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ వక్కలంక కృష్ణమోహన్ అన్నారు. అధ్యాపకులు నిరంతర విద్యార్థులుగా ఉండాలన్నారు. నిరంతరం పరిశోధనలు చేస్తూ విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడం విశేషమని కొనియాడారు. ఆంధ్ర విశ్వకళాపరిషత్ స్నాతకోత్సవంలో భాగంగా అమలాపురం ఎస్‌కేబీఆర్ కళాశాలకు చెందిన అయిదుగురు అధ్యాపకులు పీహెచ్‌డీ పట్టాలను పొందిన సందర్భంగా సోమవారం అభినందన సభ నిర్వహించారు. ఆర్థికశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం.బాలాస్వామి(వ్యవసాయ ఆర్థికశాస్త్రంపై), గణిత విభాగాధిపతి డాక్టర్ డీసీహెచ్ పాపారావు(రెలిటివిటీ-కాస్మటాలజీ) అనే అంశంపైన, ఆంగ్ల విభాగాధిపతి డాక్టర ఎస్ఎన్ మద్దిలేటి(అమిత్‌ఘోష్ నవలలపైన), ఆంగ్ల అధ్యాపకుడు డాక్టర్ ఆశిష్‌బాబు(సామాజిక రాజకీయ స్థితిగతులపై), సంస్కృత విభాగాధిపతి డాక్టర్ ఏవీఎస్ శర్మ(మను ధర్మశాస్త్రంపై) పరిశోధనలు చేయగా పీహెచ్‌డీ గుర్తింపు పొందారు. వారిని కళాశాల పాలకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.సుబ్బరాజు, జేవీజీఆర్ భానో, అధ్యాపక ప్రతినిధి పెచ్చెట్టి కృష్ణకిశోర్ అభినందించారు.



పీహెచ్‌డీలు చేసిన అధ్యాపకులు

కాపుల నిరసన

అల్లవరం: ముద్రగడ పద్మనాభం చేపట్టిన పాదయాత్ర పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని అల్లవరం తహసీల్దార్ కార్యాలయం వద్ద కాపు జేఏసీ నాయకులు సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ముద్రగడ నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ వడ్డి సత్యవతికి అందజేశారు. మండల కాపు కన్వీనర్ చిట్నీడి శ్రీనివాస్, మాకిరెడ్డి సత్తిబాబు, వంగా దొరయ్యానాయుడు, తోరం రమేష్, బసవా వరహాలు, కంకిపాటి సుబ్బారావు, మేడిద సుబ్రహ్మణ్యం, మెరికల శ్రీనివాస్, బండిగుప్తాపు సత్యనారాయణ, మొయిల సోమరాజు, బండగుప్తాపు చిట్టివెంకన్న పాల్గొన్నారు.



కాపు నేతల ఆందోళన

ఎస్.యానాంలో ఆలయ శిఖర పునఃప్రతిష్ఠ పూజలు

ఉప్పలగుప్తం: ఎస్.యానాంలో నూతనంగా నిర్మించిన విజయగణపతి శిలామయ ధ్రువబేర ఆలయ శిఖర పునఃప్రతిష్ఠ మహోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. సుదర్శనం వెంకటజనార్దనాచార్యులు పర్యవేక్షణలో ఆలయ పూజారులు సోమవారం దీక్షాధారణ, అంకురార్పణ, శాంతిహోమం పూజలు నిర్వహించారు. ఈనెల 1,2 తేదీల్లో ఆలయ శిఖర ప్రతిష్ఠ ప్రత్యేకపూజలు జరుగుతాయని నిర్వహణ కమిటీ తెలిపింది. సోమవారం జరిగిన పూజాకార్యక్రమాల్లో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు



శిఖర ప్రతిష్ఠ పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



నిరసనల హోరు..

- అమలాపురంలో కాపు నేతల ఆందోళనలు
- కాపులను ఉగ్రవాదుల్లా చూడవద్దని నిరసన
- ఓటు కావాలంటే రిజర్వేషన్‌ కల్పించాలని ఫ్లెక్సీల ప్రదర్శన

అమలాపురంటౌన్: కాపు అనుబంధ కులాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలుచేయకుంటే అధోగతి తప్పదని కాపు ఉద్యమనాయకులు హెచ్చరించారు. ఆగస్టు 3 నుంచి ప్రారంభం కానున్న కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం పాదయాత్రను కాపుజాతి విజయవంతం చేస్తుందని స్పష్టం చేశారు. కాపులను ఉగ్రవాదులుగా చూపించాలని చూస్తున్న ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామన్నారు. శాంతియుతంగా పాదయాత్ర నిర్వహించి ఇచ్చిన హామీలను అమలుచేయాలని కోరడం కూడా తప్పేనా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం అమలాపురంలో కాపు ఉద్యమ నాయకుల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు.

కాపులు ఉగ్రవాదులు కాదని చాటుదాం..

ఉద్యమనాయకుని వెంట నడుద్దాం..ఉగ్రవాదులం కాదని చాటుదామంటూ కాపు ఉద్యమనేత కల్వకొలను తాతాజీ ఆధ్వర్యంలో సోమవారం మోబర్లీపేటలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన కాపునాయకులు తాతాజీ నివాసం వద్దకు చేరుకుని నిరసన ప్రదర్శన చేపట్టారు. ముఖాలకు నల్లటి పాలిథిన్ కవర్లు ముసుగులుగా ధరించి ప్రభుత్వతీరును విమర్శిస్తూ నినాదాలు చేశారు. ముద్రగడ వెంటే కాపుజాతి నడుస్తుందన్న విషయాన్ని పాలకులు గుర్తించాలన్నారు. ఒక్కసారిగా ఉద్యమ నాయకులు రోడ్డెక్కడంతో పోలీసులు పరుగులు తీశారు. పట్టణ సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనను అడ్డుకున్నారు. కార్యక్రమంలో నాయకులు వాకపల్లి శ్రీను, గొలకోటి వెంకటేశ్వరరావు, యేడిద శ్రీను, మేడిద రమేష్, వంటెద్దు వెంకన్నాయుడు, అరళ్లపల్లి ముత్యం, చిక్కం కిట్టు, డేగల రమణ, సలాది చక్రి, సుంకర పెదకాపు, మునుకోటి జాజి, దూలం బుజ్జి, వాకపల్లి ఆదిత్యం, జక్కపు శ్రీను, కొలిశెట్టి ప్రసాద్, గొలకోటి సంజీవ్, నల్లా చిన్న, యాళ్ల సురేష్, పోలిశెట్టి రమేష్, మైపాల మణికంఠ



నల్లా విష్ణుమూర్తి నివాసం వద్ద ఆందోళన

తదితరుల పాల్గొన్నారు.

రిజర్వేషన్లు కల్పిస్తే ఓట్లేస్తాం..

కాపు అనుబంధ కులాల ఓట్లు కావాలంటే తక్షణం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా బీసీ రిజర్వేషన్‌ ను అమలు చేయాలని కాపు రిజర్వేషన్ పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లా విష్ణుమూర్తి, రాష్ట్ర కాపు జేఏసీ జాయింట్ కన్వీనర్ నల్లా పవన్‌కుమార్ అన్నారు. తక్షణం రిజర్వేషన్లు ప్రకటించకపోతే ఓటమి తప్పదని హెచ్చరించారు. రవణం వీధిలో సోమవారం విష్ణుమూర్తి, పవన్‌కుమార్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన జరిగింది. ఆగస్టు 3 నుంచి ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం చేపట్టనున్న నిరవధిక పాదయాత్రలో కాపుజాతి పాల్గొని ప్రభుత్వానికి సత్తాచాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కోనసీమ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు సలాది నాగేశ్వరరావు, చిక్కం సూరిబాబు, బసవా సూర్యచంద్రరావు, అయ్యల సత్యనారాయణ, కరాటం ప్రవీణ్, మామిడిపల్లి రాము, సుంకర లక్ష్మణ్, చెల్లు వైకుంఠం, సుంకర సుధ, ఎం.సత్తిబాబు, జక్కంపూడి కిరణ్, పేరాబత్తుల ప్రసాద్, తూము నాయుడు, సుంకర స్వామినాయుడు, మేకల సత్యనారాయణ, నిమ్మకాయల కిశోర్, డి.వీరబాబు తదితరులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



ఆందోళనకారులను అడ్డుకుంటున్న పోలీసులు

పగలు ఎండ..రాత్రి వర్షం

అమలాపురం(ఆంధ్రజ్యోతి): మళ్లీ వేసవి వచ్చిందా అన్నట్టు ఎండలు మండిపోతున్నాయి. ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. రాత్రివేళల్లో కూడా ఉష్ణోగ్రతలు కొనసాగుతున్న పరిస్థితులు ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. కొన్నిరోజులుగా పగటి ఉష్ణోగ్రతలు 35 నుంచి 37 డిగ్రీలపైనే నమోదు అవుతుండగా, రాత్రి సమయాల్లో కూడా వేడిగానే ఉంటోంది. రెండు రోజుల నుంచి పగటిపూట ఎండల తీవ్రత అధికంగా ఉంటోంది.. రాత్రివేళల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నా వాతావరణంలో చల్లదనం అనేది కనిపించడంలేదు. పగలు ఎండలు, రాత్రి వర్షాలతో వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. దీని కారణంగా ప్రజలకు ముఖ్యంగా చిన్న పిల్లలకు అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. రాత్రివేళల్లో కూడా వాతావరణంలో వేడి తగ్గకపోవడం వల్ల ప్రజలు ఉష్ణతాపం భరించలేకపోతున్నారు. ఈ పరిస్థితుల వల్ల విషజ్వరాలు, రొంప, దగ్గు, తలపోటు లాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. రొయ్యల చెరువుల నిర్వహణ ఇబ్బందికరంగా మారడంతో రైతులు కలవరపాటుకు గురవుతున్నారు. భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టకపోవడం వల్ల రొయ్యలు నిరంతరాయంగా ఏరియేటర్ల ద్వారా ఆక్సిజన్ అందించడం అధిక వ్యయప్రయాసలతో కూడుకున్నదని ఆక్వా రైతులు ఆందోళన చెందుతున్నారు. దీనికితోడు గత కొన్నిరోజులుగా కోనసీమలోని వివిధ ప్రాంతాల్లో విద్యుత్‌కోతలు తీవ్రమై ప్రజలు మరింత ఇబ్బంది పడుతున్నారు.

అసిస్టెంట్ సర్జన్‌ గా నాగలక్ష్మి



ఉప్పలగుప్తం: పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ అడబాల విశ్వేశ్వరరావు ఆదేశాలమేరకు ఉప్పలగుప్తం పశువైద్య కేంద్రంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌గా విప్పర్తి పూర్ణిమానాగలక్ష్మి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సహాయ సంచాలకుని నియామకం జరిగే వరకు నాగలక్ష్మి విధులు నిర్వహిస్తారని విశ్వేశ్వరరావు తెలిపారు.

కబేళా నిర్వహణపై అభ్యంతరం: అధికారులకు ఫిర్యాదు

అమలాపురంరూరల్: కుమ్మరికాల్వ మేజర్ డ్రైన్ గట్టు గర్భాన్ని అనధికారికంగా ఆక్రమించి అక్రమంగా కబేళా నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డ్రైనేజీ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఆర్.సుబ్బారావు సోమవారం గ్రీవెన్స్‌సెల్‌లో ఫిర్యాదు చేశారు. కుమ్మరికాల్వగట్టు గర్భంలో నిర్వహిస్తున్న మేకల కబేళా వల్ల అంటువ్యాధులు ప్రబలే ప్రమాదముందని ఫిర్యాదులో పేర్కొన్నారు. జనావాసాల మధ్య డ్రైన్‌గట్టుపై షేక్‌బాబ్జి తదితరులు మేకల కబేళాను అనధికారికంగా ఏర్పాటు చేశారు. దాంతో ఆ ప్రాంతంలో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదముందని ఏఈ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈగలు, దోమలు విపరీతంగా పెరిగిపోవడంతోపాటు దుర్గంధంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. కబేళా నిర్వహణ వల్ల అంటువ్యాధులు ప్రబలే ప్రమాదముందన్నారు. ఇప్పటికే సీతాపతిరావుపేట వాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తక్షణం అనధికార కబేళా మూసివేయించి ప్రజారోగ్యాన్ని కాపాడాలని తహసీల్దార్ బండి బేబీజ్ఞానాంబ, ఎంపీడీవో ఎ.శారారాణిలకు ఫిర్యాదుచేశారు. అదేవిధంగా ఈదరపల్లి అంబేద్కర్‌కాలనీకి చెందిన ఎలిపే వీరవెంకటసత్యనారాయణ స్థానికంగా డ్రైన్ల నిర్మాణంలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయని, మురుగునీరు దిగే పరిస్థితి లేకుండా డ్రైన్లు నిర్మిస్తున్నారని గ్రీవెన్స్‌సెల్‌లో ఫిర్యాదుచేశారు. వీటితోపాటు గృహనిర్మాణాలు, ఇళ్లస్థలాలు, పెన్షన్ల కోసం అందిన ఫిర్యాదులను ఆయా శాఖలకు బదలాయించినట్టు తహసీల్దార్ చెప్పారు. గ్రీవెన్స్‌సెల్‌లో మండల వ్యవసాయాధికారి ఎన్‌వీవీ సత్యనారాయణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



ఫిర్యాదు అందిస్తున్న దృశ్యం

చెత్తకు, వృక్ష వ్యర్థాలకు అడ్డాగా పంట కాల్వ

తొలగించాలని వినతి

పి.గన్నవరం రూరల్: పి.గన్నవరం ప్రధాన పంటకాల్వ చెత్తకు, వృక్షాల వ్యర్థాలకు అడ్డాగా మారుతోంది. పెద్ద పెద్ద చెట్టు కొమ్మలకు సైతం ఆవాసమైంది. దీంతో సాగునీటి వేగం క్రమంగా తగ్గుతోంది. సాగునీరు ముందుకు వెళ్లకపోవడంతోపాటు లాకు తలుపులు కూడా ఛిద్రమవుతున్నాయి. దీంతో ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఉందని పలువురు అంటున్నారు. ప్రధాన పంటకాల్వ వెంబడి ఆక్రమణలకు గురై చెత్తా చెదారం పేరుకుపోతున్నాయి. ఈ చెత్తను పంటకాల్వలోకి తోసేయడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని పలువురు వాపోతున్నారు. ఇక్కడ ప్రవహిస్తున్న సాగునీరే దిగువన ఉన్న తాగునీటి చెరువులకు కూడా ఆధారం. ప్రాధాన్యమున్నప్పటికీ పరిస్థితిలో మార్పు రావడం లేదు. దీనిపై మొండెపులంక లాకు సూపరింటెండెంట్ పి.జాన్సన్‌ను వివరణ కోరగా భారీ వృక్షాలు, కొబ్బరాకులు, చెత్తాచెదారం ఎగువ నుంచి దిగువ ప్రాంతాలకు అధికంగా వస్తున్నాయన్నారు. ఎప్పటికప్పుడు లాకువద్ద కిందకు పంపించినప్పటికీ మళ్లీ యథాస్థితికి చేరుకుంటున్నాయన్నారు. సిబ్బంది కొరతతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ప్రజలే స్వచ్ఛందంగా పంట కాల్వలో చెత్త వేయకుండా ఉంటే మంచిదని ఆయన సూచించారు.



లాకులకు అడ్డంగా ఉన్న చెట్టు కొమ్మలు

కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	8000-8500
కొత్తకొబ్బరి (రెండవరకం)	6500
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	10000
గటుగట (వెయ్యి)	6500
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9000
గటుగట (వెయ్యి)	6,000
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	7000-7500
కొత్త(పచ్చి) (వెయ్యి)	8000-8500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

సమాచారం...

అరటి మార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ఠ రూ.	గరిష్ఠ రూ.
కర్పూర	100	200
చక్రకేళి (తెలుపు)	150	350
ఎర్రచక్కర కేళి	200	400
అమృతపాణి	100	300
బుషావళి	100	200
అరటి (బొంత)	100	200

- రావులపాలెం

భవిత కేంద్రాల్లో పిల్లలకు 'ఐఈఆర్‌టీ' సేవలు కీలకం

కాకినాడ (ఆంధ్రజ్యోతి): భవిత కేంద్రాల్లో ఉంటూ చదువుకుంటున్న ప్రత్యేక అవసరాల గల పిల్లలకు ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ ట్రైనర్ (ఐఈఆర్‌టీ)ల సేవలు ఎంతో కీలకమని సర్వశిక్షాభియాన్ ప్రాజెక్టు అధికారి (పీవో) మేకా శేషగిరి స్పష్టం చేశారు. జిల్లాలో నూతనంగా నియమించిన 39 మంది ఐఈఆర్‌టీలకు సోమవారం ఆయన కౌన్సెలింగ్ నిర్వహించారు. అర్హులకు నియామక ఉత్తర్వులు ఇచ్చారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ సమయపాలన పాటించి, పూర్తి సమయాన్ని విద్యార్థులకు కేటాయించాలన్నారు. జిల్లాలో 21 భవిత కేంద్రాలు, 43 నాన్ భవిత కేంద్రాలు ఉన్నాయన్నారు. భర్తీ చేసిన 39 పోస్టులతో ప్రతీ మండల కేం ద్రంలోనూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సేవ చేయడానికి ఇద్దరు ఐఈఆర్‌టీలు అందుబాటులో ఉంటారన్నారు. పూర్తి నిబద్ధతతో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సేవ చేయడంతో పాటు సర్వశిక్షాభియాన్‌కి మం చిపేరు తీసుకురావాలన్నారు. అలసత్వం వహించిన వారిని విధుల నుంచి తొలగిస్తామని హెచ్చరించారు. ఐఈఆర్‌టీ జిల్లా కో-ఆర్డినేటర్ ఇంటి వెంకట్రావు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సేవచేసే అవకాశం కలగడం అదృష్టమన్నారు. సదస్సులో ఏఎంవో చామంతి నాగేశ్వరరావు, అసిస్టెంట్ ఐఈఆర్‌టీ పవన్‌కుమార్, సూపరింటెండెంట్ ఎండీ షరీఫ్ పాల్గొన్నారు

★★★

ఆంధ్రజ్యోతి

కోనసీమ

మంగళవారం 1/8/2017

(13)

ఆంధ్రజ్యోతి ప్రాంతీయం



నిరసనల హోరు..

- అమలాపురంలో కాపు నేతల ఆందోళనలు
- కాపులను ఉగ్రవాదుల్లా చూడవద్దని నిరసన
- ఓటు కావాలంటే రిజర్వేషన్‌ కల్పించాలని ఫ్లెక్సీల ప్రదర్శన

అమలాపురంటౌన్: కాపు అనుబంధ కులాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలుచేయకుంటే అధోగతి తప్పదని కాపు ఉద్యమనాయకులు హెచ్చరించారు. ఆగస్టు 3 నుంచి ప్రారంభం కానున్న కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం పాదయాత్రను కాపుజాతి విజయవంతం చేస్తుందని స్పష్టం చేశారు. కాపులను ఉగ్రవాదులుగా చూపించాలని చూస్తున్న ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామన్నారు. శాంతియుతంగా పాదయాత్ర నిర్వహించి ఇచ్చిన హామీలను అమలుచేయాలని కోరడం కూడా తప్పేనా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం అమలాపురంలో కాపు ఉద్యమ నాయకుల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు.

కాపులు ఉగ్రవాదులు కాదని చాటుదాం..

ఉద్యమనాయకుని వెంట నడుద్దాం..ఉగ్రవాదులం కాదని చాటుదామంటూ కాపు ఉద్యమనేత కల్వకొలను తాతాజీ ఆధ్వర్యంలో సోమవారం మోబర్లీపేటలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన కాపునాయకులు తాతాజీ నివాసం వద్దకు చేరుకుని నిరసన ప్రదర్శన చేపట్టారు. ముఖాలకు నల్లటి పాలిథిన్ కవర్లు ముసుగులుగా ధరించి ప్రభుత్వతీరును విమర్శిస్తూ నినాదాలు చేశారు. ముద్రగడ వెంటే కాపుజాతి నడుస్తుందన్న విషయాన్ని పాలకులు గుర్తించాలన్నారు. ఒక్కసారిగా ఉద్యమ నాయకులు రోడ్డెక్కడంతో పోలీసులు పరుగులు తీశారు. పట్టణ సీఐ వైఆర్కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనను అడ్డుకున్నారు. కార్యక్రమంలో నాయకులు వాకపల్లి శ్రీను, గొలకోటి వెంకటేశ్వరరావు, యేడిద శ్రీను, మేడిద రమేష్, వంటెద్దు వెంకన్నాయుడు, అరళ్లపల్లి ముత్యం, చిక్కం కిట్టు, దేగల రమణ, సలాది చక్రి, సుంకర పెద కాపు, మునుకోటి జాజి, దూలం బుజ్జి, వాకపల్లి ఆదిత్యం, జక్కపు శ్రీను, కొలిశెట్టి ప్రసాద్, గొలకోటి సంజీవ్, నల్లా చిన్న, యాళ్ల సురేష్, పోలిశెట్టి రమేష్, మైపాల మణికంఠ తదితరుల పాల్గొన్నారు.



నల్లా విష్ణుమూర్తి నివాసం వద్ద ఆందోళన

రిజర్వేషన్లు కల్పిస్తే ఓట్లేస్తాం..

కాపు అనుబంధ కులాల ఓట్లు కావాలంటే తక్షణం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా బీసీ రిజర్వేషన్‌ ను అమలు చేయాలని కాపు రిజర్వేషన్ పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లా విష్ణుమూర్తి, రాష్ట్ర కాపు జేఏసీ జాయింట్ కన్వీనర్ నల్లా పవన్‌కుమార్ అన్నారు. తక్షణం రిజర్వేషన్లు ప్రకటించకపోతే ఓటమి తప్పదని హెచ్చరించారు. రవణం వీధిలో సోమవారం విష్ణుమూర్తి, పవన్‌కుమార్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన జరిగింది. ఆగస్టు 3 నుంచి ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం చేపట్టనున్న నిరవధిక పాదయాత్రలో కాపుజాతి పాల్గొని ప్రభుత్వానికి సత్తాచాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కోనసీమ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు సలాది నాగేశ్వరరావు, చిక్కం సూరిబాబు, బసవా సూర్య చంద్రరావు, అయ్యల సత్యనారాయణ, కరాటం ప్రవీణ్, మామిడిపల్లి రాము, సుంకర లక్ష్మణ్, చెల్లు వైకుంఠం, సుంకర సుధ, ఎం.సత్తిబాబు, జక్కంపూడి కిరణ్, పేరాబత్తుల ప్రసాద్, తూము నాయుడు, సుంకర స్వామినాయుడు, మేకల సత్యనారాయణ, నిమ్మకాయల కిశోర్, డి.వీరబాబు తదితరులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



ఆందోళనకారులను అడ్డుకుంటున్న పోలీసులు

పగలు ఎండ..రాత్రి వర్షం

అమలాపురం(ఆంధ్రజ్యోతి): మళ్లీ వేసవి వచ్చిందా అన్నట్టు ఎండలు మండిపోతున్నాయి. ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. రాత్రివేళల్లో కూడా ఉష్ణోగ్రతలు కొనసాగుతున్న పరిస్థితులు ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. కొన్నిరోజులుగా పగటి ఉష్ణోగ్రతలు 35 నుంచి 37 డిగ్రీలపైనే నమోదు అవుతుండగా, రాత్రి సమయాల్లో కూడా వేడిగానే ఉంటోంది. రెండు రోజుల నుంచి పగటిపూట ఎండల తీవ్రత అధికంగా ఉంటోంది.. రాత్రివేళల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నా వాతావరణంలో చల్లదనం అనేది కనిపించడంలేదు. పగలు ఎండలు, రాత్రి వర్షాలతో వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. దీని కారణంగా ప్రజలకు ముఖ్యంగా చిన్న పిల్లలకు అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. రాత్రివేళల్లో కూడా వాతావరణంలో వేడి తగ్గకపోవడం వల్ల ప్రజలు ఉష్ణతాపం భరించలేకపోతున్నారు. ఈ పరిస్థితుల వల్ల విషజ్వరాలు, రొంప, దగ్గు, తలపోటు లాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. రొయ్యల చెరువుల నిర్వహణ ఇబ్బందికరంగా మారడంతో రైతులు కలవరపాటుకు గురవుతున్నారు. భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టకపోవడం వల్ల రొయ్యలు నిరంతరాయంగా ఏరియేటర్ల ద్వారా ఆక్సిజన్ అందించడం అధిక వ్యయప్రయాసలతో కూడుకున్నదని ఆక్వా రైతులు ఆందోళన చెందుతున్నారు. దీనికితోడు గత కొన్నిరోజులుగా కోనసీమలోని వివిధ ప్రాంతాల్లో విద్యుత్‌కోతలు తీవ్రమై ప్రజలు మరింత ఇబ్బంది పడుతున్నారు.

అసిస్టెంట్ సర్జన్‌గా నాగలక్ష్మి

ఉప్పలగుప్తం: పశుసంవర్థకశాఖ డిప్యూటీ డైరెక్టర్ అడబాల విశ్వేశ్వరరావు ఆదేశాలమేరకు ఉప్పలగుప్తం పశువైద్య కేంద్రంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌గా విప్పర్తి పూర్ణిమానాగలక్ష్మి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సహాయ సంచాలకుని నియామకం జరిగే వరకు నాగలక్ష్మి విధులు నిర్వహిస్తారని విశ్వేశ్వరరావు తెలిపారు.



కబేళా నిర్వహణపై అభ్యంతరం: అధికారులకు ఫిర్యాదు

అమలాపురంరూరల్: కుమ్మరికాల్వ మేజర్ డ్రైన్ గట్టు గర్భాన్ని అనధికారికంగా ఆక్రమించి అక్రమంగా కబేళా నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డ్రైనేజీ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఆర్.సుబ్బారావు సోమవారం గ్రీవెన్స్‌సెల్‌లో ఫిర్యాదు చేశారు. కుమ్మరికాల్వగట్టు గర్భంలో నిర్వహిస్తున్న మేకల కబేళా వల్ల అంటువ్యాధులు ప్రబలే ప్రమాదముందని ఫిర్యాదులో పేర్కొన్నారు. జనావాసాల మధ్య డ్రైన్‌గట్టుపై పేక్‌బాబ్జి తదితరులు మేకల కబేళాను అనధికారికంగా ఏర్పాటు చేశారు. దాంతో ఆ ప్రాంతంలో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదముందని ఏఈ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈగలు, దోమలు విపరీతంగా పెరిగిపోవడంతోపాటు దుర్గంధంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. కబేళా నిర్వహణ వల్ల అంటువ్యాధులు ప్రబలే ప్రమాదముందన్నారు. ఇప్పటికే సీతాపతిరావుపేట వాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తక్షణం అనధికార కబేళా మూసివేయించి ప్రజారోగ్యాన్ని కాపాడాలని తహసీల్దార్ బండి బేబీజ్ఞానాంబ, ఎంపీడీవో ఎ.శారాదాలకు ఫిర్యాదుచేశారు. అదేవిధంగా ఈదరపల్లి అంబేద్కర్‌కాలనీకి చెందిన ఎలిపే వీరవెంకటసత్యనారాయణ స్థానికంగా డ్రైన్ల నిర్మాణంలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయని, మురుగునీరు దిగే పరిస్థితి లేకుండా డ్రైన్లు నిర్మిస్తున్నారని గ్రీవెన్స్‌సెల్‌లో ఫిర్యాదుచేశారు. వీటితోపాటు గృహనిర్మాణాలు, ఇళ్లస్థలాలు, పెన్షన్ల కోసం అందిన ఫిర్యాదులను ఆయా శాఖలకు బదలాయించినట్టు తహసీల్దార్ చెప్పారు. గ్రీవెన్స్‌సెల్‌లో మండల వ్యవసాయాధికారి ఎన్‌వీవీ సత్యనారాయణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



ఫిర్యాదు అందిస్తున్న దృశ్యం

చెత్తకు, వృక్ష వ్యర్థాలకు అడ్డాగా పంట కాల్వ

తొలగించాలని వినతి

పి.గన్నవరం రూరల్: పి.గన్నవరం ప్రధాన పంటకాల్వ చెత్తకు, వృక్షాల వ్యర్థాలకు అడ్డాగా మారుతోంది. పెద్ద పెద్ద చెట్టు కొమ్మలకు సైతం ఆవాసమైంది. దీంతో సాగునీటి వేగం క్రమంగా తగ్గుతోంది. సాగునీరు ముందుకు వెళ్లకపోవడంతోపాటు లాకు తలుపులు కూడా చిద్రమవుతున్నాయి. దీంతో ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఉందని పలువురు అంటున్నారు. ప్రధాన పంటకాల్వ వెంబడి ఆక్రమణలకు గురై చెత్తా చెదారం పేరుకుపోతున్నాయి. ఈ చెత్తను పంటకాల్వలోకి తోసేయడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని పలువురు వాపోతున్నారు. ఇక్కడ ప్రవహిస్తున్న సాగునీరే దిగువున ఉన్న తాగునీటి చెరువులకు కూడా ఆధారం. ప్రాధాన్యమున్నప్పటికీ పరిస్థితిలో మార్పు రావడంలేదు. దీనిపై మొండెపులంక లాకు సూపరింటెండెంట్ పి.జాన్సన్‌ను వివరణ కోరగా భారీ వృక్షాలు, కొబ్బరాకులు, చెత్తాచెదారం ఎగువ నుంచి దిగువ ప్రాంతాలకు అధికంగా వస్తున్నాయన్నారు. ఎప్పటికప్పుడు లాకువద్ద కిందకు పంపించినప్పటికీ మళ్లీ యధాస్థితికి చేరుకుంటున్నాయన్నారు. సిబ్బంది కొరతతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ప్రజలే స్వచ్ఛందంగా పంట కాల్వల్లో చెత్త వేయకుండా ఉంటే మంచిదని ఆయన సూచించారు.



లాకులకు అడ్డంగా ఉన్న చెట్టు కొమ్మలు

కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	8000-8500
కొత్తకొబ్బరి (రెండవరకం)	6500
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	10000
గటగట (వెయ్యి)	6500
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9000
గటగట (వెయ్యి)	6,000
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	7000-7500
కొత్త(పచ్చి) (వెయ్యి)	8000-8500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

సమాచారం...

అరటి మార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ట రూ.	గరిష్ట రూ.
కర్పూర	100	200
చక్రకేళి (తెలుపు)	150	350
ఎర్రచక్కర కేళి	200	400
అమృతపాణి	100	300
బుషావళి	100	200
అరటి (బొంత)	100	200

- రావులపాలెం

భవిత కేంద్రాల్లో పిల్లలకు 'ఐఈఆర్‌టీ' సేవలు కీలకం

కాకినాడ (ఆంధ్రజ్యోతి): భవిత కేంద్రాల్లో ఉంటూ చదువుకుంటున్న ప్రత్యేక అవసరాల గల పిల్లలకు ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ ట్రైనర్ (ఐఈఆర్‌టీ)ల సేవలు ఎంతో కీలకమని సర్వశిక్షాభియాన్ ప్రాజెక్టు అధికారి (పీవో) మేకా శేషగిరి స్పష్టం చేశారు. జిల్లాలో నూతనంగా నియమించిన 39 మంది ఐఈఆర్‌టీలకు సోమవారం ఆయన కౌన్సెలింగ్ నిర్వహించారు. అర్హులకు నియామక ఉత్తర్వులు ఇచ్చారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ సమయపాలన పాటించి, పూర్తి సమయాన్ని విద్యార్థులకు కేటాయించాలన్నారు. జిల్లాలో 21 భవిత కేంద్రాలు, 43 నాన్ భవిత కేంద్రాలు ఉన్నాయన్నారు. భర్తీ చేసిన 39 పోస్టుల్లో ప్రతీ మండల కేంద్రంలోనూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సేవ చేయడానికి ఇద్దరు ఐఈఆర్‌టీలు అందుబాటులో ఉంటారన్నారు. పూర్తి నిబద్ధతతో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సేవ చేయడంతో పాటు సర్వశిక్షాభియాన్‌కి మంచిపేరు తీసుకురావాలన్నారు. అలసత్వం వహించిన వారిని విధుల నుంచి తొలగిస్తామని హెచ్చరించారు. ఐఈఆర్‌టీ జిల్లా కో-ఆర్డినేటర్ ఇంటి వెంకట్రావు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సేవచేసే అవకాశం కలగడం అదృష్టమన్నారు. సదస్సులో ఏఎంవో చామంతి నాగేశ్వరరావు, అసిస్టెంట్ ఐఈఆర్‌టీ పవన్‌కుమార్, సూపరింటెండెంట్ ఎండీ షరీఫ్ పాల్గొన్నారు

ఆర్థిక సాయం అందజేత

ఆలమూరు: కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఇంటర్ చదువుతున్న పాల్గూరి యజ్ఞలక్ష్మికి సోమవారం దాతలు ఆర్థిక సాయం అందజేశారు. ఆలమూరు మండలం బడుగువానిలంకకు చెందిన యజ్ఞ లక్ష్మి కిడ్నీ సమస్యతో బాధపడుతున్న ఆమెకు చెముడులంక నేతాజీ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు రూ.35వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అధినేత తమ్మా శ్రీనివాస్, యేరుబండి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పంచాయతీ తీర్మాణంతో నిధుల కేటాయింపు

ఆలమూరు: ప్రజాభీష్టం మేరకు పంచాయతీ తీర్మాణంతో మెయిన్‌రోడ్డు నిర్మాణానికి నిధుల కేటాయింపు జరిగినట్టు జొన్నాడ సర్పంచ్, ఉపసర్పంచ్ చాపల రూతియ్య, తాడి శ్రీనివాసరెడ్డి తెలిపారు. జొన్నాడ-నవాబుపేట రోడ్డు విషయంలో రాజకీయం చేయడానికి లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ నవాబుపేట రోడ్డును పంచాయతీ నిధులతో అభివృద్ధి చేయాలని ముందుగా నిర్ణయించామని, దీనిలో భాగంగా శంకుస్థాపన చేసిన మాట వాస్తవమేనన్నారు. అయితే మెయిన్ రోడ్డును సీసీ రోడ్డుగా చేయడంలో కొంతభాగం నిలిచిపోవడంతో ఆ రోడ్డును పూర్తి చేయాలని ప్రజలు, పంచాయతీ సభ్యులు కోరడంతో మరో తీర్మాణంతో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మార్చినట్టు వివరించారు. ప్రస్తుతం నవాబుపేట రోడ్డును ఆర్అండ్‌బీ పరిధిలోకి తీసుకురావడానికి కృషి జరుగుతుందన్నారు. ఈ పని పూర్తి అయితే రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు.

ఎమ్మార్ టీకాను సద్వినియోగం చేసుకోండి

ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్

రంగంపేట: మండలంలోని పిల్లలందరికీ మిజుల్స్, రెబెల్లా వ్యాక్సిన్ వేయించాలని పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎన్. త్రిమూర్తులు కోరారు. స్థానిక పీహెచ్‌సీలో డాక్టర్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో సోమవారం జరిగిన అవగాహనా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాయన్నారు.డాక్టర్ లక్ష్మీదేవి మాట్లాడుతూ మండలంలో 15225 మంది పిల్లలున్నారని, వీరికి ఆగస్టు7 నుంచి ఇంజక్షన్లు వేయడం ప్రారంభిస్తామని తెలిపారు. 1వతేదీ నుంచి పీహెచ్‌సీ సిబ్బంది అర్బన్ ప్రాంతానికి వాక్సిన్ వేయటానికి వెళ్తున్నారని తెలిపారు. ఈ వాక్సిన్ తీసుకోవటం వల్ల తట్టు, న్యూమోనియా వ్యాధులు రావన్నారు. ఒక్కో డోసు ఖరీదు రూ.2వేల వరకు ఉంటుందన్నారు. ఈ ఇంజక్షన్లు బాధ్యతగా తల్లితండ్రులు తమ పిల్లలకు వేయించాలని కోరారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలోని విద్యార్థులకు వ్యాక్సిన్ వేయించాలన్నారు. ఎంపీడీవో కిషోర్‌కుమార్ మాట్లాడుతూ ఈ వాక్సిన్ కోసం కలెక్టర్ ప్రచారం అధికంగా చేయించారని తెలిపారు. ఐసీడీఎస్ పీవో, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ త్రిమూర్తులు

దళిత గిరిజన చట్టాల అమలుపై

26న చలో కాకినాడ : పినిపే



అనపర్తిలో గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు

అనపర్తి: దళిత గిరిజనుల చట్టాల అమలులో అలసత్వంపై ఈ నెల 26న కాకినాడలో జరిగే దళిత గిరిజన న్యాయవాదుల సదస్సుకు అధిక సంఖ్యలో హాజరుకావాలని అంబేద్కర్ ఆలోచనా ఫౌండేషన్ చైర్మన్, న్యాయవాది పినిపే వెంకటరామకృష్ణ పిలుపు నిచ్చారు. సోమవారం అనపర్తిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సదస్సులో 19 అంశాలపై చర్చించనున్నట్టు తెలిపారు. ఈ సదస్సులో రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు వెయ్యి మంది దళిత గిరిజన న్యాయవాదులు పాల్గొంటారని అన్నారు. దళిత, గిరిజన ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై సదస్సులో చర్చిస్తామని అన్నారు. సదస్సుకు సంబంధించిన గోడ పత్రికను దళిత న్యాయవాదులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు పలివెల వీరయ్య, తాతపూడి ఆశీర్వాదం, డొకుబుర్ర రాజు, ప్రసాద్, వై.బి. భాస్కర్, పి.వీరబాబు పాల్గొన్నారు.



పందలపాక వంతెనపై నిలిచిపోయిన రోడ్డు రోలర్

వంతెనపై నిలిచిపోయిన రోడ్డురోలర్

●ట్రాఫిక్‌కు అంతరాయం

బిక్కవోలు : మండలంలోని పందలపాక మసీదు వద్ద చిన్నకాలువ వంతెనపై వెళ్తున్న రోడ్డు రోలర్ సోమవారం ఇంజన్‌లో సాంకేతిక లోపం కారణంగా వంతెనపై నిలిచిపోవడంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఉదయం రోడ్డు మరమ్మతు పనుల నిమిత్తం వెళ్తున్న రోడ్డు రోలర్ ఆగిపోవడంతో రాయవరం, అనపర్తి, రామచంద్రపురం, సూరంపాలెం, జి.మామిడాడ ల్లో పలు పాఠశాలలు, కళాశాలకు వెళ్తున్న స్కూల్, కాలేజ్ బస్సులు నిలిచిపోవడంతో విద్యార్థులు ఇక్కట్లు పడ్డారు. ఎట్టకేలకు ట్రాక్టర్ సహాయంతో రోలర్‌ను పక్కకు తీయడంతో వంతెనపై రాకపోకలు మొదలయ్యాయి.సుమారు గంటన్నరపాటు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.



మహా నంది ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

అనపర్తి : నంద్యాల ఎన్నికల ప్రచారం ఉన్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సోమవారం మహానందిలో శివుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నంద్యాల నాయకులతో కలిసి స్వామి వారిని దర్శించుకున్న ఆయనకు ఆలయ అర్చ కులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన మహానందిలో ఈశ్వరుడిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యే వెంట నం ద్యాల తెలుగుదేశం పార్టీ నాయకులతో బాటు బిక్కవోలు మండల సర్ప ంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు ద్వారంపూడి సూరారెడ్డి తదితరులున్నారు.



రామచంద్రరావును సన్మానిస్తున్న కార్యదర్శి తదితరులు

'ప్రజా సేవకులకే గుర్తింపు'

అనపర్తి : ప్రభుత్వ ఉద్యోగంలో స్థాయి ఏదైనా, ఉత్తమ సేవలతోనే గుర్తింపు లభిస్తుందని పంచాయతీ కార్యదర్శి జగజ్జీవన్‌రావు అన్నారు. అనపర్తి పంచాయతీలో పారిశుధ్య కార్మికునిగా సోమవారం పదవీ విరమణ చేసిన కరింకోట రామచంద్రరావును ఘనంగా సన్మానించారు. సభలో పలువురు మాట్లాడుతూ రామచంద్రరావు సేవలు అభినందనీయమని అన్నారు. అనంతరం రామచంద్రరావు దంపతులను పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు వోగిరెడ్డి రాధాకృష్ణారెడ్డి, తేతలి నారాయణ రెడ్డి, చింతా ప్రకాశరెడ్డి, సిబ్బంది కృష్ణారెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యను పరిష్కరించండి



తహసీల్దారుకు వినతిపత్రం సమర్పిస్తున్న స్థానికులు

అనపర్తి : తమ వీధిలో కార్యాలయాలు పెరిగి వాహనాల రద్దీతో అనేక ఇబ్బందులు పడుతున్నామని పాత పోస్టాఫీసు వీధి వాసులు సోమవారం అనపర్తి గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. పాత పోస్టాఫీసు వీధిలో విద్యా సంస్థతో బాటు, బ్యాంక్ ఆఫ్ ఇం డియా, ముత్తూట్ ఫైనాన్స్ కార్యాలయాలు ఉన్నాయని, అయితే ఈ కార్యాలయాలకు పార్కింగ్ లేకపోవడంతో వాహనాలు రోడ్డుపైనే నిలిపి వేయడంతో అనేక ఇబ్బందులెదుర్కొంటున్నామన్నారు.ఆక్రమణలు తొలగించి ట్రాఫిక్ ఇబ్బందుల నుంచి తమను కాపాడాలంటూ పాత పోస్టాఫీసు వీధి వాసులు ఫిర్యాదు చేశారు. గ్రీవెన్స్‌కు మరో ఆరు ఫిర్యాదులు అందినట్టు తహసీల్దార్ ఆదినారాయణ తెలిపారు. వీటిలో ఐదు రేషన్ కార్డుల మం జూరు కోసం, కాగా ఇంటి స్థలం కోసం మరో అర్జీ అందినట్టు తహసీల్దార్ తెలిపారు.

ప్రజావాణికి పన్నెండు అర్జీలు

పెద్దాపురం: స్థానిక ఆర్‌డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి పన్నెండు దరఖాస్తులు వచ్చినట్టు ఆర్‌డీవో వి.విశ్వేశ్వరరావు విలేకరులకు తెలియజేశారు. ఇళ్ల పట్టాల కోసం ఐదు అర్జీలు, పట్టాదార్ పాస్ పుస్తకాలు కోసం నాలుగు, భూఆక్రమణ-పరిష్కారానికి ఒకటి, భూమి సర్వే కోసం రెండు అర్జీలు వచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ విద్యాసాగర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కోరుతూ రిలేదీక్షలు



ఆలమూరు: ఎస్సీ వర్గీకరణ కోరుతూ ఆలమూరులో ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద రిలేదీక్షలు చేపట్టారు. సీఎం చంద్రబాబునాయుడు అఖిల పక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లి పార్లమెంటులో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్ము నారాయుడు, తాతాపూడి వెంకటేష్, పేరాపు సత్తిబాబు, లంక వెంకట్రావు, తాతపూడి దయానందం, ఉండ్రాసపు ప్రసాద్, తాతపూడి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. కాపు సంఘం నాయకుడు చల్లా ప్రభాకరరావు, చొప్పెల్ల నీటిసంఘం అధ్యక్షుడు మెర్ల గోపాలస్వామి ఎమ్మార్పీ ఎస్ ఆందోళనకు మద్దతు ప్రకటించారు.

విద్యుత్ సమస్యను పరిష్కరించండి

ఆలమూరు: రెండేళ్లుగా విద్యుత్ సమస్యపై ఫిర్యాదు చేస్తున్నప్పటికీ అధికారులు స్పందించడం లేదని ఆల మూరు మండలం చొప్పెల్ల సర్పంచ్ మెర్ల సత్యవతి గోపాలస్వామి ఫిర్యాదు చేశారు. వీధిలైట్లు, బల్బులు మాడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. ఈ సమస్య కారణంగా పంచాయతీకి వీధిలైట్ల ఖర్చు విపరీతంగా పెరిగిపోయిందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ సమస్యను పరిష్కరించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆలమూరు పారిశుధ్య సమస్యపై గ్రీవెన్స్‌లో పలువురు ఫిర్యాదు చేశారు.

● సినిమా గైడ్

అనపర్తి:

సూర్యశ్రీ	ఫిదా
సత్యగౌరి	గౌతమ్‌నందా

ఆంధ్రజ్యోతి
6
గోదావరి సిటీ
ఆంధ్రజ్యోతి సిటీ ప్లస్
మంగళవారం 1/8/2017



ఆ రోడ్లను పట్టించుకోరా?

నగరంలో వీడని రహదారుల సమస్య



సుభాష్‌నగర్‌లో మట్టిరోడ్డు దుస్థితి

రాజమహేంద్రవరం సిటీ: వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం రాజమహేంద్రవరం. 50 డివిజన్లు. 5లక్షలమంది జనాభా, 16వేల వ్యాపార కేంద్రాలు, 65వేల గృహాలతో రోజురోజుకు విస్తరిస్తూ ముందుకు సాగుతోంది. అయినా ఈ నగరంలో నడిబొడ్డునే ఉన్న ప్రాంతాలు కొన్ని వెనుకబడే ఉన్నాయి. కనీస మౌలిక సదుపాయాలు లేక కొట్టుమిట్టాడుతున్నాయి. 2015 పుష్కరాల పుణ్యమాంటూ నగరంలో 50శాతం వరకు అభివృద్ధి జరిగింది. అటుపై అభివృద్ధిలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ఎటుచూసినా ఏదొక సమస్య కనిపిస్తూనే ఉంది. నగరంలో దశాబ్ధకాలంగా రహదారులకు నోచుకోని వీధులున్నాయి. శిథిలమైన రహదారులు ఉన్నాయి. అయినా వాటికి ప్రతిపాదనలు లేవు, ఆ పనులకు ఎటువంటి చర్యలు కానరావు.

● శేషయ్యమెట్టలో..

రాజమహేంద్రవరం నగరం నడిబొడ్డున నగరపాలక సంస్థ కార్యాలయానికి అతి చేరువలో ఉన్నదే శేషయ్యమెట్ట. ఇది గోదావరి గట్టు వెంబడి ఆర్యాపురం వరకు విస్తరించి ఉంటుంది. ఇది 34వ డివిజన్ పరిధిలోకి వస్తుంది. జిల్లా కోర్టు వెనుక ప్రాంతంలో, అగ్నిమాపకశాఖ కార్యాలయానికి పక్క వీధిలోంచి గోదావరి గట్టు, నల్లా చానల్ వరకు ఉండే ప్రధాన మార్గంలో శ్రీనివాస ఆర్థోపెటిక్ ఆస్పత్రి సమీపంలోని సీసీ రోడ్డు ఒక కూడలి వద్ద పూర్తిగా పాడైంది. కిందకు కుంగిపోయి గోతులు పడి ఛిద్రమైంది. ఇటీవల కురిసిన వర్షాలకు ఆ గోతులోకి నీళ్లు చేరి అటుగా వెళ్లే వాహనదారులు చిన్న పాటి ప్రమాదాలకు గురవుతున్నారు. 20అడుగులు చతురస్రాకారంలో ఛిద్రమైన ఈ రోడ్డును కనీసం మరమ్మతులు కూడా చేయలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అదే రోడ్డులో డ్రైనేజీ వ్యవస్థ కూడా సక్రమంగా లేదు. దీంతో వర్షం పడినప్పుడు ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఈ రోడ్డును, డ్రైనేజీని నిర్మించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

● సుభాష్‌నగర్‌లో..

రాజమహేంద్రవరం 42వ డివిజన్ పరిధిలో ఉన్న సుభాష్‌నగర్‌లో ఇంకా రోడ్డులు కూడా వేయ్యని వీధులున్నాయి. వాంబేకాలనీ సమీపంలో ఉన్న ఈ రహదారులు ఇంకా నిర్మాణం కాకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం బీటీ రోడ్లు కూడా నిర్మించడానికి నగరపాలక సంస్థ చొరవ చూపకపోవడంపట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 46వ డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీ, వెంకటాపురం ప్రాంతాల్లో రహదారులు అధ్వానంగా ఉన్నాయి. ఇది వర్షాకాలం కావడంతో గట్టిగా వర్షాలు పడితే ఆయా డివిజన్‌ల పరిధిలోని రహదారులు లేని ప్రాంతాల్లో తిరగడం ఇబ్బందికరమే. నగరాన్ని పూర్తిగా అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న పాలకులు ఒకసారి తమ పరిస్థితిని స్వయంగా పరిశీలిస్తే కనీస మౌలిక సదుపాయాలైన రహదారి, తాగు నీరు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడుతుందని ఆయా ప్రాంత వాసుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలపై సంబంధిత కార్పొరేటర్లు మళ్ల నాగలక్ష్మి, రెడ్డి పార్వతి, అగురు పద్మలను వివరణ కోరగా ఆయా సమస్యలకు సంబంధించి ప్రతిపాదనలు ఇప్పటికే పెట్టామని అవి నిధులు మంజూరు కాగానే ఈ సమస్యలు పరిష్కారమవుతాయని చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఆయా డివిజన్లలో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



శేషయ్యమెట్టపై పగిలిపోయి అధ్వానంగా ఉన్న సీసీ రోడ్డు

మోకాళ్లరిగేలా తిరుగుతున్నా...

కనికరించరా?



దరఖాస్తు ఇవ్వడానికి మెట్లు ఎక్కి వస్తున్న సత్యనారాయణ



భార్యతో కలిసి అధికారులను కలిసేందుకు వెళ్తున్న దృశ్యం

రాజమహేంద్రవరం అర్బన్: మోకాళ్లరిగేలా తిరుగుతున్నా... కనికరించి ఇల్లు మంజూరు చేయరా అంటూ ఆ దివ్యాంగుడు అధికారులను వేడుకుంటున్నాడు. ధవళేశ్వరం ఎర్రగొండ ప్రాంతానికి చెందిన మల్లాడి సత్యనారాయణ తనకు ఇల్లు ఇప్పించాలని వినతిపత్రం ఇచ్చేందుకు సోమవారం రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్ కార్యాలయానికి వచ్చాడు. రెండు కాళ్లూ పనిచేయకున్నా ఇల్లు ఇవ్వకపోతారా అనే ఆశతో సబ్‌కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన అతడు మొదటి అంతస్తులోని అధికారిని కలుసుకోడానికి 15మెట్లు ఎక్కి శ్రమపడ్డాడు. భార్యను తోడు తీసుకుని వచ్చి అధికారులకు వినతి పత్రం అందజేశాడు. దేనికోసం వచ్చారంటూ సత్యనారాయణను ఆంధ్రజ్యోతి కదలించగా.. 2015నుంచి ఇల్లు కోసం మోకాళ్లరిగేలా అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేదని వాపోయాడు. ఇప్పటికే అనేక పర్యాయాలు ప్రజావాణిలో దరఖాస్తులు ఇచ్చినట్టు వెల్లడించాడు. తనకు ఏ ఆధారంలేదని, భార్య వేరేవాళ్ల ఇళ్లల్లో పాచిపని చేసుకుని వచ్చిన డబ్బులతో కుటుంబం పోషిస్తోందని ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు సొంత ఆస్తులు, ఇల్లు లేవని, అధికారులు దర్యాప్తు చేసి నిజాలు నిర్ధారించుకునే తనకు ఇల్లు మంజూరు చేయాలని కోరాడు.

అపార్టమెంట్లలోనే పేదలకు ఇళ్లు కేటాయింపు

ఇన్‌ఛార్జి సబ్‌కలెక్టర్ విజయ్‌రామరాజు



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ విజయ్‌రామరాజు

రాజమహేంద్రవరం అర్బన్: రాజమహేంద్రవరం సిటీలో అర్హులైన పేదలు అందరికీ కొత్త ఇళ్లస్థలాలు ఇవ్వలేమని, భవనసముదాయాలు(అపార్టుమెంట్లు)ల్లో దశలవారీగా ఇళ్లు నిర్మించి ఇస్తామని రాజమహేంద్రవరం ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ వి.విజయ్‌రామరాజు అన్నారు. వృద్ధాప్యంలో ఉంటూ పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని తెలిపారు. స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త పింఛన్లకు వచ్చిన దరఖాస్తులన్నీ ప్రభుత్వానికి పంపిస్తున్నామన్నారు. ఇళ్లు లేని ప్రతిపేదవాడికి ఇళ్లు నిర్మించి ఇస్తామని, ఏటా ఐదు వేల మంది లబ్ధిదారులకు మంజూరుచేస్తామని తెలిపారు. హౌసింగ్ ఫర్ ఆల్(అందరికీ ఇళ్లు) పథకంలో భాగంగా మొదటి విడతగా నగర పరిధిలో 4వేల200 ఇళ్లు మంజూరయ్యాయని, వీటి నిర్మాణం చేపడతామని అన్నారు. డిసెంబర్ నాటికి మరో 3వేల ఇళ్లు మంజూరవుతాయన్నారు. వచ్చే ఏప్రిల్, మే నెలల్లో మరో 3,500ఇళ్లు కొత్తగా మంజూరుకాగలవన్నారు. ఈ సందర్భంగా లాలాచెరువుకు చెందిన పద్మావతి, అన్నపూర్ణమ్మపేటకు చెందిన సీహెచ్ శ్రీదేవి, తాడితోటకు చెందిన సూరమ్మ ఇళ్లు కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఎక్కువమంది తమకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేయాలని వినతిపత్రాలు అందజేశారు. డీఎల్‌పీఓ ఎం.వరప్రసాద్, ఏఓ(ఇన్‌ఛార్జి) కె.అమ్మాజీ, ఏఎస్‌డబ్ల్యుఓ కె.డేవిడ్‌రాజు, బీసీ సంక్షేమాధికారిణి సీహెచ్ నాగలక్ష్మి, ఏఎస్ఓ ప్రసాద్, తహసీల్దార్ టీఆర్ రాజేశ్వరరావు, టీపీవో కె.జోగారావు, హౌసింగ్ ఈఈ సోములు, ఏఈ కె.రమణ పాల్గొన్నారు.

ఎస్పీ గ్రీవెన్స్‌కు 15 వినతులు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం అర్బన్ జిల్లా ఎస్పీ రాజకుమారి సోమవారం తన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ జిల్లా పరిధిలోని పలు ప్రాంతాల మహిళలు ఎస్పీని స్వయంగా కలసి పలు సమస్యలపై వినతులను అందజేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ చట్టపరంగా న్యాయం చేసేందుకు పోలీస్ శాఖ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు.



ఎస్పీ రాజకుమారికి విన్నవిస్తున్న మహిళలు

రైలు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

కాకినాడ క్రైం: రైలెక్కుతూ ప్రమాదవశాత్తూ జారిపడిన ఓ వ్యక్తి కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి... పశ్చిమగోదావరి జిల్లా భీమవరానికి చెందిన పోలిశెట్టి బ్రహ్మానందం (50) గత నెల 13న భీమవరంలో రైలెక్కుతూ ప్రమాదవశాత్తూ జారిపడ్డాడు. దాంతో అతడి తలకు, పక్కటెముకలకు తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం కుటుంబీకులు స్థానిక ఆసుపత్రికి తరలించగా చికిత్స అందజేశారు. అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. పరిస్థితి విషమించడంతో సోమవారం మృతి చెందాడు. భీమవరం జీఆర్‌పీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎంఆర్ టీకా సురక్షితమైనది

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి చంద్రయ్య

కాకినాడ (ఆంధ్రజ్యోతి): మీజిల్స్- రుబెల్లా టీకాను ప్రతీ విద్యార్థికీ వేసేలా చర్యలు తీసుకోవాలని నగరంలోని ప్రయివేటు విద్యా సంస్థల యాజమాన్యాలకు, ఉపాధ్యాయులకు డీఎంహెచ్‌వో డాక్టర్ కె.చంద్రయ్య సూచించారు. సోమవారం కాకినాడ స్థానిక జయ రెసిడెన్సీలో ప్రయివేటు విద్యా సంస్థల యజమానులు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు కేథోలిక్ హెల్త్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (చాయ్) ఆధ్వర్యంలో మీజిల్స్-రుబెల్లా టీకాపై అవగాహన సదస్సు నిర్వహించారు. డీఎంహెచ్‌వో చంద్రయ్య మాట్లాడుతూ పాఠశాలల్లోని విద్యార్థులకు నూరు శాతం టీకాలు వేయాలని, ఇది పూర్తిగా సురక్షితమైందని, ఎటువంటి దుష్పరిణామాలు ఉండవన్నారు. డబ్ల్యూహెచ్‌వో నుంచి వచ్చిన డాక్టర్ అభిషేక్‌జైన్ ఉపాధ్యాయులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. సదస్సులో డీఐవో డాక్టర్ మల్లికార్జున్, అమిత్ (యునిసెఫ్), చాయ్ సంస్థ ప్రతినిధి బేగ్ పాల్గొన్నారు.


నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్

కార్పొరేషన్:

నగరంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు తట్టు, రుబెల్లా (ఎంఆర్) టీకా తప్పనిసరిగా వేయించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.అలీంబాషా సూచించారు. మంగళవారం ప్రారంభమయ్యే టీకా కార్యక్రమ ఏర్పాట్లపై సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆయన సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఒకే టీకాతో రెండు వ్యాధులను నివారిద్దాం నినాదంతో నగరపాలక సంస్థ భారీగా ఏర్పాట్లు చేస్తున్నదన్నారు. ఈ టీకాను పిల్లలందరికీ వేయించాలని, ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలన్నారు. నగరంలోని అన్ని ప్రధాన కూడళ్లలో బ్యానర్లు కట్టాలని, పిల్లలందరూ చేయించుకునే విధంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రజారోగ్య విభాగం సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో అదనపు కమిషనర్ వై.శ్రీనివాసరావు, హెల్త్ఆఫీసర్ ఐ.ప్రభాకర్, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పండూరు, తూరంగి పీహెచ్‌సీల పరిధిలో 8 నుంచి ఎంఆర్ టీకా

రమణయ్యపేట (ప్రతాప్‌నగర్): కాకినాడ రూరల్ మండలం పండూరు, తూరంగి పీహెచ్‌సీల పరిధిలోని గ్రామాల్లో తట్టు, రుబెల్లా (ఎంఆర్) టీకాను ఈ నెల 8 నుంచి 30వ తేదీ వరకు వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని పీహెచ్‌సీల వైద్యాధికారిణులు డాక్టర్ కన్యాకుమారి, డాక్టర్ ప్రశాంతి తెలిపారు. మండలంలో మొత్తం 45,203 మందికి ఎంఆర్ టీకా వేయాల్సి ఉందన్నారు. పండూరు పీహెచ్‌సీ పరిధిలోని పి.వెంకటాపురం, పండూరు, నేమాం, వాకలపూడి, తమ్మవరం, సూర్యారావుపేట, వలసపాకల, రమణయ్యపేట, సర్పవరం, పెనుమర్తి, పాముగుంట, తిమ్మాపురం, కొత్తూరులలో 27,322 మందికి, తూరంగి పీహెచ్‌సీ పరిధిలోని తూరంగి, కొవ్వూరు, ఇంద్రపాలెం, చీడిగ, కొవ్వాడ, రేపూరు, గంగనాపల్లిలలో 17,881 మంది ఎంఆర్ టీకా వేస్తామన్నారు. పండూరు పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో గల ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, ప్రయివేటు పాఠశాలల్లోని 17,785 మందికి, అంగన్‌వాడీ కేంద్రాల్లో 9,537 మందికి ఎంఆర్ టీకా వేయనున్నామన్నారు. తూరంగి పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో గల ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, ప్రైవేట్ పాఠశాలల్లోని 10,524 మందికి, అంగన్‌వాడీ కేంద్రాల్లో 7,357 మందికి ఈ టీకా వేయాల్సి ఉందన్నారు. 9 నెలల నుంచి 15 ఏళ్ల వయసువున్న పిల్లలకు టీకా వేయించాలన్నారు. ముందస్తుగా టీకా వేయించుకుంటే దగ్గు, జ్వరం, చర్మంపై ఎరుపు రంగు రావడం వంటి లక్షణాల నుంచి దూరంగా ఉంచవచ్చని వైద్యులు సూచించారు. ఈ నెల 8 నుంచి నెలాఖరు వరకు తొలి విడతగా టీకాలు వేస్తామని, మలిదశలో నాలుగు వారాల అనంతరం వేస్తామన్నారు. రెండు పీహెచ్‌సీల పరిధిలో మొత్తం సుమారుగా 300 బృందాలు ఎంఆర్ టీకా వేస్తాయన్నారు.

రూ.2.50 కోట్లు లాటరీ తగిలిందంటూ

ఆన్‌లైన్ మోసం

నిరుపేద యువకుడి నుంచి రూ.1.25 లక్షలు కాజేసిన కేటుగాళ్లు

చీటింగ్ కేసు నమోదు చేసిన కరప పోలీసులు

కరప:

లాటరీలో మీ మొబైల్ నెంబర్‌కు రూ.2.50 కోట్లు తగిలిందంటూ వచ్చిన ఫేక్ మెసేజ్‌ను నమ్మి ఒక నిరుపేద యువకుడు రూ.1.25 లక్షలు మోసపోయాడు. బాధితుడు, కరప పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి...

కరప మండలం వాకాడ గ్రామానికి చెందిన కొల్లి సుధీర్‌కుమార్ బీకాం పూర్తిచేసి ఖాళీగా ఉంటున్నాడు. జూలై 17వ తేదీన అతడి మొబైల్‌కు కోకో కోలా కంపెనీ తీసిన లాటరీలో రూ.2.50 కోట్లు తగిలాయంటూ ఒక మెసేజ్ వచ్చింది. ఇది నిజమని నమ్మిన సుధీర్‌కుమార్ మోసగాడు ఇచ్చిన మెయిల్ తెరిచి ఆన్‌లైన్ ద్వారా అతడితో సంప్రదింపులు జరిపాడు. ఎయిర్‌పోర్ట్ క్లియరెన్స్ చార్జీల కింద రూ.24 వేలు చెల్లిస్తే రూ.2.50 కోట్ల చెక్‌తో పాటు, హెచ్‌పీ ల్యాప్‌టాప్, మొబైల్, సర్టిఫికెట్ ఇస్తామని నమ్మించడంతో మోసగాడు ఇచ్చిన బ్యాంకు ఖాతాకు సుధీర్‌కుమార్ మొదటి విడతగా రూ.16 వేలు జమచేశాడు. ఆ తర్వాత మోసగాడు చెప్పినట్టు కాస్ట్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్ (సీవోటీ) నిమిత్తం రూ.78,500, ఇన్‌కంట్యాక్స్ నిమిత్తం రూ.30 వేలు ట్రాన్స్‌ఫర్ చేశాడు. ఆన్‌లైన్ లావాదేవీల నిమిత్తం మరో రూ.30 వేలు వేయాలని మోసగాడు డిమాండ్ చేయడంతో ఏంచేయాలో పాలుపోని సుధీర్‌కుమార్ బంధువుల వద్దకు అప్పు కోసం వెళ్లాడు. విషయం తెలుసుకున్న బంధువులు అతడు మోసపోయినట్టు గుర్తించి కరప పోలీసులకు ఫిర్యాదు చేయించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కరప ఎస్‌ఐ మెల్లం జానకిరామ్ చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇటువంటి ఆన్‌లైన్ మోసాలను తానెప్పుడూ వినలేదని, కుటుంబసభ్యులను సర్‌ప్రైజ్ చేద్దామని లాటరీ తగిలిన విషయం వారికి చెప్పలేదని సుధీర్‌కుమార్ తెలిపాడు. వచ్చిన డబ్బుతో కష్టాలు తీరుతాయని భావించి అప్పులు చేసి మరీ మోసగాళ్లు ఇచ్చిన బ్యాంకు ఖాతాలకు మూడు దఫాలుగా రూ.1.25 లక్షల మేర జమ చేశానని బాధితుడు కన్నీటి పర్యంతమయ్యాడు.


సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ సింహాద్రి

గ్రామాల్లో బెల్ట్‌షాపులు నిర్వహిస్తే పోలీస్ స్టేషన్‌కు

తెలియజేయాలి

రమణయ్యపేట (ప్రతాప్‌నగర్): కాకినాడ రూరల్ మండలంలోని గ్రామాల్లో ఎవరైనా బెల్ట్‌షాపులు నిర్వహిస్తే సంబంధిత సమాచారాన్ని స్టేషన్ హౌస్ అధికారి (సీఐ)కి తెలియజేయాలని తహసీల్దార్ జె.సింహాద్రి సూచించారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం బెల్ట్‌షాపులను తక్షణం నిర్మూలించాల్సి ఉన్నందున వాటి నిర్వహణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలియజేయాలని వీఆర్వోలను ఆదేశించారు. సోమవారం తహసీల్దార్ అధ్యక్షతన తహసీల్దార్ కార్యాలయంలో ఎక్సైజ్ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ ఆదేశానుసారం గ్రామ కమిటీలు సర్పంచ్ అధ్యక్షతన ప్రతినెలా 4, 19 తేదీల్లో సమావేశమై చర్చించాలని కోరారు. వీఆర్వో కన్వీనర్‌గా సమావేశాలు ఏర్పాటు చేయాలని తహసీల్దార్ కోరారు. మండల కమిటీ కనీసం నెలకొకసారి సమావేశమై బెల్ట్ షాపులపై చర్చించాలన్నారు. సమావేశంలో ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్‌ఐలు కుమార్, శ్యామ్, భోగేశ్వరరావు, ఎంపీడీవో విశ్వనాథరెడ్డి, వీఆర్వోలు పాల్గొన్నారు.

వార్డుల వారీగా తుది పోలింగ్‌స్టేషన్ల జాబితా ప్రచురణ


కార్పొరేషన్: రాష్ట్ర ఎన్నికల కమిషనర్ జారీ చేసిన సూచనల మేరకు కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల నిర్వహణ నిమిత్తం తయారుచేసిన వార్డుల వారీ తుది పోలింగ్ స్టేషన్ల జాబితాను కమిషనర్ ఎస్.అలీంబాషా సోమవారం విడుదల చేశారు. ఈ జాబితాను ప్రజల పరిశీలనార్థం కలెక్టర్, ఆర్డీవో, కాకినాడ రూరల్, అర్బన్ తహసీల్దార్, నగరపాలక సంస్థ కార్యాలయాలు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, జిల్లా కోర్టు/సబ్ కోర్టులలో, మునిసిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో, ప్రజా గ్రంథాలయాలు, పోస్టాఫీసులు, బ్యాంకులలో ఉంచారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కార్యదర్శి కేటీ సుధాకర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు ఎస్‌కే కాలేషా, వై.శివనాగేశ్వరరావు, మేనేజరు కె.సత్యనారాయణ పాల్గొన్నారు.

పీఎం ఆవాస్ యోజన పథకానికి గడువు పొడిగించాలి

భానుగుడి: ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో గృహాలు పొందాలనుకునే వారికి డీడీలు అందజేయడానికి గడువు పొడిగించాలని బీజేపీ నగర అధ్యక్షుడు పెద్దిరెడ్డి రవికిరణ్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. జూలై 31 చివరి తేదీ అని ప్రచారం చేయడంతో డీడీలు అందజేయడానికి లబ్ధిదారులు బారులు తీరారన్నారు. డీడీలు తీసుకోవట్లేదని మరో ప్రచారం జరగడంతో ఎంతోమంది తీయకుండా మిన్నకుండి పోయారన్నారు. దాంతో ఎంతో మంది లబ్ధిదారులకు అన్యాయం జరిగే పరిస్థితి తలెత్తుతుందన్నారు. ఆ కారణంగా గడువు పొడిగిస్తే ఇంకా డీడీలు తీయని వారు తీసుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. అలాగే డీడీలు అందజేసిన వారికి ఎటువంటి రసీదులు అధికారులు ఇవ్వట్లేదని పలువురు ఆరోపిస్తున్నారన్నారు. డీడీలు అందజేసిన వారికి రసీదులు ఇవ్వాలన్నారు. లబ్ధిదారుల ఎంపికపై అధికారులు శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

కరప: ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను అధికారులు సత్వరమే పరిష్కరించాలని ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాసరావు కోరారు. కరప తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిని ఆయన పరిశీలించారు. పలువురు అర్జీదారుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కాగా ప్రజావాణికి అందిన పలు ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు బట్వాడా చేశామని తహసీల్దార్ బూసి శ్రీదేవి తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో గుత్తుల భీమశంకరరావు, హౌసింగ్ ఏఈ ఎంఎస్ రెడ్డి, వెలుగు ఏపీఎం శామ్యూల్, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న తహసీల్దార్ శ్రీదేవి

జనార్దనరావుకు సహాయ నియంత్రకుడిగా పదోన్నతి



నాగమల్లితోట జంక్షన్: తూనికలు, కొలతల శాఖలో జిల్లా పరిశీలకుడిగా పనిచేస్తున్న ఎన్.జనార్దనరావు పదోన్నతిపై విజయవాడలోని ముఖ్య కార్యాలయానికి బదిలీ అయ్యారు. సహాయ నియంత్రకుడిగా పదోన్నతి పొందిన ఆయనకు కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు. జిల్లా సహాయ నియంత్రకురాలు ఎంఎస్ఎస్ మాధురి ఆధ్వర్యంలో సోమవారం అభినందన సభ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రాజమహేంద్రవరం పరిశీలకుడు, సిబ్బంది పాల్గొన్నారు.



ట్రాక్టర్‌లో చెత్తను తరలిస్తున్న పారిశుధ్య సిబ్బంది

అంటువ్యాధులు ప్రబలకుండా...

కలెక్టర్ ఆదేశాలతో సూక్ష్మ పారిశుధ్య కార్యక్రమానికి శ్రీకారం

కార్పొరేషన్: కలెక్టర్ ఆదేశాల మేరకు నగరంలో సూక్ష్మ పారిశుధ్య కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీనిపై నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.అలీంబాషా ప్రత్యేక దృష్టి సారించి అంటువ్యాధులు ప్రబలకుండా అన్ని డివిజన్లలో అదనంగా ప్రజారోగ్య సిబ్బందిని నియమించారు. సూక్ష్మ పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా ప్రైవేట్ స్ప్రేయర్ వర్కర్ల ద్వారా అన్ని ప్రాంతాల్లో మురుగు కాలువలు, దోమలు వృద్ధి చెందే ప్రదేశాల్లో దోమల నివారణ మందు స్ప్రే చేయించారు. చెత్త తొలగించడానికి, కాలువలలో పూడిక తీయడానికి అదనంగా వర్కర్లను తీసుకున్నారు. సోమవారం ప్రతి డివిజన్‌లోను అవసరమైన మేరకు ఎక్స్‌కవేటర్లు, ట్రాక్టర్లు, టిప్పర్లను పెట్టి అదనంగా గ్యాంగ్‌వర్క్ చేయించారు. క్లస్టర్ అధికారులు వారికి కేటాయించిన డివిజన్లలో పారిశుధ్య పనులను విధిగా పర్యవేక్షిస్తున్నారు.

పుష్కలంగా నిధులున్నా పనుల్లో జాప్యం చేస్తారా

కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి మండిపాటు


అధికారులు, కాంట్రాక్టర్ల సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే కొండబాబు

కార్పొరేషన్: పుష్కలంగా నిధులున్నా పనులు జరగట్లేదని, ఇలాగైతే ప్రజల్లో తమకు చెడ్డపేరు వస్తుందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మండిపడ్డారు. నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో జరుగుతున్న జాప్యంపై సోమవారం సాయంత్రం నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిధులుండి కూడా పనులు పూర్తి చేయడంలో ఎందుకు జాప్యం జరుగుతోందని, కాంట్రాక్టర్లు ఊరికినే పనులు చేస్తున్నారా అని ప్రశ్నించారు. పనులు చేయకపోతే కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. పనులు సకాలంలో మొదలు పెట్టకపోవడంతో చెడ్డ పేరు వచ్చే పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంట్రాక్టర్లు పనులు జాగ్రత్తగా చేస్తుంటూ ముందుకు వెళ్లాలన్నారు. కమిషనర్ ఎస్.అలీంబాషా మాట్లాడుతూ గతంలో రూ.10 లక్షలు దాటి పనులు చేయించలేదని, ఈ రెండేళ్లలో రూ.50 లక్షల పనులు చేయించామన్నారు. బిల్లులు తన దగ్గరకు వచ్చిన 15 రోజుల్లో చెల్లిస్తున్నామన్నారు. రూ.55 కోట్ల సాధారణ నిధులతో పనులు చేయించామని, వీటిలో రూ.34 కోట్ల పనులు పూర్తయ్యాయన్నారు. రూ.9 కోట్ల పనులు కొనసాగుతున్నాయన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.47 కోట్ల పనులు మంజూరు చేశామన్నారు. కాంట్రాక్టర్లు 7 నుంచి 9 వరకు పనులకు టెండర్లు వేయడం, వర్క్ ఆర్డర్లు వచ్చిన తర్వాత పనులు మొదలుపెట్టి వదిలేయడం జరుగుతోందన్నారు. సబ్ ప్లాన్, సాధారణ నిధుల పనుల్లో ఇదే పరిస్థితి నెలకొందన్నారు. ఇకపై ఈ విధంగా చేసే కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని, ఆ పనిని తర్వాత సెకండ్ లోయస్ట్ కాంట్రాక్టర్‌కు అప్పగించాలన్నారు. సమావేశంలో నగర పాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ సి.విజయ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీవీవీ సత్యనారాయణరాజు, డీఈలు, ఏఈలు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పద్మజ

అన్ని డివిజన్లలో మహిళా కమిటీలు ఏర్పాటు చేయాలి

బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజ

భానుగుడి: కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలోని 50 డివిజన్లలోనూ మహిళా మోర్చా కమిటీలు ఏర్పాటు చేయాలని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు తుమ్మల పద్మజ సూచించారు. మహిళా మోర్చా నగర శాఖ సమావేశం ఉపాధ్యక్షురాలు మాగాపు కామేశ్వరి అధ్యక్షతన శాంతినగర్‌లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో సోమవారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న పద్మజ మాట్లాడుతూ కమిటీలు ఏర్పాటు చేసి మహిళల సమస్యలపై దృష్టిసారించాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. అవి క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు చేరేలా ప్రతీ కార్యకర్త కృషి చేసి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ బాలికల వసతిగృహాల్లో అనేక అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. సమావేశంలో సత్యవేణి, అరుణకుమారి, సుల్తానా బేగం, హసీనాబేగం, రమణమ్మ, భవాని తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

ఆనంద్	ఫిదా
అంజని	దండుపాళ్యం-2
గీత్	ముబారకన్
సంగీత్	గౌతమ్‌నంద
దేవీస్క్రీన్1	గౌతమ్‌నంద
దేవీస్క్రీన్ 2	ఫిదా
దేవీస్క్రీన్ 3	నిన్నుకోరి
శ్రీప్రియ	వాసుకి
పద్మప్రియ	శమంతకమణి
సీ1	డీజే దువ్వాడ జగన్నాథం
సీ2	వాసుకి
మయూరి	దండుపాళ్యం-2
సత్యగౌరి	అమీతుమీ
తిరుమల	గౌతమ్‌నంద
వీర్‌కమల్	రారండోయ్ వేడుక చూద్దాం
లక్ష్మి	గౌతమ్‌నంద

నేటి నుంచి
తల్లిపాల వారోత్సవాలు

కలెక్టరేట్: ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం నుంచి ఈ నెల 7వ తేదీ వరకు జిల్లాలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ టి.శారదాదేవి తెలిపారు. 3న కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ విధాన గౌతమీ సమావేశ హాలులో తల్లిపాల వారోత్సవం నిర్వహిస్తామని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బంది తల్లిపాల వారోత్సవాలపై చైతన్యం తీసుకురావాలని కోరారు.

భవిత కేంద్రాల్లో పిల్లలకు
'ఐఈఆర్‌టీ' సేవలు కీలకం
ఎస్ఎస్ఏ పీవో శేషగిరి

కాకినాడ (ఆంధ్రజ్యోతి): భవిత కేంద్రాల్లో ఉంటూ చదువుకుంటున్న ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ ట్రైనర్ (ఐఈఆర్‌టీ)ల సేవలు ఎంతో కీలకమని సర్వశిక్షాభియాన్ ప్రాజెక్టు అధికారి (పీవో) మేకా శేషగిరి స్పష్టం చేశారు. జిల్లాలో నూతనంగా నియమించిన 39 మంది ఐఈఆర్‌టీలకు సోమవారం ఆయన కౌన్సెలింగ్ నిర్వహించారు. అర్హులకు నియామక ఉత్తర్వులు ఇచ్చారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ సమయపాలన పాటించి, పూర్తి సమయాన్ని విద్యార్థులకు కేటాయించాలన్నారు. జిల్లాలో 21 భవిత కేంద్రాలు, 43 నాన్ భవిత కేంద్రాలు ఉన్నాయన్నారు. భర్తీ చేసిన 39 పోస్టులతో ప్రతీ మండల కేంద్రంలోనూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సేవ చేయడానికి ఇద్దరు ఐఈఆర్‌టీలు అందుబాటులో ఉంటారన్నారు. పూర్తి నిబద్ధతతో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సేవ చేయడంతో పాటు సర్వశిక్షాభియాన్‌కి మంచిపేరు తీసుకురావాలన్నారు. అలసత్వం వహించిన వారిని విధుల నుంచి తొలగిస్తామని హెచ్చరించారు. ఐఈఆర్‌టీ జిల్లా కో-ఆర్డినేటర్ ఇంటి వెంకట్రావు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సేవచేసే అవకాశం కలగడం అదృష్టమన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సదస్సులో ఏఎంవో చామంతి నాగేశ్వరరావు, అసిస్టెంట్ ఐఈఆర్‌టీ పవన్‌కుమార్, సూపరింటెండెంట్ ఎండీ షరీఫ్ పాల్గొన్నారు.

మహిళలు హక్కులపై
అవగాహన పెంచుకోవాలి

రమణయ్యపేట (ప్రతాప్‌నగర్): మహిళల రక్షణకు పలు చట్టాలు అమల్లో ఉన్నాయని, వాటిపై అవగాహన పెంచుకోవాలని న్యాయవాది అరుణ పేర్కొన్నారు. కాకినాడ రూరల్ మండలం సర్పవరం జంక్షన్‌లో బోటు క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం మహిళా హక్కుల పరిరక్షణపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలను కుటుంబ సభ్యులు ఎవరైనా శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురిచేస్తే గృహ హింస నిరోధక చట్టం ద్వారా రక్షణ కల్పిస్తుందన్నారు. ఆస్తిలో సమాన హక్కు కల్పిస్తూ హిందూ వారసత్వ చట్టానికి 2005లో సవరణ చేశారన్నారు. మహిళలను కించపరిచే విధంగా ప్రకటనలు, బొమ్మలు, రాతలు, నగ్న చిత్రాలు మొదలైనవి నిషేధిస్తూ మహిళల అసభ్య ప్రదర్శన నిరోధక చట్టం అమల్లో ఉందని అరుణ తెలిపారు. సదస్సులో రమణయ్యపేట మాజీ సర్పంచ్ అడబాల రత్నప్రసాదరావు, రాఘవరావు, సుబ్బారావు, బాపిరాజు పాల్గొన్నారు.

మస్కట్ నుంచి రప్పించండి

కలెక్టర్‌కు అప్పలకొండ కుటుంబికుల వినతి



కలెక్టరేట్: మస్కట్‌లో చిక్కుకున్న అప్పలకొండను రక్షించాలని కోరుతూ శంఖవరం మండలం కత్తిపూడి గ్రామానికి చెందిన ఆమె కుటుంబీకులు పలువురు కలెక్టర్ కార్తికేయ మిశ్రాకు వినతిపత్రం సమర్పించారు. సోమవారం జరిగిన ప్రజావాణిలో వారు కలెక్టర్‌ను కలిసి అప్పలకొండ మస్కట్ వెళ్లిన వైనం, అక్కడ పనిచేసిన కాలం తదితర విషయాలను వివరించారు. అప్పలకొండను 8 నెలల క్రితం జిల్లాకు చెందిన ఒక ఏజెన్సీ మస్కట్‌కు పంపిందని, అక్కడ ఆమెను యజమానులు వేధింపులకు గురిచేశారన్నారు. ప్రస్తుతం భారత రాయబార కార్యాలయంలో ఉందన్నారు. స్వదేశానికి రావడానికి అర్హత పత్రాలను ఇవ్వకుండా ఆమెను యజమానులు ఇబ్బందులకు గురిచేశారని వివరించారు. దీంతో కుటుంబంలో కలతలు రేగాయని, ఆమెను దేశానికి రప్పించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. దీనిపై జాయింట్ కలెక్టర్ మల్లికార్జున స్పందిస్తూ అప్పలకొండను రప్పించేందుకు అన్ని చర్యలూ చేపడతామని, విజయవాడలోని అధికారులకు కూడా ఈ వ్యవహారంపై సమాచారమివ్వాలని సూచించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో మరియా, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.



మీకోసం గ్రీవెన్స్‌కు 30 అర్జీలు

రమణయ్యపేట (ప్రతాప్‌నగర్): కాకినాడ రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం గ్రీవెన్స్‌కు 30 అర్జీలు వచ్చాయని ఎంపీడీవో విశ్వనాథరెడ్డి తెలిపారు. పింఛన్ల కోసం 10, ఇళ్ల స్థలాల కోసం 9, రేషన్‌కార్డుల కోసం 11 అర్జీలు అందాయన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తహసీల్దార్ సింహాద్రి, ఎంపీడీవో తెలిపారు. గ్రీవెన్స్‌లో వివిధ శాఖల అధికారులు, పంచాయతీల కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఒకే టీకాతో రెండు వ్యాధుల నుంచి విముక్తి

కరప పీహెచ్‌సీ వైద్యాధికారి శివలీల



ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న పీహెచ్‌సీ సిబ్బంది

కరప: చిన్నారుల ప్రాణాలతో చెలగాట మాడుతున్న మీజిల్స్ (తట్టు), రుబెల్లా వ్యాధులను నివారించడానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున కృషి చేస్తోందని, ఒకే టీకాతో ఈ రెండు వ్యాధులనూ పారదోలడానికి రాష్ట్రవ్యాప్తంగా శిబిరాలను నిర్వహిస్తున్నదని కరప మండల వైద్యాధికారి డాక్టర్ కె.శివలీల తెలిపారు. కరపలో సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ తమ పీహెచ్‌సీ పరిధిలో 9 నెలల నుంచి 15ఏళ్లలోపు 8,959 మంది చిన్నారులున్నారన్నారు. అంగన్‌వాడీ, ఆశ, కార్యకర్తలు, ఏఎన్ఎంలు, వైద్య ఆరోగ్యసిబ్బంది, ఆయా శాఖల అధికారులతో 148 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఇందులోని సభ్యులు 41 పాఠశాలలు, 48 బహిరంగ ప్రదేశాల్లో పిల్లలకు టీకాలు వేస్తారన్నారు. మిగిలిన వారికి పీహెచ్‌సీలో వ్యాక్సిన్ అందజేస్తారన్నారు. ఇందుకోసం 10వేల డోసులు సిద్ధం చేశామన్నారు. చిన్నారులందరికీ ఆగస్టు 7వ తేదీ నుంచి ఐదు వారాల పాటు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి మీజిల్స్-రుబెల్లా టీకా ఇప్పించనున్నట్లు డాక్టర్ శివలీల తెలిపారు. అనంతరం వైద్య, ఆరోగ్య సిబ్బందితో కలిసి టీకా ప్రాధాన్యాన్ని వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా ఈ టీకా ఇప్పించాలని కోరారు.

లబ్ధిదారులకు సకాలంలో పింఛను అందజేయాలి



పంచాయతీల కార్యదర్శులకు పింఛను సొమ్ము అందజేస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు

కరప: లబ్ధిదారులందరికీ సకాలంలో పింఛను అందజేయాలని ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాసరావు సూచించారు. కరప మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆయన పంచాయతీల కార్యదర్శులు, పింఛన్ల పంపిణీ బాధ్యత నిర్వర్తిస్తున్న వీఆర్వోలకు బ్యాంకు నుంచి తీసుకువచ్చిన సొమ్మును అందజేశారు. మండలంలో వున్న 8,136 మంది పింఛనుదారులకు రూ.93.21 లక్షలు అందజేయాల్సి ఉందని ఇన్‌చార్జి ఎంపీడీవో గుత్తుల భీమశంకరరావు తెలిపారు. ఈ మొత్తాన్ని పింఛను జాబితా ప్రకారం పంచాయతీల కార్యదర్శులు, వీఆర్వోలకు బట్వాడా చేశామన్నారు. 3వ తేదీలోగా పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలని వారికి సూచించామన్నారు. సాంకేతిక కారణాల వల్ల ఈ నెల ఐరిస్ యంత్రాలు పనిచేయవని, కాబట్టి విసుగు చెందకుండా ఒకటికి రెండు సార్లు ప్రయత్నించి బయోమెట్రిక్ మిషన్ల ద్వారా పింఛను అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సీహెచ్ బాలాజీవెంకటరమణ, సీనియర్ అసిస్టెంట్ జానీలాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పచ్చదనాన్ని పెంచాలి: ఎమ్మెల్యే అనంతలక్ష్మి

వాకలపూడి (ప్రతాప్‌నగర్): కాకినాడ రూరల్ మండలం వాకలపూడిలోని సిద్ధార్థ పాఠశాలలో సోమవారం నిర్వహించిన 'వనం-మనం'లో ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థినులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 50వేల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించామని, ఇప్పటికే ఆ లక్ష్యాన్ని పూర్తి చేశామన్నారు. లక్ష్యాన్ని మించి పాఠశాలల్లోని రోడ్లకు ఇరువైపులా, సీసీ రోడ్లకు ఇరువైపులా పూర్తిస్థాయిలో మొక్కలు నాటి వాటి సంరక్షణ కోసం ట్రీగార్డులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వాకలపూడిలో రూ.2.45 కోట్ల నిధులతో రెండు కిలోమీటర్ల మేర సీసీ రోడ్లు నిర్మించామన్నారు. కంపెనీల సహకారంతో ఈ రోడ్లపై ఏర్పాటుచేసే మొక్కలకు ట్రీగార్డులను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో పచ్చదనాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఎవరికి ఏ రకమైన మొక్క కావాలన్నా ఎంపీడీవోను కానీ, సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శిని కానీ సంప్రదిస్తే ఉచితంగా ఇస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్తిబాబు, వాకలపూడి పంచాయతీ కార్యదర్శి రత్నం, ఎంపీటీసీలు లక్ష్మణ్, రామకృష్ణ, పాఠశాల కరస్పాండెంట్ శేఖర్‌రాజు, ప్రిన్సిపాల్ చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల పరిశీలన

కాకినాడ రూరల్ మండలంలోని వలసపాకల సింహాద్రినగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణాన్ని ఎమ్మెల్యే అనంతలక్ష్మి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని, త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు.




వాకలపూడి సిద్ధార్థ పాఠశాల ఆవరణలో మొక్కకు నీరు పోస్తున్న ఎమ్మెల్యే అనంతలక్ష్మి

● సినిమా గైడ్

యానాం

శ్రీపద్మ	శమంతకమణి
శ్రీవీరేశ్వర	నిన్ను కోరి
సత్య (నీలపల్లి)	ఫిదా
దేవీమహల్(తాళ్లరేవు)	నిన్ను కోరి

యానాం సమాచారం





అవగాహన ర్యాలీలో పాల్గొన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు

మత్తు పదార్థాల వినియోగంతో దుష్పరిణామాలు


యానాం: యానాం ప్రాంతానికి చెందిన విద్యార్థులు, యువకులు గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటుపడుతున్న నేపథ్యంలో వీటి దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తూ సోమవారం ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్న ర్యాలీని ఎస్పీ నితిన్ గోహ్వాల్, పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు ప్రారంభించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.షోలన్, ఎన్ఎస్ఎస్ అధికారి విశ్వనాథ లక్ష్మీపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు యానాం రానున్న జిప్‌మెర్ బృందం

యానాం: కేంద్ర వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు యానాంలోని ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేయడానికి తీసుకోవాల్సిన చర్యలను పరిశీలించడానికి పుదుచ్చేరి జిప్‌మెర్‌కు చెందిన ఐదుగురు సభ్యుల కమిటీ మంగళవారం యానాం రానున్నట్టు ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు తెలిపారు. ఈ బృందంలో కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ రాజా, జె.సెల్వరాజ్, న్యూరాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ వైభవ్ వాడ్వేకర్, న్యూరోసర్జరీ అసోసియేట్ ప్రొఫెసర్ ఏఎస్ రమేష్, టెలిమెడిసిన్ విభాగాధిపతి ఆర్.కలైఅరసన్, మైక్రోబయాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ నోనికా రాజ్‌కుమారి, పుదుచ్చేరి ఆరోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ కేవీ రామన్ వున్నారు. గతంలో పర్యటించిన బృందం, ఇపుడు పర్యటించే బృందం ఇచ్చిన నివేదిక ఆధారంగా జిప్‌మెర్ బోర్డు విభాగం ఏర్పాటుకై నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఈ నెలాఖరులోగా అన్ని అంశాలూ ఓ కొలిక్కి వస్తాయన్నారు. సమావేశంలో ఆరోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ కేవీ రామన్ పాల్గొన్నారు.

పట్టా కమిటీ సభ్యులుగా గిడ్ల, మట్టపర్తి

యానాం: యానాం నియోజకవర్గ పట్టా కమిటీ సభ్యులుగా మునిసిపల్ మాజీ చైర్మన్ గిడ్డ చంద్రరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మట్టపర్తి సుబ్బారావులను నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. యానాంలో కొత్తగా ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు ప్రతిపాదనలు తయారవుతున్న నేపథ్యంలో వీరి నియామకం ప్రాధాన్యం సంతరించుకుంది.



పుదుచ్చేరిలో ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శితో చర్చిస్తున్న మంత్రి మల్లాడి కృష్ణారావు

నేడు పుదుచ్చేరి సీఎం బృందం ఢిల్లీ పర్యటన

యానాం: పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి.నారాయణస్వామి, ఆరోగ్య, పర్యాటక శాఖల మంత్రి మల్లాడి కృష్ణారావు, పలువురు మంత్రులు మంగళవారం ఢిల్లీ వెళ్లనున్నారు. పుదుచ్చేరి, యానాంలలో చేపట్టనున్న పర్యాటక ప్రాజెక్టులకు రావాల్సిన నిధులు, యానాం ఫ్లడ్ మేనేజ్‌మెంట్ పథకం నిర్మాణం, మూడు, ఐదు నెంబరు దీవులను టూరిజం సర్క్యూట్‌లో అభివృద్ధి చేయడానికి నిధుల సాధన అంశాలపై మూడు రోజుల పాటు సంబంధిత శాఖల కేంద్ర మంత్రులను వీరు కలవనున్నారు. తాజాగా ఎంసీఐ రద్దు చేసిన 95 మంది పీజీ అభ్యర్థుల జాబితాలో సెంటాక్ ద్వారా సీట్లు పొందిన వారి పేర్లు ఉండటంతో ఈ అంశంపై కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రిని కలిసి చర్చించనున్నట్టు సోమవారం మల్లాడి విలేకరులకు తెలిపారు.

ఎంఆర్ టీకాలపై వైద్యసిబ్బంది ర్యాలీ

ఆత్రేయపురం: ఆత్రేయపురం మండలం ర్యాలి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సోమవారం ఎంఆర్ టీకాలపై వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఆగస్టు 1నుంచి ఎంఆర్ టీకాలు పిల్లలు విధిగా వేయించాలన్నారు. దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీకేంద్రాలు, పాఠశాలల్లో టీకాలు వేసే కార్యక్రమం నిర్వహిస్తున్నావన్నారు. గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. వైద్యసిబ్బంది పాల్గొన్నారు.





కాల్వగట్టున పూరిపాకలో నివాసం ఉన్న తల్లిదండ్రులు

చంద్రన్నబీమా ఉన్నా..
సాయం రాదంటున్నారు
-న్యాయం కోసం వినతి

కొత్తపేట: రోడ్డు ప్రమాదంలో కొడుకు మృత్యువాత పడ్డాడు. ఆ బాధను దిగమింగుకుని చంద్రన్న బీమా ఉందని సాయంకోసం అర్థించాం. బీమా ఉన్నా పేరు ఆన్‌లైన్ కానందున మీకు సాయం అందదని చెప్తున్నారని కొత్తపేట మండలం వాడపాలెంకు చెందిన పేద కుటుంబం బోరున విలపిస్తుంది. వివరాల ప్రకారం వాడపాలెం ఏటిగట్టు కింద నివాసం ఉంటున్న త్సామారాంబాబు, సూర్యభాస్కరంల కుమారుడు దుర్గాప్రసాద్. ఇతను పొగాకు కూలీ పనులు చేస్తూ తల్లిదండ్రులను పోషిస్తున్నాడు. జూన్ 21వ తేదీన కోటిపల్లి సమీపంలో సుందరపల్లి వద్ద జరిగిన పొగాకు కట్టల లోడుతో వెళ్తున్న ఆటో తిరగబడి మృతి చెందాడు. కుటుంబపోషణ సరిగా లేని కుటుంబం కావడంతో చంద్రన్న బీమా చేయించిన రసీదుతో సాయానికి అభ్యర్థించారు. అది డీఆర్‌డీఏ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఆన్‌లైన్ చేయకపోవడంతో సాయం రాదని తేల్చి చెప్పడంతో ఆవేదనతో అందరి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

ఆన్‌లైన్ చేయకపోవడంతోనే సాయంరాలేదు: ఏపీఎం సునీత

సాధికారిక సర్వే సమయంలో ఇంటింటికీ వెళ్లి అర్హులైనవారిని చంద్రన్నబీమాలో చేర్చాము. అప్పటి నమోదు చేసిన సిబ్బంది ఆన్‌లైన్ చేయకపోవడంతో సాయం రాలేదు. ఈ తప్పులు దొర్లకుండా ఆగస్టు 15నుంచి మొదలయ్యే రెన్యువల్స్‌ను స్వయంగా మేమే పరిశీలిస్తాం.

నేడు విద్యుత్‌కోత

కొత్తపేట: కొత్తపేట మండలంలో అవిడి, కండ్రిగ గ్రామాల్లో విద్యుత్‌కోత విధిస్తున్నట్టు ఆపరేషన్స్ డీఈ ఎన్.రమేష్ తెలిపారు. అంబాజీపేట మండలం నరేంద్రపురంలో ఏర్పాటు చేసే సబ్‌స్టేషన్‌కు 33కేవీ లైన్ పనులు చేస్తున్నందున ఈ రెండు గ్రామాలకు ఉదయం 10గంటలనుంచి సాయంత్రం నాలుగు గంటలవరకు విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఏఈ సీహెచ్ సూర్యారావు తెలిపారు.

గ్రీవెన్స్‌కు అర్జీల వెల్లువ

ఆత్రేయపురం: మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు అర్జీలు వెల్లువెత్తాయి. తహసీల్దార్ వరదా సుబ్బారావు, ఎంపీడీవో జేఏ ఝాన్సీ గ్రీవెన్స్‌లో పాల్గొన్నారు.

● సినిమా గైడ్

రావులపాలెం:

అక్షర-1	నిన్ను కోరి
అక్షర-2	వైశాఖం
పద్మశ్రీ	వాసూకీ
వెంకటేశ్వర	ఫిదా

వాలీబాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

ఆత్రేయపురం: జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. ఆత్రేయపురం మహాత్మాగాంధీ జూనియర్ కళాశాలకు చెందిన సాయిబాలాజీ, సీహెచ్ సురేష్‌లు జాతీయస్థాయి పోటీల్లో తమ ప్రతిభను చాటనున్నారు. ఒలింపిక్ అసోసియేషన్ అండర్-19 విభాగంలో మచిలీపట్నంలో ఎంపిక నిర్వహించారు. ఆగస్టు 23నుంచి 29వరకు హరిద్వార్‌లో జరిగే జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా సోమవారం ఎంజీ కళాశాలలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సీఎస్ రాజు, ప్రిన్సిపాల్ ఎల్.దేవమణి, పీఈటీ రవిరాజు వాలీబాల్ క్రీడాకారులను అభినందించారు.

అం డర్-14 విభాగంలో ..



రాహుల్

జిల్లాస్థాయి అం డర్-14 విభాగంలో వాలీబాల్ పోటీల్లో రాహుల్ ప్రతిభ కనబరిచాడు. ఆత్రేయపురం మండలం పేరవరం జడ్పీ హైస్కూలులో 9వ తరగతి చదువుతున్న వల్లూరి రాహుల్ వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరుస్తున్నాడు. ఇటీవల కాకినాడలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచాడు. రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు నెల్లూరులో నిర్వహిస్తున్న సెలక్షన్లకు ఎంపికయ్యాడు. ఈమేరకు హెచ్ఎం లలితాకుమారి ఆధ్వర్యంలో రాహుల్‌ను అభినందించారు. అభ్యుదయ రైతు ముళ్లపూడి సత్యనారాయణ రాహుల్‌కు రూ.వెయ్యి పారితోషికం అందించారు.



వాలీబాల్ క్రీడాకారులను అభినందిస్తున్న దృశ్యం

వెంకన్న ఆలయంలో శాసనమండలి విప్ పూజలు

ఆత్రేయపురం: వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం శాసనమండలి విప్ అంగర రామ్మోహనరావు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ కరుటూరి నరసింహారావు ఆధ్వర్యంలో అర్చకబృందం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏడు వారాల నోము పూర్తిచేసుకున్న ఎమ్మెల్సీ అంగర స్వామివారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించారు. స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలను చైర్మన్ కరుటూరి, ఈవో ముదునూరి సత్యనారాయణరాజు ఆయనకు అందజేశారు. కార్యక్రమంలో ధర్మకర్తలమండలి సభ్యులు పీటీ రాజగోపాల్, ఏపుగంటి వెంకన్న, పడాల పద్మావతి తదితరులు పాల్గొన్నారు. స్వామివారిని భారత డైనమిక్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నంబూరి కృష్ణంరాజు దర్శించుకున్నారు. శివాలయాలు భక్తజనంతో కిటకిటలాడాయి. ప్రత్యేక పూజలు నిర్వహించారు.



విప్ అంగర రామ్మోహనరావుకు స్వామివారి చిత్రపటాన్ని బహూకరిస్తున్న అధికారులు

ఆర్యవైశ్యులకు
ఉచిత వివాహం

రావులపాలెం రూరల్: నిరుపేదలైన ఆర్యవైశ్యుల కుమార్తెలకు ఉచిత వివాహాలు చేయనున్నట్టు పచ్చిపులుసు నారాయణమూర్తి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నిరుపేదలైన ఆర్యవైశ్యుల కుమార్తెల వివాహాలు ఏవిధమైన ఖర్చులేకుండా ఈనెల 6వ తేదీన నిర్వహించనున్నట్టు తెలిపారు. పెండ్లికుమార్తె తరపు 50మంది, పెండ్లికుమారుడు తరపు 50 మంది బంధువులకు ఉచిత భోజన వసతి సౌకర్యాలు, శుభలేఖల ఖర్చు, మొత్తం భరించనున్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.





గోపాలపురంలో కంచాలతో నిరసన తెలుపుతున్న కాపు జేఏసీ నాయకులు, వెలిచేరులో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కంచాలతో కాపునాయకుల నిరసన.. కొవ్వొత్తుల ర్యాలీ

రావులపాలెం రూరల్: ముద్రగడ పద్మనాభం పాదయాత్రను ప్రభుత్వం అడ్డుకున్న నేపథ్యంలో కాపు జేఏసీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. గోపాలపురంలో కాపు జేఏసీ నాయకులు కంచాలు కొడుతూ నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాపు రిజర్వేషన్ కోసం ముద్రగడ పద్మనాభం పాదయాత్రను ప్రభుత్వం అడ్డుకోవడం దారుణమన్నారు.

ఆత్రేయపురం: కాపు ఉద్యమనేత ముద్రగడకు మద్దతుగా మండల పరిధిలోని వెలిచేరులో కాపుజేఏసీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిం చారు. చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీని తక్షణమే అమలుచేయాలని డిమాండు చేశారు. కాపునేతలను నిర్బంధం చేయడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఐ జేమ్స్ రత్నప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామాల్లో బందోబస్తు నిర్వహించారు.



బీజేపీ సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

'నాయకులపై ఆరోపణలు తగవు'

రావులపాలెం రూరల్: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి ప్రజల్లో విశేష ఆదరాభిమానాలు ఉన్నాయని, దానిని కించపరిచే విధంగా నాయకులపై విమర్శలు చేయడం తగదని బీజేపీ జిల్లా కార్యదర్శి కంకటాల వెంకటరత్నం(నాని) అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటీవల రావులపాలెం నుంచి తమలంపూడి రామకృష్ణారెడ్డి జిల్లా అధ్యక్షుడు మాలకొండయ్యతోపాటు ఇతర నాయకులను విమర్శించారని, అది సరైన పద్ధతి కాదన్నారు. తాను గత ఎనిమిదేళ్లుగా పార్టీలో ఉంటున్నానన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలకు తెరలేపి పార్టీప్రతిష్టను భగ్నం చేయడం సబబు కాదన్నారు. కార్యక్రమంలో బండారు సత్తిబాబు, పుల్లయ్య, జనిపిరెడ్డి తాతారావు, బండారు దుర్గారావు, పుష్పాల మోహన్, సంతోష్ రాజు, కోలాబత్తుల రామకృష్ణంరాజు, శిష్టా కుటుంబరావు, గండ్రోతు వీరగోవిందు, చోడపనీడి శంకర్, కర్రి గంగిరెడ్డి, తమలంపూడి శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అందరి లక్ష్యం కాపు రిజర్వేషన్లే
● బండారు సత్యానందరావు



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ ఇన్‌చార్జి బండారు

కొత్తపేట: కాపు సామాజిక వర్గ పోరాట లక్ష్యమంతా రిజర్వేషన్లు సాధించుకోవడం కోసమేనని, అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కట్టుబడి ఉన్నారని కొత్తపేట టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండారు సత్యానందరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన ఆ పార్టీకి చెందిన నాయకుడు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ సలాది రామకృష్ణ స్వగృహానికి విచ్చేశారు. ఈసందర్భంగా అక్కడకు విచ్చేసిన కాపునాయకులనుద్దేశించి మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టోలో కాపులకు రిజర్వేషన్లు కల్పిస్తానని వాగ్దానం చేసిన ప్రకారం అందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఉద్యమాల పేరుతో కాపులను రెచ్చగొట్టడం సమంజసం కాదన్నారు. సలాది రామకృష్ణ మాట్లాడుతూ అక్టోబరు నాటికి కమిషన్ రిపోర్టు ఆధారంగా శాసనసభలో తీర్మానం చేయాలని, అలాకాని పక్షంలో ఐక్యకాపు జేఏసీ పేరిట ఉద్యమానికి దిగుతానని సలాది రామకృష్ణ స్పష్టం చేశారు. బండారు మాట్లాడుతూ టీడీపీపై నమ్మకం ఉంచాలన్నారు. కాపునాయకులు దూలం రామలింగేశ్వరరావు, యెరుబండి ధర్మరాజు, కొత్తపల్లి దుర్గారావు, సలాది బాబ్జీ, గొలకోటి జగత్‌ప్రభు, నందం సత్యనారాయణ, తూము కాశీ, ఆకుల భీమేశ్వరరావు, టీడీపీ నాయకులు కంఠంశెట్టి శ్రీనివాసరావు, బండారు వీరన్నకాపు తదితరులు పాల్గొన్నారు.

'దురుసుగా ప్రవర్తించిన
వారిపై చర్యలు తీసుకోవాలి'



కొత్తపేట: పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో బీసీ మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడిన సంబంధిత పోలీసులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టపర్తి సూర్యచంద్రరావు కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 4న పోలీసు అధికారులకు వ్యతిరేకంగా వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ బీసీ నాయకుడు పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు చేస్తున్న ఆమరణ నిరాహారదీక్షకు జిల్లానుంచి మద్దతుగా బీసీ నాయకులంతా వెళ్లి నిరాహారదీక్షలో పాల్గొనేందుకు నిర్ణయం తీసుకున్నామని , ఆరోజు అందరు బీసీ నాయకులు పాలకొల్లు రావాలని ఆయన కోరారు. సమావేశంలో బీసీనాయకుడు పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కొట్లాటపై కేసు నమోదు

కొత్తపేట: మోటారుసైకిల్ హారన్ కొట్టి తప్పుకోమన్నందుకు మోటారుసైక్లిస్టుపై ఇనుపరాడ్‌తో దాడిచేసి గాయపరిచిన వారిపై కేసునమోదు చేసినట్టు ఏఎస్ఐ సాంబశివరావు తెలిపారు. వివరాల ప్రకారం ఆదివారం రాత్రి హోటల్‌కు వెళ్లిన యలక్కాయల నాగేశ్వరరావు మోటారు సైకిల్‌పై కొప్పిశెట్టివారి వీధిగుండా తిరిగి వస్తుండగా అడ్డువచ్చిన జోగి మురళితోపాటు మరొకరు తప్పుకోవాలని హారన్ కొట్టగా నాగేశ్వరరావుపై వీరిరువురూ దాడిచేసి గాయపరచడంతో ఆసుపత్రిసమాచారం మేరకు నాగేశ్వరరావు ఫిర్యాదుపై మురళి, మరొకరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ సాంబశివరావు తెలిపారు.

పాలకొల్లు సీఐపై చర్యలు తీసుకోవాలి

బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ

మండపేట: పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు సీఐ బీసీ మహిళల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలను బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు కోనా సత్యనారాయణ ఖండించారు. బీసీ మహిళలను కించపరిచే విధంగా వ్యవహరించిన సీఐపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన హోం శాఖమంత్రి నిమ్మకాయల చినరాజప్పకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు నకళ్లను సోమవారం విలేకరులకు అందించారు. సీఐపై చర్యలు తీసుకోకుంటే బీసీ సంఘాల ఆధ్వర్యంలో పాలకొల్లులో ఆందోళన చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



వంట సామగ్రిని అందజేస్తున్న సర్పంచ్

అంగన్‌వాడీ కేంద్రాలకు వంట సామగ్రి పంపిణీ

రాయవరం: మండలంలోని వెంటూరులో అంగన్‌వాడీ కేంద్రాలకు సోమవారం వంటసామగ్రి పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి డి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ వాసంశెట్టి అనంతలక్ష్మి మాట్లాడారు. గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందజేసేందుకు సుమారు రూ.40వేల విలువైన వంట సామగ్రిని గ్రామంలో ఎనిమిది అంగన్‌వాడీ కేంద్రాలకు అందజేస్తున్నట్టు చెప్పారు. అనంతరం సర్పంచ్ అనంత లక్ష్మి, ఎంపీటీసీలు చిరట్ల అప్పారావు, కొప్పిశెట్టిమాధర రావు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు రిమ్మలపూడి వేణుగోపాలదొర, వాసంశెట్టి రాధాకృష్ణ, పంచాయతీ సిబ్బంది పొట్నూరి ఈశ్వరరావు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆటోను అందజేస్తున్న ఎమ్మెల్సీ వీవీవీ చౌదరి

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్సీ వీవీవీ చౌదరి

రాయవరం: బీసీ కార్పొరేషన్ రుణాలను సద్వినియోగం చేసుకుని లబ్ధిదారులు ఆర్థిక పరిపుష్టి సాధించాలని ఎమ్మెల్సీ వీవీవీచౌదరి (కూర్మాపురం అబ్బు) పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని కూర్మాపురంలో బీసీ కార్పొరేషన్ మంజూరు చేసిన ఆటోను లబ్ధిదారుడికి పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన పంపన శ్రీనివాస్‌కు కార్పొరేషన్ అందించిన రూ. 2 లక్షల రుణం ద్వారా మంజూరైన ఆటోను లబ్ధిదారుడు, మరో లబ్ధిదారుడు పి.శ్రీనివాస్‌కు రూ.లక్ష చెక్కును ఎమ్మెల్సీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మాకన మీనాక్షి, నీటివినియోగదార్ల సంఘం అధ్యక్షుడు జంగా రామకృష్ణరామ్, టీడీపీ గ్రామాధ్యక్షుడు గుణ్ణం పనసయ్య, మాజీ ఎంపీటీసీ గుణ్ణం శ్రీనివాస్, ముత్యాల చంద్రశేఖర్ జానకీ రామయ్య పాల్గొన్నారు.

సమాజంలో ఉపాధ్యాయుడి పాత్ర గురుతరం





పరశురామ్, సత్యనారాయణమ్మ దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

అర్తమూరు(మండపేట): సమాజంలో ఉపాధ్యాయుడి పాత్ర గురుతరమని, సమాజానికి దోహదపడే విద్యార్థులను తయారు చేసే వారు ఉపాధ్యాయుడిదేనని వేంకటేశ్వర పశు విశ్వవిద్యాలయం డైరెక్టర్ పడాల సుబ్బారెడ్డి అన్నారు. సోమవారం మండపేట మండలం అర్తమూరు సత్యభాస్కర పాఠశాల ఉపాధ్యాయుడు పరశురామ్ ఉద్యోగ విరమణ సందర్భంగా దంపతులను ఘనంగా సత్కరించారు. పరశురామ్ విద్యార్థులకు అందించిన సేవలను ఆయన కొనియాడారు. ఉపాధ్యాయుడిగా పనిచేయడం భగవంతుడు ఇచ్చిన వరమని లయన్స్ క్లబ్ సభ్యులు తాడి శేషారెడ్డి, కర్రి సత్యనారాయణ రెడ్డి(జంబయ్య), టీడీపీ నాయకులు చిర్ల వెంకటరెడ్డి, టైగర్, కాకర శ్రీను అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి కూడా పరశురామ్‌ను సత్కరించారు. పాఠశాల ఉపాధ్యాయులు, పరశురామ్ దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈవో వై.వీరభద్రరావు, హెచ్‌ఎం రామలక్ష్మీ, ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'ఉత్తమసేవలే ఎల్లప్పుడు గుర్తింపునిస్తాయి'

రాయవరం: విధి నిర్వహణలో అందించిన ఉత్తమసేవలే ఎల్లప్పుడు గుర్తింపునిస్తాయని రాయవరం సర్పంచ్ పాలింగి చిన్నబాబు, కె.గంగవరం ఎంఈవో ఎ.నాగరాజు అన్నారు. సోమవారం రాయవరం శ్రీరామయ్య జడ్పీ ఉన్నతపాఠశాలల్లో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయురాలు కడలి వెంకట సత్యనారాయణమ్మ దంపతులను సన్మానించారు. హెచ్‌ఎం గోపాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్, ఎంఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో సత్యనారాయణమ్మ అందించిన సేవలు అభినందనీయమన్నారు. అనంతరం సత్యనారాయణమ్మ దంపతులను సత్కరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ టి.గంగాధరరెడ్డి, ఉపాధ్యాయులు ఎస్‌పి సూరిబాబు, గొలుగూరి వీరాంజనేయరెడ్డి, కన్నారావు, పడాల సత్యనారాయణరెడ్డి, వీరభద్రరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా సంపూర్ణ వేదపారాయణం



కపిలేశ్వరపురం: కపిలేశ్వరపురం జనార్దన స్వామి ఆలయంలో సోమవారం ఘనంగా సంపూర్ణ వేదపారాయణం నిర్వహించారు. టీటీడీ సూపర్‌వైజర్ జి. దత్తాత్రేయ ఘనాపాఠి పర్యవేక్షణలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వేదపండితులు సంపూర్ణ కృష్ణ యజుర్వేద సహిత శుక్రయజుర్వేద, సామవేద, అధర్వణ వేద పారాయణం చేశారు. అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో ఆయన చైర్మన్ మేడిశెట్టి శ్రీరామమూర్తి, ఈవో యూవీ రమణమూర్తి వేద పండితులను ఘనంగా సన్మానించారు. లోకకల్యాణార్థం మూడురోజు ల పాటు జరిగే కార్యక్రమంలో జిల్లాలోని వేదపండితులు మంగళవారం మండపేట అగస్తేశ్వర స్వామి ఆల యంలో, బుధవారం రావులపాలెం వేణుగోపాల స్వామి ఆలయంలోను సంపూర్ణ వేదపారాయణం నిర్వహి స్తు న్నట్టు సూపర్‌వైజర్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన సుమారు 50 మంది వేదపండితులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలంటూ కాంట్రాక్టు కార్మికుల ధర్నా



కపిలేశ్వరపురం: పంచాయతీ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి కె. కృష్ణవేణి మాట్లాడుతూ జీవో నెం. 151 ప్రకారం పంచాయతీ వర్కర్స్‌కు రూ.12వేలు చెల్లించాలని, ఈఎస్ఐ, పీఎఫ్, జనశ్రీ యోజనపై సత్వర చర్యలు తీసుకోవాలని, బకాయిపడ్డ జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పలివెల చిన్నబాబు, తాతపూడి దేవానందం మాట్లాడుతూ పోస్టు శాంక్షన్ ఆర్డర్స్‌పై జాప్యాన్ని తొలగించాలని, సర్వీసు ఉన్నవారందరినీ రెగ్యులర్ చేయాలని బ్యాంకుల ద్వారానే జీతాలు చెల్లించాలని కోరారు. అనంతరం ప్రజావాణిలో తహసీల్దార్ కేపీ నరసింహులు, ఇన్‌చార్జ్ ఈవోపీఆర్డీ రామకృష్ణకు సమస్యల వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.



డీడీలు అందిస్తున్న లబ్ధిదారులు

ఆల్ ఫర్ హౌసింగ్ డీడీల సేకరణ గడువు పెంపు

మండపేట: పట్టణంలో నిర్మించే ఆల్ ఫర్ హౌసింగ్ లబ్ధిదారులు డీడీల గడువును ఈ నెల 14 వరకు పెంచినట్టు ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు తెలిపారు. లబ్ధిదారులంతా డీడీలను మున్సిపల్ కార్యాలయంలో అందజేయాలని ఆయన కోరారు. మంగళవారం ప్రారంభించే ఎంఆర్ వ్యాక్సిన్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తట్టు, పొంగు వంటి వ్యాధుల నుంచి కాపాడుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

ఎంఆర్ వ్యాక్సిన్ సిద్ధం

నేటి నుంచి అమలు

మండపేట: చిన్నారులను తట్టు, పొంగు రోగాల నుంచి రక్షించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ అందించిన రూబెల్లా వ్యాక్సిన్‌ను మండపేటలో వేస్తున్నామని సీహెచ్ సీ సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్య ఈశ్వరి తెలిపారు. పట్టణంలో 12,325 మంది చిన్నారులకు వ్యాక్సిన్ వేయాల్సి ఉందన్నారు. మండపేటలోని 29 వార్డుల పరిధిలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు 11,022 మంది ఉన్నట్టు గుర్తించామన్నారు. వారందరికి ఆయా పాఠశాలల ప్రాంగణంలో ఎంఆర్ టీకా వేస్తామని అమె తెలిపారు. బడిబయట పిల్లలను 1303 మంది ఉన్నారని, వారందరికి రూబెల్లా వ్యాక్సిన్ టీకాలు వేయడం జరుగుతుందని ఆమె చెప్పారు. ఈ నెల 1,2,3,5, తేదీల్లో వ్యాక్సిన్ వేసే కార్యక్రమం జరుగుతుందన్నారు. మంగళ వారం వ్యాక్సిన్ వేసే కార్యక్రమం పట్టణంలోని బాలికల జిల్లాపరిషత్ హైస్కూల్‌లో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ప్రారంభిస్తారని ఆమె తెలిపారు. తమపిల్లలకు తప్పని సరిగా వ్యాక్సిన్‌ను వేయించాలని తల్లిదండ్రులను ఆమె కోరారు. ఆసుపత్రి సిబ్బందితోపాటు స్వచ్ఛంద సంలు, అంగన్ వాడీ సిబ్బంది సేవలను వినియోగించుకుంటున్నామన్నారు. కావున పట్టణంలోని ప్రజలంతా తమకు సహకరించాలని కోరారు. టీకా వేయించి పిల్లలను వ్యాధుల బారి నుంచి కాపాడుకునే బాధ్యతను తల్లిదండ్రులు తీసుకోవాలని ఆమె పిలుపు నిచ్చారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీ

కపిలేశ్వరపురం: మండలంలోని కోరుమిల్లిలో సోమవారం ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. వాకతిప్ప పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ సలాది వీరబాబు మాట్లాడుతూ 9 నెలల నుంచి 15ఏళ్ల వయస్సుగల పిల్లలందరికీ ఈ వ్యాక్సిన్ అందేలా చూడాలని కోరారు. పీహెచ్‌సీ హెల్త్ సూపర్‌వైజర్ జుత్తుగ మల్లికార్జునుడు మాట్లాడుతూ మంగళ వారం నుంచి ప్రారంభమయ్యే వ్యాక్సిన్ ప్రాముఖ్యాన్ని గూర్చి వివరించారు. కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంఆర్‌తో భయానక వ్యాధుల దూరం

మండపేట: పిల్లలను తట్టు, పొంగు వ్యాధుల బారి నుంచి కాపాడేందుకు ప్రభుత్వం రూబెల్లా వ్యాక్సిన్‌ను అందుబాటులోకి తెచ్చింది. 9నెలలు మొదలుకుని 15ఏళ్ల పిల్లల వరకు టీకా వేయించాలని ఎంపీపీ గోసాల సుజాత ప్రసాద్ కోరారు. మండపేట మండలం తాపేశ్వరంలో పోలిశెట్టి సత్తిరాజు, భూషణం జడ్పీ పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. చిన్నారులు విధిగా వ్యాక్సిన్ వేయించుకోవాలని విద్యార్థులు నినాదాలు చేశారు. గ్రామ సెంటర్‌లో మానవహారం చేశారు. మండపేట మండలంలోని పలు గ్రామాల్లో కూడా ఆయా గ్రామాల సర్పంచ్‌లు, గ్రామస్థులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు రూబెల్లా వ్యాక్సిన్‌పై ర్యాలీలు నిర్వహించారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో తాపేశ్వరం ఎంపీటీసీ విత్తనాల గౌరి, విద్యాకమిటీ చైర్మన్ శివ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మానవహారం వేసిన విద్యార్థులు

● సినిమా గైడ్

మండపేట

సత్యశ్రీ	వాసుకీ
రాజారత్న	దండుపాళ్యం 2
రాజారత్న మినీ	మాయ బజార్
అంబికా	శమంతకమణి
సప్తగిరి	గౌతమ్‌నందా
సప్తగిరి మినీ	నిన్ను కోరి
కృష్ణ	బాహుబలి
విజయమహల్	మాయ బజార్

కపిలేశ్వరపురం

అంగర:శ్రీభీమేశ్వర	ఫిదా
శ్రీవెంకట మాణిక్యాంబ	గౌతమ్‌నంద

చికిత్సపొందుతూ వ్యక్తి మృతి

ఐ.పోలవరం: ఇంటి అరుగుమీద నుంచి జారిపడి తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్సపొందుతూ మృతిచెందినట్టు ఎస్ఐ టి.క్రాంతికుమార్ తెలిపారు. భైరవపాలెం గ్రామానికి చెందిన దోమ ఆంజనేయులు(42) ఈ నెల 24న ఇంటి అరుగుమీద నుంచి పడి తీవ్రంగా గాయపడ్డాడు. కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్సపొందుతూ సోమవారం మృతిచెందినట్టు ఎస్ఐ క్రాంతికుమార్ తెలిపారు.

'ఎస్సీ కార్పొరేషన్‌ను డీఆర్‌డీఏలో విలీనం చేస్తే ఊరుకోం'

ముమ్మిడివరం: ఎస్సీ కార్పొరేషన్‌ను డీఆర్‌డీఏలో విలీనం చేయాలనే ప్రభుత్వ ఆలోచనను విరమించుకోవాలని ఆర్‌పీఐ జిల్లా కార్యదర్శి చీకురుమిల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో సోమవారం జరిగిన పార్టీ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన ఎస్సీల సంక్షేమానికి ఏర్పడిన ఎస్సీ కార్పొరేషన్ రద్దుచేసి డీఆర్‌డీఏలో విలీనం చేయాలనే ప్రభుత్వ ఆలోచన సరైంది కాదన్నారు. రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకరరావు ఎస్సీ కార్పొరేషన్ రద్దును అడ్డుకోకపోవడం దారుణమన్నారు. ఎస్సీలపై దాడులు, సంఘ బహిష్కరణలు, వేధింపులు జరుగుతున్నా జూపూడి స్పందించడంలేదని, ఆయన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవికి అనర్హుడని అన్నారు. ఇప్పటికీ పదవులు అనుభవిస్తున్న ప్రభాకరరావు, కారెం శివాజీలు ఎస్సీ కార్పొరేషన్ రద్దుకాకుండా చర్యలు చేపట్టాలని ఆర్‌పీఐ సభ్యులు కోరారు. సమావేశంలో దేవరపల్లి ఏడుకొండలు, కాట్రు అప్పారావు, బళ్ల వెర్రబ్బాయి,ఎం.అంబేద్కర్, కమిడి ప్రవీణ్, జనిపెల్ల చంటి, మెండి కృష్ణంబాబు, గుత్తాల చైతన్యకుమార్, మచ్చా రామకృష్ణ, పాము కోదండరామ్, పెట్టా ఈశ్వరదత్, బుడితి సహదేవుడు, పెయ్యల బాలరాజు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కల్యాణ మండపం ప్రారంభం

ఐ.పోలవరం: మురమళ్లలో అధునాతన వసతులతో నిర్మితమైన వాసవీ ఆర్యవైశ్య కల్యాణమండపాన్ని ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు సోమవారం ప్రారంభించారు. మురమళ్లలో అధునాతన కల్యాణమండపాన్ని నిర్మించిన ఆర్యవైశ్యసంఘ సభ్యులను ఎమ్మెల్యే, పలువురు రాజకీయ ప్రముఖులు అభినందించారు. ఆర్యవైశ్య కులస్థులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సంఘ సభ్యులు ఎమ్మెల్యేకు విజ్ఞప్తిచేశారు. అనంతరం మురమళ్ల ఆర్యవైశ్యసంఘం ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, ఎంపీపీ ఇందుకూరి పద్మ, జడ్పీటీసీ పేరాబత్తుల రాజశేఖర్, మురమళ్ల డీసీ సాగిరాజుసూరిబాబు, ఇందుకూరి కేవశరామరాజు, ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడు గోకవరపు కృష్ణమూర్తి, యెలుమూరి సాయిబాబు, గాదిరాజు మన్యంరాజు, జంపన బాబు, ఏలూరి మూర్తి, కాశి పరివాజ్‌కుమార్, గోకవరపు పెదబాబు పాల్గొన్నారు.

దేశంలోనే మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీ

విద్యుత్‌శాఖ మంత్రి కళా వెంకట్రావు

ఐ.పోలవరం: దేశంలోనే మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను నిలబెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి కిమిడి కళావెంకట్రావు పేర్కొన్నారు. ఐ.పోలవరం మండలం మురమళ్లలో రూ.1.60 కోట్లు నిధులతో నిర్మించిన 33కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, మంత్రి కళావెంకట్రావు సోమవారం ప్రారంభించారు. అనంతరం స్థానిక సర్పంచ్ చెయ్యేటి శ్రీనుబాబు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యుత్ రంగంలోని డిమాండ్, సప్లయ్‌లను నెలవారీ సమీక్షల ద్వారా బేరీజు వేసుకుని ప్రభుత్వం 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేస్తోందన్నారు. విద్యుత్ రంగంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని అన్నారు. గాలి, సూర్యరశ్మి ద్వారా 4వేల మెగావాట్ల విద్యుత్ తీసుకొచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. తిరుపతి, విశాఖపట్నంలో డిస్కమ్‌లు ఏర్పాటుచేస్తున్నామన్నారు. ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఆక్వాసాగు ఎక్కువగా ఉండటం వల్ల మరిన్ని విద్యుత్ సబ్‌స్టేషన్లు నిర్మించవల్సిన అవసరముందన్నారు. ఇప్పటికే మురమళ్ల, చొల్లంగి విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణాలు పూర్తయిందని, ముమ్మిడివరంలో 133కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను, పల్లంకుర్రులో 33కేవీ సబ్‌స్టేషన్‌ను త్వరలో నిర్మిస్తామన్నారు. నియోజకవర్గంలో మరిన్ని సబ్‌స్టేషన్ల నిర్మాణానికి సహకరించాలని ఎమ్మెల్యే మంత్రికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, ఎంపీపీ ఇందుకూరి పద్మ, జడ్పీటీసీలు పేరాబత్తుల రాజశేఖర్, నాగిడి నాగేశ్వరరావు, పొన్నమండ రాజ్యలక్ష్మి,



సబ్‌స్టేషన్ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి కళా వెంకట్రావు

నాయకులు ఇందుకూరి కేశవరామరాజు, టేకుమూడి లక్ష్మణరావు, మురమళ్ల డీసీ సాగిరాజు సూరిబాబు, తాడి నరసింహారావు, గాదిరాజు సత్యనారాయణరాజు, ట్రాన్స్‌కో ఎస్ఈ వైఎస్ఎన్ రాజు, డీఈ రమేష్‌బాబు, కాశిపరివాజ్‌కుమార్, బీర సత్యకుమారి, జనిపెల్ల విప్లవకుమార్, జంపన బాబు, ఎంపీడీవో కె.అప్పారావు, తహసీల్దార్ సీహెచ్ శివరామకృష్ణ, ఏఎంసీ వైస్‌చైర్మన్ వీధి లోవరాజు, పొత్తూరి విజయ్, చెల్లి అశోక్, కాకర్లపూడి రాజేశ్‌వర్మ, దాట్ల పృథ్వీ, ఏలూరి మూర్తి, ఎంపీటీసీ ఉందుర్తి సుభద్ర, దాట్ల బాబు, గంజా సుధాకర్, ట్రాన్స్‌కో ఏడీఈ రవికుమార్, ఏఈ సీహెచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి

- చేపల వ్యాపారులు రాస్తారోకో
- ట్రాఫిక్‌లో చిక్కుకున్న మంత్రి కాన్వాయ్
- కాట్రేనికోన ఎస్సై హామీతో విరమణ

ముమ్మిడివరం: రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మత్స్యకారుడు పినపోతుల సత్యనారాయణ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ చేపల వ్యాపారులంతా సోమవారం ముమ్మిడివరంలో రాస్తారోకో నిర్వహించారు. అయినాపురం శివారు దూడల చెరువు వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గెద్దనపల్లికి చెందిన పినపోతుల సత్యనారాయణ(36) మృతిచెందాడు. ముమ్మిడివరం, ఐ.పోలవరం, కాట్రేనికోన, తాళ్లరేవు మండలాల చేపలవ్యాపారులు, మృతుని బంధువులు, ముమ్మిడివరం తరలివచ్చి 216జాతీయరహదారిపై పోలీస్‌స్టేషన్ ఎదుట బైఠాయించి ఆందోళనకు చేశారు. మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని, బాధిత కుటుంబానికి సత్యనారాయణ మృతికి బాధ్యులైన ట్రాక్టర్ డ్రైవర్, యజమాని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సీఐ కె.రమణారావు, ఎస్ఐలు బి.ప్రభాకరరావు, డి.దుర్గాశేఖరరెడ్డిలు ఆందోళన విరమించాలని ఎంతచెప్పినా వారు శాంతించలేదు. సత్యనారాయణ మృతిచెంది 24గంటలైనా మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించలేదని, బాధిత కుటుంబానికి న్యాయం చేయలేదంటూ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో జాతీయ రహదారిపై అమలాపురం వైపు విద్యుత్ సబ్‌స్టేషన్ వరకు, ముమ్మిడివరం మార్కెట్ సెంటర్ వరకు సుమారు కిలోమీటరన్నర వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అదే సమయంలో మురమళ్లలో జరిగే విద్యుత్‌సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు అమలాపురం నుంచి మురమళ్ల వెళ్తున్న మంత్రి కమిడి కళావెంకట్రావు కాన్వాయ్ రాస్తారోకోలో చిక్కుకుంది. ఎంతకీ ఆందోళనకారులు రాస్తారోకో విరమించకపోవడంతో సీఐ రమణారావు మంత్రి కాన్వాయ్‌ను పంపించేందుకు ప్రయత్నించినా ఆందోళనకారులు రోడ్డుపైనుంచి లేవలేదు. దీంతో నగర పంచాయతీ కార్యాలయం పక్కనుంచి వేరే మార్గంలో మంత్రి కాన్వాయ్‌ను మళ్లించారు. ఆందోళనకారులు ఎంతకీ రాస్తారోకో విరమించకపోవడంతో కాట్రేనికోన ఎస్ఐ దుర్గాశేఖరరెడ్డి ట్రాక్టర్ యజమానితో మాట్లాడి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని హామీనివ్వడంతో వారు ఆందోళన విరమించారు. ఆందోళనలో ధర్మాడి ఏడుకొండలు, పాలెపు ధర్మారావు బొమ్మిడి లింగేశ్వరరావు, ఓలేటి సత్తిబాబు, ఓలేటి భూషణం, కొప్పిశెట్టి శ్రీనివాసరావు, పెసంగి ధనకాసులు, పి.నారాయణరావు, మేడా శ్రీనివాసరావు పాల్గొన్నారు.



రాస్తారోకో చేస్తున్న చేపల వ్యాపారులు, మృతుని బంధువులు

పది మందిపై కేసులు

ముమ్మిడివరం పోలీస్‌స్టేషన్ ఎదుట జాతీయరహదారిపై రాస్తారోకో చేసి ప్రజలకు అసౌకర్యం కలిగించిన పదిమందిపై కేసులు నమోదుచేసినట్టు ఎస్ఐ బి.ప్రభాకరరావు తెలిపారు. రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన పినపోతుల సత్యనారాయణ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ 216జాతీయరహదారిపై సోమవారం రాస్తారోకో చేసిన రావులపాలెంకు చెందిన ధర్మాడి ఏడుకొండలు మరో తొమ్మిది మందిపై కేసులు నమోదుచేసినట్టు ఎస్ఐ తెలిపారు.

ఉపాధ్యాయులతోనే విద్యాభివృద్ధికి

ఎంపీపీ టేకుమూడి అనంతలక్ష్మి

తాళ్లరేవు: ఉపాధ్యాయులకు బదిలీలు సహజమేనని ఎక్కడ పనిచేసినా విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ టేకుమూడి అనంతలక్ష్మి అన్నారు. సోమవారం మండలంలో జడ్పీ ఉన్నత పాఠశాలల్లో బదిలీలపై వెళ్తున్న ఉపాధ్యాయులకు వీడ్కోలు సభలను నిర్వహించారు. తాళ్లరేవు హైస్కూల్లో విద్యాకమిటీ చైర్మన్ టేకుమూడి లక్ష్మణరావు అధ్యక్షతన 20మంది ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. నీలపల్లి, ఇంజరం, పిల్లంక, చినబొడ్డువెంకటాయపాలెం హైస్కూల్స్‌లో ఉపాధ్యాయులకు వీడ్కోలు సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు దున్నా సత్యనారాయణ, సమన్వయకమిటీ సభ్యుడు కట్టా త్రిమూర్తులు, బ్రాహ్మణసంఘం అధ్యక్షుడు ఏలూరి కామేశ్వరశర్మ, ప్రధానోపాధ్యాయులు పి.స్వామి, మందాల వీరభద్రరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



తాళ్లరేవు హైస్కూల్లో ఉపాధ్యాయుడికి సత్కారం

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు

కాట్రేనికోన: అంకితభావంతో విధులు నిర్వహించే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజల మన్ననలు పొందుతారని ఎంపీడీవో ఎస్ఎస్ శర్మ అన్నారు. సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసి పదవీవిరమణ చేసిన రామాయణం ప్రభాకరరావును ఎంపీడీవో సన్మానించారు. స్థానిక సర్పంచ్ కాకర్లపూడి లక్ష్మీకాంతరాజు(తాతాజీ) ఆధ్వర్యంలో జరిగిన సన్మానసభలో ఎంపీడీవో శర్మ మాట్లాడుతూ ప్రభాకరరావు 55సంవత్సరాల సర్వీసులో తొమ్మిది పంచాయతీల్లో ఆరుగురు కార్యదర్శులు, 11మంది సర్పంచ్‌ల వద్ద ఉద్యోగ బా ధ్యతను నిర్వర్తించారన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పంతగడ నారాయణ, ఈవోపీ ఆర్‌డీ కె.వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు ఎస్. వెంకట్రావు, వై.అబ్బులు, ఎం.తిరుమలరావు, ఆర్.భవానీ, ఎంటీవీ వర్మ, జేవీ సత్యనారాయణ, ఎం.శివరామరెడ్డి, సిబ్బంది శ్రీదేవి, వెంకటలక్ష్మి, మోకా సత్యనారాయణ(మునసబు), దాసరి రాజు, ఈశ్వరరావు, కముజు శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ప్రభాకరరావును సన్మానిస్తున్న ఎంపీడీవో

కోనసాగుతున్న నిరసనలు

కంచాలు, గరిటెలతో నిరసన

ముమ్మిడివరం: కాపులకు బీసీ రిజర్వేషన్ కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీని అమలుచేయకపోవడాన్ని నిరసిస్తూ సోమవారం ముమ్మిడివరంలో లంకతల్లమ్మ గుడిసెంటర్‌లో కంచాలపై గరిటెలతో కొడుతూ కాపులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. కాపులకు బీసీ రిజర్వేషన్ తక్షణం కల్పించాలని, ముద్రగడ ఇంటి వద్ద పోలీస్‌పికెట్‌ను ఎత్తివేయాలని, కోనసీమలో పోలీసు బలగాలను ఉపసంహరించాలని, చంద్రబాబునాయుడు కాపులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో గణేశుల బ్రహ్మానందం, యేడిద దొరబాబు, జి.సాయిబాబా, బొర్రా విష్ణు, వల్లభరెడ్డి వెంకన్న ,బోనం చిన్ని, నిమ్మన శ్రీను, జి.వెంకటేశ్వరరావు, జి.లక్ష్మణ్, మాదాల పరంకుశం, జి.ఆంజనేయులు, కర్రా ప్రసాద్, బసవా శ్రీహరిబాబు, నిమ్మన నాగు పాల్గొన్నారు.

మహిళల కొవ్వొత్తుల ప్రదర్శన

ఐ.పోలవరం: ముద్రగడ ఉద్యమానికి మద్దతుగా కొమరగిరి జీఎంసీ బాలయోగి కాలనీకి చెందిన మహిళలు రోడ్డెక్కి ఆందోళన చేపట్టారు. ప్రభుత్వం ముద్రగడ చేపట్టిన పాదయాత్రకు అడ్డంకులు కలిగించినందుకు నిరసనగా సోమవారం రాత్రి కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. చంద్రబాబు ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా కాపు ఉద్యమాన్ని అణచివేసే ధోరణి అవలంబిస్తున్నారని మహిళలు ఆరోపించారు.

● సినిమా గైడ్

ముమ్మిడివరం:

శ్రీవెంకటేశ్వర	ఫిదా
శ్రీకృష్ణ	దండుపాళ్యం-2

'కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయండి'

ఐ.పోలవరం: విద్యుత్‌రంగంలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఏపీ విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగుల జేఏసీ విద్యుత్‌శాఖమంత్రి కళావెంకట్రావుకు సోమవారం మురమళ్లలో వినతిపత్రం సమర్పించారు. తెలంగాణలో విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగులను అక్కడి ప్రభుత్వం రెగ్యులర్ చేసిందని, ఏపీలో కూడా రెగ్యులర్ చేసి న్యాయం చేయాలని వారు మంత్రికి మొరపెట్టుకున్నారు. దీనిపై స్పందించిన మంత్రి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిశీలిస్తామని హామీనిచ్చారు.

తల్లిపాల వారోత్సవాలను
విజయవంతం చేయాలి : సీడీపీవో

పెద్దాపురం రూరల్ : ఈ నెల ఒకటి నుంచి ఏడవ తేదీ వరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించనున్న తల్లిపాల వారోత్స వాలను విజయవంతం చేయాలని ఐసీడీఎస్ సీడీపీవో ఆదుర్తి విజయలక్ష్మీ కోరారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ చిన్నారులకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించేందుకు ప్రభుత్వ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిన్నారుల్లో వ్యాధి నిరోధక శక్తి పెంపొందలకు తల్లిపాలు దోహదపడతాయని పేర్కొన్నారు. వారోత్సవాలను విజయవంతం చేయాలన్నారు.

ఎమ్మార్ టీకాను సద్వినియోగం చేసుకోండి

ఆసుపత్రి డిప్యూటీ సివిల్ సర్జన్ చంద్రరావు

సామర్లకోట: నేటి నుంచి పట్టణ పరిధిలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో నిర్వహించనున్న ఎంఆర్ వ్యాక్సినేషన్ సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ పి.చంద్రరావు పేర్కొన్నారు. సామర్లకోట మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సోమవారం మీజిల్స్ రూబెల్లా వ్యాక్సినేషన్‌పై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆగస్టు ఒకటి నుంచి ఐదవ తేదీ వరకు 39 పాఠశాలలకు చెందిన 8402 మంది విద్యార్థులకు , 6300 మంది అంగన్‌వాడీ విద్యార్థులకు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రరావుతో పాటు మున్సిపల్ కమిషనర్ సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, శానిటరీ మేస్త్రీ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న డీసీఎస్ చంద్రరావు

'ఎంఆర్ వ్యాక్సిన్ విధిగా వేయించండి'

పెద్దాపురం రూరల్ : మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్‌ను చిన్నారులకు విధిగా వేయించాలని కాండ్రకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ సీహెచ్ ధనలక్ష్మీ కోరారు. స్థానిక పీహెచ్‌సీలో సోమవారం ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో ఎం.ఏలియా, కె.శ్రీనివాస్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాక్టరీ నిర్మాణ పనులు
నిలిపి వేయాలని ఆర్డీవోకు ఫిర్యాదు



ఏఈ వీరభద్రరావుకు వినతి పత్రం అందచేస్తున్న రామలింగేశ్వరరావు

పెద్దాపురం రూరల్ : రంగంపేట మండలం మర్రిపూడిలో బయో మెడికల్ వ్యర్థాల శుద్ధిచేసే గోదావరి బయో మేనేజ్‌మెంట్ పరిశ్రమను నిర్మించవద్దంటూ మండలంలోని సీబీదేవం గ్రామానికి చెందిన కంచుమర్తి కాటంరాజు ఆర్డీవో వి.విశ్వేశ్వరరావుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పరిశ్రమను ఇక్కడ నిర్మించడం వలన పరిసరాలతోపాటు ఫ్యాక్టరీ నిర్మించే ప్రాంతానికి సమీపంలో ఉన్న చెరువులు పూర్తిగా కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. పంట భూమి నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పరిసర గ్రామాలైన ఆనూరు, కొండపల్లి, వాలుతిమ్మాపురం, ఆర్‌బీ పట్నం తదితర గ్రామాల్లో చెరువులు, పంట పొలాలు పాడైపోతాయని పేర్కొన్నారు. తక్షణమే ఫ్యాక్టరీ నిర్మాణం పనులు నిలిపివేయాలని ఆయన ఆర్డీవోను కోరారు. అనంతరం ఆర్డీవోకు వినతి పత్రాన్ని అందచేశారు. కార్యక్రమంలో సీబీ దేవం సర్పంచ్ గుత్తుల ధనబాబు, ఆచంట రాజయ్య, ఏ.వెంకటేశ్వరరావు, కె.వీరబాబు, కంచుమర్తి వెంకట్రావు పాల్గొన్నారు.

దళితపేటకు విద్యుత్ సౌకర్యం కల్పించాలి

పెద్దాపురం రూరల్: పెద్దాపురం మండలం ఆనూరు పంచాయతీ పరిధిలోని దళితపేటకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలో ఆందోళన చేశారు. రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు కర్నాకుల రామలింగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. గ్రామంలోని 77/1 సర్వే నెంబరులో సుమారు పదిహేను ఏళ్ల నుంచి వంద కుటుంబాలు నివసిస్తున్నాయని అన్నారు. ఆ ప్రాంతానికి విద్యుత్ సౌకర్యం కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, పాలకుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేదన్నారు. తక్షణమే దళితపేటకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేవారు. అనంతరం విద్యుత్ ఏఈ వీరభద్రరావుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పైడిమళ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి పన్నెండు అర్జీలు

పెద్దాపురం : స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి పన్నెండు దరఖాస్తులు వచ్చినట్లు ఆర్డీవో వి.విశ్వేశ్వరరావు విలేకరులకు తెలియజేశారు. ఇళ్ల పట్టాల కోసం ఐదు అర్జీలు, పట్టాదార్ పాస్ పుస్తకాలు కోసం నాలుగు, భూఆక్రమణ-పరిష్కారానికి ఒకటి, భూమి సర్వే కోసం రెండు అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ విద్యాసాగర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

సామర్లకోట:


జయలక్ష్మి 1	ఫిదా
జయలక్ష్మి 2	వాసూకీ
సత్యకృష్ణ	నిన్ను కోరి
విఘ్నేశ్వర	---

పెద్దాపురం:

లలిత	వాసూకీ
శ్రీలలిత	శమంతకమణి
అరుణ	రాధ
వీరభద్ర	నిన్ను కోరి
శోభ	ఫిదా

ఎన్టీఆర్ వైద్యసేవపై విద్యార్థులకు అవగాహన

సామర్లకోట: ఎన్టీఆర్ వైద్య సేవపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు సామర్లకోట మండలం, వేట్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం సదస్సు నిర్వహించారు. జిల్లా కోఆర్డినేటర్ కెజియా వరప్రసాద్, టీం లీడర్ ముత్యాలనాయుడు, వేట్లపాలెం ఆరోగ్యమిత్ర వల్లూరి బంగారుశ్రీ తదితరులు సదస్సులో ప్రసంగించారు. ఎన్టీఆర్ వైద్యసేవతో ఉచితంగా కార్పొరేట్ వైద్యం పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది



సమావేశంలో ప్రసంగిస్తున్న డాక్టర్ శంకర్రావు

రైల్వే కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

-మజ్దూర్ యూనియన్

సామర్లకోట: రైల్వే కార్మికుల సమస్యలను సత్వరం పరిష్కరించాలని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.శంకర్రావు రైల్వే యాజమాన్యాన్ని డిమాండు చేశారు. సామర్లకోట రైల్వే మజ్దూర్ కార్యాలయ ఆవరణలో రైల్వే కార్మికులనుద్దేశించి ఆయన మాట్లాడారు. రైల్వేలో రెండు లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలన్నారు. వ్యాపారవేత్తలకు అనుకూలంగా రైల్వే స్టేషన్లను పిపిపి విధానంలో లీజుకు ఇవ్వడం అన్యాయన్నారు. రైల్వే కర్మాగారాలను ప్రయివేటు వ్యక్తులకు అప్పజెప్పడం వెంటనే మానాలని డిమాండు చేశారు. కేంద్ర ప్రభుత్వంలోని ముగ్గురు కేంద్రమంత్రులు రాజ్‌నాద్‌సింగ్, అరుణ్‌జైట్లీ, సురేష్ ప్రభులు రైల్వే కార్మికుల యూనియన్ ప్రతినిధులతో జరిపిన సమావేశాల మేరకు హామీలు అమలుచేయాలని డిమాండు చేశారు. ఈ సందర్భంగా విజయవాడ డివిజినల్ కార్యదర్శి జి.ఎన్.శ్రీనివాస్, అధ్యక్షుడు పి.రామ్‌గోపాల్, కాకినాడ బ్రాంచి కార్యదర్శి ఎం.డి.రియాజ్, వీ.ఎస్.ఎస్.మూర్తి, సామర్లకోట బ్రాంచి కార్యదర్శి శ్రీధర్, రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

బీసీ బాలుర వసతి గృహాన్ని ప్రారంభించండి

పెద్దాపురం: పట్టణంలోని కళాశాలల్లో చదువుతున్న వెనుకబడిన తరగతుల విద్యార్థులకు హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీవో వి.విశ్వేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఈశ్వరరావు మాట్లాడుతూ పెద్దాపురంలో బాలురకు కళాశాల, హాస్టల్ లేవని అన్నారు. గతంలో మంజూరైన హాస్టల్‌ను మండలంలోని దివిలి గ్రామానికి రాజకీయాల ఒత్తిడితో తరలించారని ఆరోపించారు. పెద్దాపురంలో వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది పేద విద్యార్థులు చదువుతున్నారని పేర్కొన్నారు. బీసీ హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బి.గోవింద, ఆర్.సతీష్, ఎం.నవీన్, ఎస్.గోవింద్, డి.దుర్గాప్రసాద్, పి.శ్రీను పాల్గొన్నారు.

కుమార రామ భీమేశ్వరాలయంలో
వేద విద్యార్థుల వేదార్చన



సామర్లకోట భీమేశ్వరాలయంలో వేదవిద్యార్థుల వేదఘోష

సామర్లకోట: సామర్లకోట కుమార రామ భీమేశ్వరాలయంలో శ్రీశైలం వేద పాఠశాలకు చెందిన సుమారు నలభై మంది వేద విద్యార్థులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచారామ యాత్ర దర్శన్‌లో భాగంగా వేద పాఠశాల ఇన్‌చార్జి కె.సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రత్యేక వాహనంలో సామర్లకోట ఆలయానికి చేరుకున్నారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి పులి నారాయణమూర్తి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. వేదఘోష అనంతరం ఆలయంలో వివిధ పండితులు ఆచరిస్తున్న నిత్య పూజలపై విద్యార్థులు సమాచారాన్ని సేకరించారు. అన్నదాన ట్రస్టు ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో కటకం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కన్యకాపరమేశ్వరీ ఆలయంలో..

స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో శ్రీశైలం వేద పాఠశాల విద్యార్థులు సోమవారం ఉదయం జరిగిన ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. వాసవీ క్లబ్ ప్రతినిధులు కటకం హైమావతి, కంచర్ల సుష్మా మోహిని, పాలకుర్తి శ్రీలక్ష్మి తదితరుల ఆధ్వర్యంలో జరిగిన వేదపూజలు అనంతరం చిన్నారులకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. అనంతరం ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ వనితా క్లబ్ జిల్లా ఛైర్మన్ పూరా నాగమణి, కటకం లక్ష్మి, కాపుగంటి పైడిరత్నం, గ్రంధి పద్మ, కటకం రాంబాబు పాల్గొన్నారు.

774మందికి వ్యక్తిగత గృహాలు: చైర్మన్

పెద్దాపురం: పట్టణంలోని 28 వార్డుల్లో పేదలకు 774 వ్యక్తిగత గృహాలు మంజూరైనట్టు మున్సిపల్ చైర్మన్ సూరిబాబు రాజు అన్నారు. సోమవారం ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. అందరికీ ఇళ్ల పథకంలో భాగంగా మంజూరైన ఇళ్లను సొంతస్థలాలు, ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల పట్టాల స్థలాలలో నిర్మిస్తారని తెలిపారు. 324 చదరపు అడుగుల నుంచి 480 చదరపు అడుగులలోపు స్థలాల్లో వీటిని నిర్మిస్తారన్నారు. మొత్తం రూ. 3.50లక్షలతో గృహ నిర్మాణం చేస్తారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం లక్ష, 50వేలు, రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు, బ్యాంకు రుణం 75వేలు, లబ్ధిదారుని వాటాగా 25వేలు ఖర్చు చేస్తారని అన్నారు. లబ్ధిదారుడు తన వాటా రూ.25 వేలు డీడీ ద్వారా చెల్లించాలని చెప్పారు. 15వందల వరకు దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. అర్హులను గుర్తించి జాబితా తయారు చేశామన్నారు. అయితే ఇంకా అర్హులు ఉన్నారన్నారు. రెండవ దశలో 2016-17 సంవత్సరానికి కూడా త్వరలో ఇళ్ల మంజూరవుతాయని అన్నారు. దరఖాస్తులన్నింటినీ ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేస్తారన్నారు.

అరటి రైతులకు ఫసల్ బీమా కల్పించాలి

అయినవిల్లి: ప్రకృతి వైపరీత్యాల నుంచి రైతులకు భరోసా కల్పించేందుకు ఏర్పరిచిన ఫసల్ బీమా యోజన అరటి రైతులకు వర్తింపజేయాలని రైతులు కోరుతున్నారు. జిల్లాలో వరి అగ్రభాగంలో ఉండగా, అరటిసాగు మెట్ట ప్రాంతాల్లో సాగవుతుంది. పెట్టుబడి వ్యయం ఎకరాకు రూ.70వేల వరకు ఖర్చవుతుంది. పంటసాగు కాలంలో ప్రకృతి ఆగ్రహానికి ఆ పంట గురైతే తేరుకోవడానికి ఆ రైతు కుటుంబానికి నాలుగైదు సంవత్సరాలు పడుతుంది. ఫసల్ బీమా ఏర్పాటు పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. అరటిపంటను ఫసల్ బీమాలో చేర్చకపోవడంతో వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభు త్వం అరటి పంటను ఫసల్ బీమాలో చేర్చాలని రైతులు కోరుతున్నారు.



అంబాజీపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న కాపు నాయకులు



ముద్రగడ పాదయాత్రకు మద్దతుగా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న కాపు నాయకులు

ముద్రగడ పాదయాత్రను అడ్డుకోవడం సరికాదు

అంబాజీపేట: కాపు ఉద్యమనేత ముద్ర గడ పద్మనాభం పాదయాత్రను ప్రభుత్వం అడ్డుకోవడం సరికాదని కాపునేత పత్తి దత్తుడు పేర్కొన్నారు. తహసీల్దార్ కార్యాల యం వద్ద కాపు వర్గీయులు నిరసన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ కాపులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని ముద్రగడ పాదయాత్ర చేస్తానంటే దాన్ని ఆపడం సరికాదన్నారు. పాదయాత్రకు వెళ్ళే వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. అనం తరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిప త్రాన్ని ఎంపీడీవో టి.ఎస్.విశ్వనాథ్, తహసీ ల్దార్ ఎబివిఎస్‌బి శ్రీనివాస్‌కు అందించారు. కార్యక్రమంలో మైపాల తాతాజీ, శిరిగినీడి వెంకటేశ్వరరావు, గాదె నెహ్రూ, బండారు శ్రీను, అప్పన శ్రీను, మంచాల వెర్రబ్బాయి, రవణం హరి, కుంపట్ల శ్రీనుబాబు, మైపాల నానాజీ, సుంకర నాయుడు, పళ్ళ రామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో ర్యాలీ

మామిడికుదురు: కాపులను బీసీల్లో చేర్చాలంటూ ఉద్యమం చేస్తున్న ముద్రగడ పద్మనాభంకు మద్దతు తెలుపుతూ పెదపట్నం లంక గ్రామానికి పలువురు సోమవారం కొవ్వొ త్తుల ర్యాలీ నిర్వహించారు. గ్రామం నుంచి ఊరేగింపుగా పాశర్లపూడి కొండాలమ్మ చింత వద్దకు చేరుకుని నిరసన తెలిపారు. వెంటనే బీసీల్లో చేర్చాలంటూ డిమాండ్ చేశారు. గతంలో తమకున్న రిజర్వేషన్లను అమలుచే యాలంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినా దాలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో టీబీకే జేఏసీ కన్వీనర్లు జక్కంపూడి వాసు, పోతు కాశీ, కొమ్ముల జంగమయ్య, కొమ్ముల కోట బాబు తదితరులు పాల్గొన్నారు.



పి.గన్నవరం త్రిరోడ్ సెంటర్‌లో ఎంఆర్ వ్యాక్సిన్‌పై ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మిజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్‌పై అవగాహనా ర్యాలీలు

పి.గన్నవరం రూరల్: తట్టు, రుబెల్లా వ్యాధులను తరిమికొట్టాలనే నినాదాంతో రుబెల్లా వ్యాక్సిన్‌పై అవగాహన కల్పిస్తూ సోమవారం నరేంద్రపురం, నాగుల్లంక పీహె చ్‌సీల ఆరోగ్య సిబ్బంది ర్యాలీలు నిర్వహిం చారు. ఈ ర్యాలీల్లో రుబెల్లా వ్యాక్సిన్‌ను తప్ప నిసరిగా వేయించుకోవాలని నినాదాలు చేశారు. 9నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలందరూ ఎంఆర్ టీకాలు వేసుకోవాలని సిబ్బంది సూచించారు. ఆయా కార్యక్రమాల్లో కె.జయంతిరాజు, కె.నరసాయమ్మ, కృపా బాయి, నాగరాజు, లలితాకుమారి, దుర్గా బాయి, మీరమ్మ, రాయుడు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం ఇస్తున్న ఎంపీటీసీ లక్ష్మీనరసింహాదేవి

అర్హులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

పి.గన్నవరం రూరల్: అర్హులైన నిరుపే దలకు ఇళ్ల పట్టాలు ఇప్పించాలని పి.గన్న వరం ఎంపీటీసీ టీవీఎల్ నరసింహాదేవి కోరారు. డిప్యూటీ తహసీల్దార్ డి.శ్రీనివాస్‌కు పలువురు లబ్ధిదారులతో సోమవారం విన తిపత్రాలు అందజేశారు. కొంతకాలంగా అర్హులైన నిరుపేదలకు ఇళ్లపట్టాలు మం జూరు చేయడం లేదని, వాటిని మం జూరు చేస్తే ఇళ్లు నిర్మించుకుంటారన్నారు. అనం తరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఎంపీటీసీతోపాటు తాటికా యల లక్ష్మి, గోపీ భవానీ, కందాల కృష్ణవేణి, శిరంగు దుర్గ, పప్పుల కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.



సమాచార చట్టం ఐక్యవేదిక సదస్సులో మాట్లాడుతున్న దుర్గాప్రసాద్

నేడు ముత్యాలమ్మ తీర్థం

అంబాజీపేట: నందంపూడి గ్రామదే వత ముత్యాలమ్మ తీర్థం మంగళవారం వైభ వంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం రాత్రి నిర్వ హించిన జాతరలో గరగన్నృత్యాలు, శక్తివే షాలు, తీన్‌మార్‌తో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. త్వరలో అమ్మవారి జలకం సేవను నిర్వహించను న్నట్లు ఆలయ కమిటీ తెలిపింది.



విద్యార్థినిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

అంబాజీపేట: ప్రభుత్వ కార్యాలయాలలో అవినీతిని వెలికితీసేందుకు ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకోవ చ్చునని సమాచార హక్కు ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు పప్పు దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో టి.ఎస్.విశ్వనాథ్ అధ్యక్షతన సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో దుర్గాప్రసాద్ మాట్లాడుతూ స.హ. చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. స.హ. చట్టం ఏర్పడి 12 ఏళ్ళు గడు స్తున్న పూర్తిస్థాయిలో అవగాహన లేకపోవ డంతో పూర్తిస్థాయిలో అమలు కావడం లేద న్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కాండ్రేగుల గోపాలకృష్ణ, సరెళ్ళ వెంకటేశ్వరరావు, బీర రాజా రావు, నాగాబత్తుల మహాలక్ష్మి, ఎంపీటీసీలు కోట విజయరాజు, బూడిద వరలక్ష్మి, కోఆప్షన్ సభ్యురాలు సయ్యద్ ఆలంబీబీ, ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి ఎం.అచ్యుతరామయ్య, జిల్లా ఉపాధ్య క్షుడు బాసా రవీంద్రకుమార్, జిల్లా కార్యదర్శి వీరన గోపాలం తదితరులు పాల్గొన్నారు.

మండల కార్యవర్గం ఎన్నిక.. సమాచార ఐక్యవేదిక మండల కార్యవర్గాన్ని సమావేశం లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొత్తూరి వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రి, వర్కింగ్ అధ్యక్షుడిగా ఉందుర్తి నాగబాబు, ఉపాధ్యక్షు లుగా కాసా నాగమల్లేశ్వరరావు, నెల్లి వెంకటర మణ, జాయింట్ సెక్రటరీగా కట్టా మోహన్, ప్రచార కార్యదర్శులుగా కముజు వెంకటేశ్వర రావు, పళ్ళ సూర్యప్రకాశరావు, మహిళా అధ్య క్షురాలిగా బూడిద వరలక్ష్మి, యువజన విభాగం అధ్యక్ష, కార్యదర్శులుగా నేలపూడి నాగార్జునరావు, పేపకాయల రాజులను ఎన్నిక య్యారు. నూతన కార్యవర్గ సభ్యులు 18, 19, 20 తేదీలలో జరిగే శిక్షణ కార్యక్రమాలకు హాజరుకావాలని సూచించారు.

విద్యార్థి ప్రతిభ


అంబాజీపేట: ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి తైక్వాండో అండర్-14 విభాగంలో అంబాజీపేట హైస్కూల్‌కు చెందిన పితాని భార్గవిశ్రీకళకు మూడోస్థానం లభించినట్లు అంబాజీపేట హైస్కూల్ హెచ్‌ఎం బీర హనుమంతరావు తెలిపారు. 41 కిలోల విభా గంలో భార్గవిశ్రీకళ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థా యిలో మూడోస్థానంలో నిలిచినట్లు హెచ్‌ఎం తెలిపారు. సర్పంచ్ సుంకర సత్యవేణి, పాఠ శాల విద్యా కమిటీ చైర్మన్ కామిశెట్టి మధు, ఎంఈవో ఎం.సుభాష్‌బాబు, హెచ్‌ఎం, ఉపా ధ్యాయులు, కోచ్ పితాని త్రిమూర్తులు విద్యార్థిని అభినందించారు.

ఉత్తమ కార్నియా సేకరణ సెంటర్‌గా కోనసీమ ఐ బ్యాంక్

అంబాజీపేట: ఇటీవల విశాఖపట్నం ఉడా పిల్లల పార్కు థియేటర్‌లో జరిగిన లయన్స్ క్లబ్ జిల్లా కమిటీ ప్రమాణ స్వీకరణ లో కె.పెదపూడి యర్రా బలరామమూర్తి కోన సీమ ఐ బ్యాంకుకు ఉత్తమ కార్నియా సేకరణ సెంటర్‌గా గుర్తింపు వచ్చినట్లు కన్వీనర్ డాక్టర్ యర్రా నాగబాబు తెలిపారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఉత్తమ కార్యదర్శిగా అవార్డు ప్రకటించారన్నారు. ఈ రెండు అవార్డులను లయన్స్ ఇంటర్నేషనల్ డైరె క్టర్ విజయకుమార్‌రాజు, జిల్లా గవర్నర్ డీవీఎస్ ఎస్‌వీ.వర్మ నుంచి అందుకొన్నట్లు నాగబాబు తెలిపారు. అనంతరం నాగబాబును సత్కరిం చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ చిగురు పాటి వరప్రసాద్, సప్పా నాగేశ్వరరావు, సాపే బాలరవి తదితరులు పాల్గొన్నారు.



నాగబాబును సత్కరిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు



స్వచ్ఛభారత్‌పై బుర్రకథ

మామిడికుదురు: నగరం పంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛభారత్ పక్షోత్సవాలను పుర స్కరించుకుని ఓఎన్‌జీసీ ఆధ్వర్యంలో సోమవారం బుర్రకథ నిర్వహించారు. కార్యక్రమంలో ఎం.చిరంజీవి బుర్రకథ బృందం పరిసరాలు పరిశుభ్రత, ఆరోగ్యం, శుభ్రత, మరుగుదొడ్ల నిర్మాణం, తడి, పొడిచెత్త తదితర విషయాల గురించి బుర్రకథ రూపంలో వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ మొల్లేటి కొండలమ్మ ఏరియా మేనేజర్ వై.నాగేశ్వరరావు, ఎంవీ రాజే ష్‌బాబు, ఎస్ఆర్ఎస్ రెడ్డి, కె.సురేష్, ఎస్.చక్రధర్, కె.రాజేశ్వరరావు, సెక్రటరీ పీవీఎస్‌వీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





కాంగ్రెస్ కార్యాలయం వద్ద ప్రదర్శనలో పాల్గొన్న
జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పంతం నానాజీ

సీఎం వైఖరికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

కార్పొరేషన్: గత ఎన్నికల్లో అధికారం కోసం మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక చంద్రబాబు హామీలను తుంగలో తొక్కారని నిరసన తెలుపుతూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పంతం నానాజీ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం కాకినాడ నగరంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. తొలుత గొడారిగుంటలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అక్కడి నుంచి ర్యాలీగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో ఒకటైన కాపులను బీసీలలో చేరుస్తాననే హామీని చంద్రబాబు అధికారలోకి వచ్చాక నీరుగార్చారన్నారు. మంజునాథ కమిటీ పేరు చెప్పి సగం కాలం కాలయాపన చేశారని విమర్శించారు. కాపు కార్పొరేషన్ ద్వారా..ఎంతమందికి రుణాలిచ్చారో, ఏ తెలుగుదేశం నాయకుల అనుచరులకి ఎంతెంత ఇచ్చారో లెక్కలు తేల్చాలని డిమాండ్ చేశారు. ఈ తీరుకు నిరసనగా ముద్రగడ పద్మనాభం తలపెట్టిన పాదయాత్రపై అనేక ఆంక్షలు పెట్టి తెల్లదొరల్లా పరిపాలన చేస్తున్న వైఖరి సరికాదన్నారు.పీసీసీ కార్యదర్శిలు టి.విలియం హేరీ, బసవా చంద్రమౌళి, తూము బన్ను, నాయకులు మట్టా ప్రసాద్, మచ్చా అప్పాజీ, అద్దంకి ముక్తేశ్వరరావు, నేమాం పెదబాబు, సుబ్బారాయుడు, బి. రవిరాజా, అబ్దుల్లా, బసవా ప్రభాకర్, కృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.

రాయితీలు కల్పించాం: కలెక్టర్

కలెక్టరేట్: జిల్లాలో చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహిస్తూ 17 పారిశ్రామిక యూనిట్లకు రూ. కోటీ 98 లక్షల మేరకు విద్యుత్, పెట్టుబడి, వడ్డీ రాయితీలు కల్పించామని కలెక్టర్ కార్తికేయ మిశ్రా తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కోర్టుహాలులో జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. సింగిల్ విండో విధానం కింద పరిశ్రమల స్థాపనకు అందిన దరఖాస్తులపై అర్హులైన వాటికి ఆమోదం, ఎంఎస్ఎంఈ యూనిట్లకు వివిధ ప్రోత్సాహకాల మంజూరు, అన్ని సమ్వయ శాఖలలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం అమలు అంశాలను సమీక్షించారు. జిల్లాలో ఎంఎస్ఎంఈ పరిశ్రమల స్థాపనకు అనువైన వాతావరణం,వసతులు కల్పిస్తూ, యూనిట్ల స్థాపనకు అందిన దరఖాస్తులపై ఆయా శాఖల పరమైన అనుమతులనుమంజూరు చేయాలని ఆదేశించారు. జిల్లాలో జూలై మాసాంతరం వరకూ వివిధ పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు కోరుతూ మొత్తం 1823 దరఖాస్తులు అందగా, వీటిలో 1725 దరఖాస్తులకు అనుమతులు జారీ చేశామన్నారు. 94 దరఖాస్తులను తిరస్కరించగా మరో 14 దరఖాస్తులు ఆయా శాఖల పరిశీలనలో ఉన్నాయన్నారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఏవీ పటేల్, డీడీలు డి.డేవిడ్ సుందర్‌కుమార్, దొరబాబు, ఏపీఐఐసీ అధికారి ఆండాళమ్మ, ఎల్‌డీఎం సుబ్రహ్మణ్యం, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధి దంటు సూర్యారావు, డీపీవో టీవీఎస్‌జీ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో ఎండకు తట్టుకోలేక అక్కడే పడుకున్న వృద్ధురాలు

ఇది..ఏ కాలం బాబోయ్!

మండే ఎండలకు ప్రజల గగ్గోలు


ఉక్కపోతలతో జనం ఉక్కిరిబిక్కిరి

కాకినాడ సిటీ

ఇది వేసవికాలమా? అన్న రీతిలో ఎండలు మండిపోతున్నాయి. ఒకరకంగా చెప్పాలంటే.. వేసవికన్నా అధికంగా తీవ్రమైన వేడి, గాడ్పులతో ప్రజలను భయభ్రాంతులకు గురి అవుతున్నారు. వర్షాకాలంలో వాతావరణ మార్పులు వస్తాయని.. అందరూ ఎదురుచూశారు. అన్నట్టుగానే అల్పపీడన ప్రభావంతో కొన్ని రోజులు వర్షాలు మురిపించాయి. గోదావరి గలగలా పారింది. అంతే మళ్లీ మామూలే.. ఎండలు చుక్కలు చూపిస్తున్నాయి. ఈ ఏడాది వేసవిలో అత్యధికంగా 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదైన విషయం తెలిసిందే. ఇప్పుడు వర్షాకాలం.. కానీ ఎండాకాలం అన్న భావన అందరిలో కనిపిస్తోంది. జిల్లాను తాకిన రుతుపవనాలు.. మళ్లీ ఎటువైపు వెళ్లిపోయాయో.. వాతావరణ నిపుణులు చెప్పలేకపోతున్నారు. ఒకొక్కసారి ఉన్నట్టుండి ఆకాశం మేఘావృతమవుతోంది. అంతే ఒక్కసారి మళ్లీ ఆ మేఘాలన్నీ ఎటు వెళ్లిపోతున్నాయో తెలియడం లేదు. కనిపించను కూడా కనిపించడం లేదు. ఎండ తీవ్రత మాత్రం రోజురోజుకి అధికమైపోతోంది. గతం వారం రోజులుగా ఉష్ణోగ్రతలు అధికమవుతున్నాయి. ఈ మధ్యలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఒకటి.. దీంతో ప్రజలు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వర్షాకాలంలో.. ఈ తిప్పలేమిటిరా బాబూ! అనుకుంటున్నారు. సాయంత్రం కూడా కనీసం వాతావరణం చల్లబడటం లేదు. వృద్ధులు, మహిళలు, చంటిపిల్లలు అపసోపాలు పడుతున్నారు. విద్యార్థులు స్కూల్స్‌కి వెళ్లడం, రావడంతో ఎప్పటిలాగే అవస్థలు పడుతున్నారు. వ్యాపారులకి తిప్పలు తప్పడం లేదు. మళ్లీ ఎప్పుడు వర్షాలు పడతాయో..నని వర్షాకాలంలో ఆశగా ఆకాశంవైపు ప్రజలు ఎదురుచూస్తున్నారు.



చేతిలో చాప ఉంది కాబట్టి సరిపోయింది!



ఎండకు తోడు..బరువు ఒకటి..



ఈ నోట్ పుస్తకమే..శ్రీరామ రక్ష



చెయ్యి ఉంది చాలు..



కర్చీఫ్ ఉంటే చాలు.. (మండే ఎండలకు ప్రజల పాట్లు)

నగుమోము..గనలేమి!

పిఠాపురంలో అలరించిన సంగీత సభ

పిఠాపురం: పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో సంగమేశ్వర సంగీత సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సంగీత సభలు ఆహుతులను అలరించాయి. యూఎస్ఏకు చెందిన 11 సంవత్సరాల శశాంక్ అద్భుతంగా గానం చేసి సభికుల మన్ననలు పొందాడు. అభేరి రాగంలో నగుమోము, దేవగాంధారి రాగంలో క్షీరసాగరశయన, పంతువరాళిరాగంలో నారదముని, కేదారగౌళ రాగంలో వేణుగానలోలుని కీర్తనలు గానం చేశాడు. శశాంక్‌కు వయోలిన్‌పై ఎం.నరసింహమూర్తి(యానాం), మృదంగంపై అనిల్ సహకారం అందించారు. అనంతరం విశాఖపట్నానికి చెందిన వారణాసి వెంకటేశ్వరశర్మ, బుక్కపట్నం కృష్ణమాచార్యులు (చైతన్య బ్రదర్స్) బృందం భక్తి సంగీత విభావరి జరిగింది. సుమారు రెండు గంటల పాటు తమ గానంతో శ్రోతలను భక్తి పారవశ్యంలో ముంచెత్తారు. హంసధ్వని రాగంలో వందేహం, కాంభోజి రాగంలో ఏమయ్యారామ, సామరాగంలో అన్నపూర్ణే, ఖరహరప్రియ రాగంలో ఒకపరికొకపరి కీర్తనలు ఆలపించారు. దత్తాత్రేయ కేబుల్ కమ్యూనికేషన్స్ అధినేత రెడ్డిపల్లి వెంకటేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ పంతం రాధేష్, ఆకొండి మధుసూదన్, జీఎస్‌కేడీ వెంకట్రావు, ఆలయ ఈవో సీహెచ్‌వీ రమణమూర్తి, అర్చకుడు పి.విజయజనార్దనాచార్యులు, తీడ సూర్యనారాయణ, బొల్లోజు రాజా, పంతం రమణ తదితరులు పాల్గొన్నారు.



పిఠాపురంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో సంగమేశ్వర సంగీత సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సంగీతసభలో శశాంక్ గానం



చైతన్య బ్రదర్స్ భక్తి సంగీత విభావరి

కైలాసభూమి రహదారి అధ్వానం

రౌతులపూడి: ఏటికాలువ సమీపంలో గల కైలాసభూమికి వెళ్లే రహదారి అధ్వానంగా ఉండటంతో మృతదేహాన్ని తీసుకువెళ్ళడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. చిన్నపాటి వర్షం వచ్చినా బురదగా మారిపోతోంది. కైలాస భూమికే కాకుండా పొలాల్లోకి వెళ్ళడానికి ప్రధాన రహదారి కావడంతో అవస్థలు పడుతున్నామని పలువురు వాపోతున్నారు. గ్రావెల్ రోడ్డు వేయాలని కోరుతున్నారు.



ప్రజల మౌలిక సదుపాయాలకు ప్రణాళికలు



మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అభివృద్ధి, అజెండా అంశాలపై చర్చిస్తున్న చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు

ఏలేశ్వరం: ప్రజల అవసరాలకు అనుగుణంగా అన్ని వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని మున్సిపల్ చైర్పర్సన్ కొప్పాడ పార్వతి, వైస్ చైర్మన్ ఫైలా సత్యనారాయణ అన్నారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు నేతృత్వంలో చైర్‌పర్సన్ కొప్పాడ పార్వతి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. దీనికి వైస్ చైర్మన్ ఫైలా సత్యనారాయణతో పాటు 20 వార్డుల పరిధిలోని పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు ప్రజా సమస్యలపై చర్చించారు. ముందుగా చైర్‌పర్సన్ పార్వతి పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు సభ్యుల ఏకగ్రీవ ఆమోదం కోరుతూ 16 అంశాలతో కూడిన అజెండాను సభలో చర్చించారు. ఇటీవల పాతబస్టాండ్ సెంటర్‌లో దుండగుల చేతిలో ధ్వంసమైన అంబేద్కర్ విగ్రహం స్థానంలో కొత్తది ఏర్పాటుకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిధులు, రూ.60వేలతో మంచినీటి సరఫరా అభివృద్ధి పనులు చేపట్టాలని తదితర అభివృద్ధి పనులపై మెజార్టీ సభ్యుల ఆమోదంతో ఏకగ్రీవ తీర్మానం గావించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సుంకర రాంబాబు, సామంతుల సూర్యకుమార్, మూది నారాయణస్వామి, కడింశెట్టి శ్రీలక్ష్మి, బూర్లు సత్యవతి, సతివాడ కల్యాణసుందరి, రాయుడు చిన్న, వాడపల్లి శ్రీను, గొడుగు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



ఎల్ఆర్ పాలెంలో కంచాలతో నిరసన వ్యక్తం చేస్తున్న కాపులు

కంచాలను కొడుతూ కాపుల నిరసన

రౌతులపూడి: కాపునేత ముద్రగడ పద్మనాభంకు మద్దతుగా ఎల్ఆర్ పాలెంలో కంచాలతో నిరసన వ్యక్తం చేశారు. కాపు యువత మండల అధ్యక్షుడు కూరగాయల వెంకటరమణ ఆధ్వర్యంలో కంచాలను కొడుతూ నిరసన తెలిపారు. ఎన్నికల్లో కాపులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో వెంకటరమణ, గొర్లి శ్రీను, యనుముల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



బార్ ఏర్పాటు వ్యతిరేకిస్తూ రాస్తారోకో చేస్తున్న ఐప్వా మహిళా, లిబరేషన్ పార్టీ నేతలు

బార్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ రాస్తారోకో

ఏలేశ్వరం: పట్టణంలోని బాలాజీచౌక్ సెంటర్, ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపాన జనసమూహ, వ్యాపార సముదాయాలు, దేవాలయాలు, విద్యాసంస్థలు వంటి అనేక సముదాయ ప్రాంతాల మధ్య బార్ అండ్ రెస్టారెంట్‌ను అనుమతులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం అఖిలభారత ప్రగతిశీల మహిళా సంఘం, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. లిబరేషన్ జిల్లా కార్యదర్శి కొసిరెడ్డి గణేశ్వరరావు, ఐప్వా జిలా సంఘం నేతలు గండేటి నాగమణి, కాకర రత్నకుమారి, శీలం అప్పలరాజు నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు, కార్యకర్తలు పట్టణంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. బాలాజీచౌక్ సెంటర్‌లో వాహనాల రాకపోకలను అడ్డుకుని రాస్తారోకో నిర్వహించారు. అనంతరం పలువురు జిల్లా, మండలాధికారులకు వినతిపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పిల్లా కాంతం, పి.లక్ష్మి, శిడగం లక్ష్మి, సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.



ఏలేశ్వరంలో ప్రజాప్రతినిధులు, అధికారులతో ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే వరుపుల

చిన్నారుల ఆరోగ్యానికి భరోసా కల్పిద్దాం

ఏలేశ్వరం: ప్రాణాంతక వ్యాధుల నుంచి చిన్నారులకు రక్షణ కల్పించి వారి భవిష్యత్ కు భరోసా కల్పిద్దామని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు అన్నారు. ప్రభుత్వం తొమ్మిది నెలల నుంచి 15ఏళ్లలోపు చిన్నారుల్లో సంక్రమించే తట్టు, రుబెల్లా, వైరస్ నివారణ కోసం ఆగస్టు 1వతేదీ నుంచి తలపెట్టిన ఎంఆర్ వ్యాక్సిన్లపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ, సదస్సులు నిర్వహించారు. మండల ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఎవి రమణ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ కొప్పాడ పార్వతి, వైస్ చైర్మన్ ఫైలా సత్యనారాయణ, జడ్పీటీసీ జ్యోతుల పెదబాబు తదితర ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే వరుపుల ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీలో నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు, ఎంపీడీవో అనుపమ, ఎంఈవో అబ్బాయి, మున్సిపల్ కౌన్సిలర్లు సుంకర రాంబాబు, సతివాడ రాజేశ్వరరావు, గొడుగు నాగేంద్ర, కొప్పాడ రమేష్, బూర్లు సత్తిబాబు, సీహెచ్ వినయ్‌మెహతా, ఎస్వి రమణ, పి.వీరన్న తదితరులతో పాటు వైద్యాధికారులు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

మ్యాథ్స్ అండ్ సైన్స్ ఒలింపియాడ్‌లో
విద్యార్థుల ప్రతిభ

ఏలేశ్వరం: ఇటీవల రాష్ట్రస్థాయిలో నిర్వహించిన మ్యాథ్స్ అండ్ సైన్స్ ఒలింపియాడ్ పోటీల్లో భాష్యం స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాఠశాల నుంచి అనేక మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరుకాగా వారిలో ఐ.మోహన్ వెంకట ఫణితేజ రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. టి.జయంతి, పి.చాందిని, జి.స్వాతిదుర్గ, కెవెస్ లావణ్య, ఐ.లోకేష్‌వర్మ, ఎస్.నాగనవ్య పలు ర్యాంకులను దక్కించుకున్నారు. మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ నుంచి వారు అవార్డులు, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. సోమవారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో ప్రిన్సిపాల్ లోకేశ్వరరావు, ప్రైమరీ పాఠశాల హెచ్‌ఎం ఉషారాణి, విజేతలైన విద్యార్థులతో పాటు వారికి ప్రోత్సహించిన కె.సత్యనారాయణ, డి.అనిల్‌కుమార్, రమణ, పార్వతిను అభినందించి సత్కరించారు.

ముద్రగడకు మద్దతుగా కొవ్వొత్తుల ర్యాలీ

శంఖవరం: కాపులకు రిజర్వేషన్లు కల్పించాలని పోరాటం చేస్తున్న కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంకు మద్దతుగా కత్తిపూడిలో యువకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చమన్నందుకే కాపులను గృహ నిర్భందాలు చేస్తున్నారని వారు దుయ్యబట్టారు. ముద్రగడకు మద్దతుగా తామంతా ఉంటామని ఆయనతో కలిసి రిజర్వేషన్లు సాధించుకుంటామన్నారు. కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన వారిలో రావూరి వెంకటేశ్వరరావు, గనిశెట్టి సూరి, కుంపట్ల కృష్ణ, మల్లిపాం రాంబాబు, గాబు నాని, అడపా సురేంద్ర, కొలా సాయి, గరగ రాజు, పడాల లక్ష్మీవరహాలు తదితరులున్నారు.



కత్తిపూడిలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరచండి

శంఖవరం: గ్రామాలలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఎంపీడీవో మల్లపురెడ్డి శ్రీను అధికారులకు సూచించారు. తహసీల్దారు కార్యాలయంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న అనంతరం కార్యదర్శులు, అధికారులకు సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేయాలని ఆగస్టు నెలాఖరు నాటికి బహిరంగ మలవిసర్జన లేని గ్రామాలుగా ప్రకటించేందుకు అధికారులందరూ కృషి చేయాలన్నారు. పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు చేపడతాన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, శ్రీనివాసు, కరుణాకరన్, రాజేష్, ఏపీఎం శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.



● సినిమా గైడ్

ఏలేశ్వరం:

వెంకటసూర్య	దండుపాళ్యం-2
జయశ్రీ	గౌతమ్‌నంద

కత్తిపూడి:

సత్యనారాయణ	గౌతమ్ నందా

రౌతులపూడి:

శ్రీమహాలక్ష్మి	గురు

మొక్కలను పెంచిన ఇసుకపల్లి ప్రజలు

ఇసుకపల్లి(కొత్తపలి): ప్రభుత్వం అమలు చేస్తున్న 'వనం-మనం' కార్యక్రమం కంటే ముందే కొత్తఇసుకపల్లిలో రోడ్డుకిరువైపులా మొక్కలు పెంచారు. అవి ఇప్పుడు పెద్దవై నీడనిస్తున్నాయి. కొత్త ఇసుకపల్లి గ్రామంలో ఒక వీధిలో అక్కడి ప్రజలు రోడ్డుకి ఇరువైపులా పెంచుకున్నారు. ఎవరికి వారు ఆ చెట్లపై శ్రద్ధ తీసుకుంటున్నారు. సుమారు 200 మీటర్ల పొడవునా గానుగ చెట్లను పెంచారు. ఈ చెట్ల వల్ల ఎండా కాలంలో తమకు నీడనిస్తూ ఎంతో ఉపయోగంగా ఉన్నాయని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పిఠాపురంలో విద్యార్థులకు అక్షరాభ్యాసం



విద్యార్థులకు పుస్తకాలు, పలకలు అందజేస్తున్న షాలోమ్ గాస్పల్ మినిస్ట్రీస్

పిఠాపురం: పట్టణంలోని బొజ్జావారితోటలో గల షాలోమ్ గాస్పల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సోమవారం చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పలకలు, ఇతర సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో వైసీపీ పట్టణశాఖ అధ్యక్షుడు బొజ్జా రామయ్య, విశ్రాంత సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేట్ పి.ప్రకాశం, పాస్టర్ టి.కరుణరాజ్, ప్రేమసునందరావు, ఎమ్.ఎలీయా, కె.రామారావు, జగదీష్, వెంకట్, బీడీజే రాజ్‌కుమార్, జీఎస్ఎస్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

కాపు నాయకుల ముందస్తు అరెస్టు



కాపు నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌లో ఉంచిన దృశ్యం

పిఠాపురం: పట్టణంలో మంత్రుల పర్యటన, బైక్ ర్యాలీ చేస్తారన్న సమాచారంతో పట్టణానికి చెందిన కాపు జేఏసీ నాయకులను స్థానికులు పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. పిఠాపురంలో జరిగిన టీడీపీ సమావేశానికి మంత్రులు, జిల్లాలోని ఎమ్మెల్యేలు హాజరు కావడం, అదే సమయంలో పిఠాపురం నుంచి కిర్లంపూడి వరకూ కాపు నాయకులు బైక్ ర్యాలీ చేస్తారన్న సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పిఠాపురంలో కాపు జేఏసీ నాయకులు గుండా వెంకటరమణ, బొజ్జా మాణిక్యాలరావు, బాలిపల్లి రాంబాబు, కొండేపూడి శంకరరావు, తలిశెట్టి వెంకటేశ్వరరావు, గండేపల్లి బాబీ, బత్తుల వెంకటేశ్వరరావు తదితరులను ముందస్తుగా అరెస్టు చేశారు. వారిని కొత్తపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్టు పిఠాపురం పట్టణ ఎస్‌ఐ శోభన్‌కుమార్ తెలిపారు.

సంక్షేమ పథకాల అమలు ఘనత టీడీపీదే

ఎస్వీఎస్ఎన్ఎమ్మెల్యే వర్మ

పిఠాపురం: దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయనిరీతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని టీడీపీ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ తెలిపారు. పిఠాపురం పట్టణంలోని రెడ్డిరాజా కల్యాణమండపంలో సోమవారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ జిల్లా సమన్వయ కమిటీ సమావేశం, అనంతరం నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరిగాయి. ఈ సమావేశంలో ఎమ్మెల్యే వర్మ మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజల కష్టాలు దగ్గర నుంచి చూసిన చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా తాను ఇచ్చిన హామీలు తీర్చడంతో పాటు ప్రతీ కుటుంబానికి సంక్షేమఫలాలు అందేలా చర్యలు చేపట్టారని చెప్పారు. రూ.1650కోట్లుతో చేపట్టిన పురుషోత్తపట్టణం ఎత్తిపోతల పథకం ద్వారా పిఠాపురం నియోజకవర్గంతో పాటు మెట్ట ప్రాంతాలను సస్యశ్యామలం కానున్నాయని తెలిపారు. ఏలేరు ఆధునికీకరణకు రూ.300 కోట్లు కేటాయించారని చెప్పారు.



పిఠాపురంలో జరిగిన టీడీపీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వర్మ

వర్మకు ప్రశంసలు

ఎమ్మెల్యే వర్మను టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కిమిడి కళావెంకట్రావు సహా పలువురు నేతలు అభినందించారు. సమావేశం నిర్వహించడంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఎప్పుడో ఎదొక ఫైలు పట్టుకుని సెక్రటేరియేట్‌లో సీఎం, మంత్రుల వద్దకు వర్మ తిరుగుతూ ఉంటారని కళా వెంకట్రావు తెలిపారు. ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు పక్క నియోజకవర్గం కావడంతో నిధులు పుష్కలంగా వస్తున్నాయని చమత్కరించారు. వైసీపీకి పోటీ చేసే అభ్యర్థులే లేరన్నారు. సమావేశానికి హాజరయిన మంత్రులు, ప్రజాప్రతినిధులకు పాదగయ ఛైర్మన్ కొండేపూడి సూర్యప్రకాష్ పురుహూతికా అమ్మవారి మెమోంటోలు అందజేశారు.

ముద్రగడ పాదయాత్రకు సంఘీభావం



గొల్లప్రోలులో కంచాలు కొడుతూ నిరసన తెలుపుతున్న కాపులు

గొల్లప్రోలు: కాపులను బీసీల్లో చేర్చాలనే డిమాండ్‌తో మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం చేపట్టిన పాదయాత్రను అడ్డుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను నిరసిస్తూ గొల్లప్రోలులో కాపు నాయకులు కంచాలు కొడుతూ నిరసన తెలిపారు. ఆగస్టు 3వ తేదిన ముద్రగడతో కలిసి పాదయాత్ర చేసేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. కార్యక్రమంలో కాపు నాయకులు మొగలి అయ్యారావు, సోమిశెట్టి రాంబాబు, మైనం రాజా, జ్యోతుల చలమయ్య తదితరులు పాల్గొన్నారు. మండలంలోని దుర్గాడ గ్రామంలో కంచాలతో కొడుతూ కాపు నాయకులు నిరసన తెలిపారు. కాపుల ఆకలి కేకలు ప్రభుత్వానికి తెలియజేయాలన్న ముద్రగడ పిలుపు మేరకు ఈ నిరసన చేపట్టామన్నారు.

చేబ్రోలులో కాపు యువకుల కొవ్వొత్తుల ర్యాలీ

గొల్లప్రోలు రూరల్: మండలంలోని చేబ్రోలు గ్రామంలో కాపులు సోమవారం రాత్రి కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం తలపెట్టిన పాదయాత్రకు సంఘీభావం తెలపడంతో పాటు కాపులను బీసీల్లో చేర్చాలని నినాదాలు చేశారు. ప్రభుత్వం ముద్రగడ పాదయాత్ర పట్ల వ్యవహరిస్తున్న తీరుకు నిరసన ప్రకటించారు.



ముద్రగడను కలిసి సంఘీభావం తెలుపుతున్న కొత్తపల్లి రావివారిపోడు కాపు నేతలు

కొత్తపల్లిలో..

కాపులను బీసీల్లో చేర్చాలని కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం ఆగస్టు 3న నిర్వహించే పాదయాత్రకు తామంతా సిద్ధంగా ఉన్నామని మండల పరిధి పొన్నాడ శివారు రావివారిపోడు కాపు నాయకులు జ్యోతుల బాబులు చెప్పారు. దీనిలో భాగంగా సోమవారం కిర్లంపూడి వెళ్ళి పద్మనాభంను కలిసి సంఘీభావం తెలియచేశామన్నారు. రావి నూకరాజు, బావిశెట్టి నారాయణస్వామి, బోనం సాయి, బి.వీరబాబు, రావి చెల్లారావుతో పలువురు కాపు నాయకులు ముద్రగడను కలిసి అమరావతి పాదయాత్రకు సంఘీభావం తెలియచేశారు.



చేబ్రోలులో కొవ్వొత్తుల ర్యాలీ చేస్తున్న కాపు యువకులు

ఘనంగా ఉపాధ్యాయులకు వీడ్కోలు



బదిలీపై వెళ్లనున్న ఉపాధ్యాయులను సత్కరిస్తున్న గ్రామస్థులు

వాకతిప్ప(కొత్తపల్లి): ఉపాధ్యాయుల బదిలీల్లో భాగంగా వాకతిప్ప ఉన్నతపాఠశాల నుంచి సుమారు పది మంది ఉపాధ్యాయులు వివిధ పాఠశాలలకు బదిలీ అయ్యారు. వారిని హెచ్ఎం పూళ్ళ అరుణకుమారి ఆధ్వర్యంలో వాకతిప్ప గ్రామస్థులు సోమవారం ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. సుమారు ఎనిమిదేళ్ల పాటు సుదీర్ఘంగా పనిచేసిన ఉపాధ్యాయుల సేవలను వీఆర్ఎల్ ఫ్యాక్టరీ అధినేత లొల్లివీరవెంకట సత్యనారాయణ, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ రావు మాధవరావు,మాజీ జెడ్పీటీసీ రావు చిన్నారావులు కొనియాడారు. పాఠశాల తరపున జ్ఞాపికలను అందచేశారు. ఉపాధ్యాయులు విజయలక్ష్మి, స్వరాజ్యలక్ష్మి, శ్రీనివాస్, సత్యనారాయణ, ఆచార్యులు, ఉమామహేశ్వరావు, రాంధాస్, శ్రీధర్, ప్రసన్నకుమార్, సుబ్బారావులు బదిలీలపై వెళ్ళారు.

విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి

పిఠాపురం: విద్యుత్‌షాక్‌కు గురయి వ్యక్తి మరణించాడు. పిఠాపురం మండలం వెల్దుర్తి గ్రామం కొత్త సింహాద్రిపురానికి చెందిన గదుల సత్తిరాజు(66) పామాయిల్ తోటలో గెలలు కోస్తుండగా విద్యుత్‌వైర్లుపై కత్తి పడి షాక్‌కు గురయి అక్కడికక్కడే మరణించాడు. పిఠాపురం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అన్నీ సమస్యలే.. పరిష్కరించే వారేరి?



గొల్లప్రోలు నగరపంచాయతీ సమావేశంలో సమస్యలు ప్రస్తావిస్తున్న సభ్యులు

గొల్లప్రోలు నగరపంచాయతీ సమావేశంలో సభ్యుల ధ్వజం

గొల్లప్రోలు: పట్టణంలో ఎక్కడ చూసినా సమస్యలే, వార్డుల్లోకి వెళ్లుతుంటే ప్రజలు తిడుతున్నారు, పరిష్కరించేవారే కరువయ్యారంటూ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గొల్లప్రోలు నగర పంచాయతీ సాధారణ, అత్యవసర సమావేశాలు సోమవారం ఛైర్మన్ శీరం మాణిక్యం అధ్యక్షతన జరిగాయి. ఈ సమావేశంలో సభ్యులు సమస్యలపై గళం ఎత్తారు. పట్టణంలోని రైల్వేస్టేషన్‌రోడ్డులో చెత్తాచెదారం పేరుకుపోయిందని, రోడ్లు గోతుల మయంగా మారి ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారని వైసీపీ ఫ్లోర్‌లీడర్ తెడ్లపు చిన్నారావు తెలిపారు. ప్రజలే గోతులు పూడ్చుకున్నారని చెప్పారు. తొమ్మిదో వార్డు కౌన్సిలర్ వానపల్లి కుమారి మాట్లాడుతూ తమ వార్డుల్లో లైట్లు వెలగడం లేదని, కుక్కల బెడద అధికంగా ఉందని తెలిపారు. సూరీడు మంచినీటి చెరువులో నీరు అధికం కావడంతో గట్టు తెగే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఛైర్మన్ శీరం మాణిక్యం తెలిపారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టామని, ఉదయం, సాయంత్రం వేళల్లో వార్డుల్లో పర్యటిస్తున్నట్లు కమిషనర్ సత్యనారాయణమూర్తి తెలిపారు. కార్మికులు, నిధులు కొరత ఉందని చెప్పారు. 1.70కోట్లు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. ఆదాయం సరిపోక ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తున్నదని తెలిపారు. 12వార్డులో డ్రైన్ పనులు నిలిచిపోయాయని కౌన్సిలర్ రంధి కృష్ణ తెలిపారు. వార్డుల్లో అభివృద్ధి పనులు చేసే సమయంలో సభ్యులకు తెలియజేయడం లేదన్నారు. ఏఈ ప్రభాకర్ మాట్లాడుతూ తప్పనిసరిగా అందరికీ తెలిపే పనులు చేస్తామని తెలిపారు. పట్టణంలో టీపీబీఓ అవినీతి తగ్గలేదని, చర్యలు తీసుకోవాలని తెడ్లపు చిన్నారావు డిమాండ్ చేశారు. అతడిని సరెండర్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఛైర్మన్ కమిషనర్‌కు సూచించారు. రోడ్డుపై ఉన్న పొత్తుల దుకాణాలతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతోందని 5వ వార్డు కౌన్సిలర్ తోట వీరామువులు తెలిపారు. షాపుల అద్దెల అంశాన్ని ప్రస్తావించారు. ఎందుకు వసూలు చేయడం లేదని ప్రశ్నించారు. అద్దెలు పెంచి తగ్గించిన విషయంలో కౌన్సిల్ చేసిన తీర్మానాలపై ఉన్నతాధికారుల వివరణ కోరామని కమిషనర్ మూర్తి తెలిపారు. రాయవరం రోడ్డులో డ్రైన్ నిర్మాణపనులు నిలిచిపోయిన విషయాన్ని రంధి కృష్ణ ప్రస్తావించారు. సమావేశంలో వైస్‌ఛైర్మన్ పడాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

పిఠాపురం:

పూర్ణా	ఏజెంటు భైరవ
అన్నపూర్ణ	దువ్వాడ జగన్నాథమ్
వెంకటేశ్వర	--
శివదుర్గ	రెండు రెల్లు ఆరు
శ్రీసత్యా	నిన్ను కోరి

మోడరన్ లయన్స్ క్లబ్‌కు ఇంటర్నేషనల్ మైల్‌స్టోన్ అవార్డు


జీవీ రావు

రామచంద్రపురం: మోడరన్ లయన్స్‌క్లబ్‌కు ఇంటర్నేషనల్ మైల్‌స్టోన్ చవరాన్ అవార్డు లభించినట్లు క్లబ్ అధ్యక్షుడు, మోడరన్ విద్యాసంస్థల అధినేత జీవీ రావు తెలిపారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ లయనిజంలో 25 ఏళ్ల నుంచి సేవలందిస్తున్న సందర్భంగా ఈ అవార్డును ఇంటర్నేషనల్‌లయన్స్ అధ్యక్షుడు చాన్స్‌లర్ బాబ్‌కోర్లీనుంచి ఈ అవార్డును అందుకున్నట్లు ఆయన చెప్పారు. 1991లో క్లబ్‌ను ఏర్పాటుచేసి ఆనాటినుంచి పలు రకాల సేవలను అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. అవార్డు రావడంపట్ల ఆయన ఆనందాన్ని వ్యక్తంచేశారు. ఈసందర్భంగా లయన్ ముత్యాల చిట్టిబాబు, లయన్ గుండుపునీడి పట్టాభిరామయ్యలు ఆయనను అభినందించారు.

● మినీ ఇంటర్వ్యూ



నూరుశాతం వరినాట్లు పూర్తి

టీవీఆర్ మణిదీప్, ఏవో
రామచంద్రపురం

●మండలంలో ఎంత విస్తీర్ణంలో ఖరీఫ్ సాగు చేపట్టారు. నాట్లు పూర్తి చేశారా?

మండలంలో 18,886 ఎకరాల్లో ఖరీఫ్ సాగు జరుగుతుంది. నూరు శాతం వరినాట్లు పూర్తి అయాయి.

●ఏ వంగడంపై రైతులు మొగ్గు చూపారు?

ఎంటీయూ 7029 (స్వర్ణ) వంగడం ఎక్కువగా ఎంచుకున్నారు.

●వరినాట్లలో వెదజల్లు పద్ధతిని ఆశ్రయించారా?

30 శాతం ఈ ఏడాది వెదజల్లు పద్ధతిని పాటించారు.

●ప్రస్తుతం నాట్లు దశలో మూనలు ఎలా ఉన్నాయి?

అక్కడక్కడా ఉల్లికోడు వస్తుంది. నివారణకు 3జి గుళికలు ఎకరాకు 4కిలోలు వంతున వేసుకోవాలి.

●ఎరువులు అందుబాటులో ఉన్నాయా?

ఉన్నవి. రెండు రోజుల్లో ఈపోస్ యంత్రాల ద్వారా రైతులు ఆధార్ ఆధారంగా ఎరువులు విక్రయాలు చేస్తాం.

● ద్రాక్షారామ

మూడు రోజుల్లో పింఛన్ల పంపిణీ

రామచంద్రపురం: పురపాలకసంఘ పరిధిలోని అన్ని వార్డులలోను కలెక్టర్ ఆదేశాల మేరకు వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్లను 1, 2, 3 తేదీలలో అందజేయాలని ఇన్‌ఛార్జి కమిషనర్ జి. రాధాకృష్ణ తెలిపారు. ఆ మూడు రోజులలోను ఉదయం 6గంటల నుంచి కేటాయించిన వార్డులలో పంపిణీ పూర్తిచేయాలన్నారు. అదేవిధంగా 1, 2తేదీలలో తట్టు, రుబెల్లా వాక్సిన్‌ను ప్రభుత్వ పాఠశాలలలోను, 3, 5 తేదీలలో కల్యాణమండపాలు, అంగన్‌వాడీ సెంటర్లలోను వేస్తారని చెప్పారు.

● సినిమా గైడ్

రామచంద్రపురం

అన్నపూర్ణ	వాసుకి
రాజగోపాల్	పటేల్ సర్
కిషోర్	
సూర్య స్ర్కీన్-1	గౌతమ్‌నంద
సూర్య స్ర్కీన్-2	ఏజెంట్‌భైరవ

ద్రాక్షారామ

శివరంజని	వాసుకి
శ్రీలక్ష్మి	గౌతమ్‌నంద
సూర్య	డీజే

అభివృద్ధి పనులకు ఆమోదం

వాదోపవాదాలతో సాగిన మున్సిపల్ సమావేశం


అధ్యక్షత వహించిన చైర్మన్ ఎస్ఆర్‌కే రాజగోపాల్‌నరసరాజు

రామచంద్రపురం: పట్టణంలో రెండుకోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. సోమవారం చైర్మన్ ఎస్ఆర్‌కే రాజగోపాల్‌నరసరాజు అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఈసమావేశంలో పారిశుధ్య పనులను మెరుగు పరచడంలో భాగంగా రూ.32.45లక్షలతో 1100లీటర్ల సామర్థ్యం కలిగిన వంద స్ట్రీట్ కాంపెక్టర్ల(డస్ట్ బిన్స్) కొనుగోలుకు వచ్చిన మొదటి అంశాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. గొలుసుమిల్లి చెరువు, ముత్యాలమ్మ చెరువు, శ్రీవెంకటేశ్వరస్వామిగుడి చెరువు, కవలవారి సావరం చెరువులను ప్రస్తుత లీజుదారులైన శ్రీరామపిపర్‌మెన్ కోఆపరేటివ్ సొసైటీకి ప్రస్తుత లీజుపై 30శాతం పెంచుతూ ఇచ్చేందుకు వచ్చిన అంశంపై ప్రతిపక్ష నాయకుడు వాడ్రేవు సాయిప్రసాద్ తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఆరు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఆ చెరువులకు వేలం నిర్వహిస్తే మరింత ఆదాయం వచ్చే అవకాశముందని దానిని దృష్టిలో పెట్టుకొని ప్రస్తుత లీజుపై 50శాతం పెంచాలన్నారు. అందుకు చైర్మన్ అంగీకరించకపోవటంతో కనీసం 40శాతమైనా పెంచాలని ఆయన పట్టుబట్టారు. మున్సిపల్ ఆదాయాన్ని పెంచుకొనే ఆలోచనలు చేయాలని ప్రతిపక్షనాయకుడు కోరారు. పాలకపక్ష కౌన్సిలర్లు గంపల మల్లికార్జునరావు, గడి గోవిందు, అల్లం శ్రీనివాస్‌లు 30శాతం పెంపుకే సమర్ధించడంతో ఆవిధంగా తీర్మానిస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు. పురపాలకసంఘ పరిధిలో ఉన్న అంగన్‌వాడీ సెంటర్లకు రూ1.44లక్షలు, నవనిర్మాణ దీక్ష ఖర్చులు రూ.3,59,584, రూ.5కోట్లతో చేపట్టే స్ట్రామ్ వాటర్‌డ్రైన్ పనులకు, రూ. 68వేలతో ఐటీ ఫౌండేషన్ సెంటర్లలో స్కానర్ల ఏర్పాటుకు, రూ.12లక్షలతో 5వవార్డు వైఎస్ఆర్‌నగర్ స్కూల్, 8వ వార్డు శాంతినగర్‌స్కూల్, 6వ వార్డు శీలంవారి సావరంస్కూల్, 11వార్డు శ్రీ రాజాజీ మున్సిపల్‌మెరీస్కూల్, 1 వార్డు టంగుటూరి ప్రకాశం పంతులు మున్సిపల్ స్కూళ్లలో అభివృద్ధి చేయడానికి, రూ. 53లక్షలతో పలువార్డులలో రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలకు, రూ.25లక్షలతో చప్పిడివారిసావరంలోని ఆడిటోరియమ్ అభివృద్ధికి, రూ.6లక్షలతో మున్సిపల్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్సు సెట్ ఏర్పాటుకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది.

పారిశుధ్య కార్మికులకు జీతాలు:

నాలుగునెలలుగా జీతాలు ఇవ్వక పోవడంతో ఔట్‌సోర్సింగ్‌లో నియమించబడ్డ 10మంది పారిశుధ్య కార్మికులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని వారి బకాయిలను వెంటనే చెల్లించాలని పాలకపక్ష సభ్యుడు గడి గోవిందు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. వారి నియామకంపై డీఎంఏ అనుమతిని కోరుతూ లేఖ రాయడంతో జీతాల చెల్లింపులో ఆలశ్యమైందని కౌన్సిల్ తీర్మానం చేస్తే జీతాలు వెంటనే విడుదల చేస్తామని ఇన్‌ఛార్జి కమిషనర్ జి. రాధాకృష్ణ వివరణ ఇవ్వడంతో ఆవిధంగా చేయడానికి కౌన్సిల్ తీర్మానించింది. పలు ప్రాంతాలలో పారిశుధ్యపనులు సరిగా జరగడం లేదని ఎక్కడికక్కడ చెత్త పేరుకు పోతుండటంతో ఈగల సమస్య అధికంగా ఉంటోందని కోఆప్షన్ సభ్యుడు ఖాజా మోహిద్దీన్ సమావేశంలో పేర్కొనడంతో ఇకపై సక్రమంగా పారిశుధ్య పనులను చేపట్టాలని చైర్మన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబును ఆదేశించారు. ఈసమావేశంలో వైస్‌చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, సభ్యులు పశుపులేటి సత్తిబాబు, వర్ధినీడి సీతామహాలక్ష్మి, మామిడి మంగారాణి, పలివెల సీతామహాలక్ష్మి, ఉరెంకుల మంగతాయారు పాల్గొన్నారు.

లబ్ధిదారుల వాటా చెల్లింపుకు గడువుపెంపు:

పట్టణానికి కేటాయించిన 1088ఇళ్లలో మొదటి విడతగా మంజూరైన 218ఇళ్ల లబ్ధిదారులు వారు తొలుత చెల్లించాల్సిన మొత్తానికి మరో వారంరోజులు గడువుపెంచారని ఈ అవకాశాన్ని వినియోగించుకొని వెంటనే డీడీ రూపంలో ఆమొత్తాన్ని చెల్లించాలని ఇన్‌ఛార్జి కమిషనర్ జి. రాధాకృష్ణ తెలిపారు. రెండో విడత మార్చి తరువాత విడుదల అవుతుందని ఇళ్లులేని వారందరికీ ఇళ్లు మంజూరవుతాయని ఆయన చెప్పారు. ఈవిషయాన్ని లబ్ధిదారులకు తెలియజేయాలని ఆయన కోరారు.

నేటి నుంచి తట్టు రుబెల్లా వాక్సిన్:

ఈనెల 1వ తేదీనుంచి 9నెలల నుంచి 15ఏళ్లలోపు పిల్లలందరికీ తట్టు, రుబెల్లా వాక్సిన్‌ను వేస్తారని ఇన్‌ఛార్జి కమిషనర్ జి. రాధాకృష్ణ తెలిపారు. ఆ వాక్సిన్ వేయడం వలనకలిగే ఉపయోగాలను ఆయన తెలియజేశారు. ఈకార్యక్రమానికి అందరూ సహకరించి ఆరోగ్యకర సమాజ ఏర్పాటుకు తోడ్పడాలని ఆయన కోరారు.

వీఎస్ఎంలో ఉద్యోగ సాధనపై అవగాహన


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న నల్లమిల్లి శ్రీధర్‌రెడ్డి

రామచంద్రపురం: స్థానిక వీఎస్ఎం కళాశాలలో ఉద్యోగ సాధన ఇంటర్వ్యూ స్కిల్స్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. సోమవారం జరిగిన ఈసదస్సుకు ముఖ్యవక్తగా అమెరికాలోని బహుళజాతి సంస్థలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న నల్లమిల్లి శ్రీధర్‌రెడ్డి విచ్చేసి మాట్లాడారు. విద్యార్థులు పనితనాన్ని పెంచుకోవడం ద్వారా సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం కష్టమనిపించకుండా ఉల్లాసంగా విధినిర్వహణ ఎలాచేయాలన్న దానిపై ఆయన అవగాహన కల్పించారు. అదేవిధంగా ఇంటర్వ్యూలో విద్యార్థులు ఏవిధంగా సమాధానాలు చెప్పాలి, ఇంటర్వ్యూ చేసేవారి ఆలోచనా దృక్పథం ఎలాఉంటుంది వంటి అనేకరకాలైన అంశాలపై ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల అకడమిక్ డైరెక్టర్ ఎంఎస్ఎన్ మూర్తి అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ అల్లూరి రామచంద్రరావు, ప్రాంగణ అధికారి ఆలీ అన్సారి, గోవిందరాజు, కోఆర్డినేటర్ కళ్యాణచక్రవర్తి పాల్గొన్నారు.

బీజేపీ లీగల్‌సెల్ సహాయ కన్వీనర్‌గా శ్రీనివాస్


నియామక పత్రం అదుకుంటున్న గుబ్బల శ్రీనివాస్

రామచంద్రపురం: బీజేపీ జిల్లా లీగల్‌సెల్ సహాయ కన్వీనర్‌గా న్యాయవాది గుబ్బల శ్రీనివాస్‌ను నియమించారు. ఈమేరకు జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి మాలకొండయ్య జారీచేసిన నియామకపత్రాన్ని పట్టణ అధ్యక్షుడు కొట్టువాడ హరిబాబు నుంచి ఆయన అదుకున్నారు. ఈసందర్భంగా గుబ్బల శ్రీనివాస్ మాట్లాడుతూ పదవికి న్యాయం జరిగేలా పార్టీ అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానన్నారు. ఈసందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రి చిట్టిబాబు, జిల్లా ఉపాధ్యక్షురాలు జాస్తి విజయలక్ష్మి, కార్యదర్శి టేకుమూడి సత్యనారాయణ, పిల్లి మురళి, వంజరపు రాజేశ్వరి, వంజరపు రామకృష్ణ శ్రీనివాస్‌ను అభినందించారు.

నేటి నుంచి మీజిల్స్, రుబెల్లా వ్యాక్సినేషన్


డాక్టర్ కోటేశ్వరమ్మ

రామచంద్రపురం: తట్టు పొంగు వ్యాధుల నివారణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఎమ్మార్ టీకాల కార్యక్రమాన్ని నేటినుంచి చేపడుతున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తిచేసినట్లు డాక్టర్ కోటేశ్వరమ్మ తెలిపారు. 1నుంచి 5వతేదీ వరకూ పట్టణంలోని పిల్లలకు ఈటీకాలు వేస్తారన్నారు. పట్టణ పరిధిలో 43సెంటర్లను, 39 బృందాలను ఏర్పాటుచేశామని ఆమె తెలిపారు. రెండురోజులు అన్ని పాఠశాలలలోని పిల్లలకు, మరో రెండురోజులు అంగన్ వాడీ పిల్లలకు గ్రామాలలో మిగిలిన పిల్లలకు నిర్దేశించిన సెంటర్లలో ఈ టీకాలు వేస్తారన్నారు. పట్టణంలో 9నెలల నుంచి 15సంవత్సరాల లోపు పిల్లలు 14,404మంది ఉన్నట్లు గుర్తించామని వారిలో పాఠశాలలలో 10,300మంది చదువుతున్నారన్నారు. రామచంద్రపురం పట్టణంలో ఒకేసారి 39బృందాలు బయలుదేరి టీకాలు వేయడం మొదలు పెడతామన్నారు. ఒక వేక్సిన్‌లో 10మందిపిల్లలకు సరిపడా డోసు ఉంటుందన్నారు. ఈ టీకాల వేసిన తరువాత అరగంటపాటు సంబంధిత సిబ్బంది పర్యవేక్షణలోఉంచుతారన్నారు. శిక్షణ పొందిన సిబ్బందే ఈ టీకాలు వేస్తారన్నారు.

ద్రాక్షారామలో అవగాహన ర్యాలీ



ద్రాక్షారామ: మీజిల్స్ రుబెల్లా వ్యాధి నిరోధక వ్యాక్సిన్‌పై సోమవారం ద్రాక్షారామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ద్రాక్షారామలో ర్యాలీ నిర్వహించారు. ఆగస్టు 1 నుంచి ప్రారంభం కానున్న ఎంఆర్ వ్యాక్సిన్ 9 నెలలు నిండిన 15 ఏళ్లలోపు పిల్లలందరికీ ఇవ్వాలని కరపత్రాలు పంపిణీ చేశారు. పీహెచ్‌సీ నుంచి పురవీధుల్లో వైద్యాధికారిణి వి. అరుణ ఆధ్వర్యంలో సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

కమిషనర్ రాధాకృష్ణకు సత్కారం

రామచంద్రపురం: ఇన్‌ఛార్జి కమిషనర్‌గా వ్యవహరిస్తున్న మున్సిపల్ మేనేజర్ జి. రాధాకృష్ణను మున్సిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సత్కరించింది. సోమవారం కార్యాలయకౌన్సిల్‌హాలులో జరిగిన ఈకార్యక్రమంలో చైర్మన్ ఎస్ఆర్‌కే రాజగోపాల్‌నరసరాజు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు నందుల రాజు ఉద్యోగులు ఆయనను దుశ్శాలువా పూలదండలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో ఏఈలు వై నాగేశ్వరరావు, జీఎస్ శ్రీలక్ష్మి, శానిటరీ ఇనస్పెక్టర్ సీహెచ్ చిట్టిబాబు, టీపీఎస్ వెంకటకృష్ణ, బి శివరామకృష్ణ, ఆర్ఐ కే సూర్యారావు, అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్‌వీవీ సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు కాకినాడ గోవిందరావు, కార్యదర్శి సాపిరెడ్డి విజయకుమార్ పాల్గొన్నారు.

పాలచర్ల ఉన్నత పాఠశాల నుంచి ఏడుగురు ఉపాధ్యాయులు బదిలీ

దివాన్‌చెరువు: పాలచర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఏడుగురు ఉపాధ్యాయులు జిల్లాలోని వేర్వేరు ప్రాంతాలకు బదిలీ అయ్యారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.ఆదినారాయణ సోమవారం తెలిపారు. పాఠశాలలోని 11మంది ఉపాధ్యాయులకు గాను ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన బదిలీల్లో ఏడుగురు బదిలీ అయ్యారన్నారు. డీఈవో ఉత్తర్వులు మేరకు వీరు త్వరలో వారికి కేటాయించిన పాఠశాలల్లో విధుల్లో చేరతారని చెప్పారు. అలాగే రేషన్‌లైజేషన్ కారణంగా తమ పాఠశాలలో 4 ఉపాధ్యాయ పోస్టులు తగ్గాయని చెప్పారు.

నేటి నుంచి గ్రామసభలు

కోరుకొండ: కోరుకొండ మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం నుంచి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. 1న బుచ్చింపేట, కణుపూరు, గుమ్ములూరు, నరసాపురం, 2వ తేదీన దోసకాయలపల్లి, మునగాల, గాదరాడ, నిడిగట్ల, శ్రీరంగపట్నం, 3న మధురపూడి, బొల్లేద్దుపాలెం, పశ్చిమగోనగూడెం, గాడాల, కోటికేశవరం, 4న బూరుగుపూడి, కోటి, కాపవరం, రాఘవపురం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

నేటి నుంచి తల్లిపాల వారోత్సవాలు

రాజానగరం: అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఈనెల 1నుంచి 7వరకు ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సీడీపీవో వై.సుశీలాకుమారి తెలిపారు. ఈసందర్భంగా సోమవారం ఆమె మాట్లాడుతూ 1 నుంచి 3 వరకు అంగన్‌వాడీ కేంద్రాల్లోనూ, 4నుంచి 7వరకు సెక్టార్లు, ప్రాజెక్టు పరిధిలోనూ ఈ కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. దీనిలో భాగంగా గ్రామాల్లోని అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి తల్లిపాల ప్రాముఖ్యతలను తెలియజేస్తారన్నారు. అలాగే 7నుంచి జరిగే ఎమ్మార్ వ్యాక్సిన్‌పై అవగాహన కల్పిస్తారన్నారు. ఆయా గ్రామాల పరిధిలోని ప్రజాప్రతినిధులు, వైద్యఆరోగ్య సిబ్బంది, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసే దిశగా కృషి చేయాలన్నారు.

జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు జొన్నాడ విద్యార్థి



నార్గాని దుర్గారావు

ఆలమూరు: జాతీయస్థాయి స్టూడెంట్ ఒలింపిక్స్ పోటీలకు ఆలమూరు మండలం జొన్నాడ విద్యార్థి నార్గాని దుర్గారావు ఎంపికయ్యాడు. జొన్నాడ జడ్పీ హైస్కూల్‌లో దుర్గారావు ఇటీవల మచిలీపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో ప్రతిభకనబరిచాడు. మహారాష్ట్రలో జరగబోవు జాతీయస్థాయి పోటీలలో రాష్ట్ర వాలీబాల్ టీమ్‌కు ఎంపిక చేశారు. దుర్గారావును హెచ్ఎం వైఆర్‌కె.శాస్త్రి, విద్యాకమిటీ సభ్యులు తాడి ఆదిత్యారెడ్డి, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. దుర్గారావుకు ఆర్థికసాయం అందించి ప్రోత్సహిస్తున్న ఆదిత్యా రెడ్డిని అభినందించారు.

● సినిమా గైడ్

సీతానగరం:
గీతా బాలాజీ : బాహుబలి-2
రామదుర్గ : బాహుబలి-2
కోరుకొండ:
రామకృష్ణ : శమంతకమణి

రైతు రథం ద్వారా 41 ట్రాక్టర్లు మంజూరు

ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

కోరుకొండ: రైతురథం పథకం ద్వారా మొదటి దశలో రాజనగరం నియోజకవర్గానికి 41ట్రాక్టర్లు మంజూరయ్యాయని కోరుకొండ వ్యవసాయ సబ్‌డివిజన్ ఏడీఏ డీవీ కృష్ణ తెలిపారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలనుకునే రైతులు మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తుతో పాటు రూ10వేల డీడీని తప్పనిసరిగా అందజేయాలన్నారు. దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించి అర్హులైన వారికి మొదటి దశలో ట్రాక్టర్లు అందించేలా జిల్లా కమిటీ చర్యలు తీసుకుంటుదన్నారు. ఈవిధంగా మరో రెండు మూడు విడతలుగా ట్రాక్టర్లు మంజూరయ్యే అవకాశం ఉందన్నారు.

ట్రాక్టర్లు ఎవరికి ఇస్తారంటే..

రైతు రథం పేరుతో మంజూరయ్యే ట్రాక్టర్లను రెండు ఎకరాల పొలం కలిగిన రైతులకే అందజేస్తారు. గతంలో వీరు ట్రాక్టర్లు పొంది ఉండకూడదు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునేవారు పాస్‌పుస్తకం కలిగి పొలం వివరాలు నమోదులో ఉండాలి. మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకుంటే సంబంధిత వ్యవసాయశాఖ అధికారులు దరఖాస్తులను పరిశీలిస్తారు. జిల్లా కమిటీ పరిశీలన పూర్తిచేసిన తర్వాత లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. ఎంపికైన లబ్ధిదారులు రాయితీ సొమ్ముపోను మిగిలిన సొమ్ము చెల్లిస్తే ట్రాక్టర్లను అందజేస్తారు. గ్రామీణ ప్రాంతాలను చెందిన రైతులకు అధికప్రాధాన్యం ఇస్తారు. ప్రతి దరఖాస్తుతోపాటు రూ.10వేలు డీడీ తీయాలి. ఒకవేళ దరఖాస్తు తిరస్కరణకు గురైతే రైతు కట్టిన రూ.10వేలు వెనక్కి తిరిగి ఇస్తారు. రూ.2లక్షల నుంచి రూ.2లక్షల 50వేల వరకూ ప్రతి ట్రాక్టర్‌పైనా రాయితీ ఉంటుంది.

చిన్న, సన్నకారు రైతులకే ప్రాధాన్యం

రైతు రథం పేరుతో మంజూరైన ట్రాక్టర్లను అర్హులైన చిన్న, సన్నకారు రైతులకే అందించేలా అధికారులకు సూచనలు ఇచ్చామని స్థానిక ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ తెలిపారు. ట్రాక్టర్ తీసుకుని వ్యాపార పరంగా ఉపయోగించేందుకు వీలు లేదన్నారు. కచ్చితంగా వ్యవసాయంలో ఉంటూ కష్టపడే వారికే వీటిని అందిచేలా ఏర్పాట్లు చేశామన్నారు. చాలా మంది లక్షల్లో రాయితీ వస్తుందికదా అని వీటిని పొందాలనుకుంటే పొరపాటు అవుతుందన్నారు. చిన్న, సన్నకారు రైతులకు సంబంధించిన దరఖాస్తులను అన్నివిధాల కమిటీ పరిశీలించిన తర్వాతనే ట్రాక్టర్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

అంధకారంలో దివాన్‌చెరువు

దివాన్‌చెరువు: గ్రామ పంచాయతీ విద్యుత్ శాఖకు బకాయిలు చెల్లించకపోవడంతో సంబంధిత అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. దీంతో దివాన్‌చెరువు, శ్రీరామ్‌పురం గ్రామాలు నాలుగు రోజులుగా అంధకారంలో చిక్కుకున్నాయి. దీనికి సంబంధించి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. దివాన్‌చెరువు గ్రామ పంచాయతీ జూన్‌కు సంబంధించి రూ.3లక్షల 28 వేలు బకాయిలను ఏపీ ట్రాన్స్‌కో చెల్లించవలసి ఉంది. అయితే ఈ బకాయిలు చెల్లించని కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. దీంతో రాజానగరం విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో వచ్చే దివాన్‌చెరువు, శ్రీరామ్‌పురం గ్రామాల్లో వీధిలైట్లు వెలగకపోవడంతో చీకటి రాజ్యమేలుతోంది. తరచు వర్షాలు కురుస్తుండటంతో చీకటి పడితే చాలు బయటకు రావాలంటేనే భయపడాల్సి వస్తోందని పలువురు వాపోతున్నారు. అయితే పంచాయతీ ప్రతినెలా క్రమం తప్పకుండా విద్యుత్ బిల్లులు చెల్లిస్తుందని జూన్‌కు సంబంధించి కొన్ని సాంకేతిక పరమైన ఇబ్బందులు తలెత్తడంతో ట్రాన్స్‌కోకు ఆ నెల బకాయిలు చెల్లింపు జాప్యం అయినట్టు సమాచారం. కానీ గ్రామంలో అంధకారం రాజ్యమేలుతుండటం, మరో పక్క దొంగలు సంచరిస్తున్నారన్న ప్రచారం నేపథ్యంలో రాత్రి అయితే చాలు ప్రజలంతా భయపడాల్సి వస్తోందని దివాన్‌చెరువు గ్రామ సామాజిక కార్యకర్త సూరారపు డేవిడ్‌రాజు తెలిపారు. అలాగే జాతీయ రహదారిపై కూడా వీధిదీపాలు వెలగకపోవడంతో ఏ సమయంలో ఏ ప్రమాదం జరుగుతోందనన్న ఆందోళన వెంటాడుతోందని చెప్పారు. గ్రామంలో వీధిలైట్లు పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. దీనిపై దివాన్‌చెరువు గ్రామ పంచాయతీ ఇన్‌చార్జి కార్యదర్శి డి.వెంకటేశ్వరరావును 'ఆంధ్రజ్యోతి' ప్రశ్నించగా గత నెలకు సంబంధించి ట్రాన్స్‌కోకు రూ.3.28 లక్షలు బకాయి చెల్లించాల్సి ఉందన్నారు. రాజానగరం విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోకి వచ్చే దివాన్‌చెరువు, శ్రీరామ్‌పురం గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేశారన్నారు. బకాయిలు చెల్లింపుకు చర్యలు చేపట్టామని ఒకటి, రెండు రోజుల్లో వీధిదీపాలు వెలుగుతాయని చెప్పారు.

మీజిల్స్ - రుబెల్లా వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీ



రాజానగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న పీహెచ్‌సీ వైద్య సిబ్బంది

రాజానగరం: మీజిల్స్-రుబెల్లా వ్యాక్సిన్‌పై రాజానగరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో సోమవారం అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈర్యాలీని ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ తోటకూర నాగేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆస్పత్రి వైద్యాధికారులు డాక్టర్ వీరమణి, డాక్టర్ కార్తీక్ మాట్లాడుతూ పీహెచ్‌సీ పరిధిలో 9నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలు దాదాపు 10వేల మంది ఉన్నట్లుగా గుర్తించామన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు ఎమ్మార్ వ్యాక్సిన్ వేస్తామన్నారు. పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ తోటకూర నాగేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో 9నెలలు నుంచి 15 ఏళ్లలోపు పిల్లలందరికి విధిగా ఎమ్మార్ వ్యాక్సిన్ వేయించాలన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, యువకులు సహకరించి విజయవంతం చేసే దిశగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు కొల్లం రత్నం, ఎంఈవో ఝాన్సీరాణి, పంచాయతీ కార్యదర్శి కె.హనుమంతరావు, టీడీపీ నాయకులు దొండపాటి లాజర్, రాపాక మోషే, కొణతం నర్సింహారావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ, ఆశావర్కర్లు, పీహెచ్‌సీ వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైలు నుంచి జారిపడి ఎంబీఏ విద్యార్థి దుర్మరణం

సామర్లకోట: సామర్లకోట చక్కె ర కర్మాగారం సమీపాన గుంటూరు వెళ్తున్న సింహాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు నుంచి జారిపడి మండపేటకు చెం దిన ఎంబీఏ విద్యార్థి చిట్టూరి మునీంద్రబాబు చౌదరి (24) అక్కడికక్కడే మృతి చెందాడు. సోమవారం మధ్యాహ్నం జరిగిన ఈ సంఘటనపై కీమెన్ అందించిన సమాచారంతో రైల్వే పోలీసులు సంఘటనాస్థలికి చేరుకుని దరాప్తు ప్రారంభించారు. మండపేటకు చెందిన మునీంద్రబాబు చౌదరి బెంగళూరులో ఎంబీఏ చదువుతున్నాడు. దువ్వాడలో అతడి స్నేహితుడిని కలిసి స్వ గ్రామం మండపేటకు వచ్చేందుకు ద్వారపూడికి టిక్కెట్ తీసుకుని సింహాద్రి ఎక్స్‌ప్రెస్ ఎక్కాడు. సామర్లకోట ఔటర్ దాటుతున్న సమయంలో గేటు వద్ద ఉన్న మునీంద్రబాబు చౌదరి రైలు నుంచి జారిపడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సామర్లకోట రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విశ్వేశ్వరుని ఏకాదశ రుద్రాభిషేకం



విశ్వేశ్వరునికి ఏకాధశ రుద్రాభిషేకం చేస్తున్న దృశ్యం

కోరుకొండ: స్థానిక విశ్వేశ్వరస్వామివారికి సోమవారం శైవఆగమశాస్ర ప్రకారం నమక చమకాలతో అన్నపూర్ణా సమేత విశ్వేశ్వరస్వామివారికి పంచామృతాలతో ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం అన్నపూర్ణాదేవికి సహస్ర కుంకుమార్చన, విశ్వేశ్వరస్వామివారికి సహస్ర మారేడుదళాల అర్చన నిర్వహించారు. తదుపరి సేవాకాలం, తీర్థ ప్రసాదగోష్టి జరిగింది. అదేవిధంగా గాదరాడ ఓంశివశక్తి పీఠంలో గల తారకేశ్వరస్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం, సహస్ర బిల్వార్చన, అమ్మవారికి సహస్ర కుంకుమార్చన జరిగింది. అదేవిధంగా కణుపూరు, బూరుగుపూడి, దోసకాయలపల్లి, బుచ్చింపేట, శ్రీరంగపట్నం, రాఘవాపురం, కోటికేశవరం గ్రామాల్లో గల శివాలయం లందు సోమవారం స్వామివారిక ప్రత్యేక అభిషేకాలు, అర్యనలు జరిగాయి.

హైవే అధికారుల ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



జాతీయ రహదారిపై జీఎస్ఎల్ మెడికల్ కళాశాల సమీపంలో అవగాహన కల్పిస్తున్న హైవే అధికారులు

రాజానగరం: స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైవే అధికారులు సోమవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. దీనిలో భాగంగా రాజమహేంద్రవరం మోరంపూడి జంక్షన్ మొదలుకుని రాజానగరం సమీపంలోని జీఎస్ఎల్ జనరల్ ఆస్పత్రి వరకు ఉన్న జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న వ్యాపారులు, చిల్లర దుకాణదారులు, వాహనదారులకు స్వచ్ఛ భారత్‌పై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా హైవే ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటేశ్వరరావు, అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఈనెల 16న ప్రారంభించిన స్వచ్ఛ్‌భారత్ కార్యక్రమం 16రోజులపాటు నిర్విరామంగా సాగిందన్నారు. జాతీయ రహదారిని పరిశుభ్రంగా ఉంచడంలో వ్యాపారులు, ప్రయాణికులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో హైవే సిబ్బంది, చిరువ్యాపారులు, ప్రయాణికులు పాల్గొన్నారు.



ప్రదర్శన చేస్తున్న హైవే అధికారులు, సిబ్బంది

నేటి నుంచి 7 వరకు తల్లిపాల వారోత్సవాలు

కలెక్టరేట్: ఈ నెల ఒకటి నుంచి 7 వరకు జిల్లాలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ టి.శారదాదేవి తెలిపారు. 3న కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ విధాన గౌతమీ సమావేశ హాల్లో తల్లిపాల వారోత్సవం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు హాజరుకావాలని కోరారు.

బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలి

ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్

దివాన్‌చెరువు: బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించి ప్రజలకు మంచి సేవలందించాలని రాజానగరం ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ అన్నారు. దివాన్‌చెరువు గ్రామానికి చెందిన తాతపూడి అశోక్‌కుమార్ రాజమహేంద్రవరం సబ్‌డివిజన్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు. ఈసందర్భంగా టీడీపీ దివాన్‌చెరువు అధ్యక్షుడు కందుల బాబూరాయుడుతో కలిసి అశోక్‌కుమార్ ఎమ్మెల్యే వెంకటేష్‌కు సోమవారం కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే పదవికి వన్నె తెచ్చే విధంగా పేద ప్రజలకు సేవలందించాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గంగిశెట్టి చంటిబాబు, మండల జన్మభూమి కమిటీ కన్వీనర్ బచ్చు ప్రసాద్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు వంకా మల్లిబాబు, జెడ్పీటీసీ కొల్లం రత్నం, టీఎన్‌టీయూసీ మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాసరావు, కందుల బాబూరాయుడు తదితరులు అశోక్‌కుమార్‌ను అభినందించారు.


ఎమ్మెల్యే పెందుర్తిని కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న అశోక్‌కుమార్

కింది పోర్షన్‌లో టీవీ చూస్తుండగా..

పై పోర్షన్‌లో రూ.4.50 లక్షల బంగారు ఆభరణాల చోరీ

అమలాపురంరూరల్: కుటుంబసభ్యులు సాయంత్రం వేళ కింది పోర్షన్‌లో టీవీ చూస్తుండగా పై పోర్షన్‌లో దొంగలు పడి రూ.4.50 లక్షల విలువైన బంగారు, ఇతర ఆభరణాలను దోచుకుపోయారని సోమవారం తాలూకా ఎస్ఐ ఎం.గజేంద్రకుమార్ తెలిపారు. కామనగరువు పంచాయతీ పరిధిలోని చిట్టెమ్మచెరువులో మెయిన్ రోడ్డును ఆనుకుని నూనిరెడ్డి సునీతారెడ్డి కుటుంబం డూప్లెక్స్ బిల్డింగ్‌లో ఉంటోంది. సాయంత్రం 6.30 వరకు సునీతారెడ్డి టీవీ చూసి పైపోర్షన్‌లోకి వెళ్లిచూడగా ఓ బ్యాగ్‌లోని వస్త్రాలు చిందరవందరగా పడి ఉండడాన్ని గుర్తించింది. తానే వాటిని తీసి మర్చిపోయినట్టు భావించి యథావిధిగా బ్యాగ్‌ను సర్ది నిద్రకు ఉపక్రమించింది. ఆదివారం మధ్యాహ్నం బ్యాగ్‌ను చూడగా విలువైన బంగారు ఆభరణాలున్న మూట కనిపించకపోవడంతో అప్పుడు దొంగతనం జరిగినట్టు సునీతారెడ్డి గుర్తించింది. వెంటనే తాలూకా పోలీసులకు జరిగిన ఘటనపై ఫిర్యాదు చేసింది. బంగారు డైమండ్ మంగళసూత్రాలు, బంగారు లక్ష్మీకాసుల మాల, గోల్డ్ రెడ్‌రూబీ నెక్లెస్ ఇలా పలు రకాల బంగారు ఆభరణాలతోపాటు రూ.10వేలు, 8వేల సౌదీ రియాల్స్, ఐఫోన్-6 మోడల్ సెల్‌ఫోన్, బెహరైన్ దినార్లు, యూఎస్ డాలర్లు, అమెరికన్ ఎక్స్‌ప్రెస్ క్రెడిట్ కార్డు, సౌదీ అరేబియా రెసిడెన్సీ పర్మిట్ తదితర కార్డులను దోచుకుపోయాడు. వీటి విలువ రూ.4.50 లక్షలు ఉంటుందని సునీతారెడ్డి తెలిపింది. ఈమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు తాలూకా ఎస్ఐ గజేంద్రకుమార్ తెలిపారు. ఈ చోరీకి సంబంధించి పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సాయంత్రం వేళ ఇంట్లో అందరూ ఉండగానే పై పోర్షన్‌లో చోరీ జరిగిన తీరు తెలిసినవారి పనిగా భావిస్తున్నారు. ఆ దిశగానే పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఇంట్లో ఎన్నో బీరువాలు ఉన్నప్పటికీ నగలతో ఉన్న బ్యాగ్‌ను మాత్రమే తెరిచి బంగారు ఆభరణాలు అపహరించుకుపోవడంతో ఇంటి దొంగల పనై ఉండవచ్చునన్న కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పాము కాటుతో గిరిజన మహిళ మృతి

రాజవొమ్మంగి: మండలంలోని పాత వెలగలపాలెనికి చెందిన గిరిజన మహిళ పొడుగు లక్ష్మి(35) సోమవారం పాము కాటుతో మృతి చెందింది. ఆమెకు జగ్గంపేట మండలం పట్టం బాబూరావుకి చెందిన రాంబాబుతో వివాహమైంది. దేవి(8), వేణు(6) పిల్లలు ఉన్నారు. వ్యవసాయం నిమిత్తం మండలంలోని చెరుకుంపాలెం పంచాయతీ పాత వెలగలపాలెం వచ్చారు. నేలపై నిద్రించి ఉండగా లక్ష్మిని పాము కాటువేసింది. స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లారు. మెరుగైన వైద్యం కోసం కాకినాడ జీజీహెచ్ కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

లాటరీ పేరుతో యువకుడికి

రూ.1.25 లక్షల టోకరా

కరప: లాటరీలో రూ.2.50 కోట్లు తగిలిం దంటూ వచ్చిన మెసేజ్‌ను నమ్మి ఓ నిరుపేద యువకుడు రూ.1.25 లక్షలు మోసపోయినట్టు బాధితుడు, కరప పోలీసులు తెలిపారు. కరప మండలం వాకాడకు చెందిన కొల్లి సుధీర్ కుమార్ బీకాం పూర్తిచేసి ఖాళీగా ఉంటున్నాడు. గత నెల 17న అతడి మొబైల్‌కు కోకో కోలా కంపెనీ తీసిన లాటరీలో రూ.2.50 కోట్లు తగిలాయంటూ ఓ మెసేజ్ వచ్చింది. ఇది నమ్మిన సుధీర్‌కుమార్ మోసగాడు ఇచ్చిన మెయిల్ తెరిచి ఆన్‌లైన్ ద్వా రా అతడితో సంప్రదింపులు జరిపాడు. ఎయిర్‌పోర్ట్ క్లియరెన్స్ చార్జీల కింద రూ.24 వేలు చెల్లిస్తే రూ.2.50 కోట్ల చెక్, హెచ్‌పీ ల్యాప్‌టాప్, మొబైల్, సర్టిఫికెట్ ఇస్తామని నమ్మించాడు.

అతడు ఇచ్చిన బ్యాంకు ఖాతాకు సుధీర్‌కుమార్ మొదటి విడతగా రూ.16 వేలు పంపాడు. ఆ తర్వాత కాస్ట్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్ (సీవోటీ) నిమిత్తం రూ.78,500, ఇన్‌కంట్యాక్స్ నిమిత్తం రూ.30 వేలు ట్రాన్స్‌ఫర్ చేశాడు. ఆన్‌లైన్ లావాదేవీల నిమిత్తం మరో రూ.30 వేలు వేయాలని డిమాండ్ చేయడంతో ఏంచేయాలో పాలుపోని సుధీర్ కుమార్ బంధువుల వద్దకు అప్పు కోసం వెళ్లాడు. విషయం తెలుసుకున్న వారు అతడు మోసపోయినట్టు గుర్తించి కరప పోలీసులకు ఫిర్యాదు చేయించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కరప ఎస్ఐ మెల్లం జానకిరామ్ చీటింగ్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇటువంటి ఆన్‌లైన్ మోసాలను తానెప్పుడూ వినలేదని, కుటుంబసభ్యులను సర్‌ప్రైజ్ చేద్దామని లాటరీ తగిలిన విషయం వారికి చెప్పలేదని సుధీర్‌కుమార్ తెలిపాడు.

వచ్చిన డబ్బుతో కష్టాలు తీరుతాయని భావించి అప్పులు చేసి మరీ మోసగాళ్లు ఇచ్చిన బ్యాంకు ఖాతాలకు మూడు దఫాలుగా రూ.1.25 లక్షల మేర జమ చేశానని కన్నీటిపర్యంతమయ్యాడు.

దొంగతనం అంటగట్టారని..

అవమానంతో గిరిజనుడి ఆత్మహత్య

ఎటపాక: చేయని నేరానికి దొంగతనం నింద వేశారనే అవమాన భారంతో ఓ గిరిజనుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన సోమవా రం మండలంలోని గొమ్ముకొత్తగూడెం పంచాయతీ బొడ్డు గూడెంలో జరిగింది. గ్రామానికి చెందిన కౌలూరి సోమయ్య (40) కొంత కాలంగా బొడ్డుగూడెంలోని తన మేన మామ వరసైన కుంజా సోమయ్య వద్ద ఉంటున్నాడు. అక్కడే ఉంటూ మేనమామకు వ్యవసాయ పనుల్లో సహ కరిస్తున్నాడు. సోమయ్య నాలుగేళ్ల క్రితం బొడ్డుగూడెం లోని పోలంటించి కమల ఇంట్లో రెండేళ్ల పాటు కూలీగా పని చేశాడు. ఆ తర్వాత కుంజా సోమయ్య వద్దకు వచ్చేశాడు. ఈక్రమంలో నెల రోజుల క్రితం కమలం ఇంట్లో బంగారపు తాడు చోరీకి గురైంది. తన బంగారపు తాడు చోరీ చేసింది కౌలూరి సోమయ్యని కమల అనుమానం వ్యక్తం చేసింది. గ్రామ పెద్దల ముందు పెట్టింది. 10 రోజుల క్రితం గ్రామ పెద్ద సమక్షంలో పంచాయితీ చేశారు. తాను ఎలాంటి దొంగతనానికి పాల్పడలేదని సోమయ్య చెప్పాడు. ఈ నేపథ్యంలో ఆరు రోజుల క్రితం కమల సోమయ్యపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆదివారం సోమయ్యను స్టేషన్‌కు పిలిచి విచారించారు. దొంగతనం నింద మోపడంతో తీవ్ర అవమానికి గురైన సోమయ్య మనస్తాపంతో సోమవారం ఉదయం ఇంట్లోని పురుగుల మందు తాగాడు. ఇది గుర్తించిన బంధువులు ఆటోలో ఆస్పత్రికి తరలించేలోపే మృతి చెందాడు. ఎస్ఐ నాగరాజు సంఘటన నా స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని భద్రాచలం ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసునమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు.


విచారణ చేస్తున్న పోలీసులు (ఇన్ సెట్లో మృతుడు సోమయ్య)

మస్కట్ నుంచి రప్పించండి

కలెక్టర్‌కు అప్పలకొండ కుటుంబీకుల వినతి

కలెక్టరేట్: మస్కట్‌లో చిక్కుకున్న అప్పలకొండను రక్షించాలని కోరు తూ శంఖవరం మండలం కత్తిపూడికి చెందిన ఆమె కుటుంబీకులు కలెక్టర్ కార్తికేయమిశ్రాను కలిసి వినతిపత్రం అందజేశారు. సోమవారం జరిగిన ప్రజావాణిలో కలెక్టర్‌ను కలిసి అప్పలకొండ మస్కట్ వెళ్లిన వైనం, పని చేసిన కాలం తదితర విషయాలను వివరించారు. అప్పలకొండను 8 నెలల క్రితం జిల్లాకు చెందిన ఓ ఏజెన్సీ మస్కట్‌కు పంపించిందని, ఆమెను యజమానులు వేధిస్తున్నారన్నారు. ప్రస్తుతం భారత రాయబార కార్యాలయంలో ఉందన్నారు. స్వదేశానికి రావడానికి అర్హత పత్రాలను ఇవ్వకుండా ఆమెను యజమానులు ఇబ్బందులకు గురి చేశారని వివరించారు. దీంతో కుటుంబంలో కలతలు రేగాయని, ఆమెను దేశానికి రప్పించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. జేసీ మల్లికార్జున స్పందిస్తూ అప్పలకొండను రప్పించేందుకు అన్ని చర్యలూ చేపడతామని, విజయవాడలోని అధికారులకు కూడా ఈ వ్యవహారంపై సమాచారమివ్వాలని సూచించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో మరియా, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న కాపుల ఆందోళనలు



కిర్లంపూడిలో అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న కాపు యువకులు, రామచంద్రపురంలో కంచాల మోత

కిర్లంపూడి: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మ నాభానికి మద్దతుగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోమ వారం కూడా కిర్లంపూడి మండలంలోని పలు గ్రామాల్లో నిరసనలు కొనసాగాయి. రామచంద్రపురంలో ఐదు గ్రామాల పరిధిలో కాపు నాయకులు, మహిళలు మధ్యాహ్నం 12 గంటల సమయంలో కాపుల ఆకలి కేకలు ప్రభుత్వానికి వినిపించారు. రోడ్లపై మహిళలు కంచాలను గరిటెలతో మోతమోగించారు. గోనేడ, తామరాడ, రామచంద్రపురం గ్రామాల్లో నీలం వీరబాబు, దొనే పూసలు, బాబ్జి, లక్ష్మణరావు తదితరులు నిరసన చేపట్టారు. కిర్లంపూడిలో కాపు యువకులు వినూత్న రీతిలో అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. బొండా బాబ్జి, బంగారు సోమేశ్వరరావు, ముద్రగడ సతీష్, వీర నాగు, కల్యాణ్, కురుమళ్ల విష్ణు తదితరులు తమ నేత ముద్రగడ మద్దతు పలికారు. వేలంక గ్రామంలో కాపు నాయకులు, మహిళలు కిర్లంపూడి తరలి వచ్చి ముద్రగడ స్వగృహానికి చేరుకుని ఆయనకు సంఘీభావం తెలిపారు.

రైతులకు ఐవోసీ నోటీసులు

జగ్గంపేట రూరల్: మండలంలోని గుర్రప్పాలెంలో గొల్లలగుంట, గుర్రప్పాలెం రైతుల సమావేశం సోమవారం జరిగింది. భారతీయ కిసాన్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు యల్లపు సూర్యనారాయణ, జిల్లా కార్యదర్శి రాసంశెట్టి రా జా, మండల కన్వీనర్ మరిసే కృష్ణార్జున హాజరయ్యారు. ఒడిశాలోని పారాదీప్ నుంచి హైదరాబాద్ వెళ్లే పెట్రో లియం పైపులైన్ ఈ భూముల గుండా వేస్తున్నట్టు నోటీసు ఇచ్చారని రైతులు తెలిపారు. దీనికి తగిన నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. యల్లపు సూర్యనారాయణ మాట్లా డుతూ ఇది చాలా అన్యాయమని గ్రామంలో రైతులకు అవగాహన కల్పించకుండా నష్టపరిహారం చెల్లించకుండా నోటీసులు జారీచేయడంపై విజయవాడలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ కార్యాలయంలో ఫిర్యాదులు అందజేయాలన్నారు. ఈచర్యను భారతీయ కిసాన్ సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

13న విశాఖలో రాష్ట్ర బాడీబిల్డింగ్ చాంపియన్‌షిప్

రాజమహేంద్రవరం అర్బన్: ఆంధ్రప్రదేశ్ ఫిట్‌నెస్ బాడీబిల్డర్స్ అసోసియేషన్ తరపున విశాఖపట్నం స్కేటింగ్ క్లబ్‌లో ఈనెల 13న రాష్ట్ర బాడీ బిల్డింగ్ చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్టు అసోసియేషన్ అధ్యక్షుడు అడ్డూరి వీరభద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు. శరీర తూకాన్ని బట్టి పోటీలను 8 తరగతులుగా విభజించి నిర్వహిస్తున్నారన్నారు. 50ఏళ్లు పైబడిన వారికి మాస్టర్స్ క్లాస్ కూడా నిర్వహిస్తామని తెలిపారు. మెడికల్ ఫిట్‌నెస్ క్లాస్ కూడా ఉంటుందన్నారు. ఈ పోటీల్లో విజేతలైన 8మందిలో మంచి ప్రదర్శన చేసిన ఒకరిని చాంపియన్ ఆఫ్ చాంపియన్‌గా ఎంపిక చేసి ఒక తులం బంగారు ఉంగరం బహుమతిగా ఇస్తారని తెలిపారు.

ఎంఆర్ వ్యాక్సినేషన్ కు విస్తృత ఏర్పాట్లు

సిబ్బందితో సమీక్షించిన ఇన్‌చార్జి సబ్ కలెక్టర్

రాజమహేంద్రవరం అర్బన్: పిల్లలందరికీ ఎంఆర్ (మీజిల్స్, రుబెల్లా) వ్యాక్సిన్లు వేయడానికి మెడికల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు పూర్తిబాధ్యతలు తీసుకోవాలని, దీనిపై ప్రత్యేక దృష్టిసారించాలని రాజమహేంద్రవరం ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ వి.విజయ్‌రామరాజు కోరారు. స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలోని సమావేశమందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు 1 నుంచి ఈ ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వెల్లడించారు. దీనికోసం నగరంలో 289 టీమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. ఒక్కొక్క టీమ్‌లో నలుగురు సభ్యులు ఉంటారని, వీరిలో ఒక ఏఎన్ఎం, ముగ్గురు సహాయకులు ఉంటారని తెలిపారు. వీరితోపాటు ఆ సంస్థ ప్రతినిధులు ఇద్దరు లేక ముగ్గురు సహాయంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం పక్కాగా సాగేందుకు కొంతమంది సూపర్‌వైజర్లను నియమించామని, ఒక్కొక్క సూపర్‌వైజర్ మూడు సెంటర్లను పర్యవేక్షించాలని, ఆయా సెంటర్లలో ఎంతమంది పిల్లలకు వ్యాక్సిన్ వేయిస్తున్నారనేది ముందుగా గుర్తించాలని సూచించారు. సూపర్‌వైజర్లు ముందుగానే తమకు కేటాయించిన సెంటర్లకు వెళ్లి ఏర్పాట్లు చూసుకోవాల్సి ఉందన్నారు. నగరంలో 339 విద్యా సంస్థలు, అంగన్ వాడీ కేంద్రాల్లో 9 నెలల నుంచి 15ఏళ్లలోపు పిల్లలందరికీ మీజిల్, రుబెల్లా వ్యాక్సిన్లు వేయించాలన్నారు.



మాట్లాడుతున్న ఇన్‌చార్జి సబ్‌కలెక్టర్ విజయరామరాజు, పాల్గొన్న వైద్యాధికారులు

వ్యాక్సినేషన్ కార్యక్రమానికి సూపర్‌వైజర్లు, టీమ్ మెంబర్లు అన్నీ సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రజలు కూడా దీనికి సహకరించాలని కోరారు. సిటీలో చేపట్టే ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం విజయవంతం చేయడానికి డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ కోమల, ఎంహెచ్‌వో డాక్టర్ ఇందిర, డిప్యూటీ ఎంహెచ్‌వో డాక్టర్ మూర్తి కోఆర్డినేటర్లుగా వ్యవహరిస్తారని తెలిపారు. సెంటర్ల వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేసేందుకు కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేశామని, ఆయా సెంటర్ల నుంచి ప్రతి గంటకు వివరాలను కంట్రోల్ రూమ్‌కు తెలియజేయాల్సి ఉంటుందని అన్నారు. దూరప్రాంతాల నుంచి వచ్చే టీమ్ మెంబర్లకు ముందుగానే ఆయా సెంటర్ల వివరాలు తెలియజేయాలని సూచించారు. ఆయా సెంటర్లలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన వారిని ఆదర్శంగా తీసుకోవాలి

రాజమహేంద్రవరం సిటీ: డిపార్టుమెంట్‌లో సమర్థవంతంగా సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన వారిని ఆదర్శంగా తీసుకుని సహోద్యోగులంతా బాధ్యతగా పనిచేయాలని అర్బన్ జిల్లా ఎస్పీ రాజకుమారి అన్నారు. సోమవారం అర్బన్ జిల్లా పోలీస్‌శాఖలో డీసీఆర్‌బీలో కానిస్టేబుల్‌గా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన వెంకట సూర్య అనంత పద్మనాభాన్ని తన కార్యాలయంలో ఎస్పీ సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ రాజకుమారి, ఏఎస్పీ రజనీ కాంతరెడ్డి కానిస్టేబుల్ పద్మనాభం సేవలను కొనియాడారు. డీఎస్పీ సత్యానందం పాల్గొన్నారు.



ఉద్యోగ విరమణ పొందిన పద్మనాభాన్ని సత్కరిస్తున్న ఎస్పీ, ఏఎస్పీ

వ్యక్తిని కిడ్నాప్ చేసి చితకబాది వదిలేశారు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం శేషయ్యమెట్టకు చెందిన పి.రమణను నలుగురు గుర్తుతెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసి నాలుగురోజులు చిత్రహింసలు పెట్టి వదిలేశారని త్రీటౌన్‌పోలీసులు తెలిపారు. అతడు ఇటీవల తన వదిన కుమార్తెను మందలించాడు. కాగా, రెండురోజుల తర్వాత గుర్తు తెలియని వ్యక్తులు రమణను కిడ్నాప్ చేసి సూర్యాహోటల్ పక్కనే ఉన్న పాడుపడిన భవనంలో నిర్బంధించి, నాలుగురోజులపాటు దాడిచేసి అటుపై వదిలేశారని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇది తన వదిన కుమార్తె చేయించి ఉంటుందనే అనుమానాన్ని ఫిర్యాదులో అతడు వ్యక్తం చేశాడు.

ప్రేమ విఫలమై యువకుడి ఆత్మహత్యాయత్నం

రాజమహేంద్రవరం సిటీ: ఒక యువతి తన ప్రేమను నిరాకరించిందని మనస్తాపం చెందిన ఒక యువకుడు ఫినాయిల్ తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. టూటౌన్ పోలీసుల కథనం ప్రకారం.. స్థానిక టూటౌన్‌పరిధిలో ఉండే యువకుడు కె.హరినాథ్‌రెడ్డి మోరంపూడి సెంటర్ సమీపంలోని ఒక కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్నాడు. కొంతకాలంగా అతడు ఒక యువతిని ప్రేమిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి ఒక ఫంక్షన్‌లో ఆమెను కలిసి ప్రపోజ్ చేశాడు. దానికి ఆ యువతి నిరాకరించడంతో మనస్తాపం చెంది మద్యంమత్తులో ఫినాయిల్ తాగేశాడు. దీంతో అతడిని స్థానికులు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

తండ్రి మందలించాడని.. చెదల మందు తాగిన కుమార్తె

రాజమహేంద్రవరం సిటీ: బాగా చదువుకోవడంలేదని తండ్రి తన కుమార్తెను మందలిస్తే మనస్తాపం చెందిన ఆ యువతి చెదల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. రాజమహేంద్రవరం రూరల్ మండలంలోని ఒక గ్రామానికి చెందిన ఓ యువతి ఇంటర్ చదువుతోంది. బాగా చదవడంలేదని తండ్రి మందలించాడు. దీంతో ఆమె చెదలమందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించింది. వెంటనే ఆ యువతిని కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

యువకుడిపై దాడి

రాజమహేంద్రవరం సిటీ: ఒక యువతిని ప్రేమిస్తున్న యువకుడిపై అదే యువతిని ఇష్టపడుతున్న మరో యువకుడు దాడి చేసి గాయపర్చాడు. ఈ సంఘటన రాజమహేంద్రవరం వన్ టౌన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. అన్నపూర్ణంపేటకు చెందిన యువకుడు వీరసాయిరామ్ స్థానిక దానవాయిపేటలో ఒక వ్యాపార సంస్థలో సేల్స్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. కొంతకాలంగా సాయిరామ్ ఒక యువతిని ప్రేమిస్తున్నాడు. అదే యువతిని ఇష్టపడుతున్న నార్నీ అనే యువకుడు అతడి స్నేహితులతో కలిసి ఆ యువతి వెంటపడొద్దంటూ సాయిరామ్‌పై దాడి చేసి గాయపర్చారు. స్థానికులు అతడిని చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'ఆదిత్య'లో సంస్కృత భాషా దినోత్సవం

దేవీచౌక్(రాజమహేంద్రవరం): సంస్కృత భాషా దినోత్సవం సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాల, ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలల సంయుక్త నిర్వహణలో గురువారం సంస్కృతంలో వివిధ పోటీలు నిర్వహిస్తున్నామని ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్‌పీ గంగిరెడ్డి తెలిపారు. సంస్కృత సాహిత్య వ్యాసస్య సేవ అనే అంశంపై దేవనాగరిలిపిలో వ్యాసరచన, మూడు గంటలకు భగవద్గీత 11, 12 అధ్యాయాల నుంచి ఏవైనా ఐదు శ్లోకాల పఠనం, 3.30 గంటలకు రామాయణంపై జీకే టెస్ట్ నిర్వహిస్తున్నామన్నారు.

ఎంఆర్‌పీఎస్ దీక్షల్లో మాదిగ మహిళా సమాఖ్య

రాజమహేంద్రవరం అర్బన్: రాజమహేంద్రవరం నగర ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహారదీక్షల్లో భాగంగా 11వ రోజైన సోమవారం మాదిగ మహిళా సమాఖ్య పాల్గొంది. జిల్లా ఇన్‌ఛార్జి యల్లబిల్లి ఝాన్సీమాదిగ నాయకత్వంలో బొగ్గుల దిబ్బ, సంతోష్‌నగర్ ఏరియాల్లోని మహిళలు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఝాన్సీ మాట్లాడుతూ మాదిగలు, మాదిగ ఉపకులాలకు న్యాయం జరగాలంటే వర్గీకరణ తప్పనిసరన్నారు. నగర ఇన్‌ఛార్జి కొత్తపల్లి రఘు మాదిగ, నగర అధ్యక్షుడు తోలేటి రాంప్రసాద్ మాదిగ, స్టేట్ ఎంఎల్ఎఫ్ కొత్తపల్లి ప్రసాద్ మాదిగ, అధికార ప్రతినిధి ఎలకా వెంకటరమణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

• మినీ ఇంటర్వ్యూ



నైట్ పెట్రోలింగ్ ద్వారా నేరాలకు అడ్డుకట్ట

వి.శంకర్, ఏఎస్ఐ, త్రీ టౌన్

ప్రశ్న: రాత్రి గస్తీ ఏ విధంగా నిర్వహిస్తున్నారు?

ఎస్పీ రాజకుమారి ఆదేశాల మేరకు డీఎస్పీ పర్యవేక్షణలో సీఐ ఆధ్వర్యంలో రాత్రివేళల్లో త్రీటౌన్ పరిధిలో గస్తీని పెంచాం. ఎక్కువగా చైన్ స్నాచింగ్‌లు, దొంగతనాలు, మద్యం మత్తులో కొట్లాటలు జరిగే ప్రాంతాల్లో నిఘా పెట్టి గస్తీ తిరుగుతున్నాం. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఒక ఏఎస్సై, ఒక కానిస్టేబుల్ కలసి పెట్రోలింగ్ నిర్వహిస్తారు.

ప్రశ్న: ఎక్కువగా చైన్ స్నాచింగ్ జరిగే ప్రదేశాలు ఏవి ?

త్రీ టౌన్ పరిధిలో శ్రీరామ్‌నగర్, లలితా నగర్‌లో జరుగుతున్నాయి. వాటి నియంత్రణకు చర్యలు చేపడుతున్నాం.

ప్రశ్న: మద్యం దుకాణాలు రాత్రి ఏ సమయంలో మూయించివేస్తున్నారు ?

త్రీ టౌన్ పరిధిలో గోకవరం బస్టాండ్, కంబాల చెరువు, కోరుకొండ రోడ్డు, క్వారీ సెంటర్, లాలాచెరువు రోడ్, పేపర్‌మిల్లు రోడ్డు, సీతంపేట, ఆర్యాపురం రోడ్డులలో ఉన్న మద్యం దుకాణాలను రాత్రి 10 గంటలకు మూయించివేస్తున్నాం. సీఐ, ఎస్సైల పర్యవేక్షణలో ఆయా ప్రాంతాల్లో పని చేస్తున్నాం.

ప్రశ్న: త్రీ టౌన్ పరిధిలో ఏఏ ప్రాంతాలను మీరు పర్యవేక్షిస్తారు ?

త్రీ టౌన్ పరిధిలో లలితానగర్, శ్రీరామ్ నగర్, కంబాలచెరువు, చిరంజీవి బస్టాండ్ తదితర ప్రాంతాలను పర్యవేక్షిస్తాను.

• రాజమహేంద్రవరం సిటీ

• సినిమా గైడ్

అశోక	బాహుబలి-2
స్వామి	దండుపాళ్యం-2
గీతా అప్సర	వాసుకి
కుమారి	ఫిదా
నాగదేవి	శమంతకమణి
శ్రీ శివజ్యోతి	మాయామాల్
రంభ	గౌతమ్‌నంద
ఊర్వశి	నిన్నుకోరి
మేనక	ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్-8
అనూశ్రీ(సాయికృష్ణ)	గౌతమ్‌నంద
సూర్యప్యాలెస్	గౌతమ్‌నంద
సూర్యమినీ	ముబారకన్
శ్యామల	ఫిదా
రాజా	గౌతమ్‌నంద

రైతు బజార్లలో కూరగాయల ధరలు

31-7-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	14-00
టమాట	42-00
వంకాయలు (నలుపు, గులాబి)	28-00
తెల్ల వంకాయలు	32-00
దొమ్మేరు వంకాయలు	38-00
పచ్చిమిర్చి	30-00
బెండకాయలు	24-00
కాకరకాయలు	28-00
బీరకాయలు	24-00
క్యాబేజీ	16-00
క్యారెట్	22-00
దొండకాయలు	16-00
బంగాళాదుంపలు	12-00
గోరుచిక్కుడు	30-00
దోసకాయలు	18-00
ఆనబకాయ	14-00
పొట్లకాయి	12-00
అరటికాయలు	6-00
చిక్కుళ్లు	40-00
చేమదుంపలు	28-00
పునాస మామిడి	-
చిలకడదుంపలు	26-00
పెండలం	24-00
కంద	22-00
ములక్కాడ	6-00
బీట్‌రూట్	26-00
కీర దోస	24-00
బీన్స్ కాయలు	64-00
బీన్స్ గింజలు	44-00
బొబ్బర్లు	30-00
అల్లం	50-00
మామిడికాయ	6-00
క్యాప్సికమ్	46-00
కొత్తిమీర కట్ట	12-00
ఆకుకూరలు (3 కట్టలు)	10-00

-రాజమహేంద్రవరం అర్బన్

'కాపు నేతను సీఎంగా ప్రకటించండి'

రాజమహేంద్రవరం సిటీ: టీడీపీ, వైసీపీలకు నిజంగా కాపులపట్ల ప్రేమ ఉంటే అదే సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని ముఖ్యమంత్రిగా చేస్తామని ప్రకటించాలని ఆర్పీసీ రాజానగరం ఇన్‌చార్జ్ కొత్తపల్లి భాస్కరరామం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అన్నదమ్ముల్లా కలసి ఉన్న కాపులు, బీసీల మధ్య అధికార, ప్రతిపక్షాలు వారి స్వార్థప్రయోజనాలకోసం చిచ్చుపెట్టాయని, నిజంగా వీళ్లకు చిత్తశుద్ధి ఉంటే కాపు అభ్యర్థిని సీఎంగా ప్రకటించాలన్నారు. టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్ పార్టీలు కాపులకు, బీసీలకు మధ్య దూరాన్ని పెంచి శాశ్వత వైరాన్ని సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. కాపుశక్తి నాయకులు తంబాబత్తుల కాశీ విశ్వనాథం, శ్రీరంగం శ్రీను, మారిశెట్టి రాంబాబు, ముల్లంగి శ్రీను, తాళ్లూరి హరీష్, నెక్కింటి రాజశేఖర్, నారాయణ, నాని, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలపై ఏబీవీపీ ధర్నా

రాజమహేంద్రవరం అర్బన్: హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట విద్యార్థులు ధర్నా నిర్వహించారు. విద్యార్థులు ప్రధానగేటు ఎదుట బైఠాయించి నిరసన తెలియజేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలోకి వెళ్లి అక్కడ బైఠాయించి నినాదాలు చేశారు. సబ్‌కలెక్టర్ వెంటనే బయటకు రావాలని డిమాండ్ చేశారు. ఈ సమయంలో త్రీటౌన్ పోలీసులు రంగప్రవేశం చేసి కొందరు విద్యార్థులను వినతిపత్రం అందజేయడానికి అనుమతించారు. విద్యార్థులను బయటకు తరలించారు. కాగా, విద్యార్థులు సబ్‌కలెక్టర్ కార్యాలయం పైఅంతస్తులోకి వెళ్లి బైఠాయించడం చర్చనీయాంశంగా మారింది.



సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏబీవీపీ ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

స్టూడెంట్స్ ఎస్సీఆర్‌పీ వింగ్ రెండో ఉపాధ్యక్షుడిగా రాజు

రాజమహేంద్రవరం అర్బన్: స్టూడెంట్స్ ఎస్సీఆర్‌పీ వింగ్-2 ఉపాధ్యక్షుడిగా కుంజా బి.రాజును నియమించారు. ఈ సందర్భంగా సోమవారం ఎస్సీఆర్‌పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ నవీన్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు ముల్లా మాధవ్, సిటీ అధ్యక్షుడు బొత్సా రమణ, స్టూడెంట్స్ వింగ్ అధ్యక్షుడు మోర్త అమర్ నియామక పత్రాన్ని అందజేశారు. తలారి నవీన్‌కుమార్, వంశీ, కల్యాణ్, శేఖర్, పిల్లి శ్రీరామ్ పాల్గొన్నారు.



రోడ్డుపై అధికారులకు ఆదేశాలిస్తున్న కమిషనర్

తాగునీరు, పారిశుధ్య సదుపాయల్లో అశ్రద్ధ వద్దు: కమిషనర్

రాజమహేంద్రవరం సిటీ: తాగునీరు, పారిశుధ్యం సదుపాయాల్లో అశ్రద్ధ వహించవద్దని, బాధ్యతగా పనిచేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ విజయరామరాజు ఆదేశించారు. సోమవారం ఉదయం ఆయన స్థానిక ముగ్గుపేట ప్రాంతంలో కార్పొరేషన్ అధికారులతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా రోడ్డు మీదే ఆ డివిజన్ పరిధిలోని పారిశుధ్యం, తాగునీటి సమస్యపై సమీక్షించారు. పారిశుధ్య నిర్వహణలో, తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం వహించొద్దని చెత్తను సకాలంలో తొలగించాలని, మురుగునీటి పారుదలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. డివిజన్‌లవారీగా ఉన్న ప్రత్యేక అధికారులు ఆయా డివిజన్‌లోని సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. హెల్త్ ఆఫీసర్‌లు డాక్టర్ ఇందిర, డాక్టర్ మూర్తి, ఈఈ సత్యకుమారి, డీఈ వీరభద్రరావు, మేనేజర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జంతర్‌మంతర్ ధర్నాకు ఎంఆర్‌పీఎస్ నాయకులు

రాజమహేంద్రవరం అర్బన్: ఎస్సీ వర్గీకరణ సాధన కోసం 1, 2, 3, 4 తేదీల్లో ఢిల్లీలోని జంతర్‌మంతర్‌వద్ద జరిగే ధర్నాకు పలువురు ఎంఆర్‌పీఎస్ నాయకులు, కార్యకర్తలు బయలుదేరివెళ్లినట్టు ఏపీ ఎంఆర్‌పీఎస్ ప్రధాన కార్యదర్శి తుత్తరపూడి రమణ మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి దొండపాటి కృష్టాఫర్ మాదిగ తెలిపారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీ

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం 21వ డివిజన్ పరిధిలో సోమవారం ఎంఆర్ వ్యాక్సిన్ అవగాహన ర్యాలీని నిర్వహించారు. దీనికి ఆ డివిజన్ కార్పొరేటర్ కొమ్మా శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ రమేష్‌బాబు, సిబ్బందితో కలిసి డివిజన్ పరిధిలోని వీధుల వెంబడి ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఎంఆర్ వ్యాక్సిన్ ఆవశ్యకతను వివరించారు. ప్రతిఒక్కరూ వారి 9నెలల పిల్లల నుంచి 15ఏళ్ల మధ్య వయస్సు పిల్లలందరికీ మీజిల్స్-రూబెల్లా వ్యాక్సిన్‌ను వేయించాలని చెప్పారు. డివిజన్ పరిధిలో అవగాహన సదస్సు నిర్వహించి తల్లిదండ్రులకు ఎంఆర్ వ్యాక్సిన్ గురించి వివరించారు.



ఎంఆర్ వ్యాక్సిన్ అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

'పాటల ద్వారా సామాజిక చైతన్యం'



సన్మాన పత్రం అందజేస్తున్న దృశ్యం

దేవీచౌక్: పాటల ప్రస్థానంలో సామాజిక చైతన్యానికి అంకితం అవుతానని గాయకుడు, నీటిపారుదలశాఖ అధికారి జీవీ రమణ అన్నారు. పదవీ విరమణ చేసిన ఆయనను శుభోదయం ఇన్‌ఫ్రా, ఆరోధృతి, ఆర్ట్రీవ్ సంస్థలు సోమవారం ఆయన కార్యాలయంలో సన్మానించాయి. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ కడప నుంచి వచ్చిన తాను తొలిసారిగా పోలవరం ప్రాజెక్టు ప్రాంతంలో సంగీత విభావరి నిర్వహించానన్నారు. వృతిపరంగా, ప్రవృత్తిపరంగా తనకు ఎంతో ఆనందం ఇచ్చిందని తెలిపారు. సినిమా పాటలు, సామాజిక చైతన్యం కలిగించేవిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.శ్రీలక్ష్మీ ప్రసాద్, కార్పొరేటర్ కోసూరి చండీప్రియ, ఘంటసాల శ్యామలకుమారి, కోరుకొండ గోపిచంద్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి రూబెల్లా వ్యాక్సినేషన్ ప్రారంభం

రాజమహేంద్రవరం సిటీ: మీజిల్స్-రూబెల్లా వ్యాక్సినేషన్ మంగళవారం నుంచి నగరంలో ప్రారంభిస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ విజయరామరాజు తెలిపారు. నారాయణపురంలోని నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలలో ఈకార్యక్రమాన్ని ప్రారంభమౌవుతుందని, దీనికి ముఖ్యఅతిథులుగా మేయర్ పంతం రజనీ శేషసాయి, ఎంపీ మాగంటి మురళీమోహన్, ఎమ్మెల్సీలు ఆదిరెడ్డి అప్పారావు, సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, డాక్టర్ ఆకుల సత్యనారాయణ, గుడా ఛైర్మన్ గన్నికృష్ణ హాజరవుతారన్నారు. మొదటిరోజు టీకాలు 1, 2, 3, 4, 9, 10, 11, 12, 13, 14, 15, 16, 17, 18, 19, 20, 27, 40, 41, 42, 43, 44, 45, 46, 47, 48, 49, 50 డివిజన్లలో వేస్తారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

'వివిధ పదవుల్లో సేవలు అభినందనీయం'

రాజమహేంద్రవరం అర్బన్: ప్రభుత్వాస్పత్రిలో 2016లో హెల్త్ ఇన్‌స్పెక్టర్‌గా విధుల్లో చేరి వివిధ పదవుల్లో సేవలందించడం అభినందనీయమని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ జె.పద్మశ్రీ అన్నారు. ప్రభుత్వాసుపత్రిలో ఆపరేషన్ థియేటర్ అసిస్టెంటుగా పనిచేస్తున్న సీహెచ్ కాళీరావు సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో జరిగిన ప్రత్యేక అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. కాళీరావు దంపతులను ఆర్ఎంఓతోపాటు ఆసుపత్రి సిబ్బంది, మిత్రులు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆసుపత్రి ఏఓ రమేష్, బళ్లా శ్రీనివాస్, చల్లా సత్యనారాయణ, జొన్నాడ దుర్గారావు, పడాల వీరబాబు, యేసుబాబు పాల్గొన్నారు.



కాళీరావును సత్కరిస్తున్న దృశ్యం

హైవే అధికారుల ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

రాజానగరం: స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైవే అధికారులు సోమవారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. దీనిలో భాగంగా రాజమహేంద్రవరం మోరంపూడి జంక్షన్ మొదలుకుని రాజానగరం సమీపంలోని జీఎస్ఎల్ జనరల్ ఆస్పత్రి వరకు ఉన్న జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న వ్యాపారులు, చిల్లర దుకాణదారులు, వాహనదారులకు స్వచ్ఛభారత్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హైవే ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటేశ్వరరావు, అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఈనెల 16న ప్రారంభించిన స్వచ్ఛ్‌భారత్ కార్యక్రమం 16రోజులపాటు నిర్విరామంగా సాగిందన్నారు. జాతీయ రహదారిని పరిశుభ్రంగా ఉంచడంలో వ్యాపారులు, ప్రయాణికులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. హైవే సిబ్బంది, చిరువ్యాపారులు పాల్గొన్నారు.



జాతీయ రహదారిపై జీఎస్ఎల్ మెడికల్ కళాశాల సమీపంలో అవగాహన కల్పిస్తున్న హైవే అధికారులు



ప్రకాష్‌నగర్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో సీఐ సుబ్రహ్మణ్యేశ్వరరావు

ప్రకాష్‌నగర్ పోలీసుల ఆధ్వర్యంలో వనం-మనం

రాజమహేంద్రవరం సిటీ: ప్రకాష్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సీఐ సుబ్రహ్మణ్యేశ్వరరావు ఆధ్వర్యంలో వనం-మనం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణను ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని మొక్కలునాటి వృక్షాలుగా పెంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

13న విశాఖలో రాష్ట్ర బాడీబిల్డింగ్ చాంపియన్‌షిప్

రాజమహేంద్రవరం అర్బన్: ఆంధ్రప్రదేశ్ ఫిట్‌నెస్ బాడీబిల్డర్స్ అసోసియేషన్ తరపున విశాఖపట్నం స్కేటింగ్ క్లబ్‌లో ఈనెల 13న రాష్ట్ర బాడీ బిల్డింగ్ చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్టు అసోసియేషన్ అధ్యక్షుడు అడ్డూరి వీరభద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు. శరీర తూకాన్ని బట్టి పోటీలను 8 తరగతులుగా విభజించి నిర్వహిస్తున్నారన్నారు. 50ఏళ్లు పైబడిన వారికి మాస్టర్స్ క్లాస్ కూడా నిర్వహిస్తామని తెలిపారు. మెడికల్ ఫిట్‌నెస్ క్లాస్ కూడా ఉంటుందన్నారు. ఈ పోటీల్లో విజేతలైన 8మందిలో మంచి ప్రదర్శన చేసిన ఒకరిని చాంపియన్ ఆఫ్ చాంపియన్‌గా ఎంపిక చేసి ఒక తులం బంగారు ఉంగరం బహుమతిగా ఇస్తారని తెలిపారు.

ఎంఆర్ వ్యాక్సినేషన్ కు విస్తృత ఏర్పాట్లు

సిబ్బందితో సమీక్షించిన ఇన్‌చార్జి సబ్ కలెక్టర్



మాట్లాడుతున్న ఇన్‌చార్జి సబ్‌కలెక్టర్ విజయరామరాజు, పాల్గొన్న వైద్యాధికారులు

రాజమహేంద్రవరం అర్బన్: పిల్లలందరికీ ఎంఆర్ (మీజిల్స్, రుబెల్లా) వ్యాక్సిన్లు వేయడానికి మెడికల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు పూర్తిబాధ్యతలు తీసుకోవాలని, దీనిపై ప్రత్యేక దృష్టిసారించాలని రాజమహేంద్రవరం ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ వి.విజయ్‌రామరాజు కోరారు. స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలోని సమావేశమందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు 1 నుంచి ఈ ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వెల్లడించారు. దీనికోసం నగరంలో 289 టీమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. ఒక్కొక్క టీమ్‌లో నలుగురు సభ్యులు ఉంటారని, వీరిలో ఒక ఏఎన్‌ఎం, ముగ్గురు సహాయకులు ఉంటారని తెలిపారు. వీరితోపాటు ఆ సంస్థ ప్రతినిధులు ఇద్దరు లేక ముగ్గురు సహాయంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం పక్కాగా సాగేందుకు కొంతమంది సూపర్‌వైజర్లను నియమించామని, ఒక్కొక్క సూపర్‌వైజర్ మూడు సెంటర్లను పర్యవేక్షించాలని, ఆయా సెంటర్లలో ఎంతమంది పిల్లలకు వ్యాక్సిన్ వేయిస్తున్నారనేది ముందుగా గుర్తించాలని సూచించారు. సూపర్‌వైజర్లు ముందుగానే తమకు కేటాయించిన సెంటర్లకు వెళ్లి ఏర్పాట్లు చూసుకోవాల్సి ఉందన్నారు. నగరంలో 339 విద్యా సంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో 9 నెలల నుంచి 15ఏళ్లలోపు పిల్లలందరికీ మీజిల్, రుబెల్లా వ్యాక్సిన్లు వేయించాలన్నారు. వ్యాక్సినేషన్ కార్యక్రమానికి సూపర్‌వైజర్లు, టీమ్ మెంబర్లు అన్నీ సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రజలు కూడా దీనికి సహకరించాలని కోరారు. సిటీలో చేపట్టే ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం విజయవంతం చేయడానికి డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ కోమల, ఎంహెచ్‌వో డాక్టర్ ఇందిర, డిప్యూటీ ఎంహెచ్‌వో డాక్టర్ మూర్తి కోఆర్డినేటర్లుగా వ్యవహరిస్తారని తెలిపారు. సెంటర్ల వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేసేందుకు కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేశామని, ఆయా సెంటర్ల నుంచి ప్రతి గంటకు వివరాలను కంట్రోల్ రూమ్‌కు తెలియజేయాల్సి ఉంటుందని అన్నారు. దూరప్రాంతాల నుంచి వచ్చే టీమ్ మెంబర్లకు ముందుగానే ఆయా సెంటర్ల వివరాలు తెలియజేయాలని సూచించారు. ఆయా సెంటర్లలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన వారిని ఆదర్శంగా తీసుకోవాలి



ఉద్యోగ విరమణ పొందిన పద్మనాభాన్ని సత్కరిస్తున్న ఎస్పీ, ఏఎస్పీ

రాజమహేంద్రవరం సిటీ: డిపార్టుమెంట్‌లో సమర్థవంతంగా సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన వారిని ఆదర్శంగా తీసుకుని సహోద్యోగులంతా బాధ్యతగా పనిచేయాలని అర్బన్ జిల్లా ఎస్పీ రాజకుమారి అన్నారు. సోమవారం అర్బన్ జిల్లా పోలీస్‌శాఖలో డీసీఆర్‌బీలో కానిస్టేబుల్‌గా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన వెంకట సూర్య అనంత పద్మనాభాన్ని తన కార్యాలయంలో ఎస్పీ సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ రాజకుమారి, ఏఎస్పీ రజనీకాంతరెడ్డి కానిస్టేబుల్ పద్మనాభం సేవలను కొనియాడారు. డీఎస్పీ సత్యానందం పాల్గొన్నారు.

• మినీ ఇంటర్వ్యూ



నైట్ పెట్రోలింగ్ ద్వారా నేరాలకు అడ్డుకట్ట

వి.శంకర్, ఏఎస్ఐ, త్రీ టౌన్

ప్రశ్న: రాత్రి గస్తీ ఏ విధంగా నిర్వహిస్తున్నారు?

ఎస్పీ రాజకుమారి ఆదేశాల మేరకు డీఎస్పీ పర్యవేక్షణలో సీఐ ఆధ్వర్యంలో రాత్రివేళల్లో త్రీటౌన్ పరిధిలో గస్తీని పెంచాం. ఎక్కువగా చైన్ స్నాచింగ్‌లు, దొంగతనాలు, మద్యం మత్తులో కొట్లాటలు జరిగే ప్రాంతాల్లో నిఘా పెట్టి గస్తీ తిరుగుతున్నాం. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఒక ఏఎస్సై, ఒక కానిస్టేబుల్ కలసి పెట్రోలింగ్ నిర్వహిస్తారు.

ప్రశ్న: ఎక్కువగా చైన్ స్నాచింగ్ జరిగే ప్రదేశాలు ఏవి ?

త్రీ టౌన్ పరిధిలో శ్రీరామ్‌నగర్, లలితానగర్‌లో జరుగుతున్నాయి. వాటి నియంత్రణకు చర్యలు చేపడుతున్నాం.

ప్రశ్న: మద్యం దుకాణాలు రాత్రి ఏ సమయంలో మూయించివేస్తున్నారు ?

త్రీ టౌన్ పరిధిలో గోకవరం బస్టాండ్, కంబాల చెరువు, కోరుకొండ రోడ్డు, క్వారీ సెంటర్, లాలాచెరువు రోడ్, పేపర్‌మిల్లు రోడ్డు, సీతంపేట, ఆర్యాపురం రోడ్డులలో ఉన్న మద్యం దుకాణాలను రాత్రి 10 గంటలకు మూయించివేస్తున్నాం. సీఐ, ఎస్సైల పర్యవేక్షణలో ఆయా ప్రాంతాల్లో పని చేస్తున్నాం.

ప్రశ్న: త్రీ టౌన్ పరిధిలో ఏఏ ప్రాంతాలను మీరు పర్యవేక్షిస్తారు ?

త్రీ టౌన్ పరిధిలో లలితానగర్, శ్రీరామ్‌నగర్, కంబాలచెరువు, చిరంజీవి బస్టాండ్ తదితర ప్రాంతాలను పర్యవేక్షిస్తాను.

• రాజమహేంద్రవరం సిటీ

• సినిమా గైడ్

అశోక	బాహుబలి-2
స్వామి	దండుపాళ్యం-2
గీతా అప్సర	వాసుకి
కుమారి	ఫిదా
నాగదేవి	శమంతకమణి
శ్రీ శివజ్యోతి	మాయామాల్
రంభ	గౌతమ్‌నంద
ఊర్వశి	నిన్నుకోరి
మేనక	ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్-8
అనూశ్రీ(సాయికృష్ణ)	గౌతమ్‌నంద
సూర్యప్యాలెస్	గౌతమ్‌నంద
సూర్యమినీ	ముబారకన్
శ్యామల	ఫిదా
రాజా	గౌతమ్‌నంద

వ్యక్తిని కిడ్నాప్ చేసి చితకబాది వదిలేశారు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం శేషయ్యమెట్టకు చెందిన పి.రమణను నలుగురు గుర్తుతెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసి నాలుగురోజులు చిత్రహింసలు పెట్టి వదిలేశారని త్రీటౌన్‌పోలీసులు తెలిపారు. అతడు ఇటీవల తన వదిన కుమార్తెను మందలించాడు. కాగా, రెండురోజుల తర్వాత గుర్తు తెలియని వ్యక్తులు రమణను కిడ్నాప్ చేసి సూర్యాహోటల్ పక్కనే ఉన్న పాడుపడిన భవనంలో నిర్బంధించి, నాలుగురోజులపాటు దాడిచేసి అటుపై వదిలేశారని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇది తన వదిన కుమార్తె చేయించి ఉంటుందనే అనుమానాన్ని ఫిర్యాదులో అతడు వ్యక్తం చేశాడు.

ప్రేమ విఫలమై యువకుడి ఆత్మహత్యాయత్నం

రాజమహేంద్రవరం సిటీ: ఒక యువతి తన ప్రేమను నిరాకరించిందని మనస్తాపం చెందిన ఒక యువకుడు ఫినాయిల్ తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. టూటౌన్ పోలీసుల కథనం ప్రకారం.. స్థానిక టూటౌన్‌పరిధిలో ఉండే యువకుడు కె.హరినాథ్‌రెడ్డి మోరంపూడి సెంటర్ సమీపంలోని ఒక కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్నాడు. కొంతకాలంగా అతడు ఒక యువతిని ప్రేమిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి ఒక ఫంక్షన్‌లో ఆమెను కలిసి ప్రపోజ్ చేశాడు. దానికి ఆ యువతి నిరాకరించడంతో మనస్తాపం చెంది మద్యంమత్తులో ఫినాయిల్ తాగేశాడు. దీంతో అతడిని స్థానికులు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

తండ్రి మందలించాడని.. చెదల మందు తాగిన కుమార్తె

రాజమహేంద్రవరం సిటీ: బాగా చదువుకోవడంలేదని తండ్రి తన కుమార్తెను మందలిస్తే మనస్తాపం చెందిన ఆ యువతి చెదల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. రాజమహేంద్రవరం రూరల్ మండలంలోని ఒక గ్రామానికి చెందిన ఓ యువతి ఇంటర్ చదువుతోంది. బాగా చదవడంలేదని తండ్రి మందలించాడు. దీంతో ఆమె చెదలమందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించింది. వెంటనే ఆ యువతిని కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

యువకుడిపై దాడి

రాజమహేంద్రవరం సిటీ: ఒక యువతిని ప్రేమిస్తున్న యువకుడిపై అదే యువతిని ఇష్టపడుతున్న మరో యువకుడు దాడి చేసి గాయపర్చాడు. ఈ సంఘటన రాజమహేంద్రవరం వన్‌టౌన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. అన్నపూర్ణంపేటకు చెందిన యువకుడు వీరసాయిరామ్ స్థానిక దానవాయిపేటలో ఒక వ్యాపార సంస్థలో సేల్స్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. కొంతకాలంగా సాయిరామ్ ఒక యువతిని ప్రేమిస్తున్నాడు. అదే యువతిని ఇష్టపడుతున్న నార్నీ అనే యువకుడు అతడి స్నేహితులతో కలిసి ఆ యువతి వెంటపడొద్దంటూ సాయిరామ్‌పై దాడి చేసి గాయపర్చారు. స్థానికులు అతడిని చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'ఆదిత్య'లో సంస్కృత భాషా దినోత్సవం

దేవీచౌక్(రాజమహేంద్రవరం): సంస్కృత భాషా దినోత్సవం సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాల, ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలల సంయుక్త నిర్వహణలో గురువారం సంస్కృతంలో వివిధ పోటీలు నిర్వహిస్తున్నామని ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్‌పీ గంగిరెడ్డి తెలిపారు. సంస్కృత సాహిత్య వ్యాసస్య సేవ అనే అంశంపై దేవనాగరిలిపిలో వ్యాసరచన, మూడు గంటలకు భగవద్గీత 11, 12 అధ్యాయాల నుంచి ఏవైనా ఐదు శ్లోకాల పఠనం, 3.30 గంటలకు రామాయణంపై జీకే టెస్ట్ నిర్వహిస్తున్నామన్నారు.

ఎంఆర్‌పీఎస్ దీక్షల్లో మాదిగ మహిళా సమాఖ్య

రాజమహేంద్రవరం అర్బన్: రాజమహేంద్రవరం నగర ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహారదీక్షల్లో భాగంగా 11వ రోజైన సోమవారం మాదిగ మహిళా సమాఖ్య పాల్గొంది. జిల్లా ఇన్‌ఛార్జి యల్లబిల్లి ఝాన్సీమాదిగ నాయకత్వంలో బొగ్గుల దిబ్బ, సంతోష్‌నగర్ ఏరియాల్లోని మహిళలు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఝాన్సీ మాట్లాడుతూ మాదిగలు, మాదిగ ఉపకులాలకు న్యాయం జరగాలంటే వర్గీకరణ తప్పనిసరన్నారు. నగర ఇన్‌ఛార్జి కొత్తపల్లి రఘు మాదిగ, నగర అధ్యక్షుడు తోలేటి రాంప్రసాద్ మాదిగ, స్టేట్ ఎంఎల్‌ఎఫ్ కొత్తపల్లి ప్రసాద్ మాదిగ, అధికార ప్రతినిధి ఎలకా వెంకటరమణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

రైతు బజార్లలో కూరగాయల ధరలు

31-7-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	14-00
టమాట	42-00
వంకాయలు (నలుపు, గులాబి)	28-00
తెల్ల వంకాయలు	32-00
దొమ్మేరు వంకాయలు	38-00
పచ్చిమిర్చి	30-00
బెండకాయలు	24-00
కాకరకాయలు	28-00
బీరకాయలు	24-00
క్యాబేజీ	16-00
క్యారెట్	22-00
దొండకాయలు	16-00
బంగాళాదుంపలు	12-00
గోరుచిక్కుడు	30-00
దోసకాయలు	18-00
ఆనబకాయ	14-00
పొట్లకాయి	12-00
అరటికాయలు	6-00
చిక్కుళ్లు	40-00
చేమదుంపలు	28-00
పునాస మామిడి	-
చిలకడదుంపలు	26-00
పెండలం	24-00
కంద	22-00
ములక్కాడ	6-00
బీట్‌రూట్	26-00
కీర దోస	24-00
బీన్స్ కాయలు	64-00
బీన్స్ గింజలు	44-00
బొబ్బర్లు	30-00
అల్లం	50-00
మామిడికాయ	6-00
క్యాప్సికమ్	46-00
కొత్తిమీర కట్ట	12-00
ఆకుకూరలు (3 కట్టలు)	10-00

-రాజమహేంద్రవరం అర్బన్

ఆంధ్రజ్యోతి
రాజమహేంద్రవరం రూరల్
13
మంగళవారం 1/8/ 2017
రాజమహేంద్రవరం రూరల్ ❙ ధవళేశ్వరం ❙ కడియం

పాలచర్ల ఉన్నత పాఠశాల నుంచి ఏడుగురు ఉపాధ్యాయుల బదిలీ

దివాన్‌చెరువు: పాలచర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఏడుగురు ఉపాధ్యాయులు జిల్లాలోని వేర్వేరు ప్రాంతాలకు బదిలీ అయ్యారని ప్రధానోపాధ్యాయుడు పి.ఆదినారాయణ సోమవారం తెలిపారు. పాఠశాలలోని 11మంది ఉపాధ్యాయులకు గాను ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన బదిలీల్లో ఏడుగురు బదిలీ అయ్యారన్నారు. డీఈవో ఉత్తర్వులు మేరకు వీరు త్వరలో వారికి కేటాయించిన పాఠశాలల్లో విధుల్లో చేరతారని చెప్పారు. అలాగే రేషన్‌లైజేషన్ కారణంగా తమ పాఠశాలలో నాలుగు ఉపాధ్యాయ పోస్టులు తగ్గాయని చెప్పారు.

నత్తనడకన సా...గుతున్న మేజర్ డ్రైన్

శాఖల లోపంతో ప్రజలకు శాపం ● రోజుల తరబడి పేరుకుపోయి కుళ్లిపోతున్న వ్యర్థాలు ● దుర్గంధం, దోమలతో ప్రజల పాట్లు

దేవీచౌక్ (రాజమహేంద్రవరం): అధికారుల సమన్వయలోపం పనులకు శాపంగా పరిణమించింది. నగరంలోని అభివృద్ధి పనులు కోట్లాది రూపాయలు ఖర్చు చేసి చేస్తున్నందుకు ఆనందించాలో, ఇబ్బందులు పడుతున్నందుకు బాధపడాలో తెలియని పరిస్థితుల్లో నగరంలోని కొన్ని ప్రాంతాల ప్రజలు ఉన్నారు. రెండు మూడు శాఖలతో కూడుకున్న పనయితే సా...గుతూనే ఉంటోంది. అలాంటిదే 16వ డివిజన్‌లో నిర్మిస్తున్న మేజర్ డ్రైన్. నగరంలో దాదాపు 80 శాతం మురుగునీరు ఆవ డ్రైన్‌కి వెళుతుంది. ఆర్యాపురం ఎన్ఆర్‌సీపీ నుంచి పంపింగ్ చేసేది కూడా ఈ డ్రెయిన్ గుండానే నగరపాలక సంస్థ నిర్వహణలో ఉన్న 30 ఎంఎల్‌డీ మురుగనీటి శుద్ధి కేంద్రం (ఎస్‌టీపీ)కు చేరుతుంది. అయితే నగర మురుగునీటి పారుదల వ్యవస్థలో అత్యంత ప్రాధాన్యం గల ఈ మేజర్ డ్రైన్ అస్తవ్యస్తంగా ఉండడంతో తరచూ ఇబ్బందులు తలెత్తేవి. దీనిని నివారించడానికి సీసీ డ్రైన్ నిర్మించాలని నిర్ణయించారు. ఇది రోజుల తరబడి ఆలస్యం అవుతుండడంతో వ్యర్థాలు పేరుకుపోయి డ్రైన్ మురికి కూపంలా దర్శనమిస్తోంది.

● నత్తనడకన డ్రైన్ పనులు

పుష్కరాలకు నగరపాలక సంస్థ ఈ డ్రెయిన్ పనులను పబ్లిక్ హెల్త్ శాఖకు అప్పగించారు. ఆ మేరకు వెయ్యి మీటర్ల నిడివి, 7 మీటర్ల వెడల్పు డ్రైన్ కు రూ. 6కోట్ల 83లక్షలతో డిజైన్, అనుమతులు, టెండర్ ప్రక్రియ పూర్తయి మార్చిలో కాంట్రాక్ట్ ఎగ్రిమెంట్ అయింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో పనులు ప్రారంభించారు. అయితే ఈ పనులు ఎగ్రిమెంట్ ప్రకారం మూడు నెలలో పూర్తి కావలసి ఉంది.

● నేటికి పూర్తయింది 55 శాతమే

పనులు ప్రారంభించి 4నెలలు గడచినా నేటికీ సగం పని మాత్రమే పూర్తయింది. ప్రైవేట్ స్థలం దారులు న్యాయస్థానాలను ఆశ్రయించడం ఒక కారణమైతే శాఖల అలసత్వం ప్రధాన కారణంగా ఉందని స్థానికులు అంటున్నారు. కరెంటు పోల్స్ మార్పిడికి నెల రోజులు పట్టిందని, ఇప్పుడు హెచ్‌టీ లైన్ కూడా మార్పు చేయవలసి ఉందని, పనులు ప్రారంభమైన తర్వాత రెండు బ్రిడ్జిలు వేయమని అదనంగా చెప్పారని అధికారులు అంటున్నారు. అందువల్ల పనులు ఆలస్యం అయ్యాయని, కాంట్రాక్టరుకు నవంబర్ వరకూ అదనపు సమయం మంజూరు చేసినట్టు చెబుతున్నారు.

● మురుగు వ్యర్థాలతో నరక యాతన

కారణాలేమయినప్పటికీ డ్రైన్ నిర్మాణ పనులు ఆలస్యమవుతుండడంతో దానిని ఆనుకుని నివాసం ఉంటున్న ప్రజలు నరక యాతన అనుభవిస్తున్నారు. షెల్టాన్ హోటల్ వెనుక ప్రాంతాలు, అయ్యప్పనగర్, శాంతిపురం, వీరభద్రనగర్ తదితర ప్రాంత వాసులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. డ్రైన్ నిర్మాణంలో భాగంగా ప్రత్యామ్నాయంగా చిన్న కాలువలా తవ్వి మురుగునీరుకు దారి కల్పించారు. అయితే ప్రస్తుతం ఉన్న మేజర్ డ్రెయిన్ దాదాపు 8మీటర్ల వెడల్పు ఉంటే, ప్రత్యామ్నాయ డ్రైన్ రెండు మీటర్లు ఉంటుంది. దీనితో ఆవ డ్రైన్ చెత్త, వ్యర్థాలు విపరీతంగా పేరుకుపోతున్నాయి. శుభ్రమైన నీళ్ళు నిల్వ ఉంటే దోమలకు ఆవాసాలని, ప్రమాదకరమని అధికారులు పదే పదే చెబుతారు. మరి మురుగు నీరు రోజులకు తరబడి ఉండిపోతుంది. దీంతో విపరీతమైన దుర్గంధంతో పాటు దోమలు తీవ్రంగా విజృంభిస్తున్నాయి. ఒకవైపు ప్రభుత్వం దోమలపై దండయాత్ర సాగిస్తుంటే, మరో వైపు వాటికి అవాసాలను ఏర్పాటు చేస్తున్నారు. వ్యాధుల బారిన పడే ప్రమాదం పొంచి ఉండటంతో స్థానికులు భయపడుతున్నారు. అసలు ఆ డ్రైన్ వైపుగా వెళ్ళలేనంత దుర్గంధం వ్యాపిస్తుంది. నిర్మాణానికి వేసిన ఇనుప ఊచలు కూడా నాచుపట్టి, చెత్తతో నిండిపోయాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇలా ఉన్నప్పటికీ వ్యర్థాలు తొలగించి తరలించే పని చేయడం లేదని స్థానికులు వాపోతున్నారు.


నిర్మాణంలో ఉన్న డ్రైన్


నిలిచిన మురుగునీరు, వ్యర్థాలు

ఇళ్ళలో ఉండలేకపోతున్నాం

అసలే డ్రైన్ పక్కన నివాసాలు, దానికి తోడు వ్యర్థాలు రోజుల తరబడి మురుగు కాల్వలో నిలిచిపోవడంతో ఇళ్ళలో ఉండలేకపోతున్నాం. వ్యర్థాలు కుళ్ళి తీవ్రమైన దుర్వాసన వస్తుంది. ఒక్కోసారి కుక్కలు, ఎలుకలు, పందులు వంటి వాటి కళేబరాలు ఉంటున్నాయి.



వర్షాకాలం కావడంతో రోగాలు వస్తాయని భయపడుతున్నాం. కొత్త డ్రైన్ కడుతున్నారని వ్యర్థాలను మురుగునీటిలో వదిలేయడం ఎంతవరకూ మంచిపని. బయట ఒక్క క్షణం నిలబడలేని పరిస్థితి. చెత్తను తొలగించాలి.

-గొలగాని నాగమణి, స్థానికురాలు

దోమలతో ఇబ్బంది

డ్రైన్ మొదలు పెట్టనంతవరకూ మురుగునీరు పారుతూ ఉండేది. అది మొదలు పెట్టిన దగ్గర నుంచి మురుగునీరు నిలిచిపోయి దానిలో ఉన్న చెత్తా, వ్యర్థాలు కుళ్ళిపోతున్నాయి. దీంతో దోమలు, ఈగలు విపరీతంగా పెరిగిపోయాయి. రూ.100 వెచ్చించి ఇంజక్షన్‌లు చేయించుకున్నవాళ్ళు కూడా ఉన్నారు. వృత్తి రీత్యా పగలంతా ఇంటి బయటే ఉండాలి. దీంతో దోమలతో వేగలేకపోతున్నాం. ఇళ్ళల్లో ఉండలేకపోతున్నాం.



పిల్లల రోగాల బారిన పడతారని భయంగా ఉంటోంది. రోజుల తరబడి వ్యర్థాలు అలాగే ఉండి కుళ్ళిపోతున్నాయి. వాటిని కూడా తొలగించడం లేదు. దయచేసి ఎప్పటికప్పుడు వాటిని తరలించాలని కోరుతున్నాం.

-మీసాల లావణ్య, స్థానికురాలు

కడియం తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి

రాజీనామాలకు సిద్ధపడ్డ దళిత సర్పంచ్‌లు, ఎంపీటీసీలు


కడియంలో దళిత నాయకులు సమావేశం

కడియం: దళిత మహిళా జెడ్పీటీసీని కార్యాలయంలోకి రాకుండా అవమానించిన తహసీల్దార్ పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని దళిత సంఘాలు, దళిత ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. కడియపుసావరం పుష్పలత పూలవర్తక సంఘం కల్యాణ మండపంలో సోమవారం దళిత సంఘాల సమావేశం జరిగింది. మండలానికి చెందిన దళిత సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాలమహానాడు నాయకులు హాజరయిన ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రోజాకు జరిగిన అవమానంపై ధ్వజమెత్తారు. జెడ్పీటీసీ సభ్యురాలిగా, ఉన్నత విద్యావంతురాలిగా, జిల్లా సోషల్ వెల్ఫేర్ స్టాండింగ్ కమిటీ ఛైర్మెన్‌గా ప్రోటోకాల్ కలిగిన దళిత మహిళా జెడ్పీటీసీకే ప్రభుత్వ కార్యాలయంలో అవమానం జరిగితే సామాన్య దళితుల పరిస్థితి ఏంటని వారు ప్రశ్నించారు. తహసీల్దార్ తీరుపై విచారణ జరిపి జెడ్పీటీసీ రోజాకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ర్యాలీగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళి సీఐ ఎం.సురేష్‌కు జెడ్పీటీసీ రోజా తనకు జరిగిన అవమానంపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. తక్షణం కేసు నమోదు చేయాలని లేకుంటే మండలంలో దళిత సర్పంచ్‌లు, ఎంపీటీసీలు రాజీనామాలు చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పాలపర్తి రోజా, సర్పంచ్ గుర్రపు సత్యనారాయణ, ఎంపీటీసీ నేలపూడి జ్ఞానశ్రీ, మాజీ ఎంపీటీసీ పాలపర్తి ప్రకాష్‌కుమార్, టీడీపీ ఎస్సీసెల్ అధ్యక్షుడు నేలపూడి కింగ్‌మోజెస్, దళిత నాయకులు కాగిత సన్యాసిరాజు, బడుగు ప్రశాంతకుమార్, విప్పర్తి ఫణి, జంగా శ్యామ్, పరమటి పట్టాభి, చింతపర్తి రాంబాబు, పాకా మంగయ్య, ముంగమూరి చినబాబు, బొచ్చే ఏసురాజు, జంగా వినోద్, మోర్త వెంకట్రావు, ఎల్లే వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి తల్లిపాల వారోత్సవాలు

రాజానగరం: అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఈనెల 1నుంచి 7వరకు ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సీడీపీవో వై.సుశీలాకుమారి తెలిపారు. ఈసందర్భంగా సోమవారం ఆమె మాట్లాడుతూ 1 నుంచి 3 వరకు అంగన్ వాడీ కేంద్రాల్లోనూ, 4నుంచి 7వరకు సెక్టారు, ప్రాజెక్టు పరిధిలోనూ ఈ కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. దీనిలో భాగంగా గ్రామాల్లోని అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి తల్లిపాల ప్రాముఖ్యతలను తెలియజేస్తారన్నారు. అలాగే 7నుంచి జరిగే ఎమ్మార్ వ్యాక్సిన్‌పై అవగాహన కల్పిస్తారన్నారు. ఆయా గ్రామాల పరిధిలోని ప్రజాప్రతినిధులు, వైద్యఆరోగ్య సిబ్బంది, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసే దిశగా కృషి చేయాలన్నారు.

నేటి నుంచి గ్రామసభలు

కోరుకొండ: కోరుకొండ మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం నుంచి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. 1న బుచ్చింపేట, కణుపూరు, గుమ్ములూరు, నరసాపురం, 2వ తేదీన దోసకాయలపల్లి, మునగాల, గాదరాడ, నిడిగట్ల, శ్రీరంగపట్నం, 3న మధురపూడి, బొల్లేద్దుపాలెం, పశ్చిమగోనగూడెం, గాడాల, కోటికేశవరం, 4న బూరుగుపూడి, కోటి, కాపవరం, రాఘవపురం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

అంధకారంలో దివాన్‌చెరువు

దివాన్‌చెరువు: గ్రామ పంచాయతీ విద్యుత్ శాఖకు బకాయిలు చెల్లించకపోవడంతో సంబంధిత అధికారులు విద్యుత్ సరఫరా నిలపివేశారు. దీంతో దివాన్‌చెరువు, శ్రీరామ్‌పురం గ్రామాలు నాలుగు రోజులుగా అంధకారంలో చిక్కుకున్నాయి. దీనికి సంబంధించి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. దివాన్‌చెరువు గ్రామ పంచాయతీ జూన్‌కు సంబంధించి రూ.3లక్షల 28 వేలు బకాయిలను ఏపీ ట్రాన్స్‌కో చెల్లించవలసి ఉంది. అయితే ఈ బకాయిలు చెల్లించని కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. దీంతో రాజానగరం విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో వచ్చే దివాన్‌చెరువు, శ్రీరామ్‌పురం గ్రామాల్లో వీధిలైట్లు వెలగక పోవడంతో చీకటి రాజ్యమేలుతోంది. తరచు వర్షాలు కురుస్తుండటంతో చీకటి పడితే చాలు బయటకు రావాలంటేనే భయపడాల్సి వస్తోందని పలువురు వాపోతున్నారు. అయితే పంచాయతీ ప్రతినెలా క్రమం తప్పకుండా విద్యుత్ బిల్లులు చెల్లిస్తుందని జూన్‌కు సంబంధించి కొన్ని సాంకేతిక పరమైన ఇబ్బందులు తలెత్తడంతో ట్రాన్స్‌కోకు ఆ నెల బకాయిలు చెల్లింపు జాప్యం అయినట్టు సమాచారం. కానీ గ్రామంలో అంధకారం రాజ్యమేలుతుండటం, మరో పక్క దొంగలు సంచరిస్తున్నారన్న ప్రచారం నేపథ్యంలో రాత్రి అయితే చాలు ప్రజలంతా భయపడాల్సి వస్తోందని దివాన్‌చెరువు గ్రామ సామాజిక కార్యకర్త సూరారపు డేవిడ్‌రాజు తెలిపారు. అలాగే జాతీయ రహదారిపై కూడా వీధిదీపాలు వెలగకపోవడంతో ఏ సమయంలో ఏ ప్రమాదం జరుగుతోందనన్న ఆందోళన వెంటాడుతోందని చెప్పారు. గ్రామంలో వీధిలైట్లు పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. దీనిపై దివాన్‌చెరువు గ్రామ పంచాయతీ ఇన్‌చార్జి కార్యదర్శి డి.వెంకటేశ్వరరావును 'ఆంధ్రజ్యోతి' ప్రశ్నించగా గత నెలకు సంబంధించి ట్రాన్స్‌కోకు రూ.3.28 లక్షలు బకాయి చెల్లించాల్సి ఉందన్నారు. రాజానగరం విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోకి వచ్చే దివాన్‌చెరువు, శ్రీరామ్‌పురం గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేశారన్నారు. బకాయిలు చెల్లింపుకు చర్యలు చేపట్టామని ఒకటి, రెండు రోజుల్లో వీధిదీపాలు వెలుగుతాయని చెప్పారు.

ప్రజావాణిలో ఐదు దరఖాస్తులు

కడియం: స్థానిక రివెన్యూ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణికి అయిదు దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. కొత్తరేషన్ కార్డు కోసం రెండు, ఇంటి పట్టా ఇప్పించాలంటూ దామిరెడ్డిపల్లి గ్రామస్థుడు చింతపర్తి రాంబాబు, తాము స్థలాన్ని కొనుగోలు చేసుకున్నామని అయితే వారి స్థలాలను వేరొకరు ఆక్రమించుకున్నారని వాటిని తమకు ఇప్పించాలంటూ వేమగిరి గ్రామానికి చెందిన కొప్పిశెట్టి నాగలక్ష్మి, కొప్పిశెట్టి పద్మావతి వేరు వేరుగా ఫిర్యాదు చేశారని తెలిపారు. ప్రజావాణిలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

● మినీ ఇంటర్వ్యూ



3వ తేదీ లోపు పింఛన్లు అందజేయాలి

పీవీ సుబ్బారావు, సూపరింటెండెంట్, మండల పరిషత్ కార్యాలయం,

●ఎంతమందికి పింఛన్లు ఇస్తున్నారు?
రూరల్ మండల పరిధిలోని 10గ్రామాలకు సంబంధించి 10,787మందికి పింఛన్లు ఇస్తున్నాం. వారికి రూ.1.16కోట్లు అందజేస్తున్నాం.

●పింఛన్లు ఎప్పటి లోపులో అందజేయాలి?
కలెక్టర్ ఆదేశాల ప్రకారం ప్రతినెల 3లోపు పింఛనుదారులందరికీ అందజేస్తున్నాం.

●పింఛన్లు ఏవిధంగా అందజేస్తున్నారు?
ఆయా గ్రామాల కార్యదర్శుల ద్వారా లబ్ధిదారులకు పింఛన్లు అందజేస్తున్నాం. అయితే రూరల్ మండలం పరిధిలో కొన్ని గ్రామాల్లో కార్యదర్శులు లేకపోవడంతో ఇన్‌చార్జ్ కార్యదర్శుల సమక్షంలో గ్రామ వీఆర్‌వోల ద్వారా పింఛన్లు అందజేస్తున్నాం.

●మండల పరిధిలో కాపు కార్పొరేషన్ ద్వారా ఎంతమందికి రుణాలు ఇస్తున్నారు ?
ఎస్సీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా తమకు టార్గెట్లు వచ్చాయి. కాపు కార్పొరేషన్ ద్వారా ఎంతమందికి ఎన్ని యూనిట్లు ఇవ్వాలనేది ప్రస్తుతానికి తెలియదు. ప్రభుత్వం ఇచ్చే ఆదేశాల ప్రకారం బ్యాంకర్ల ద్వారా రుణాలు మంజూరు జరుగుతుంది.

● రాజమహేంద్రవరం రూరల్

శిథిలావస్థకు మహిళా శిశు వికాస కేంద్రం

మరమ్మతులకు నోచుకోని వైనం ● ప్రతిపాధనలు అమలు అసలేలేదు ● చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు

రాజమహేంద్రవరం రూరల్: మహిళలు తమ స్వయం శక్తితో ఎదిగి ఉపాధి పొందాలనే ఉద్దేశ్యంతో జిల్లాలో ఏర్పాటు చేసిన మహిళా శిశు వికాస కేంద్రం శిథిలావస్థకు చేరింది. మహిళలు వారి కాళ్ల మీద వారు నిలబడాలనే లక్ష్యంతో అప్పటి ముఖ్యమంత్రి, దివంగతనేత నందమూరి తారక రామారావు అన్ని జిల్లాల్లోను మహిళా శిశు వికాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. వాటి ద్వారా మహిళలకు పలు రకాల శిక్షణ ఇస్తూ వారికి మంచి ప్రావీణ్యులుగా తయారు చేసేవారు. శిక్షణ పొందిన మహిళలకు బ్యాంకులు, ఇతర పథకాల, సంస్థల ద్వారా ఆర్థిక సహాయం అందించి వారికి ఉపాధి కలిపించేవారు. రూరల్ మండలం బొమ్మూరులో గల దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మహిళా శిశు వికాస కేంద్రం శిథిలావస్థకు చేరింది. ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి. మర్మతుల కోసం ప్రతిపాదనలు పంపామని అధికారులు చెబుతున్నా అవి అమలు కావడం లేదు. 1980లో శిశు సంక్షేమ శాఖ నిధులతో నిర్మించిన ఈ భవనం అప్పట్లో తెలుగు బాల మహిళా ప్రగతి ప్రాంగణం పేరుతో ప్రారంభించారు. కాలక్రమేణ ఈ కేంద్రం పేరును దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మహిళా శిశు వికాస కేంద్రంగా మార్చుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్థికంగా వెనుకబడిన యువతులు, నిరాశ్రయులకు ఆశ్రయం కల్పిస్తూ టైలరింగ్, అల్లికలు, రెడీమెడ్ బౌజ్‌లు, బుక్ బైండింగ్, బ్యూటీషియన్ కోర్సులలో శిక్షణనిచ్చేవారు. దీంతో తమ కుటుంబాలను పోషించుకునే అవకాశం కలిగేది. అలాగే అంగన్‌వాడీ టీచర్ల శిక్షణ, కాపు కార్పొరేషన్ ద్వారా మహిళలకు కుట్టు మిషన్లపై శిక్షణ ఇస్తున్నారు. కొన్ని రోజులుగా కాపు కార్పొరేషన్‌ల ద్వారా మహిళలకు కుట్టు మిషన్ల శిక్షణ కార్యక్రమం కూడా నిలిచిపోయింది. శిక్షణ కోసం వచ్చిన అప్లికేషన్‌లు వందల సంఖ్యలో ఉన్నాయి. దీనిపై ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో శిక్షణ ఆగిపోయింది. ఈ ప్రాంగణంలో ప్రతిరోజు 100 నుంచి 120 మందికి వివిధ రకాల శిక్షణ పొందేవారు. ఆంధ్రప్రదేశ్ మహిళా ఆర్థిక సంస్థ ద్వారా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రాంగణం ఆవరణలో కొబ్బరి, తదితర చెట్లు వేసి ఫలసాయాన్ని సైతం వచ్చేలా చర్యలు చేపట్టారు. అలాంటి ఈ కేంద్రాల భవనాల గదుల్లో పెచ్చులూడుతూ భయం గుప్పెట్లో శిక్షణనిస్తున్నారు. గతంలో మహిళా ప్రాంగణం ఏర్పాటుకు ఎనలేని కృషి చేసిన ప్రస్తుత ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి భవన స్థితిగతులను పరిశీలించి నివేదికను రూపొందించి, ఇప్పుడు ఉన్న భవనాలను తొలగించి పక్కా భవనాలు నిర్మాణం చేసేందుకు ప్రతిపాదనలు పంపించారు. వేలాది మందికి శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించిన ఇటువంటి సంస్థల నిర్వహణకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు.


బొమ్మూరులోని శిశు వికాస కేంద్రం భవనం


శిక్షణ ఇవ్వకపోవడంతో ఖాళీగా ఉన్న కుట్టు మిషన్లు


టాయిలెట్ దుస్థితి

కంచాలు మోగిస్తూ కాపుల నిరసన


ధవళేశ్వరంలో నిరసన తెలుపుతున్న కాపులు


కడియంలో కాపుల కొవ్వొత్తుల ర్యాలీ

ధవళేశ్వరం: కాపులను బీసీల్లో చేరుస్తామని టీడీపీ ఇచ్చిన ఎన్నికల హామీని నెరవేర్చాలని ధవళేశ్వరం కాపు జేఏసీ నాయకులు ప్రభుత్వాన్ని డిమండ్ చేశారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక బాలికోన్నత పాఠశాల వద్దగల వంగవీటి మోహనరంగ విగ్రహం వద్ద కంచాలను మోగిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాపు జేఏసీ నాయకులు మాట్లాడుతూ కాపుసామాజిక వర్గానికి రిజర్వేషన్లు సాధించడం కోసం పాదయాత్ర తలపెట్టిన ముద్రగడకు కాపుజాతి మొత్తం అండగా ఉందని చెప్పారు. ప్రభుత్వం కాపుల నిరసనలను అణగదొక్కడానికి ప్రయత్నించే కొద్దీ కాపులంతా ఏకతాటిపైకి వచ్చి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో తోరాటి ప్రభాకరరావు, దొండపాటి శ్రీనివాస్, గరగ శ్రీనివాసరావు, ఒంటెద్దు స్వామి, పెన్నాడ జయప్రసాద్, శ్రీరంగం బాలరాజు, యడ్ల మహేష్, ముత్యాల పోసికుమార్, వాసంశెట్టి సురేష్, దూది సాయి, బాలీజీనాయుడు, లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

కడియంలో కొవ్వొత్తుల ర్యాలీ: అడ్డుకున్న పోలీసులు

కడియం: కాపు ఉద్యమనేత ముద్రగడకు మద్దతుగా కడియం కాపు జేఏసీ నాయకులు సోమవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ చేశారు. స్థానిక పంచాయతీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరగా పోలీసులు పంచాయతీ కార్యాలయం ప్రధాన గేట్లను మూసి వేసి కాపు నేతలను కార్యాలయం ఆవరణలోనే నిర్బంధించారు. దీంతో కాపు జేఏసీ నేతలు, పోలీసుల మధ్య స్వల్ప వాగ్వివాదం చోటు చేసుకుంది. ఈ కార్యక్రమంలో రావిపాటి రామచంద్రరావు, పాటంశెట్టిరవి, ఆదిమూలం సాయిబాబా, చిక్కాల ఉమామహేశ్వరరావు, దొడ్డా శ్రీను, కోటిపల్లి వేంకటేశ్వరరావు, అడపా సుబ్రహ్మణ్మం, కల్యాణ సూరిబాబు, చిక్కాల మందపల్లి త్రిమూర్తులు, తాడాల చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

'ఆదిత్య'లో పరిశ్రమల ఏర్పాటుపై సదస్సు

జగ్గంపేట/గండేపల్లి: గండేపల్లి మండలం సూరం పాలెంలోని ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్‌లో నూతన పరిశ్రమ స్థాపనకు తీసుకోవాల్సిన ప్రాథమిక అంశాలపై అంబేద్కర్ యూనివర్శిటీకి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ రంగనాథ్ వివరించినట్టు డైరెక్టర్ డాక్టర్ ఎన్.సుగుణారెడ్డి తెలిపారు. పరిశ్రమలు నెలకొల్పుటకు పరిగణించాల్సిన ప్రాథమిక అంశాలు, అనువైన ప్రదేశం, వాతావరణ పరిస్థితులు, యంత్ర సామగ్రి, కార్మికులు తదితర అంశాలను రంగనాథ్ వివరించారు. యంత్ర సామర్థ్యం దృష్టిలో ఉం చుకుని పని నిర్ణయించుట, మెషీన్, వర్కర్ నిష్పత్తిలో త్వరితగతిన పని జరిగేలా పనివిభజన చేయడం వంటి అంశాలపై ఆయన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్లోబల్ బిజినెస్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.విశాలాక్షి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

వీఎస్ మహాల్	ఫిదా
శ్రీవిజయాటాకీస్	ఫిదా
శ్రీవెంకటసూర్య	గౌతమ్‌నంద
మురళీకృష్ణ	గౌతమ్‌నంద

ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన సదస్సు


స్కూల్ బ్యాగ్‌లను పంపిణీ చేస్తున్న దృశ్యం

ధవళేశ్వరం: పిల్లలకు తట్టు, రుబెల్లా వంటివి సోకకుండా ఉండడానికి వారికి తప్పకుండా ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు ఎర్రమొతు ధర్మరాజు సూచించారు. సోమవారం స్థానిక హిందూ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు ఎంఆర్ వ్యాక్సిన్ పై అవగాహన కల్పించారు. ప్రతి పిల్లవాడికీ తప్పని సరిగా ఈ వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. హెచ్‌X ఎం జి.సుభద్ర మాట్లాడుతూ 7వ తే దీన పాఠశాలలో ఈ వ్యాక్సిన్ వేయనున్నట్టు చెప్పారు. అనంతరం ఉర్దూ అకాడమీ సమకూర్చిన స్కూల్ బ్యాగ్‌లను, వాటర్ బాటిల్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది ఎస్‌కే భాషా, ప్రసాద్, కుమారి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

గోకవరం: మండలంలోని రంపయర్రంపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల్లో స్వచ్ఛభారత్X పక్షోత్సవాల ముగింపు సందర్భంగా సోమవారం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ముఖ్య అతిథి హెచ్‌పీసీఎల్ ప్లాంట్ మేనేజర్ బి.రాజశేఖర్ స్వచ్ఛ భారత్‌పై నిర్వహించిన వివిధ రకాల ఆటల పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాలకు చెత్త తొట్టెను కూడా బహుకరించారు. పాఠశాల ప్రహరీ నిర్మాణానికి సహకరించాలని హెచ్‌X ఎం కోలా సత్యనారాయణ, మేనేజర్ రాజశేఖర్‌కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.జగన్మోహిని, ఆర్.సూరిబాబు, సుజాత, పెదిరెడ్ల రాజు, కెఎ.శ్రీనువాస్, బి.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు బహుమతి ప్రదానం చేస్తున్న దృశ్యం

అంతర్వేది ఆలయంలో స్వాతినక్షత్ర పూజలు

అంతర్వేది: శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వాతి నక్షత్ర పూజలను సోమవారం ఘనంగా నిర్వహించారు. తొలుత అర్చకస్వాములు స్వాతి కళశలను ఆలయ కల్యాణ మండపం వద్ద ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. ప్రదక్షిణల అనంతరం అష్టోత్తర కలశాభిషేక పూజలను నిర్వహించారు. భక్తులందరూ స్వాతినక్షత్ర అష్టోత్తర కలశాభిషేకంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు అందుకున్నారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు.





సఖినేటిపల్లి స్టీమర్‌రేవులో జలదీక్ష చేసి నిరసన వ్యక్తం చేస్తున్న కాపు నాయకులు. పక్క చిత్రంలో కాపులను బీసీల్లో చేర్చాలని తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న కాపు నాయకులు

ముద్రగడ పాదయాత్రకు అనుమతివ్వాలి

అంతర్వేది: సఖినేటిపల్లి స్టీమర్‌రేవులో ముద్రగడకు మద్దతుగా పలువురు కాపు నాయకులు సోమవారం జలదీక్ష జరిపారు. కాపులను బీసీల్లో చేర్చేంత వరకు శాంతియుత పోరాటాలతో నిరసనలు తెలుపుతామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో రావి ఆంజనేయులు, నామన నాగభూషణం, మెండి శ్రీను, మేడిచర్ల శేఖర్, సుంకర దుర్గారావు, ఆచంట పరశురామ్, ఉపేంద్ర, మూర్తి, కాపు నాయకులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌లో వినతిపత్రం: కాపు ఉద్యమనేత ముద్రగడ పాదయాత్రకు అనుమతినివ్వాలని తహసీల్దార్ డీజే సుధాకర్ రాజుకు పలువురు వినతిపత్రం అందించారు. కాపులను బీసీల్లో చేర్చాలని వినతిపత్రం ఇస్తూ అనంతరం నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నామన నాగభూషణం, రావి ఆంజనేయులు తదితర కాపు నాయకులు పాల్గొన్నారు.



గ్రీవెన్స్‌సెల్‌లో తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతులు

నామనపాలెం డ్రెయిన్ మరమ్మతు చేయాలి

రాజోలు: తాటిపాకమఠంలో ఉన్న నామనపాలెం డ్రెయిన్ ముురుగుబోది మరమ్మతు చేయాలంటూ గ్రీవెన్స్‌సెల్‌లో సోమవారం తహసీల్దార్ జి.లక్ష్మీపతికి తాటిపాక రైతులు వినతిపత్రం అందజేశారు. తాటిపాక శివారు వాడ్రేవుపల్లిలో 60 ఎకరాల ఆయకట్టు భూమి ఉంది. తాటిపాకమఠం నుంచి తాటిపాకకు వచ్చు ఆర్‌అండ్‌బీ రోడ్డు వెంబడి ఉన్న మురుగుకాల్వల గుండా నామనపాలెం డ్రెయిన్ ఉంది. ఈ డ్రెయిన్ బ్రిటీష్ హయాం నుంచి ఉందని, ఇటీవల సార్వాకోతల సమయంలో ఈ మురుగుకాల్వను పూర్తిగా పూడ్చివేశారు. అందువల్ల దాళ్వా పంటనీరు కిందకు వెళ్లక నష్టపోయామని రైతులు ఆవేదన చెందారు. మరలా ఇప్పుడు సార్వా నారుమళ్లు వేయగా ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా మునిగిపోయిందని వాపోయారు. కొంతమంది రైతులు ఊడ్పుగా అవి పూర్తిగా మునిగిపోయాయన్నారు. డ్రెయిన్‌శాఖాధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వారు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికైనా నామనపాలెం డ్రెయిన్ మురుగుకాల్వ మరమ్మతు చేయాలంటూ రైతులు కోరుతున్నారు.

తీరప్రాంతంలో జోరుగా సరుగుడు నాట్లు

మలికిపురం: ఇటీవల కురుస్తున్న వర్షాలకు తీరప్రాంతంలోని పలు గ్రామాల్లో రైతులు సరుగుడు నాట్లు పనులలో నిమగ్నమయ్యారు. ఇటీవల అడపాతడపా వర్షం పడుతున్న నేపథ్యంలో పలువురు రైతులు వాటి పనుల్లో నిమగ్నమయ్యారు. కేశనపల్లి, తూర్పుపాలెం, పడమటిపాలెం తదితర తీరగ్రామాల్లో సరుగుడు పనులు ఊపందుకోవడంతో కూలీలకు కూడా గిరాకీ ఏర్పడింది.



మద్యంషాపు తొలగించాలంటూ ఫిర్యాదు

మలికిపురం: లక్కవరంలో పంచాయతీ పక్కన ఏర్పాటు చేసిన మద్యం షాపును తొలగించాలని సొసైటీ అధ్యక్షుడు ఎం.విష్ణుమూర్తిరాజు ఆధ్వర్యంలో ఎంపీడీవోకు సోమవారం ఫిర్యాదు చేశారు. అదేవిధంగా పడమటిపాలెంలో పంటబోదె సమస్య పరిష్కరించాలని యడ్ల వరలక్ష్మి, మేడిచర్లపాలెంలో ఆక్రమణలు తొలగించాలని ఫిర్యాదులందినట్టు ఎంపీడీవో పీవీఎస్ఎస్ ప్రసాద్ తెలిపారు.

అడబాల కుటుంబానికి పలువురు పరామర్శ

మలికిపురం: ఇటీవల మృతి చెందిన తూర్పుపాలెం సొసైటీ అధ్యక్షుడు అడబాల వెంకటరత్నం కుటుంబ సభ్యులను సోమవారం పలువురు పరామర్శించారు. వెంకటరత్నం సోదరుడు ఆత్మ చైర్మన్ అడబాల సాయిబాబును పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు, మాజీ ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు, యెనుముల సాయినారాయణస్వామి, చెల్లింగి సత్యనారాయణ, అడబాల యుగంధర్, బొరుసు సుబ్బారావు, మట్టా రాజబాబు, మంగెన నాని, కాకి లక్ష్మణ్ తదితరులున్నారు.

అందరి లక్ష్యం కాపు రిజర్వేషన్లే

బండారు సత్యానందరావు

కొత్తపేట: కాపు సామాజికవర్గ పోరాట లక్ష్యమంతా రిజర్వేషన్లు సాధించుకోవడం కోసమేనని, అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కట్టుబడి ఉన్నారని కొత్తపేట టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండారు సత్యానందరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన ఆ పార్టీకి చెందిన నాయకుడు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ సలాది రామకృష్ణ స్వగృహానికి విచ్చేశారు. ఈసందర్భంగా అక్కడకు విచ్చేసిన కాపునాయకుల నుద్దేశించి మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టోలో కాపులకు రిజర్వేషన్లు కల్పిస్తానని వాగ్దానం చేసిన ప్రకారం అందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఉద్యమాల పేరుతో కాపులను రెచ్చగొట్టడం సమంజసం కాదన్నారు. సలాది రామకృష్ణ మాట్లాడుతూ అక్టోబరు నాటికి కమిషన్ రిపోర్టు ఆధారంగా శాసనసభలో తీర్మానం చేయాలని, అలాకాని పక్షంలో ఐక్యకాపు జేఏసీ పేరిట ఉద్యమానికి దిగుతానని సలాది రామకృష్ణ స్పష్టం చేశారు. బండారు మాట్లాడుతూ టీడీపీపై నమ్మకం ఉంచాలన్నారు.

వెంకన్న ఆలయంలో శాసనమండలి విప్ పూజలు

ఆత్రేయపురం: వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం శాసనమండలి విప్ అంగర రామ్మోహనరావు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ కరుటూరి నరసింహారావు ఆధ్వర్యంలో అర్చకబృందం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏడు వారాల నోము పూర్తిచేసుకున్న ఎమ్మెల్సీ అంగర స్వామివారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించారు. స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలను చైర్మన్ కరుటూరి, ఈవో ముదునూరి సత్యనారాయణరాజు ఆయనకు అందజేశారు. కార్యక్రమంలో ధర్మకర్తలమండలి సభ్యులు పీటీ రాజగోపాల్, ఏపుగంటి వెంకన్న, పడాల పద్మావతి తదితరులు పాల్గొన్నారు. స్వామివారిని భారత డైనమిక్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ నంబూరి కృష్ణంరాజు దర్శించుకున్నారు. శివాలయాలు భక్తజనంతో కిటకిటలాడాయి. ప్రత్యేక పూజలు నిర్వహించారు.

డిజిటల్ లిటరసీపై అవగాహన

మలికిపురం: కేశనపల్లిలో డీఆర్‌డీఏ వెలుగు పథకంలో సోమవారం డిజిటల్ లిటరసీపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. సభలో ఏపీఎం జి.ప్రభుదాస్ మాట్లాడుతూ నెట్ సేవలపై మహిళలందరూ అవగాహన కల్పించుకుని వినియోగించుకోవాలని సూచించారు. మొబైల్ బ్యాంకింగ్ ద్వారా ఆర్థిక లావాదేవీల నిర్వహణ, మొబైల్ రీచార్జిలు తదితర అన్ని సేవలు మహిళలే స్వయంగా నిర్వహించుకోవాలన్నారు. కార్యక్రమంలో మంగాదేవి, సరిత, సుమలత, ఆర్.కేశవరావు తదితరులు పాల్గొన్నారు.



కేశనపల్లి సమావేశంలో పాల్గొన్న ప్రజలు

విధి నిర్వహణలో చేసిన సేవలే గుర్తింపునిస్తాయి

పి.గన్నవరం రూరల్: ఉద్యోగి విధి నిర్వహణలో చేసిన సేవలే చిరస్థాయిగా నిలిచిపోతాయని రాష్ట్ర ఏపీజేఏసీ ఉపాధ్యక్షుడు, అమలాపురం డివిజన్ రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దివాకర్ పేర్కొన్నారు. పి.గన్నవరం ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ సత్యవతి ఉద్యోగ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మానానికి తహసీల్దార్ డి.సునీల్ బాబు అధ్యక్షత వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం పలువురు వక్తలు సత్యవతి సేవలను కొనియాడుతూ అభినందనలు తెలిపారు. అనంతరం సత్యవతి, శంకర్ దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి.బేబీజ్ఞానాంబ, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది పద్మనాభం, భాస్కర్, రవికిరణ్, వెంకటలక్ష్మి, హౌసింగ్ జేఈ శ్రీనివాస్, ఎలక్ట్రికల్ ఏఈ బి.శ్రీనుబాబు, డిప్యూటీ తహసిల్దార్ డి.శ్రీనివాస్, ఆర్ఐ జి.ఉమాశంకర్, శ్రీనివాస్, మాజీ తహసీల్దార్ పద్మ, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.



ఉద్యోగ విరమణ చేసిన ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ సత్యవతి దంపతులను సన్మానిస్తున్న రెవెన్యూ అధికారులు

● సినిమా గైడ్

మలికిపురం:

వెంకటనారాయణ	ఫిదా
శంకర్	గౌతమ్‌నంద
పద్మజ	వాసుకి
సత్యజ్యోతి	రైల్వే ఆంటీ

లక్కవరం:

వేణుగోపాల	గౌతమ్‌నంద

ఉత్తమ బోధనతోనే మంచి ఫారులు

కోటనందూరు: ఉపాధ్యాయులు మంచి బోధన అందించేందుకు కృషి చేయాలని సీనియర్ దేశం నేత అంకంరెడ్డి సత్యనారాయణ అన్నారు. సోమవారం కోటనందూరు ఎలిమెంటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. నరసింహారెడ్డి బదిలీపై వెళ్తుండగా వీడ్కోలు సభ జరిగింది. ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎక్కడకు వెళ్లినా మంచి పేరు సంపాదించుకోవాలన్నారు. అనంతరం ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంఈవో ఏవీ శ్రీనువాస్, డి. చెల్లారావు, ఎంపీటీసీ చింతల వెంకటరమణ, పి.అర్జునరావు, సీహెచ్ కారుణ్యవల్లి, పి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

● మినీ ఇంటర్వ్యూ



నో పార్కింగ్ ప్రదేశాల్లో వాహనాలు నిలిపితే చర్యలు

బి. జగన్మోహనరావు, ఎస్ఐ
తుని

●ట్రాఫిక్ నియంత్రణకు తీసుకునే చర్యలు?
పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు చాలా ఉంది. అయితే నో పార్కింగ్ ప్రదేశాల్లో వాహనాలు నిలిపితే చర్యలు తీసుకుంటున్నాం.

●దొంగతనాలు అరికట్టేందుకు చేపడుతున్న చర్యలు?
పట్టణంలో దొంగతనాలు అరికట్టేందుకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. పరిచయం లేని వ్యక్తులు ఇంటికి వచ్చినపుడు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నాం.

●ప్రమాదాలనివారణపై అవగాహన కల్పిస్తున్నారా?
రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు ఇటీవల ప్రభుత్వం ఆదేశాల మేరకు వాహన దారులను నిలిపి వారికి కావలసిన తాగునీరు అందించే కార్యక్రమం చేపట్టాం. అలాగే ఎప్పటికప్పుడు తనిఖీలు చేపడుతున్నాం.

● తుని

అధికారులందరూ హాజరవ్వాలి

మున్సిపల్ సమావేశంలో చైర్మన్ సత్యనారాయణ

తుని: మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి అన్నిశాఖల అధికారులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్కు చైర్మన్ యినుగంటి సత్యనారాయణ ఆదేశాలు జారీ చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పలు అభివృద్ధి పనులకు గాను కౌన్సిల్ అనుమతి కోసం ప్రవేశపెట్టిన అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. స మావేశంలో పలువురు కౌన్సిలర్లు ఆయా వార్డుల్లో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కౌన్సిలర్ కలిదిండి సత్యనారాయణ మాట్లాడుతూ పట్టణంలో బ్యాంకు కాలనీలో గల సామిల్లు వీధిలో తాగునీటి కోసం చేతిపంపు ఏర్పాటు చేయాలన్నారు. కుళాయిలకు అంతరాయం కలిగినప్పుడు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాంటి సమయంలో వాటర్ ట్యాంకులను పంపించాలన్నారు. కోఆప్షన్ సభ్యురాలు దిబ్బ అనంతలక్ష్మి మాట్లాడుతూ స్థానిక వీరవరపుపేటలో గల ప్రభుత్వ పాఠశాల ప్రాంగణం వద్ద అధ్వానంగా ఉందన్నారు. వర్షం పడితే విద్యార్థులు పాఠశాల లోపలికి వెళ్లలేని పరిస్థితి ఉంది కాబట్టి పాఠశాల ప్రాంగణం గ్రావెల్తో మెరక చేయించాలన్నారు. కౌన్సిలర్ కుక్కడపు బాలాజీ మాట్లాడుతూ స్థానిక మార్కెట్లో నిర్వహిస్తున్న కబేళా ప్రాంగణంలో పారిశుధ్యం చాలా దుర్భరంగా ఉందన్నారు. ఆ ప్రాంగణాన్ని కొనుగోలు దారులు చూస్తే మాంసం కూడా ముట్టరన్నారు. కబేళా స్థలంలో సౌకర్యాలు కల్పించాన్నారు. కౌన్సిలర్ జల్లు వాసు మాట్లాడుతూ స్థానిక ఉప్పరగూడెం కాలనీలో కనీసం గ్రావెల్ రోడ్డ అయినా నిర్మించాలన్నారు. వర్షం పడితే ఇళ్లలోంచి కాలు బయటపెట్టలేని స్థితిలో ప్రజలు జీవిస్తున్నారన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కౌన్సిల్ బంగారు సింహాచలం మాట్లాడుతూ స్థానిక రెల్లికాలనీలో గల తాండవనది ఆనుకుని ఉన్నప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ నిర్మించాలన్నారు. గతంలో నిర్మించిన ప్రహరీగోడ తుఫాను కొట్టుకుపోయిందని దీంతో నది దగ్గరగా ఉండడంతో విద్యార్థుల కోసం తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారన్నారు. తక్షణమే రక్షణ గోడ నిర్మించాలని ఆమె కోరారు. కౌన్సిలర్ సిద్దాంతపు సత్తిబాబు మాట్లాడుతూ పట్టణంలో మూడు నెలల నుంచి పారిశుధ్యం నిర్వహణ బాగాలేదన్నారు. అలాగే అభివృద్ధి పనులకు టెండర్ పనులు పూర్తి అయినప్పటికి పనులు ప్రారంభించడంలో ఇంజినీరింగ్ అధికారులు పనితీరు బాగాలేదన్నారు. దీనిపై దృష్టి సారించి పనులు వేగవంతం చేయాలన్నారు.అనంతరం చైర్మన్ మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్యం, అభివృద్ధి పనుల నిర్మాణాల్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన మైన చర్యలు తీసుకుంటామన్నారు. కౌన్సిల్ సమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని లేదంటే వాళ్లపై చర్యలు తీసుకోవాలని కమిషనర్కు తెలియ జేశారు. కౌన్సిలర్లు రాపేటి సూరిబాబు, మళ్ళ గణేష్, బోడపాటి పద్మావతి, బొడపాటి నాగమణి, కాంతారావు, కొంకిపూడి నాగమణి, గురజాపు సత్యదేవ్ తదితరులు పాల్గొన్నారు

● 22వ వార్డులో ఆర్కే కాలనీలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద 2లక్షలతో సీసీ రోడ్డు నిర్మించుటకు ● 2వ వార్డులో గడిపేవారి వీధిలో 9.99లక్షలతో సీసీ రోడ్డు నిర్మించుటకు. ● 1వ వార్డులో రెల్లిపేటలో షెడ్యూల్ కులాల ఏరియాలో 90వేలతో పైపులైన్ వేయుటకు. ● పురపాలక సంఘం కార్యాలయంలో అంతర్గత గోడలకు 81వేలతో పెయింటింగ్ వేయుటకు ● స్థానిక బ్యాంకు కాలనీలో మున్సిపల్ హై స్కూల్, వీరవరపుపేట మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్లో 80వేలతో పెయింటింగ్స్ వేసి, ఫ్లోరింగ్ రిపేరు చేయుటకు ● ఎంఆర్ పేట మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్, ఇసుక ల పేట కమ్యూనిటీ హాలులో 81వేలతో పెయింటింగ్, ఫ్లోరింగ్ రిపేరు చేసేందుకు పురపాలక సంఘం రెవెన్యూ విభాగంలో పన్నుల వసూళ్ళు వేగవంతం చేసేందుకు చర్యలో భాగంగా ప్రకటనలకు ఫ్లెక్సీలకు 2017-18 ఆర్థిక సంవత్సరంలో అయ్యే ఖర్చుకు 1.50లక్షలు ఆమోదానికి, మరి కొన్ని పనులకు సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ యినుగంటి సత్యనారాయణ

'ఆదిత్య'లో పరిశ్రమల ఏర్పాటుపై సదస్సు

జగ్గంపేట/గండేపల్లి: గండేపల్లి మండలం సూరం పాలెంలోని ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్లో నూతన పరిశ్రమ స్థాపనకు తీసుకోవాల్సిన ప్రాథమిక అంశాలపై అంబేద్కర్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ రంగనాథ్ వివరించినట్టు డైరెక్టర్ డాక్టర్ ఎన్.సుగుణరెడ్డి తెలిపారు. పరిశ్రమలు నెలకొల్పుటకు పరిగణించాల్సిన ప్రాథమిక అంశాలు, అనువైన ప్రదేశం, వాతావరణ పరిస్థి తులు, యంత్ర సామగ్రి, కార్మికులు తదితర అంశాలను రంగనాథ్ వివరించారు. యంత్ర సామర్థ్యం దృష్టిలో ఉం చుకుని పని నిర్ణయించుట, మెషిన్, వర్కర్ నిష్పత్తిలో త్వరితగతిన పని జరిగేలా పనివిభజన చేయడం వంటి అంశాలపై ఆయన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్లోబల్ బిజినెస్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.విశాలాక్షి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తొండంగిలో టీడీపీలో చేరికలు

తొండంగి అర్బన్: తొండంగి మండల ప్రధాన కేంద్రం తొండంగి గ్రామం నుంచి పెద్ద ఎత్తున దళితులు తెలుగుదేశంలో చేరారు. దళితులకు అత్యంత పట్టున్న గ్రామం తొండంగి నుంచి బొడ్డు సుబ్బలక్ష్మి, బత్తిన నాగమణి, కోనాల నాగమణి, బీరా జయమ్మ, ఇనకోటి మరియమ్మ, పిల్లి దొంగబాబు, ఎలుగొండి కొల్లేరు, సాధనాల నూకరాజు, సింహాచలం, మోటుకూరి లక్ష్మి, ఇనకోటి ధర్మరాజు తదితరుల నేతృత్వంలో సుమారు 300మంది తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. తామంతా ఇకపై తెలుగుదేశం పార్టీబలోపేతానికి కష్టపడి పనిచేస్తామని శపథం చేశారు. యనమల కృష్ణుడు అందరికీ పార్టీ కండువాలను వేసి ఆహ్వానించారు. అనంతరం దళితులంతా గురు శిష్యుల ఆత్మీయ సత్కారం పేరిట యనమల కృష్ణుడుతోపాటు పార్టీ మండలశాఖ అధ్యక్షుడు యడ్ల బేతాళుడులకు వెండి కిరీటాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పార్టీ కార్యకర్తలు మురాలశెట్టి సత్యనారాయణ, ఎంపీపీ చిట్టిమూరి సంధ్య దళితనేతలు గ్రామ ఉపసర్పంచ్ కాకర ప్రేమ్బాబు, పిల్లి బాబ్జి, తాటిపాక సింహాచలం, సోనీ ఉడ్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. దూలం బుజ్జి, సిద్ధా ముత్యాలరావు, మల్లిపాం శ్రావణి సత్యనారాయణ, బొగ్గు సత్యకన్నరాజు, మాకినీడి సూరిబాబు, నాగం నాగబాబు, పెదపూడి గవరయ్య, భూర్తి సింహాచలం,ఆదం బాబ్జి, పెదిరెడ్ల దొంగబాబు, బేరి శ్రీపతి పాల్గొన్నారు



యనమల కృష్ణుడు, యడ్ల బేతాళుడులను సన్మానిస్తున్న దృశ్యం

పోలవరం నిర్వాసితులకు నష్టపరిహారం పెంపు

తునిరూరల్: పోలవరం ఎడమకాలువ నిర్మాణ పనులతో సర్వం కోల్పోతున్నా నిర్వాసితులకు ప్రభుత్వం పక్కా గృహాలు ఏర్పాటు చేసి అన్ని వసతులు కలిగిన కాలనీ నిర్మిస్తామంటూ ప్రకటించిన విషయం విదితమే. అయితే నిర్వాసితులకు రూ.2 లక్షలతో మూడు సెంట్ల స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలను కాలనీ వాసులు అంగీకరిం చకపోవడంతో మరో 84వేలు నిర్వాసితులకు పెంచి ఇంటి నిర్మాణానికి రూ.2లక్షల84వేలతో పాటుగా 3సెంట్ల స్థలం కేటాయించినట్టు తహసీల్దార్ సూర్యనారాయణ తెలిపారు. ఇళ్లు కోల్పోయిన వారు వారే స్వయంగా ఇళ్లు నిర్మించుకోవాలనుకుంటే ఈమొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాలకు జమచేస్తామని లేకుంటే ప్రభుత్వమే ఇళ్ల నిర్మాణ పనులు చేపడుతుందన్నారు. నిర్వాసితులు అంగీకార పత్రాలను గడువులోపు అందజేయాలని సూచించారు.



కార్యాలయంలో కుమ్మరిలోవ కాలనీ వాసులతో మాట్లాడుతున్న తహసీల్దార్

శిథిలావస్థ రోడ్డుకు మరమ్మతులు

కోటనందూరు: తుని, నర్సీపట్నం రహదారిపై కోటనం దూరు బస్టాండ్ సమీపంలో రోడ్డు శిథిలావస్థకు చేరుకొని ప్రమాదభ రితంగా మారింది. తరచూ ప్రయాణి కులు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ఆర్అండ్బీ మంత్రి చింత కాయల అయ్యన్నపాత్రుడు యుద్ధప్రాతిప దికన రోడ్డును వేయాలని ఆదేశించడంతో ఆర్అండ్బీ అధికారులు చర్యలు చేపట్టారు. సుమారు 200మీటర్లు పాత రోడ్డును త్రవ్వి కొత్త రోడ్డు వేసేందుకు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా తూర్పు, విశాఖ సరిహద్దులో గల గన్నవరం మెట్ట సమీపంలో కూడా రోడ్డును త్రవ్వి కొత్త రోడ్డును వేస్తున్నారు. దశాబ్దాల కాలం నుంచి గోతుల మయమైన ఈ ప్రదేశం నుంచి ప్రయాణికులకు కాస్త ఉపశమనం కలిగింది. అధికారులు స్పందించి తక్షణమే మొత్తం రోడ్డువేసి ప్రయాణికులను ఆదుకోవాలని కోరుతున్నారు.



కోటనందూరులో రోడ్డు వేస్తున్న దృశ్యం

'అంకితభావంతో పనిచేస్తేనే ఉద్యోగులకు గుర్తింపు'

కోటనందూరు: విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తే ప్రజల్లో చిరస్మరణీయంగా మిగిలిపోతారని వైస్ ఎంపీపీ గాడి రాజుబాబు అన్నారు. సోమవారం కోటనందూరు మండల పరిషత్ కార్యాలయంలో అల్లిపూడి గ్రామకార్యదర్శి బెహరా గవర్రాజు పదవీ విరమణ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగంలో ఎక్కడైనా మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించాలన్నారు.పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని సూచించారు. ఈకార్య క్రమంలో పెంటకోట భాస్కర సత్యనారాయణ, జిల్లా తెలుగురైతు ఉపాధ్యక్షుడు పోతల సూరిబాబు, యర్ర చినసత్యనారాయణ, అంకంరెడ్డి సత్యనారాయణ, అంకంరెడ్డి సత్యమూర్తి, ఎంపీడీవో మధుసూదన్, ఈవోపీఆర్డీ వెంకట్రావు, చింతకాయల సత్యనారాయణ, బైలపూడి శ్రీరామ్మూర్తి, ఐ.గోపాలకృష్ణ, చింతల వెంకటరమణ, కె. అప్పలరాజు, వెంకటేశ్వర్లు, మోహన్రావు, యల్లపు ఇందిరా యూనీస్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామకార్యదర్శిని సన్మానిస్తున్న దృశ్యం

● సినిమా గైడ్

తుని:

శ్రీరామ	డీజే
వీర్రాజు	ఫిదా
శ్రీనివాస	గౌతమ్నంద

పాయకరావుపేట:

గౌతమ్	నిన్నుకోరి
చిత్రమందిర్	రాధ
సాయిమహల్	శమంతకమణి
సూర్యమహల్	దండుపాళ్యం2
శ్రీ శ్రీలక్ష్మి	ఫిదా

ఆంధ్రజ్యోతి
మెట్టసీమ
5
మంగళవారం
1/8/2017
ఆంధ్రజ్యోతి ప్రాంతీయం





ర్యాలీని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ యినుగంటి సత్యనారాయణ



తునిలో వ్యాక్సిన్ అమలుపై సమీక్షిస్తున్న వైద్య ఆరోగ్యశాఖ అధికారులు



తొండంగిలో ఎంఆర్ వ్యాక్సిన్ విజయవంతంపై చర్చిస్తున్న డాక్టర్ రవికుమార్

చిన్నారి ప్రాణానికి కొండంత అండ

- నేటి నుంచే ఎంఆర్ వ్యాక్సిన్ ప్రారంభం
- 5వరకు అర్బన్ ప్రాంతంలో
- 7 నుంచి సెప్టెంబరు 8 వరకు రూరల్ గ్రామాల్లో

తుని: 15ఏళ్ల లోపు పిల్లలకు మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ తప్పని సరిగా చేయించాలని మున్సిపల్ చైర్మన్ యినుగంటి సత్యనారాయణ అన్నారు. పట్టణంలో ఎంఆర్ వ్యాక్సిన్‌పై సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది నెలల నుంచి 15ఏళ్ల బాలలకు సోకే తట్టు, పొంగు, రుబెల్లా వైరస్‌లను తట్టుకునేందుకు ఈవ్యాక్సిన్ వేయించాలన్నారు. పోషకాహారలోపం కలిగిన చిన్నారుల్లో అతిసారం న్యూమోనియా వంటి రుగ్మతలు కనిపించే అవకాశం ఉన్నందున వీరికి అధిక ప్రాధాన్యతనిచ్చి ఈటీకాను తప్పని సరిగా వేయించాలన్నారు. ఈటీకాలు వేయించడంపై తల్లిదండ్రులు ప్రత్యేకశ్రద్ధ చూపించాలన్నారు. అనంతరం జెండా ఊపి ర్యాలీ నిర్వహించగా పట్టణ పురవీధిలో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్రావు, సప్పా సత్యనారాయణ, శిల్పరశెట్టి జగన్మోహన్, మళ్ల గణేష్, సూరిబాబు, జల్లు వాసు తదితరులు పాల్గొన్నారు.

తునిరూరల్: ప్రాణాంతకమైన మీజిల్స్, రుబెల్లా అనే రెండు వ్యాధులను నివారించడానికిప్రభుత్వం ఒకే వ్యాక్సిన్ రూపొందించిన ఎంఆర్ వ్యాక్సిన్ వేసేందుకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సర్వం సిద్ధమైంది. మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ నేటి నుంచి సెప్టెంబరు 8వరకు ప్రతిచిన్నారికి ఈ వ్యాక్సిన్ అందజేసేందుకు అధికారులు ప్రణాళిక సిద్దంచేశారు. నేటి నుంచి 5వరకు అర్బన్ ప్రాంతాలలో ఆగస్టు 7నుంచి సెప్టెంబరు 8వరకు రూరల్ ప్రాంతాల్లో ఈ వ్యాక్సిన్ అందజేయనున్నారు. చిన్నారి చదివే పాఠశాలల్లో అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరోగ్యకేంద్రాల్లో సుశిక్షితులైన సిబ్బంది ఆధ్వర్యంలో ఈ టీకాలను వేసేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సన్నద్ధమయ్యారు.

21వేల మంది
చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్

తొండంగి రూరల్: మండలంలో నాల్గు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో సుమారు 21వేల మంది చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసేందుకు చర్యలు చేపట్టినట్లు రావికంపాడు వైద్యాధికారి డాక్టర్ రవికుమార్ తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఉన్న చిన్నారుల వివరాలు ఇప్పటికే క్షేత్రస్థాయి సిబ్బంది సేకరించారన్నారు. తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల వయస్సు వరకూ గల పిల్లలకు మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ వేస్తామన్నారు. ఆగస్టు ఒకటి నుంచి ఆయా గ్రామాల్లో నిర్ణయించిన తేదీలలో వ్యాక్సిన్ వేయనున్నామన్నారు. 9 నెలల నుంచి 5 ఏళ్ల వయస్సు వరకూ గల పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాలలోను, 6నుంచి 15 ఏళ్ల విద్యార్థులకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోను వ్యాక్సిన్ వేస్తామన్నారు. ఇప్పటికే దీనిపై సిబ్బంది శిక్షణ పొందారన్నారు. ప్రతి బిడ్డకు వ్యాక్సిన్ అందే విధంగా తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు సహకరించాలన్నారు. కార్యక్ర మంలో వైస్ ఎంపీపీ కాలిబోయిన చంద్రరావు, వైద్యాధికారి డాక్టర్ నాగభూషణం, సూపర్‌వైజర్ సుబ్రహ్మణ్యం, సమావేశంలో పాల్గొన్నారు.

'ఆధునిక పద్ధతులతో వ్యవసాయం లాభసాటి'



కోటనందూరు: రైతులు ఆధునిక పద్దతిలో వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని వైస్ ఎంపీపీ గాడి రాజబాబు అన్నారు. సోమవారం రైతులు వరి విత్తనాలు మినీ కిట్‌లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చుచేస్తోందన్నారు. రైతులందరూ సద్వినియోగ పర్చుకోవాలని సూచించారు. మారుతున్న కాలానుగుణంగా అధిక దిగుబడుల నిచ్చే పంటలను వేయాలన్నారు. అనంతరం వరి విత్తనాల కిట్‌లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఏవో ఎం.వాణి, ఏవో జగ్గప్పరావు, వాసం బెన్నేశ్వరరావు, సొసైటీ ఉపాధ్యక్షుడు భీమిరెడ్డి అప్పలనాయుడు, సామినీడు కృష్ణార్జున, పి.నాగరాజు, లగుడు సత్యనారాయణమూర్తి, సాధన, కల్యాణి,ఉమ, సురేష్ పాల్గొన్నారు.

1నుంచి 3వతేదీలోగా పింఛన్ల పంపిణీ



అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షిస్తున్న ఎంపీడీవో

తొండంగి అర్బన్: ప్రతినెల 1నుంచి 3వతేదీలోగానే పెన్షన్లను పంపిణీ చేయాలని పంచాయితీ అధికారులను ఎంపీడీవో భమిడి శివమూర్తి ఆదేశించారు. సోమవారం ఆయన మండలస్థాయి అధికారులు, పంచాయితీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పెన్షన్లను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు త్వరితగతిన పంపిణీ పూర్తి చేయాలన్నారు. అందరూ 3వతేదీలోగా పెన్షన్లు తీసుకునేలా చూడాలన్నారు. అలాగే పారిశుధ్య పనులను మరింత వేగవంతం చేయాలన్నారు. గ్రామాల్లో డెంగ్యూ, మలేరియా వంటి అంటు రోగాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఓడీఎఫ్ గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణలను త్వరిత గతిన పూర్తిచేయాలన్నారు. మండలం పూర్తిగా బహిరంగ మల విసర్జన లేని మండలంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎమ్మార్ వ్యాక్సినేషను చిన్నారులందరికీ వేసేవిధంగా సిబ్బంది కృషి చేయాలన్నారు. వనం, మనం కార్యక్రమంలో భాగంగా లక్ష్యాలను అధిగమిస్తూ మొక్కలు నాటి వాటి పెంపకంపై దృష్టి సారించాలన్నారు. ఉపాధి ఏపీవో బి. చిరంజీవిరావు యాదవ్, ఏపీఎం సత్తిబాబు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

దేవస్థానం ఆసుపత్రిలో దంతవైద్యసేవలు ప్రారంభమయ్యేనా?



అన్నవరంలో ఉన్న దేవస్థానం ఆసుపత్రి

అన్నవరం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం దేవస్థానం ఆధ్వర్యంలో గ్రామంలో ఏర్పాటు చేసిన దేవస్థానం ఆసుపత్రిలో దంతవైద్యసేవలు అందించేందుకు జీఎస్ఎల్ ఆసుపత్రిలో దంతవైద్య సేవలు అందించేందుకు జీఎస్ఎల్ ఆసుపత్రి యాజమాన్యం ముందుకొచ్చినా అమలులో జాప్యం జరుగుతూనే ఉంది. సుమారు రెండు నెలల క్రితం రాజమహేంద్రవరం జీఎస్ఎల్ ఆసుపత్రి యాజమాన్యం దేవస్థానం ఆసుపత్రిలో దంత సేవలు అందిస్తామని దీనికి అనుమతి ఇవ్వాలని కోరడంతో అధికారులు వీటికి అనుమతినిచ్చారు. దీంతో ఈసేవలకు సంబంధించి పరికరాలను కూడా ఆసుపత్రిలో ఏర్పాటు చేశారు. దేవస్థానం ఇంజనీరింగ్ సిబ్బంది వైద్యసేవల అందించేందుకు అవసరమైన మౌలిక వసతులకు సిద్ధం చేసింది. పరికరాలను ఏర్పాటు చేసి నెల గడుస్తున్నా కార్యరూపం దాల్చకపోవడంతో గ్రామస్థులు ఎప్పుడు ప్రారంభమవుతాయోనని ఆశగా ఎదురు చూస్తున్నారు. దీనిపై ఈవో జగన్నాథరావును వివరణ కోరగా దంతవైద్య సేవలు నిమిత్తం దేవస్థానం జీఎస్ఎల్ యాజమాన్యానికి ఎటువంటి చెల్లింపుల జరపదని వారు మాత్రం వారంలో 5రోజులకు మించకుండా సేవలందిస్తామని ఇక్కడి ఆసుపత్రిలో వారికి కావలసిన ఏర్పాట్లును సిద్దం చేసి ఉంచామన్నారు. ఉచిత వైద్య సేవలు అందించేందుకు వారే ముందుకు రావడంతో ఎటువంటి అగ్రిమెంట్ కుదుర్చుకోలేదన్నారు. ఇక్కడ చేసిన ఏర్పాట్లపై అక్కడ వైద్య బృందం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. సేవలను ఎప్పుడు ప్రారంభించేది వారు పూర్తి సమాచారం ఇవ్వలేదన్నారు. దీనిపై జీఎస్ఎల్ ఆసుపత్రి దంతవైద్యులు డాక్టర్ హరి ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ ఆగస్టు చివరి వారంలో ప్రారంభమవుతాయని ఇప్పటికే ఎక్విప్‌మెంట్ చాలా వరకు అన్నవరం ఆసుపత్రికి చేర్చామనిఅన్నారు. ప్రతీరోజు దంతవైద్యసేవలు అందుబాటులో ఉంటాయన్నారు.

డిప్యూటీ సీఎం రాజప్పకు అన్నవరం నుంచి పట్టువస్త్రాలు



అన్నవరం: నూతన గృహ ప్రవేశం చేసిన డిప్యూటీ సీఎం చినరా జప్పకు దేవస్థానం తరు పున పీఆర్వో తులా రాముడు సోమవారం పట్టు వస్త్రా లను అందజేశారు. పెద్దాపురం నియోజక వర్గంలో నూతనంగా నిర్మించిన గృహంలో ఆదివారం రాత్రి జరిగిన గృహ ప్రవేశానికి దేవస్థానం పండితులతో కలసి హాజరై వేదాశీస్సులు, పట్టువస్త్రాలు అందజేశారు. అనంతరం అక్కడ సత్యదేవుని వ్రతాన్ని నిర్వహించారు.



బెస్టు ఎండీగా అవార్డు అందుకుంటున్న తాండవ షుగర్స్ ఎండీ వీఎస్ నాయుడు

తాండవ షుగర్స్ ఎండీకి ఉత్తమ పురస్కారం

తుని: స్థానిక తాండవ షుగర్స్‌కి బెస్టుఎండీగా అవార్డు లభించింది. మహారాష్ట్ర, కోలాపూర్‌కు చెందిన భారతీయ షుగర్స్ ప్రతీఏడాది దేశంలో 80మందిని బెస్టు మేనేజర్ డైరెక్టర్‌లుగా ఎంపిక చేయనుంది. ఈనేపథంలో ఈఏడాది ఆంధ్రా నుంచి దిబెస్టు మేనేజింగ్ డైరెక్టర్‌గా తుని తాండవ షుగర్స్ ఎండీ వీఎస్ నాయుడు ఎంపికయ్యారు. ఈసందర్భంగా తాండవ షుగర్స్ చైర్మన్ సుర్ల లోవరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ యనమల కృష్ణుడు, ఏరియాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ పోల్నాటి శేషగిరిరావు, మున్సిపల్ చైర్మన్ యినుగంటి సత్యనారాయణ, కోటనందూరు మండల పార్టీ అధ్యక్షుడు గాడిరాజుబాబు, జడ్పీటీసీ లగుడు శివకుమారిలతో పాటు ఫ్యాక్టరీ కార్మికులంతా ఎండీ నాయుడుకు శుభాకాంక్షలు తెలియజేశారు.